# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారం, మార్చి 30, 2016

**WEDNESDAY, 30th MARCH, 2016**

14వ శాసన సభ 7 వ సమావేశం, వాల్యూం-13 నంబరు-4

**14TH L.A. 7 – SESSION, VOL—13 NO.-4**

శక సంవత్సరం-1937, పాల్గుణ-22

**22-** Palguna**, 1937 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కారదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె.రాజకుమార్ |
| | | శ్రీమతి ఆర్.వనితారాణి |
| | | శ్రీ పి.నరసింహ |
| | | శ్రీ బి.కమలాకర్ |
| | | శ్రీమతి డా. వై.కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె.వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి.జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(ఏడవ సమావేశము : పదిహేనవ రోజు)**

**బుధవారం, మార్చి 30, 2016**
**సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 5–63 |
| 3. | ప్రకటన<br>(శాసన పరిషత్‌లో బిల్లులు పాసైన సమాచారం గురించి) | ..... | 63 |
| 4. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు | ..... | 64–65 |
| 5. | ప్రభుత్వ లెక్కల సమితి రిపోర్ట్ సభకు సమర్పణ | ..... | 65–66 |
| 6. | జీరో అవర్ | ..... | 66–71 |
| 7. | పిటిషన్ | ..... | 72 |
| 8. | నిబంధన 344 ప్రకారం<br>(వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి చర్చ ) | ..... | 72–106 |
| 9. | ప్రకటన<br>( సభ్యులకు యాపిల్ 6S Plus Phone సరఫరా గురించి) | ..... | 106 |
| 8. | ప్రభుత్వ బిల్లుల ప్రతిపాదన, చర్చ మరియు ఆమోదం | ..... | 107–172 |
| 9. | గణాంకాల పట్టిక | ..... | 172–173 |
| 10. | సభ నిరవధిక వాయిదా (సా.గం.4.32 ని.) | ..... | 173 |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## బుధవారం 30, మార్చి, 2016

( సభ ఉదయం 09.00 గంటలకు సమావేశమైనది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR. SPEAKER : Question Hour. ప్రశ్న నంబరు. 2497.

ప్రశ్న నంబరు : 2497.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు,
డా. ఆకుల సత్యనారాయణ

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) 1956 తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నిసార్లు భూసర్వేను నిర్వహించడమయింది. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి భూసర్వేను నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందన్న విషయం వాస్తవమేనా?

ఆ ) గత 60 సంవత్సరాలుగా భూసర్వే నిర్వహించలేదన్న విషయం వాస్తవమేనా?

ఇ) రెగ్యులర్‌గా భూసర్వే చేయనందున, ప్రభుత్వ మరియు జిరాయతి భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఈ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూముల పునర్ సర్వేను చేపట్టేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా?

**రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ఉప ముఖ్యమంత్రి( శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి):**

అ) 1956 నుండి 1980 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం గ్రామాలలోని మూడో వంతు ఎస్టేట్ మరియు ఇనాం గ్రామాల్లో సర్వేను నిర్వహించడం జరిగింది. 20 సంవత్సరాలకు ఒకసారి సర్వే జరపాల్సిన అవసరం ఏమీ లేదు.

ఆ) లేదండీ. 1956 నుండి 1980 వరకు ఎస్టేట్ మరియు ఇనాం గ్రామలలో సర్వేను నిర్వహించడం జరిగింది.

ఇ) సర్వేను నిర్వహించిన మీదట ఇతర ప్రభుత్వ శాఖలు/సంస్థలకు ప్రభుత్వ భూములను కేటాయించడమవుతున్నది. సర్వేను నిర్వహించిన మీదట తగిన కార్యవిధానంతో భూసేకరణ చట్టం క్రింద జిరాయతి భూములను సేకరించడమవుతున్నది.

ఈ ) ఈ విషయం పరిశీలనలో ఉంది.

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారూ..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం) : నమస్కారం అధ్యక్షా, ఇప్పుడు సర్వే చేయకపోతే రూరల్ వరకు కొంతవరకు బాగానే ఉంది. అర్బన్ విషయానికి వచ్చేసరికి ల్యాండ్స్ ఎవరివో, సంగతి ఏందో తెలియని గందరగోళ పరిస్థితి ఉంది. రిజిస్ట్రేషన్ అయిన తరువాత ఆభూముల తాలూకు వివరాలు మండల రెవెన్యూ కార్యాలయంలో రికార్డుల్లో చేర్చకపోవడం వల్లనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉదాహరణకు అగ్రిగోల్డ్ సంస్థకు 120 ఎకరాల భూమి యారాడలో ఉంది. అది అత్యంత విలువైన భూమి. ఆ భూమి ఎకరం ధర సుమారు రూ.70.00 లక్షలు ఉంటుంది. అది ప్రభుత్వ భూమి అని పెండింగ్ ఉంది. అది ప్రభుత్వ భూమి అయితే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని టూరిజం శాఖకు ఇవ్వచ్చు లేదా ప్రైయివేట్ ల్యాండ్ అయితే ఆభూమిని ఆక్షన్ వేసి ఏదో ఒకటి చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ భూమిని సర్వేచేసి ఉండి ఉంటే, ఏదైతే రిజిస్ట్రేషన్ చేసుకున్నామో ఆ భూములు మండల రెవెన్యూ కార్యాలయంలో చేర్చబడి ఉంటే వాటిపై క్లారిటీ ఉంటుంది. అలా చేయనందున ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే గాజువాక భూములు ఉన్నాయి. గాజువాక భూముల్లో పెద్దపెద్ద సంస్థలు స్థాపించబడి ఉన్నాయి. భవనాలు నిర్మించబడి ఉన్నాయి. ఆ భూములు ప్రభుత్వ భూములో, వేరే రకమైన భూములో తెలియదు. అక్కడున్న వారికి రిజిస్ట్రేషన్స్ లేవు, చేసుకునేందుకు అవకాశం లేదు.

అధ్యక్షా, తమరిద్వారా నేను కోరేదేమంటే, Survey of Lands Electronic total station ఇప్పుడు latest systems వచ్చాయి. దానిమూలంగా ఇప్పటికైనా సరే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు ఎన్ని అన్యాక్రాంతం అయ్యాయి, రికార్డు ప్రకారం ఎవరి భూమి ఏంటీ అనే వివరాలు స్పష్టంగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది.

మీ-భూమీ పోర్టల్ విధానం కూడా చాలా బాగుంది. కాని రూరల్ ఏరియాస్‌కే పరిమితమై ఉంది. ఇవన్నింటిని over look చేసి complete గా ఒక perfect system కింద చేయాలంటే, ముందుగా మనం చేయాల్సిందేమంటే, నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, సర్వే వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. అవసరమైతే ప్రైవేట్ సంస్థలు గనుక

వ్యక్తిగతంగా ల్యాండ్ సర్వే చేయాల్సిందిగా మండల రెవెన్యూ కార్యాలయాధికారిని కోరినప్పుడు నెల రోజులకు కూడా సర్వే కావడం లేదు. ఎందుకంటే ఒకే ఒక్క సర్వేయర్ ఉంటారు. అందుకని మనం త్వరగా సర్వే చేయండి అని చెప్పే అవకాశం లేదు. కాబట్టి ప్రభుత్వం సర్వే సంస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. అది ప్రజల రిక్వయిర్‌మెంట్. సర్వే చేయని కారణంగానే రెవెన్యూ రికార్డులలో సవరణలు అప్‌డేట్స్ కావడం లేదు. గతంలో ప్రభుత్వాన్ని మంత్రిగారిని నేను కోరడం జరిగింది. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేసిన భూముల్ని రెవెన్యూ రికార్డుల్లో కూడా నమోదుచేసే విధానాన్ని మంత్రిగారు పరిశీలించవల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్‌స్పీకర్ : రవికుమార్ గారు..

శ్రీ జి.రవికుమార్ (అద్దంకి) : స్పీకర్ సార్, తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేది ఏమంటే, ఏ ప్రభుత్వాలు వచ్చినా, ఎన్ని కార్యక్రమాలు చేసినా గతంలో రెవెన్యూ సదస్సులు పెట్టారు. మీఇంటికి మీ–భూమి కార్యక్రమాలు తెచ్చారు. కాని రైతులకు రెవెన్యూ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి తప్ప, తగ్గడం లేదు. ఈరోజు పోలీసు స్టేషన్‌లోకాని, మండల రెవెన్యూ కార్యాలయాల్లో కాని గ్రామాల్లో సమస్యలు ఏమున్నాయంటే, రెవెన్యూ సమస్యలే ఎక్కువగా ఉన్నాయి. అదే కాకుండా సర్వేయర్ల కొరత విపరీతంగా ఉంది. ఆ కారణంగా వేలకొలది అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి.

ముఖ్యంగా నా నియోజకవర్గంలో కాని, పర్చూరు నియోజకవర్గంలో కాని అగ్రహార భూములు, కుప్పస్వామి భూములు అని దాదాపు 20వేల ఎకరాల పైచిలుకు ఉన్నాయి. 1911 నుండి ఈ భూముల్లో రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. వీరందరికి పాస్‌పుస్తకాలు ఇచ్చి, హక్కు కల్పించాలని, హక్కుదార్లుగా గుర్తించాలని గత కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. నిజమైన అగ్రహారీకులు కాని, కుప్పస్వాములు కాని, ముందుకు వచ్చి అడగటం లేదు. సెటిల్‌మెంట్ కోసం ఎవరో బినామీలను తీసుకొని, ఒక వంతు సెటిల్‌మెంట్ కోసం చాలామంది బినామీలు ప్రయత్నం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం మండల రెవెన్యూ అధికారులతో కలసి వచ్చి సెటిల్‌మెంట్ చేస్తామని బినామీలను తీసుకుని వస్తే గ్రామస్తులు తిరగబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. చెన్నుపల్లి గ్రామానికి చెందిన దాదాపు 7–8మంది రైతులు కూడా ఆ సందర్భంగా జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఆ గ్రామాల్లో ఉన్న అన్‌సెటిల్డ్ ఇనాం ల్యాండ్స్‌ను సెటిల్ చేయించాలని తమద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ పి.శ్రీనివాసరావు (గాజువాక) : అధ్యక్షా ఏవైతే యారాడ భూములున్నాయో అవి మన రాష్ట్రంలో 55 గ్రామాలు అన్‌సెటిల్డ్ గ్రామాలుగా ఉన్నాయి. అక్కడ రైతులు తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటున్నారు. అయితే ఆ రైతులకు టైటిల్‌డీడ్స్ ఇవ్వకపోవడం వల్ల ఇళ్లు ఆ ప్రాంతాల్లో నిర్మాణం చేసుకుందామన్నా చేసుకోలేని పరిస్థితులున్నాయి. ఆ గ్రామాలను

సెటిల్‌చేస్తే, రైతులకు మనం మేలు చేసినవాళ్లమౌతాము. గాజువాక భూములకు సంబంధించి సుమారు 1997వ సంవత్సరం నుండి హౌస్ కమిటి అని చెప్పి ఆ సమస్యతో బాధపడుతున్నారు. మినిస్టర్ గారి దృష్టికి కూడా తీసుకువెళ్లగా సబ్‌కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ః రామకృష్ణారెడ్డి గారూ..

శ్రీ ఎ.రామకృష్ణారెడ్డి (మంగళగిరి) ః మా ప్రాంతం మంగళగిరిలో సర్వేయర్స్ కొరత చాలా తీవ్రంగా ఉంది. ఉన్న సర్వేయర్స్ కూడా అందుబాటులో లేని ఈ సమయంలో రాజధాని కొత్తగా ఏర్పడుతున్న ఈ సమయంలో భూ వివాదాలు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. తమద్వారా మంత్రిగారిని కోరుకునేది ఒకటే. దయచేసి సర్వేయర్ల కొరతను త్వరగా తీర్చమని, మాప్రాంతంలో కొలతలకు సంబంధించి ప్రవేటు సర్వేయర్స్‌ను ప్రభుత్వం తీసుకొని వారితో సర్వేపనులు చేయించాలని చూస్తున్నారు. దయచేసి దానిని నిరోధించమని కోరుకుంటున్నాను. ఎందుకంటే ప్రైవేట్ లైసెన్స్‌డ్ వారు వస్తే, చాలా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుంది. ఇప్పటికే తగాదాలు గొడవలు జరుగుతున్నాయి కాబట్టి తమద్వారా మంత్రిగారిని కోరుకునేదేమంటే, సర్వేయర్ల కొరతను తీర్చాలని, ప్రైవేటు సర్వేయర్స్‌ను తీసుకోవద్దని తమద్వారా కోరుతున్నాను.

**9.10 am (2)**

శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి (గిద్దలూరు)ః అధ్యక్షా ధన్యవాదాలు. మా నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో పాసుపుస్తకాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఇంతవరకూ ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. దానికి సర్వేయర్స్ కొరత ఉందనే విషయం చెప్పడమే కాకుండా, వారి పొలాలకు సంబంధించి అనుభవంలో ఒక సర్వే నెంబరు, పాసుపుస్తకాలలో ఒక సర్వే నెంబరు ఉండటం మూలాన వారు బ్యాంకులకు వెళితే లోన్లు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. రెడ్డిచర్ల, దద్దవాడ, నాగులవరం గ్రామాలలో ఈ సర్వే చేయించి ఆ రైతులకు పాసుపుస్తకాలు ఇప్పించి, ఎవరైతే అనుభవంలో ఉన్నారో వారికే పొలాలు ఇప్పించవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ః డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు.

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి (పత్తికొండ)ః అధ్యక్షా, మెయిన్ క్వశ్చన్ శ్రీ విష్ణుకుమార్‌రాజు గారు అడిగారు. అగ్రిగోల్డ్ వారు యారాడలో 125 ఎకరాలు ఆక్యుపై చేసుకున్నారు, దానిని సర్వే చేయిస్తే అది రైతులకు చెందుతుంది కాబట్టి, సర్వే చేయించమని కోరారు. అదేవిధంగా shortage of surveyors వల్ల గాజువాకలో కూడా రిజిస్ట్రేషన్ పద్ధతి సరిగా జరగడంలేదని

చెప్పారు. కాబట్టి ఈ రెండు కేసులు specific cases. Because of these specific cases, the need based survey will be taken up based on the budget availability. సర్వేయర్స్‌ని స్ట్రెంగ్తెన్ చేయమని ఈరోజు అందరూ కోరుతున్నారు. సర్వేయర్స్‌ని స్ట్రెంగ్తెన్ చేసేందుకోసం, Survey Department should be engaged as Licensed Surveyors అని కూడా వారికి మనవి చేస్తున్నాను. అదేవిధంగా అర్బన్ ఏరియాలో ఎందుకు ఈ సర్వే కార్యక్రమం జరగడం లేదని ఇంకో ప్రశ్న కూడా వేశారు. అర్బన్ ఏరియాలో కూడా ఈ కార్యక్రమం చేపడతామని తెలియజేస్తున్నాను. ఇప్పటివరకు జరిగిన సర్వేలలో నియోజకవర్గాలలో గాని, జిల్లాలలోని గాని ఇంకా un-settled survey villages 34 మిగిలిపోయి ఉన్నాయి. ఇవన్నీ un-settled and un-surveyed. దీంట్లో విజయనగరం జిల్లాలో 19, విశాఖపట్నం జిల్లాలో 5, గుంటూరు జిల్లాలో 9, ప్రకాశం జిల్లాలో 1 ఉన్నాయి. ఈ విషయంలో కూడా మేము తొందరగా చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

సర్వే డిపార్ట్‌మెంట్ గురించి చెప్పుకోవాలంటే కేంద్రప్రభుత్వం Digital India Land Record Modernization Programme (DILRMP) కింద Data survey and re-survey లకు Land Records కంప్యూటరీకరణకు Data Centers ను నెలకొల్పడానికి, రిజిస్ట్రేషన్ ఆఫీసులు కంప్యూటరీకరణ కోసం Revenue, Registration మరియు సర్వేశాఖలను అనుసంధానం చేయటం కోసం అధునాతన రికార్డు రూమ్‌లను నెలకొల్పేందుకు 100 శాతం నిధులు 01.04.2016 నుంచి ఇవ్వాలని సెంట్రల్ గవర్నమెంట్ వాళ్లు మాకు సమాచారం ఇచ్చారు. కాబట్టి, ఆ నిధులు వచ్చిన వెంటనే ఈ కార్యక్రమం కూడా చేపడతాము. వారు ఇప్పటికే దాదాపు రూ.33 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగింది. దీంతో 2015వ సంవత్సరంలో 183 మండలాల్లో Data Centers ను నెలకొల్పాము. ఇంకా 169 Data Centers ను నెలకొల్పాలన్న ఆలోచన ఉంది. అవి పురోగతిలో ఉన్నాయి. మొత్తం 49 లక్షల field measurement books ను digitalization చేపట్టామని కూడా మీకు తెలియజేస్తున్నాను.

ఇదే కాకుండా సుమారు రూ.500 కోట్లు రీ సర్వేకు అవుతుంది. ఈ రూ.500 కోట్లతో దాదాపు 1.2 లక్షల స్క్వేర్ కిలోమీటర్లకు సర్వే చేయడానికి అనుకూలమైన పద్ధతి ఉంటుంది దాదాపు రూ.500 కోట్లు Government of India ఇవ్వడానికి కూడా సంసిద్ధత తెలియజేసింది. కాబట్టి అవి వచ్చిన వెంటనే మిగతా అన్ని కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.

(ఈ సందర్భంలో బిజెపి ఫ్లోర్ లీడర్ శ్రీ పి. విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

MR SPEAKER: Detailed information ఇచ్చారు రాజుగారు. Please..

శ్రీ పి. విష్ణుకుమార్‌రాజుగారు (విశాఖపట్నం ఉత్తరం)ః అధ్యక్షా, ఏమీ లేదు చిన్న సజెషన్. ఏదైతే 'మీ ఇంటికి మీ భూమి' పోర్టల్‌లో పొందుపరచిన వివరాలున్నాయో, అది ఒక్కటే కాకుండా Electronic system కాకుండా, ఇదివరకు గౌరవ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు కూడా చెప్పడం జరిగింది. మాకు కూడా అదే ఉద్దేశముంది. Manual Pass Books ఇవ్వకపోతే రైతాంగం ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. గౌరవ మంత్రివర్యులను నేను కోరుతున్నాను. అలాగే అర్బన్ అడంగల్ అనేది తప్పనిసరిగా తయారుచేయవలసిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ః డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు.

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తిః అధ్యక్షా, ఇంతకుముందే సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజుగారికి, తప్పకుండా అర్బన్ అడంగల్ చేసి తీరతామని వేరే క్వశ్చన్‌లో చెప్పడం జరిగింది. అదేవిధంగా e-pass books లో option ఇస్తున్నాం, manual గా చేసిన తర్వాత కూడా option పెడతాము. కాకపోతే computerization చేసిన తర్వాత, rectification చేసిన తర్వాత అవన్నీ కూడా సర్దుబాటు అవుతాయని అనుకొంటున్నాను. Licensed surveyor's ను నియమించిన తర్వాత ఇవన్నీ కూడా పూర్తి చేస్తాం.

MR SPEAKER: Question No.2472 (142) Minister for Finance.

**LAQ NO.2472 (STARRED)**

Notice Given by:
Sri Kadiri Babu Rao, MLA

Will the Chief Minister be pleased to state:

a. whether it is a fact that the Government of India has sanctioned National Investment Manufacturing Zone at Kanigiri, Prakasam District;

b. if so, the details thereof; and

c. the date by which the works are likely to be started for NIMZ?

**INDUSTRIES AND COMMERCE (INFRA) DEPARTMENT**

(ON Behalf of chief Minister, Yanamala Ramakrishnadu Minister for Finance answered.)

ANSWER

a. Yes sir.

b. The Government of India has accorded the final approval for establishment of National Investment Manufacturing Zone (NIMZ) in five (5) villages of Pamuru Mandal and (1) village in Pedacherlopalli Mandal of Prakasam District in Andhra Pradesh, in an extent of Acs.15,925 with an estimated investment of Rs.43,500 Crores and expected Direct employment of 2,05,000 and indirect employment of 2,92,000.

c. It is proposed to develop NIMZ in three phases till year 2040 and the 1st Phase is proposed to complete in 2015-2020.

మిస్టర్ స్పీకర్ః కదిరి బాబూరావుగారు.

శ్రీ కదిరి బాబూరావు (కనిగిరి): అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో National Investment Manufacturing Zone (NIMZ) ను తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మా గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్రంతో మాట్లాడి, ఎంతో వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గం అయితేనేమి, పక్కనే ఉన్న నెల్లూరు జిల్లాలో ఉన్న ఉదయగిరి నియోజకవర్గం గాని, ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో వెనుకబడి ఉన్న ఈ ప్రాంతంలో ఎప్పుడూ వలసలు పోతుంటారు. అటువంటి పరిస్థితిలో ఈ National Investment Manufacturing Zone (NIMZ) వస్తే, వలసలు ఆగిపోయి, అక్కడ ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, 5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలుంటాయనే ఉద్దేశంతో National Investment Manufacturing Zone (NIMZ) ని మా ప్రకాశం జిల్లాకు ఇవ్వటం గాని, అదేవిధంగా నా నియోజకవర్గమైన కనిగిరిలో దీనిని నెలకొల్పడానికి గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రకాశం జిల్లా తరపున, మా నియోజకవర్గ ప్రజల తరపున, మా తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇది ఎంత త్వరలో అయితే అంత మంచిదని మేమంతా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నాము.

అంతేగాకుండా ఆ ప్రాంతంలో వలసలు ఆగిపోవాలంటే ముఖ్యంగా National Investment Manufacturing Zone (NIMZ) అనేది చాలా ముఖ్యం. ఇప్పటి వరకూ ఆ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధికీ నోచుకోని పరిస్థితిలో National Investment Manufacturing Zone (NIMZ) వస్తే ఆ ప్రాంత ప్రజలు గాని, అక్కడున్న వాళ్లకు గాని చాలా ఉద్యోగ అవకాశాలు వచ్చి, వలసలు ఆగిపోవడానికి ఆస్కారం ఉంది కాబట్టి, దీనికి ఈ సంవత్సరంలో బడ్జెట్ ఏమైనా కేటాయించారా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. ఎంత త్వరగా అయితే అంత మంచిదని మేము ఆశిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: రామారావుగారు.

శ్రీ పోతుల రామారావు (కందుకూరు): అధ్యక్షా, National Investment Manufacturing Zone (NIMZ) 2013 -2014 వ సంవత్సరంలో అప్పటి కేంద్రప్రభుత్వం మన రాష్ట్రానికి కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు సర్వేకే పరిమితమైంది. మిగతా రాష్ట్రాలలో ఎంతో కొంత దానికి ప్రోగ్రెస్ ఉంది, కొన్ని మౌలిక సదుపాయాలు అక్కడ జరుగుతున్నాయి. కానీ మా జిల్లా మిగతా మౌలిక సదుపాయాలలో కూడా వెనుకబడి ఉంది. కనీసం ఇంతకుముందు కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన ఈ National Investment Manufacturing Zone (NIMZ) కైనా సరే మన రాష్ట్ర ప్రభుత్వం దీనిమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కేంద్రప్రభుత్వం నుంచి రావలసిన నిధులను సేకరించి తొందరగా ఈ పనులు మొదలుపెట్టాలని, తర్వాత NIMZ మరియు రామాయపట్నం పోర్టును రెండింటినీ అనుసంధానం చేసి మా జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుదామనే ఒక ఆలోచన ఇంతకుముందు ఉండేది, ఇప్పుడు రామాయపట్నం

పోర్టు గురించి కూడా ఏమైనా ప్రత్యేక ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా? ఇంతకుముందు అయితే కేంద్రప్రభుత్వమే ప్రత్యేకించి దీనిని చేపట్టాలని ఒక ఆలోచన ఉండేది, ఇప్పుడు పరిస్థితి ఏంటి అనేది కూడా తెలపాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**9.20am (3)**

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ...

**శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి)**ః అధ్యక్షా, 2015 పదవ నెలలో మనకి కేంద్ర ప్రభుత్వం నుండి సిగ్నల్ వచ్చింది. అప్రూవ్ చేశారు. అంచేత, కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వమూ కలిపి ఒక ప్రాజెక్టుని భారీ ఎత్తున చేపట్టాలనే ఉద్దేశంతో ఒక కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీనిని 3 phases కింద డివైడ్ చేశారు. మూడు ఫేజుల్లో first phase 2016-2020 వరకు రూ.50,000 కోట్లు ఇన్వెస్ట్‌మెంట్, 10,000 పైచిలుకు ఎంప్లాయ్‌మెంట్, రెండవ ఫేజ్‌లో 2021-2030 వరకు రూ.19,000 కోట్లు, దాదాపు 31000 ఎంప్లాయ్‌మెంట్ జరుగుతుంది. Third phase 2031-2040 సంవత్సరాల్లో దాదాపు రూ.19,700 కోట్లు. మొత్తం 20 సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలి. S.P.V. already registered. S.P.V. ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇప్పటికే APIIC land clearance కూడా ఉంది. కొంత ల్యాండ్ acquire చేయాలి. కొంత ల్యాండ్ గవర్నమెంట్ దగ్గర నుండి తీసుకోవాలి. కొంత ల్యాండ్ వాళ్ల చేతుల్లో ఉంది కాబట్టి, SPV register అయ్యింది కాబట్టి, immediate గా take up చేస్తారు. Delay ఏమీ ఉండదు. కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం షేరింగ్ కూడా ఉంది. దానిలో కేంద్రప్రభుత్వం 37 శాతం, రాష్ట్రప్రభుత్వం 63 శాతం ఉంది. అంచేత, రాష్ట్రప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్రప్రభుత్వం ఈ ప్రతిపాదనను 10వ నెలలో అప్రూవ్ చేశారు. Backward Area కాబట్టి, Government is very serious about the Project. దీన్ని 3 phases లో complete చేయాలి. వెంటనే మొదలు పెట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Question No.2361, Minister for finance.

ప్రశ్న నెం.2361 (143)

సర్వశ్రీ/కుమారి
బుగ్గన రాజేంద్రనాధ్ రెడ్డి,
భూమా అఖిల ప్రియ,
కోన రఘుపతి,
బుద్దా రాజశేఖర రెడ్డి,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) ప్రత్యేక అభివృద్ధి నిధి(ఎస్‌డిఎఫ్) పై గత బడ్జెటు సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఏదేని చర్చ జరిపిందా ;

బి) సదరు నిధులను మంజూరు చేయడానికి గల విధివిధానాలేమిటి ;

సి) సదరు నిధులను శాసనసభ సభ్యులకు మాత్రమే కేటాయిస్తున్నారా లేదా ఇతరులకు కూడా కేటాయిస్తున్నారా ; అయితే, అందుకు గల ప్రతి స్పందన ఏమిటి ;

డి) ఒక్కో సభ్యునికి కేటాయించిన మొత్తంతోపాటు ఇప్పటి వరకు సదరు నిధులు కేటాయించబడినట్టి శాసనసభ సభ్యుల సంఖ్య, ఒక్కొక్కరికి కేటాయించిన మొత్తంతోపాటు సదరు నిధులు కేటాయించబడినట్టి ఇతరుల సంఖ్య ఎంత ; అందుకు సంబంధించిన నియోజక వర్గం వారీ వివరాలు ఏమిటి ?

సమాధానం

ఆర్థిక శాఖామాత్యులు (శ్రీ యనమల రామకృష్ణుడు) :

ఎ) లేదండీ.

బి) అభివృద్ధి పనుల కోసం గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయం మేరకు నిధులను మంజూరు చేయడమయింది.

సి) అభివృద్ధి పనుల కోసం రాష్ట్రంలోని అవసరత మరియు ఆవశ్యకత ఆధారంగా గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయిస్తారు.

డి) 74 మంది ఎం.ఎల్.ఏ.లు, ఎం.ఎల్.సి.లకు రూ.2.00 కోట్ల చొప్పున నిధులను విడుదల చేయడమయింది. ఇతరులకు రూ. 54.50 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

మిస్టర్ స్పీకర్: రాజేంద్రనాథ్ రెడ్డి గారూ...

శ్రీ బి.రాజేంద్రనాథ్‌రెడ్డి (డోన్): ధన్యవాదాలు అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం చూసినట్లైతే, నియోజకవర్గ అభివృద్ధి కోసం, 74 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రూ.2.00 కోట్ల చొప్పున, ఇతరులకు దాదాపు 24 మందికి రూ.54.50 కోట్లు ఇచ్చినట్లు కనిపిస్తూ ఉంది. ఇది గమనించినట్లైతే, ఈ మొత్తం కూడా ప్రతి ఒక్కరూ దాదాపు 74+24=98 నియోజకవర్గాలను గమనించినట్లైతే పూర్తిగా ఒకే పార్టీకి చెందిన వాళ్లు, అధికారపార్టీకి చెందిన వాళ్లు, అదేవిధంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాకుండా, ఎక్స్ఎమ్మెల్యేలు, ఎక్స్ఎమ్మెల్సీలు, కాబోయే ఎమ్మెల్యేలు అని ఎవరిని అనుకుంటున్నారో... వారందరూ కూడా అధ్యక్షా.

(ట్రెజరీబెంచెస్ నుంచి అభ్యంతరాలు తెలియజేశారు)

దీనిని మనం ఒకసారి గమనించినట్లైతే, Legislature Work... గత 25, 30 సంవత్సరాలుగా శాసనసభ చేయాల్సిన పని ఎక్కువ భాగం (Executive) గా మారుతున్నది. 25, 30 సంవత్సరాలుగా consistant గా జరుగుతోంది. 25, 30 సంవత్సరాల నుంచి ఎవరైతే ఉన్నారో వారందరూ ఇందులో భాగస్వాములే. యాక్చువల్‌గా ఈ నియోజకవర్గ అభివృద్ధి చూసుకున్నప్పుడు ఎంపీ లాడ్స్, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన Local Area, Assembly Constituency Development Fund లో బేసిక్‌గా ఏమిచెబుతున్నారంటే, చిన్న చిన్న capital oriented works ఏవైతే ఉంటాయో, రెగ్యులర్‌గా ఎంపీలను గానీ, ఎమ్మెల్యేలను గానీ..., ప్రజాప్రతినిధులను ప్రజలందరూ రెప్రజెంట్ చేస్తుంటారు కాబట్టి, ఎంతో కొంత వాళ్లకి సమాధానం చెప్పే బాధ్యత ఉంటుంది కనుక ఈ ప్రొవిజన్ ప్రారంభమైంది. అధ్యక్షా, ఒకసారి

గమనించినట్లైతే, కేరళ రాష్ట్రంలో ఏ పార్టీకి చెందినవాళ్ళైనా కూడా ఒక్కసారి ఎన్నికైనా, శాసనసభ్యునికి సంవత్సరానికి రూ.5 కోట్లు ఇస్తున్నారు. దిల్లీ రాష్ట్రాన్ని చూసినట్లైతే ఐదు సంవత్సరాల క్రితం రూ.1 కోటి ఉండేది. దానిని క్రమక్రమంగా రూ.1.4 కోట్లు పెంచారు. తరువాత రూ.1.9 కోట్లకు పెంచారు. ఈరోజు రూ.4 కోట్లు ప్రతి సంవత్సరం ఇస్తున్నారు.

తమిళనాడు రాష్ట్రాన్ని చూసినట్లైతే రూ.1.75 కోట్ల నుంచి రూ.2 కోట్లు ఈరోజు ఇస్తున్నారు. ఒడిశా చూసినట్లైతే రూ.5 లక్షలతో 20 సంవత్సరాల క్రితం మొదలైనది ఈరోజు దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్లు ఇస్తున్నారు. బిహార్ రాష్ట్రాన్ని గమనించినట్లైతే ఇంతకు ముందు రూ.1 కోటి ఇచ్చి మధ్యలో ఆపేసి, ఆ తరువాత ముఖ్యమంత్రి గారు కూడా దానిని గమనించి ఈరోజు రూ.2 కోట్లకు పెంచారు. మహారాష్ట్రను చూసినట్లైతే రూ.1.5 కోట్ల నుంచి రూ.3 కోట్లు ఇస్తున్నారు. ఇవన్నీ గమనించినట్లైతే, ఒక కేంద్రం అనుకోండి, వివిధ రాష్ట్రాలు అనుకోండి అందరు కూడా క్రమ క్రమంగా నిధులను పెంచుతూపోతున్నారు. పెంచేదే కాకుండా ప్రతి ఒక్కరికి దీనిని అందుబాటులో పెడుతున్నారు ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తప్ప.

మూడు, నాలుగు రోజుల క్రితం మన ప్రక్క రాష్ట్రం నిజామాబాద్ ఎంపీ శ్రీమతి కె.కవిత గారు దిల్లీలో చాలా చక్కనైన సమాధానం ఇచ్చారు. ఆమెను ఒక సీనియర్ జర్నలిస్ట్ అడిగినప్పుడు  కాంటెక్స్ట్ కొద్దిగా వేరే అయినా  కూడా ఎంపీలకు, ఎమ్మెల్యేలకు సంబంధించిన ఫండ్స్, వేతనాల విషయంలో ఆమె ఎంత చక్కగా చెప్పారంటే, 'మీరు దిల్లీలో కూర్చున్నారు, చాలా చెబుతున్నారని, ప్రజా ప్రతినిధులు ఎప్పుడైతే ప్రజలలోకి వెళుతున్నారో ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటే ఎంత కష్టమనేది మనకు అర్థం అవుతోంది.  ప్రజల దగ్గరకు వెళ్లినపుడు  ఒక్కొక్కచోట కొంతమంది  దాదాపు పెళ్లి చేసుకునే దగ్గర నుంచి గుడి కట్టడం, నీళ్ల కొళాయిల గురించి  కాలువల గురించి అడుగుతుంటారు. బ్యూరోక్రాట్స్  మాదిరిగా మాకు సంబంధం లేదని దులుపుకోపోవడానికి వీలు పడదు. ఎంతో కొంత బాధ్యత కచ్చితంగా మోసుకోవాల్సి వస్తుంది కానీ మీరు పైన చెప్పినట్లుగా అంత సులభంగా ఉండదని చెప్పారు.

మన రాష్ట్రానికి వస్తే ఒకప్రక్క నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ [Assembly Constituency Development Programme (ACDP)] తీసేసి Special Development Fund పెట్టారు.  ఆ SDF ను కూడా మనం గమనించినట్లైతే, కేవలం దీని ఉద్దేశం ఒకటే, Assembly Constituency Development Programme (ACDP) ఫండ్ పెడితే 175 ఎమ్మెల్యేలకు ఇవ్వాల్సి వస్తుందని, దానిని తీసేసి ఎస్‌డిఎఫ్ పెడితే మనకు నచ్చిన వాళ్లకు మాత్రమే. . .

మిస్టర్ స్పీకర్ : ఓ.కే.

శ్రీ బి.రాజేంద్రనాథ్‌రెడ్డి : ఒక్క నిమిషం అధ్యక్షా, last important point sir. ఎందుకంటే బడ్జెట్, చాలా ముఖ్యమైనది అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు వ్యక్తం చేయబడ్డాయి)

మనం బడ్జెట్‌ను గమనించినట్లైతే గత సంవత్సరంలో రూ.387 కోట్లు కేటాయించారు. అందులో Rs.200 crores already disbursement జరిగింది. ఈ సంవత్సరంలో రూ.354 కోట్లు కేటాయించారు.

మిస్టర్ స్పీకర్ : దేనిగురించి మాట్లాడుతున్నారు మీరు?

శ్రీ బి.రాజేంద్రనాథ్‌రెడ్డి : రూ.354 కోట్లు కేటాయించినప్పుడు బడ్జెట్ స్పీచ్‌లో మంత్రివర్యులు కనీసం మెన్షన్ కూడా చేయలేదంటే దాని ఉద్దేశం ఏమని మనం ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. మా నియోజకవర్గానికి వస్తే కొత్తగా 'ఇన్‌చార్జ్' సృష్టించారు. ఈ ఇన్‌చార్జ్ అనేది ఏమైనా కాన్‌స్టిట్యూషనల్ పోస్టా లేక ఇది ఏమైనా హక్కా? రైట్ రాయల్‌గా ప్రజల కోరికపై గెలిచిన ఎమ్మెల్యేలకు ఎటువంటి సౌకర్యాలు లేకుండా, ఇన్‌చార్జీలు ఎప్పుడో ఓడిపోయినవాళ్లు, ప్రస్తుతం ఓడిపోయినవాళ్లు, రేపు గెలుస్తానని అనుకున్న వాళ్లు, వారందరికి ఇన్ని వసతులు కల్పించడం ఎంతవరకు రాజ్యాంగపరమైనది అధ్యక్షా?

MR.SPEAKER: O.K., put your question.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి : ఇది ఇంకొక ఉదాహరణ అధ్యక్షా. మీకు సంబంధించిన మంత్రివర్యులే నాతోపాటు ఒకసారి ఒక Education Tour పై లండన్‌కు వెళ్లాం. మీ మంత్రి గారు ఉండగా కేంద్రంలో ఉండే సీనియర్ మోస్ట్ నాయకుడి కొడుకు మరియు ప్రక్క రాష్ట్రం ఎమ్మెల్యే కూడా వచ్చారు. మా ముగ్గురి మధ్య జరిగిన చర్చలో కర్నాటక రాష్ట్రంలో ఈవిధంగా ఉందని, ఏపీలో లేదని అన్నప్పుడు, మన మంత్రిగారితో తానేమన్నాడంటే 'అయ్యా, ఇది చాలా తప్పు, ఈవిధంగా ఉందంటే ఆశ్చర్యంగా ఉంది, మీరు గుర్తు పెట్టుకోవాలి, ముఖ్యమంత్రి అంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రి గానీ, తెలుగుదేశం పార్టీకి మాత్రం ముఖ్యమంత్రి కాదు' అని వారు చెప్పారు. అధ్యక్షా, గౌరవ రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడు, CMRF కి వెళ్ళాలంటే అందరూ ఇబ్బంది పడుతున్నారని, ప్రతీసారీ ఎమ్మెల్యేనూ, ముఖ్యమంత్రినీ కలవాలంటే ఇబ్బందవుతుందన్న ఆలోచనతో ఆరోజు 'ఆరోగ్యశ్రీ' పెట్టి అందరికీ.., ప్రతీ ఒక్కరికీ కుల, మత బేధాలు లేకుండా, పార్టీ బేధాలు లేకుండా....(మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

MR. SPEAKER : He has completed his supplementary.

(ఆ సందర్భంలో ప్రధాన సచేతక్ శ్రీ కాలవ శ్రీనివాసులు గారు తమకు మైకు ఇవ్వాల్సిందిగా కోరారు)

MR. SPEAKER : Yes.

(ప్రతిపక్ష సభ్యుడు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి వారి స్థానంలో లేచి నిలబడి తమ సభ్యుడు సప్లిమెంటరీ పూర్తి చేసేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

సప్లిమెంటరీ కోసం తరవాత ఇస్తానండీ. ఎస్, శ్రీనివాసులు గారూ..

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం) : అధ్యక్షా, రాజేంద్రనాథ్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గారి విచక్షణాధికారాల్ని గానీ, లేదా ముఖ్యమంత్రి గారు ప్రజా ప్రయోజనాలను ఆశించి, లేదా ఆయా ప్రాంతాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు లేదా ఇతర సేవాసంస్థల వాళ్ళో ఎవరైనా వారిని అప్రోచ్ అయినప్పుడు, ఆయన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులివ్వడం సహజంగా జరిగే కార్యక్రమం. గతంలో కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ, లేదా అంతకు ముందు రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ విచ్చలవిడిగా ఎవరికి పడితే వారికి నిధులిచ్చారు. ఈ ముఖ్యమంత్రి గారు అలా ఇవ్వడం లేదు. అక్కడ ప్రజల అవసరాలేమిటి అన్నది గమనించి వాటికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడానికి మాత్రమే నిధులిస్తున్నారు తప్ప ఇష్టమొచ్చినట్లు ఇవ్వడం లేదు.

**9.30 AM (4)**

ముఖ్యమంత్రి గారికి అధికారాలుంటాయి. నా నియోజకవర్గంలో గతంలో కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దాదాపు రూ.80 కోట్లు SDF నిధులిచ్చారు. నేను శాసనసభ్యుడిగా అయిన తరువాత కూడా దాదాపు రూ.15 కోట్ల నిధులు మురిగిపోయాయి. పనులు ఎక్కడా ప్రారంభం కాలేదు కాబట్టి ఆటోమ్యాటిక్‌గా ఆ నిధులన్నీ కూడా మురిగిపోయాయి. ఒక్క నా నియోజకవర్గం రాయదుర్గం మునిసిపాలిటీలోనే రూ.5 కోట్ల నిధులు వృథా అయిపోయాయి. ఎక్కడా కూడా పనులు ప్రారంభించలేదు అంటే ఒక ప్రాతిపదిక, ప్రతిపాదనలు లేకుండా, ప్రజా అవసరాలు గుర్తించకుండా కేవలం రాజకీయ అవసరాల కోసం, కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి గతంలో ముఖ్యమంత్రులు ప్రభుత్వ నిధులను ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేశారు. ఈ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఎక్కడ అవసరం ఉంటే అక్కడ మాత్రమే ప్రభుత్వ నిధులను వెచ్చిస్తుంది తప్ప, ఇష్టారాజ్యంగా వ్యవహరించడం లేదు. దయచేసి దానిని సభ్యులు అర్థం చేసుకోవాలి. మీరు

ఎవరైనాసరే మాట్లాడేటప్పుడు ముఖ్యమంత్రి గారు నిధులు ఇవ్వరని, ఎవరడిగినా నిధులు మంజూరు చేయరని మాట్లాడటం కరెక్ట్ కాదు. దయచేసి అర్థం చేసుకోండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మీరు కూడా ముఖ్యమంత్రి గారిని కలవవచ్చు. మా నియోజకవర్గంలో ఈ సమస్యలున్నాయని మీరు చెప్పవచ్చు. సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు కూడా వినతి పత్రాలు ఇవ్వవచ్చు. ఆయనకు కూడా నిధులను మంజూరు చేస్తున్నారు. ఎక్కడ కూడా పక్షపాతంతో వ్యవహరించడం లేదు.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు 'అబ్బా' అని అన్నారు)

ప్రజలకు ఏదో ఒక చెడు సంకేతాన్ని పంపించడానికి, రాజకీయపరమైన ప్రయోజనాలకు మాత్రమే పెద్దపీట వేస్తున్నారనే ఒక దుష్ప్రచారాన్ని సాగించడానికి ఈ రకమైన నిందారోపణలు చేయడానికి పవిత్రమైన శాసనసభను దయచేసి ఉపయోగించుకోవద్దని మీ ద్వారా వాళ్లకు (ప్రతిపక్షంను ఉద్దేశించి) విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

MR.SPEAKER: Rajasekhar Reddy garu.

శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి (శ్రీశైలం): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్ కాబట్టి కొంచెం సమయం ఎక్కువగా ఇవ్వండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : అన్ని ముఖ్యమైన సబ్జెక్ట్సే. Every item in the Agenda is important.

శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి : ఇది రాష్ట్రంలోనున్న 175 మంది శాసనసభ్యులకు సంబంధించిన విషయం అధ్యక్షా. రేపు వారు వీరు కావచ్చు, వీరు వారు కావచ్చు.

(కొంతమంది అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

MR.SPEAKER: Put your supplementary.

శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి : 175 మంది శాసనసభ్యులకు సంబంధించిన విషయం వాస్తవమే కదా? మంత్రి గారు సమాధానాలు ఇచ్చారు, విన్నాం. ఈరోజు వాస్తవంగా ఒక శాసనసభ్యునిగా రావాలంటే నియోజకవర్గ స్థాయిల్లో ఆ వ్యక్తి ఎంత కష్టపడుతుంటాడో గెలిచి వచ్చిన ఇక్కడ ఉండే సభ్యులందరికీ తెలుసు అధ్యక్షా.

నిత్యం ప్రజలతో ఉండి, వారితో మమేకమై ఉంటే తప్ప శాసనసభకు వచ్చే పరిస్థితి ఉండదు. ఆ వ్యక్తిని గెలిపించిన తరువాత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారు. ఈ సభకు పంపారంటే ఆ వ్యక్తిపై ఉన్న విశ్వాసంతోనే పంపిస్తారు. ఏదైనా పార్టీ అధికారంలోకి రావచ్చు. కానీ అక్కడ ఉన్న వ్యక్తుల మీద విశ్వాసంతో, ఈ అభ్యర్థి అయితే మాకు సహాయం చేయగలడు అని ఎంతో నమ్మకం పెట్టుకొని ఈ సభకు మనలను పంపించారు. కానీ ఈరోజు ఏమి జరుగుతోంది? పక్షపాతం చూపించే పరిస్థితి ఉంది. అంటే శాసనసభ్యుల హక్కులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఈ సభకు ఉంది. ఏ ప్రభుత్వంలో ఏ పార్టీ అయినా అధికారంలోకి రానీ, శాసనసభ్యులకు ఉండాల్సిన హక్కులను కాపాడాల్సిన బాధ్యత తండ్రి స్థానంలో ఉన్న మీకు ఉంది అధ్యక్షా. మీరు కూడా గుర్తుపెట్టుకొని చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది అధ్యక్షా. ఈరోజు ఒక సర్పంచ్ స్థాయి శాసనసభ్యులకు లేదా అధ్యక్షా? శాసనసభ్యుడు దాదాపు రెండు లక్షల ఓటర్లకు ప్రతినిధిగా ఉండి, దాదాపు మూడు, నాలుగు లక్షల ప్రజలకు ప్రతినిధిగా ఉండి ఈరోజు ఏమీ చేయలేని పరిస్థితిలో శాసనసభ్యులు ఉంటే, శాసనసభ్యులుగా మేము రావడం ఎందుకు? ఏమి అవసరం?

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మీకు (అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి) అవకాశం వచ్చినపుడు మాట్లాడుదురు. మీ గురించి, మా గురించి చెబుతున్నాను. అధికారపక్ష పార్టీ, ప్రతిపక్ష పార్టీ కాదు, అందరి గురించి చెబుతున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

రేపు మీరు (అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి) కూడా ఇక్కడకు రావచ్చు (ప్రతిపక్షం కూర్చునే స్థానం చూపిస్తూ). ఈ విషయాలు మనం దృష్టిలో పెట్టుకోవాల్సిన బాధ్యత ఉంది అధ్యక్షా. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేకపోతే వారిని మానసికంగా, ఇంకోరకంగా ఎలా దెబ్బతీయవచ్చో, రకరకాలుగా ఇబ్బంది పెట్టి, ఆ తరువాత ప్రలోభాలు పెట్టి ప్రక్క పార్టీలోకి. . .

MR.SPEAKER: Don't interpret your own, please come to the supplementaries.

శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి : ఈరోజు శాసనసభ్యునికి ఉండాల్సిన హక్కులను ప్రాథమిక హక్కులలో చేర్చాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలకు ఉంది అధ్యక్షా. శాసనసభ్యులు గెల్చివస్తే ముఖ్యమంత్రి స్థానంలో ఏ పార్టీ అయినాసరే ఒక అభ్యర్థి ఉంటాడు. శాసనసభ్యులు ఎంత కష్టపడి సభకు వస్తారో, ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి వస్తారన్నది ప్రతి శాసనసభ్యునికి తెలుసు. మొన్నటికి మొన్న ప్రక్క రాష్ట్రంలో కోటిన్నర రూపాయలు ఉండేది మూడు కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రం చేసింది. అక్కడ సీఎం కేసిఆర్ గారు జీతాలు పెంచే విషయంలో

గానీ, నిధులు ఇచ్చే విషయంలో గానీ క్లియర్‌గా చెబుతున్నారు. ముఖ్యమంత్రికి అధికారాలుంటాయని ఇప్పుడే సభ్యులు శ్రీనివాసులు గారు చెప్పారు. ఓకే మంచిదే అధ్యక్షా. ఆయన Special Development Funds (SDF) లో నుంచి ఎవరికైనా ఇవ్వవచ్చు. దానికి అభ్యంతరం లేదు. కానీ మా తట్ట లాక్కొని వేరే వారికి పంచడం మంచిదా? మాకు పెట్టిన అన్నంను పక్కనోల్లకు ఇవ్వడం మంచిదా?

MR.SPEAKER: Please conclude.

శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ముగిస్తాను, మా బాధలు మీ ద్వారా ప్రభుత్వానికి చెప్పాల్సిన బాధ్యత ఉంది. దీనిని చట్టం చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. చట్టం చేసి, ఏ ప్రభుత్వం వచ్చినా సరే తప్పకుండా శాసనసభ్యులకు ఉండే హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకొని ఈ ప్రభుత్వాన్ని ఆ దారి మళ్ళించే...

(బెల్)

ఇంకొక్క విషయం అధ్యక్షా.

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: Ramachandra Reddy garu.

శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి (పుంగనూరు): అధ్యక్షా, ఈరోజు ఇన్‌చార్జీల పేరుతో జీ.ఓలు కూడా వస్తున్నాయి. అవి వచ్చేదే కాకుండా ఎవరైతే ఓడిపోతారో ఇన్‌చార్జీల పేరుతో వారందరికీ అన్ని హక్కులను ఈ ప్రభుత్వం కల్పిస్తోంది.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఇందాక సభ్యులు శ్రీనివాసులు గారు చెప్పినట్లు Special Development Funds (SDF) ఎన్ని కోట్లు అయినా ఇచ్చుకోండి, ముఖ్యమంత్రి గారి దగ్గర నిధులు పెట్టుకోండి మేము వద్దనలేదు. కానీ ప్రక్క రాష్ట్రంలో ఒక్కొక్క శాసనసభ్యునికి రూ.3 కోట్లు ఇస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రులు ఏ శాసనసభ్యునికి నిధులు cancel చేయలేదు. ఈసారి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత నిధులను తీసివేయడం చాలా దారుణం. శాసనసభ్యులందరికి కూడా రూ.3 కోట్లు నిధులు కేటాయించమని నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేకాకుండా ఇన్‌చార్జ్‌ల పేరుతో ఇచ్చిన వ్యక్తులు గతంలో ఎన్నికలలో ఎవరు కూడా గెలవలేదు. వచ్చే ఎన్నికలలో కూడా గెలవరు. మీరు రాజకీయం చేయడం కోసం, అభాసుపాలు కావడం కోసం ఇన్‌చార్జ్‌ల పేరుతో జీ.ఓలు ఇస్తున్నారంటే ఇంతకన్నా దారుణం ఏదీ లేదు.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఫలాన దానికి నిధులు కావాలని గౌరవ ముఖ్యమంత్రి వర్యులకు రెప్రజెంటేషన్ పెట్టుకున్నప్పుడు వారికున్న ఫండ్స్ నిమిత్తం దృష్టిలో పెట్టుకొని మంజూరు చేయడం జరుగుతోంది.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే చిన్నపాటి వాగ్వాదం చోటుచేసుకుంది)

అదికాకుండా ఒక standard procedure ప్రకారం 175 శాసనసభ్యులు కూడా ప్రజాప్రతినిధులుగా ఈ చట్టసభల్లోకి వచ్చిన తరువాత ప్రజలకు answerability ఉంటుంది. ఒక ఎమ్మెల్యే అక్కడికి వెళ్లి మాకు ఒక బోర్, ట్యాప్, చిన్న రోడ్డు, కాలువ కావాలని చెప్పినపుడు ఒక ప్రజా ప్రతినిధి నా దగ్గర నిధులు లేవు, మంజూర్లు లేవు, నేను చేయడానికి అవకాశం లేదంటే అది ప్రజా ప్రతినిధికి కాదు ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వచ్చే పరిస్థితి వస్తుంది.

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

దయచేసి మన దగ్గర ఉన్న నిధులు ఎంత అమౌంట్ అనేది ప్రభుత్వం నిర్ణయించాల్సిన అవసరం ఉంది. అది రూ.50 లక్షలు కావచ్చు కోటి రూపాయలు కావచ్చో, ఐదు కోట్ల రూపాయలు కావచ్చో ఎంతైనా మినిమమ్ అనేది అన్ని నియోజకవర్గాల్లో చేయవలసిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

MR.SPEAKER: Minister for Finance.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, సభ్యులు రెండింటిని క్లబ్ చేస్తున్నారు. ACDP, SDF రెండూ వేరు వేరు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

Wait, wait why are you so hurry.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఆదిమూలపు సురేష్ మైక్ లేకుండా మాట్లాడుతూ 'మూడు బడ్జెట్లు ఇచ్చారు' అని అన్నారు)

ACDP ని గత సంవత్సరం ఇవ్వలేదు, ఈ సంవత్సరం కూడా ఇవ్వడం లేదు. వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో కూడా ఇవ్వము.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

It is very clear with the Government.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

వినండి మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)... Government policy, ప్రభుత్వ ఆలోచన మేరకు ఇస్తాం తప్ప. . .

(అంతరాయం కొనసాగింపు)

వినండి మీరు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బూడి ముత్యాల నాయుడు గారు మైక్ లేకుండా మాట్లాడుతూ 'మీరు ప్రజల నుంచి రాలేదు, ఆ బాధ మీకు తెలియదు, మీరు ప్రజల నుంచి వచ్చి ఉంటే ఆ బాధ తెలిసేది' అని పదే పదే చెబుతూ సభకు అంతరాయం కల్గించసాగారు)

ACDP ఇమ్మని మా శాసనసభ్యులు కూడా అడిగారు. We have categorically said that no ACDP will be given to anyone. ఇది మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) తెలుసుకోవాలి. ACDP Scheme ఉన్నట్లైతే అందరి సభ్యులకు ఆటోమ్యాటిక్‌గా వచ్చేస్తుంది. అందులో difference, discriminations ఉండవు.

(అంతరాయం కొనసాగింపు)

Wait, I will answer all your questions. Let me answer first. Don't cry here. సభ్యులు అడిగిన దానికి మొదటగా సమాధానం చెప్పనీయండి. తరువాత మీరు అడగండి.

**09.40AM. (5)**

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: You will not get chance. ప్లీజ్ కూర్చోండి. లిమిటేషన్ ఉంటుంది దేనికైనా..

( అధికారం ఉంది ఎలాగైనా ఉపయోగిస్తారు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ బూడి ముత్యాలనాయుడు అన్నారు)

శ్రీ యనమల రామకృష్ణుడుః నేను చెప్పిన తరువాత మీరు అడగండి. No ACDP will be given to any Member. గత సంవత్సరం ఇవ్వలేదు. ఈ సంవత్సరం ఇవ్వలేదు. వచ్చే సంవత్సరం కూడా ఇవ్వకపోవచ్చు.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ః మీరు కూర్చోవాలి రవీంద్రనాథ్‌రెడ్డిగారూ.. దయచేసి కూర్చోండి.

(ప్రజల నుంచి వచ్చి ఉంటే మీకు తెలిసేది. మీరు దొడ్డి దారిన వచ్చారు అని శ్రీ బూడి ముత్యాలనాయుడు అన్నారు)

శ్రీ యనమల రామకృష్ణుడుః దాంట్లో ఏవిధమైనటువంటి అనుమానం లేదు. It is a Policy of the Government. రెండవ ఇష్యూ వచ్చేటప్పటికీ SDF….

MR.SPEAKER: You cannot demand for the chance. Please be seated.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

Please be seated.

శ్రీ యనమల రామకృష్ణుడుః గౌరవ సభ్యులు కూర్చోండి కాసేపు..

MR.SPEAKER: You cannot demand. Please be seated.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

శ్రీ యనమల రామకృష్ణుడుః మీరు అడగండి. మీరు అడిగిన తరువాత చెబుతాను.

(మా హక్కులను కాలరాస్తున్నారు అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అరవసాగారు)

ఎందుకట్లా కేకలు వేస్తారు? అడిగిన తరువాత చెబుతాను నేను. O.K. I have answered every thing.

(సార్, సార్ మా హక్కులను కాలరాస్తున్నారు అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అరవసాగారు)

MR.SPEAKER: Question No.2420, Minister for Transport.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, we are staging a walk-out.

(తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవసభాపతి గారిని శ్రీ యనమల రామ కృష్ణుడు గారు కోరారు)

MR.SPEAKER: Yes. One minute please..

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

Sri Yanamala Ramakrishnudu: Let me complete my answer to all Members who raised the issues. అధ్యక్షా, SDF ఉంది. ఎస్.డి.ఎఫ్. గత సంవత్సరం కూడా పెట్టాము. ఈ సంవత్సరం కూడా పెడుతున్నాం.

(ఎక్స్ ఎంఎల్‌ఏల పేర్లు జీవోలో పెట్టారండి అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

గౌరవ ప్రతిపక్షనాయకులు వారి మెంబర్స్‌కి చెప్పాలి. నేను ఆన్సర్ చెబుతుంటే..

MR.SPEAKER: Please carry on..

శ్రీ బూడి ముత్యాలనాయుడు(మైకు లేకుండా): ప్రజల నుంచి వచ్చి ఉంటే మీకు తెలిసేది. మీరు దొడ్డి దారిన వచ్చారు.

శ్రీ యనమల రామకృష్ణుడు: ఆన్సర్ అయిన తరువాత మళ్లీ అడగండి. మళ్లీ చెబుతాను. It is not good on your part.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: Ok. Please

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

శ్రీ యనమల రామకృష్ణుడుః నో ఇట్లా abstruct చేస్తే కూర్చున్న వాళ్లని కూడా సస్పెండ్ చెయ్యవచ్చు. అదేమి ప్రాబ్లమ్ లేదు.

(చెయ్యండి మీకు అలవాటేగా అని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

MR.SPEAKER: Yes. Please…..

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, మీకు ఇన్ఫర్మేషనే చెబుతున్నాను. వద్దంటే మానేస్తాను నేను. మీరు అడిగిన దానికి చెబుతున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకులను కోరుతున్నా. మీ వాళ్లని కొద్దిగా సైలెంట్‌గా ఉండమనండి. మీ వాళ్లకి డబ్బులు అక్కర్లేదు. ఏమీ అక్కర్లేదు. గొడవ చేస్తే సరిపోతుంది. ఇది మంచి పద్ధతి కాదు. అందుచేత no A CDP. SDF వరకూ గత సంవత్సరం రూ.500కోట్లు పెట్టాం. ఈ సంవత్సరం కూడా ఇంచుమించు అంతే పెడుతున్నాం. ఒకవేళ తక్కువైనప్పటికీ కూడా Appropriation బిల్లులో adjustment చేస్తాం, దాంట్లో ప్రాబ్లమ్ లేదు. SDF కి గైడ్‌లైన్స్ లేవు. ఇది పాత ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి సందర్భం. అందుచేత ముఖ్యమంత్రిగారు ఇవి ఎంఎల్ఏలకి ఇవ్వడం లేదు. ఎక్స్ ఎంఎల్ఏలకి ఇవ్వడం లేదు, ఇంఛార్జ్‌లకి ఇవ్వడం లేదు. ఎవరైనా వర్క్స్..

(లిస్ట్‌లో చూడండి అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్..

శ్రీ యనమల రామకృష్ణుడుః రాజుగారూ, మీరు కూర్చోండి నేను చెబుతాను. లిస్ట్ నేను చూడకుండా ఇక్కడ పెట్టం. లిస్ట్ నేను చూస్తాను. గౌరవసభ్యులు నేను లిస్ట్ చూడలేదనుకొని వాళ్లే చూశారనుకుని మాట్లాడుతున్నారు. లిస్ట్ నేను చూస్తాను. వర్క్స్ ఏవైతే ఉన్నాయో, ఆ లిస్ట్‌లో చూస్తే ముఖ్యమంత్రి గారికి లేదు. నాకు లేదు. లిస్ట్‌లో ఉందా? మా పేర్ల మీద ఏమీ లేవే దాంట్లో? అంచేత ఇక్కడ చెప్పేది ఏమిటంటే ఎవరైనా వర్క్స్ కానీ ప్రపోజ్ చేస్తే ఆ వర్క్స్‌కి రూ.2కోట్లు దాటకుండా శాంక్షన్స్ ముఖ్యమంత్రిగారు ఇస్తున్నారు. అందుచేత ఇటువంటి సిస్టం అడిగిన వాళ్లకి ఇస్తున్నారు.

(లిస్ట్‌లో ఇచ్చిన వాళ్లకే ఇవ్వడం లేదు. అడిగిన వాళ్లకేమి ఇస్తారు సార్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ః ఓ.కె., ప్లీజ్..

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, అడక్కపోతే అమ్మైనా పెట్టదు. మీరు అడగలేదు. మీకు ఇవ్వలేదు. మీరు వెళ్లి అడగండి. అడిగిన తరువాత మేం పరిశీలిస్తాం. వర్క్‌లు కరెక్టా, కాదా అని. అప్పుడు ఏమి చెయ్యాలనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది. అందుచేత అడక్కపోతే అమ్మైనా పెట్టదు. మీరు అడగలేదు. మీకు ఇవ్వలేదు. అడిగిన వాళ్లకి ఇచ్చారు. నేను చెబుతున్నాను కదా దాంట్లో నాకు లేదు, ముఖ్యమంత్రిగారికి లేదు లిస్ట్‌లో. కావాలంటే మీరు చూసుకోండి. అందుచేత దీంట్లో ambiguity ఏమీ లేదు. SDF అనేది సి.ఎం.గారి ఇష్టం. సి.ఎం. గారికి మీరు ప్రపోజల్స్ ఇస్తే, అవి పరిశీలించిన తరువాత ఇవ్వాలనుకుంటే ఇస్తారు.

(ఎంఎల్ఏల హక్కులను కాలరాస్తున్నారు సార్ వీళ్లు అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు.)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ప్రజాప్రతినిధులుగా వచ్చే వాళ్లు, ప్రజలకి ఏదన్నా మేలు చెయ్యడానికి ఎంఎల్ఏ అన్న ఒక్క క్వాలిఫికేషన్‌తో ఫండ్స్ ఇస్తారు. గతంలో రాజశేఖర్‌రెడ్డిగారు ఉన్నప్పుడు కూడా..

(మాకు ఏమీ ఇవ్వలేదు అని కొంతమంది అధికారపక్షసభ్యులు అన్నారు)

Assembly Constituency Funds కింద అప్పట్లో ప్రతీ ఎంఎల్ఏకి రూ.50లక్షలు...

(మాకు ఏమీ ఇవ్వలేదు అని కొంతమంది అధికారపక్షసభ్యులు అన్నారు)

ఇచ్చాడు సార్. తెలియకపోతే తెలుసుకో. ఊరికే ఎందుకు మాట్లాడతారు. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడకూడదు. తెలుసుకో. ఊరికే ఎందుకు మాట్లాడతారు. మిడిమిడి జ్ఞానంతో ఎప్పుడూ మాట్లాడకూడదు. మీ చంద్రబాబునాయుడి గారి దగ్గర నుంచి మీదాకా అన్నీ ఇవే అలవాట్లు మీకు. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడతారు.

MR.SPEAKER: Jaganmohan Reddy garu, please confine yourself to the subject.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, పార్లమెంటులో కూడా ఎంపీలకు రూ.5కోట్లు డెవలప్‌మెంట్ ఫండ్ ఇస్తారు. అంటే across the parties. ఫలానా పార్టీ ఫలానా పార్టీ అని తేడాలేకుండా ఏ పార్టీలో ఉన్నాకూడా ఆ ఎంఎల్ఏలకి కానీ, ఆ ఎంపీలకి కానీ వాళ్లు ఎందుకు empower చేస్తారంటే ప్రజలు 2లక్షలమంది ఏపార్టీకి అని సంబంధం లేకుండా ప్రజలు ఓట్లు

వేస్తారు కాబట్టి. కానీ ఈరోజు నేను ఇప్పుడు చంద్రబాబునాయుడు గారు SDF (Special Development Fund) అని చెప్పి, మీరు ఇచ్చిన పేర్లే నేను చదువుతాను. ఇదిగో మీరు ఇచ్చిన జీవోలను కూడా చూపిస్తున్నా.(జీవోలను సభకు చూపించారు).

మిస్టర్ స్పీకర్: మీరు పేర్లు చదవాల్సిన అవసరం లేదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: ఇది వెరీ ఇంపార్టెంట్ సార్.... We are staging a walk-out. ఈ విషయంలో కూడా మేము వాకౌట్...

MR.SPEAKER: That is left you. You cannot read out the names.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎక్స్ ఎంఎల్ఏలు.. (మైకు కట్‌చేయబడింది)

MR.SPEAKER: No you don't go deep into the subject. మీరు క్వశ్చన్‌కి పరిమితం కండి.

(మేము వాకౌట్ చేస్తాం సార్ మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి సార్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

MR.SPEAKER: No, that is left to you.

(ప్రతిపక్షసభ్యులు పోడియం మరియు వెల్‌ని చుట్టుముట్టారు)

MR.SPEAKER: No.....

(ఏమిటి సార్ ఈ అన్యాయం అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మీరు సబ్జెక్ట్ మాట్లాడండి అంతే తప్పితే  వేరే అంశాలు కాదు.

(మా హక్కులను కాలరాస్తున్నారు సార్, ఏమిటీ ఈ అన్యాయం సార్ అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు అన్నారు)

Confined to the subject.

(ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు.)

Please, No.. సబ్జెక్ట్‌కి పరిమితం కండి.

(ఇది దోపిడీల రాజ్యం సార్ అని, జీవోని చూడండి సార్ అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

Please. Don't shout unnecessarily. Leader of the opposition.. Please, Leader of the opposition.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

You cannot behave as you like. Leader of the opposition.

(ఎంఎల్ఏల హక్కులని కాలరాస్తున్నారు సార్ అని పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

దయచేసి కూర్చోండి.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

Please Don't misbehave. Please go back..

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

Go back to your seats.

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

No, please go back to your seats. చెప్పండి.

(జీవోకాపీని ఒకసారి చూడండిసార్ అని జంకె వెంకటరెడ్డిగారు ఇవ్వడానికి ప్రయత్నించారు)

No, You cannot give like that please go..

(పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

Yes, please mention your reason to walk-out, and do whatever you want to do.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఏరకంగా స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ అని పెడుతూ ఎక్కడైతే తెలుగుదేశం పార్టీ వాళ్లు ఓడిపోయారో, తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్‌లుగా ఉన్నారో, తెలుగుదేశం పార్టీ ఎక్స్ఎంఎల్ఏలుగా ఉన్నారో వాళ్ల పేరుతో రిలీజ్ చేసిన మీ అంతట

మీరే ఇచ్చిన లిఖితపూర్వకంగా మీ అంతట మీరే ఇచ్చిన నోటు. ఇదిగో మీరు ఇచ్చిన జీవో కాపీలు(జీవో కాపీలను సభకు చూపించారు) ఇదేమో కందుల నారాయణరెడ్డి ఎక్స్ఎంఎల్ఏ రూ.2కోట్లు ఆయనపేరుతో

మిస్టర్ స్పీకర్ః ఓ.కె.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఎక్ఎంఎల్ఏ ఆయన పేరుతో ఇచ్చిన జీవోకాపీ..(మైకు కట్‌చేయబడింది)

MR.SPEAKER: Please don't go into details.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మైకు కనెక్ట్ చెయ్యాల్సిందిగా కోరసాగారు)
(ప్రతిపక్షసభ్యులచే పోడియం వద్ద అంతరాయం)

MR.SPEAKER: No, you are going beyond the subject.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ః అధ్యక్షా..

MR.SPEAKER: Yes, Shravan Kumar..

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈ..

(ప్రతిపక్షసభ్యులచే పోడియం వద్ద అంతరాయం)

MR.SPEAKER: One minute please..

శ్రీ యనమల రామకృష్ణుడుః గౌరవసభ్యులపేర్లు చదవవలసిన అవసరం లేదు. ఒకసారి హౌస్‌లో పెడితే it is a public document. Everybody knows. What are the facts are there with the government we have released to the House. హౌస్‌లో పెట్టిన తరువాత పబ్లిక్ డాక్యుమెంట్. అందరికీ తెలిసినటువంటిదే. యెస్ మేము ఇచ్చాం అని అంటున్నాం. ఎవరైతే ముఖ్యమంత్రిగారిని ఎస్.డి.ఎఫ్ కింద అప్రోచ్ అయ్యారో వాళ్లందరికీ ఇచ్చాం.ఇచ్చిన లిస్ట్ అంతా పెట్టాం. మళ్లీ మీరు మాకు చెప్పాల్సిన అవసరం లేదు.

(ప్రతిపక్షసభ్యులచే పోడియం వద్ద అంతరాయం)

MR.SPEAKER: Please go back to your seats. No..

శ్రీ యనమల రామకృష్ణుడుః ఎవరైనా ముఖ్యమంత్రిగారిని ఎస్.డి.ఎఫ్ కింద అప్రోచ్ అయినప్పుడు కూడా ఇవ్వాలా, లేదా అనేది ముఖ్యమంత్రిగారు తేలుస్తారు. ఇదేమి కొత్త సంప్రదాయం కాదు. ఎప్పటినుంచో ఉన్నటువంటి సంప్రదాయమే.

(ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడీల రాజ్యం అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః యెస్..శ్రావణ్‌కుమార్..

తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ఏదైతే గౌరవసభ్యులు చెప్పారో, దానిమీద రెండు మూడు విషయాలు మాట్లాడాలని నేను ఛాన్స్ అడిగాను.

(నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: No, please go back, please be seated first. Please..

(నినాదాల కొనసాగింపు)

తెనాలి శ్రావణ్‌కుమార్ః గౌరవసభ్యులు తెలుసుకోవల్సిన అంశం ఏమిటంటే ఇది పార్లమెంటులో గౌరవ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావుగారు ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన పథకం. There are various studies on MP lads, yes, it has to be discontinued అని పార్లమెంటులో చాలా స్టడీస్ ఉన్నాయి

**9.50am (6)**

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు)

SDF అనేది ACDF కాదు. గౌరవ ముఖ్యమంత్రిగారికి డిస్క్రిషన్ ఉంది. ఎవరైతే నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిగారు టూర్లకు వెళ్లినప్పుడు గానీ లేకపోతే సదరు సభ్యులు ఎవరైనా సరే అభ్యర్థిస్తే దాని బట్టి ఇస్తారు. అయితే ఒక్క విషయం స్పష్టం చేస్తున్నాను సార్. ఈ సందర్భంగా ముఖ్యంగా గౌరవ శాసనసభ్యులందరం కూడా గుర్తు పెట్టుకోవాల్సింది.

( అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ఎమ్మెల్యేల హక్కులు కాపాడాలి" అంటూ నినాదాల కొనసాగింపు)

We are not Executive Agencies, we are Legislators. Legislators బాధ్యత చట్టాలు చేయడం. అంతేగానీ ఊర్లు వెళ్లినప్పుడు, మన చేతిలో డబ్బులు ఖర్చు పెట్టాడానికి మనకు అవకాశాలుండవు. Assembly అనేది ఉంటే జరుగుతుంది తప్ప ఈపార్లమెంట్ నిధుల మీద కూడా ఆడిట్ రిపోర్టులు అవన్నీ చూస్తే unspent balances చాలా విపరీతంగా ఉంటున్నాయి.

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలి, సభ్యుల హక్కులను కాపాడాలి " అంటూ నినాదాలు చేయసాగారు)

కాబట్టి మనం ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా మారడం అన్నది కరెక్టు కాదు. మనకు నిధులు కావాలన్నప్పుడు there are various Bodies and various Departments, we can approach them and we can put the proposals, if there is an urgency, this can be brought to the Notice of the Hon'ble Chief Minister, then only it will be considered. Legislatorsకి Executive Agenciesకి ఆ డిఫరెన్స్ అర్థం చేసుకోవాలి. మనమే డైరెక్టుగా ఎక్సిక్యూటివ్ ఏజెన్సీగా మారడం అనేది దురదృష్టకరమైన ఆలోచన విధానమని తెలియజేస్తున్నాను.

(ఆసందర్భంలో జగన్మోహన్‌రెడ్డిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారూ మాట్లాడండీ.. (వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులను ఉద్దేశించి) దయచేసి కూర్చోండీ.......

( వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లారు)

MR.SPEAKER: Be brief please.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ః అధ్యక్షా, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ అని పేరు పెట్టి ఈరకంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అక్కడ ఓడిపోయిన ఎమ్మెల్యేలు లేదా ఆ పార్టీలో ఉన్న ఇన్‌చార్జ్‌లకు ఈరకంగా మీరు జీవోలు ఇష్యూ చేస్తు ఉన్నారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేరు మీద జీవో, కందుల నారాయణ రెడ్డి పేరమ మీద జీవో..... (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్. నౌ క్వశ్చన్ నెం.2420 మినిస్టర్ ఫర్ ట్రాన్స్‌పోర్టు.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు వెల్ మరియు పోడియం వద్దకు వచ్చి శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారితో పాటు కొందరు సభ్యులు "ఎమ్మెల్యేల హక్కుల గురించి మాట్లాడటానికి అవకాశం ఇవ్వరు" అని గౌరవ సభాపతిగారితో మాట్లాడసాగారు)

MR. SPEAKER: No, you can't dictate the Chair. You are misusing the opportunity.

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి, శ్రీ కొరముట్ల శ్రీనివాసులు గారితోపాటు కొందరు సభ్యులు "ఎమ్మెల్యే హక్కులు

కాలరాస్తున్న ప్రభుత్వం, మా హక్కులను మీరు కాపాడాలి. మాకు అన్యాయం జరుగుతోందని గౌరవ సభాపతిగారితో మాట్లాడసాగారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ గో బ్యాక్. నో.. శ్రీ కొరముట్ల శ్రీనివాసులు గారూ, పదేపదే చెబుతున్నా.., వినకపోతే.., మీ ఇష్టం వచ్చినట్లుగా చేయడానికి..., you can't do as you like, you have to follow certain Rules. శ్రీ కొరముట్ల శ్రీనివాసులు గారూ.

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి, శ్రీ కొరముట్ల శ్రీనివాసులు గారూ తోపాటు కొందరు సభ్యులు "మా హక్కులను మీరు కాపాడండి సార్, మీకు బాధ్యత లేదా సార్ అని గౌరవ సభాపతిగారితో మాట్లాడసాగారు)

మీ మొండి పట్టుతో హౌస్ నడవదండీ. We have to follow certain Rules. No, please.

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "మా హక్కులను మీరు కాపాడాలి అంటూ " నినాదాలు చేయసాగారు)

You can't dictate the Chair, you can't dictate the House. ప్లీజ్ దయచేసి కూర్చోండీ.

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "చేతకాని ప్రభుత్వం నశించాలి " అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, చాలా కేటగారికల్‌గా చెప్పాను. ఎస్‌డిఎఫ్ కింద ముఖ్యమంత్రిగారిని ఎవరు అప్రోచ్ అయ్యారో వాళ్లకు అవన్నీ examine చేసి అక్కడ డెవలప్‌మెంట్ యాక్టివిటి చేయడానికి ఇచ్చినటువంటి ప్రపోజల్ వర్క్‌లు. ఆ వర్క్‌లు శాంక్షన్ చేసి ఇచ్చారు. ఒకరికి 50లక్షల రూపాయలు ఇచ్చారు. ఒకరికి రెండు కోట్లు ఇచ్చారు. అంచేత మీరు ఎవరైనా అప్రోచ్ అయ్యారా? అప్రోచ్ అయితే ఇవ్వని వాళ్లు ఎవరైనా ఉన్నారా? ఒకవేళ ఎవరైనా అప్రోచ్ అయితే చెప్పండీ. పరిశీలిస్తాం. అంతేగానీ, అప్రోచ్ కాకుండా మా ఇంటికి తెచ్చి కుంకుమభరిణలు ఇవ్వండీ అంటే ఇవ్వరు. మీరు ముఖ్యమంత్రిగారిని అప్రోచ్ అవ్వండి. అప్రోచ్ అయిన తరువాత పరిశీలిస్తాం తప్ప మా ఇంటికి రండీ మాకు ఇవ్వండీ అంటే అలా ఇవ్వరు. మేమంతా కూడా మా ఎమ్మెల్యేలు గానీ మా నాయకులు గానీ వాళ్లందరూ కూడా అప్రోచ్ అయితే ఇచ్చారు. ఇందుకు బడ్జెట్‌లో 500కోట్ల రూపాయలు అలోకేషన్ చేస్తే 2015-16వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఇచ్చింది రూ.200 కోట్లు మాత్రమే. మిగతా మూడు వందల కోట్ల రూపాయలు మిగతా అన్ని వర్క్‌లకు ఇవ్వడం జరిగింది. అంచేత రాష్ట్ర డెవలప్‌మెంట్‌కు పెట్టిన ఫండ్ తప్ప మీరు ఖర్చు పెట్టుకోవడానికి, మీరు

తీసుకోవడానికి కాదు. అందుకనీ, ఎసిడిపి ఇవ్వకపోవడానికి అదొక కారణం. ఈయొక్క అస్త్రాన్ని ఉపయోగించుకొని వాళ్ల మనుషులు ఇటు రాకుండా చేయడానికి జగన్మోహన్‌రెడ్డిగారు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. అంచేత, వారు వీరు అయ్యేటువంటి అవకాశాలు దగ్గరలో ఉంది. అంచేత వారు వీరు అవ్వకుండా ఇదొక అస్త్రంగా ఉపయోగించుకోవడం తప్ప దీంట్లో వాస్తవాలు లేవు. అది పబ్లిక్ డాక్యుమెంట్. రేపు ప్రెస్‌లో వస్తుంది, అన్ని చోట్ల వస్తుంది. మీరు పేరు పేరు కూడా చదవవలసిన అవసరం లేదు. రెండవది నాకు ఈరోజు Appropriation Bill ఉంది. Appropriation Bill is Constitutional Obligation. దానికి అడ్డు పడటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ బిజినెస్‌ను అడ్డుపడటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇవాళ చాలా ఇంపార్టెంట్ బిజినెస్. మిగతా బిల్లులు ఈరోజు వస్తున్నాయి. Appropriation bill time ప్రకారం తీసుకోవాలి. మళ్లీ ఇక్కడ బిల్లు పాస్ అయిన తరువాత కౌన్సిల్‌లోకి వెళ్లాలి. మీరు స్టాల్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “ఎమ్మెల్యేల హక్కులు కాపాడాలి” అంటూ నినాదాలు చేయసాగారు)

ఈవిధంగా స్టాల్ చేస్తే రూల్స్ ప్రకారం చర్య తీసుకోవాల్సి వస్తుంది.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “సభా సంప్రదాయలను కాపాడాలి” అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డిగారూ.( ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) నో.. మీరు విషయం చెప్పి మీ నిర్ణయం మీరు తీసుకోండి. నో...

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “ఇది చాలా ఘోరం సార్ , పారిపోయిన ప్రభుత్వం సిగ్గు సిగ్గు అంటూ తమ తమ స్థానాలకు వెళ్లి పోయారు)

MR.SPEAKER: The House is adjourned for 10minutes.

(Then, the House is adjourned at 9.56 am)

**ఉ.10.30 (7)**

**(విరామం అనంతరం సభ ఉదయం 10 గంటల 31 నిమిషాలకు మరల సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)**

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెంబర్ 2420 మినిస్టర్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్.... ఫ్రమ్ నౌ ఆన్‌వర్డ్స్ సింగల్ సప్లిమెంటరీస్ ప్లీజ్....

ప్రశ్న నెం.2420 (144) శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) కోవూరు నియోజక వర్గంలోని బుచ్చిరెడ్డిపాలెం బళ్ళారి బొంబాయి జాతీయ రహదారి నుండి బుచ్చిరెడ్డి పాలెం గ్రామం మీదుగా జొన్నవాడ వరకు 4 లైన్ల రోడ్డును వేయడానికి ప్రతిపాదన ఉన్న విషయం వాస్తవమేనా ;

బి) అయితే, ప్రస్తుతం అది ఏ దశలో ఉన్నది ;

సి) టెండర్లను ఎప్పటిలోగా పిలవడమవుతుంది ;

డి) మంజూరు చేసిన నిధుల పరిమాణం ఎంత ?

శ్రీ సిద్దా రాఘవరావు (రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి)

సమాధానం

ఎ) లేదండీ.

బి, సి, & డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.శ్రీనివాసులు రెడ్డి (కోవూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా, జొన్నవాడలో శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం దక్షిణ భారతదేశంలోనే చాలా ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం. దీనికి కేంద్రం నుంచి కూడా టెంపుల్ టూరిజం కింద ఐదు కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చాం. ఆ నిధులతో దేవాలయ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం. నిత్యం వేలాదిమంది భక్తులు ఆ దేవాలయాన్ని సందర్శిస్తున్న పరిస్థితుల్లో నాకు తెలిసినంతవరకు మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోనే బళ్లారి బాంబేహైవేను నేషనల్ హైవే 67 కింద సిమెంటు రోడ్డుగా రూపొందించడం జరిగింది. అది బుచ్చిరెడ్డిపాలెం నుంచి నెల్లూరు వరకు వస్తున్న ఆ రోడ్డుకు ప్యారలల్‌గా నెల్లూరు మునిసిపల్ కార్పోరేషన్ లిమిట్ నుంచి నా నియోజకవర్గమైన కోవూరులోని పెన్నా నది వరకు నాలుగులైన్ల రోడ్డు వేయడం జరిగింది. ఆ నాలుగులైన్ల రోడ్డును జొన్నవాడ మీదుగా బుచ్చిరెడ్డిపాలెం వరకు దాదాపు 8 కిలోమీటర్లు వేయగలిగితే ఆ దేవస్థానానికి విచ్చేస్తున్న భక్తులతో పాటు ఎగువ ప్రాంతంలోని ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అంతేగాకుండా ఆ ప్రాంతం నుండి రాయలసీమ

ప్రాంతానికి వెళ్లే వారికి కూడా ఎంతో ఉపయోగపడే ఈ రోడ్డు గురించి మంత్రి గారు పరిశీలన చేసి నాలుగు లైన్ల రోడ్డుగా దానిని అభివృద్ధి చేయడానికి తగినచర్యలు తీసుకోవాలని సవినయంగా మీ ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సిద్ధా రాఘవ రావు (దర్శి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడ రోడ్డు ఆల్‌రెడీ 8.80 కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డుగా ఉంది.దానికి 2015-16 సంవత్సరానికి గాను ఈ మధ్యనే రూ. రెండు కోట్లు ఖర్చు పెట్టి మరమ్మతులు కూడా చేయటం జరిగింది. ఇది టూరిజమ్ మరియు పిల్‌గ్రిమ్ సెంటర్ కాబట్టి దానిని నాలుగులైన్ల రోడ్డుగా మార్చే విషయంలో పరిశీలన చేసి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని రోడ్లన్నింటినీ గత 22 నెలలుగా ఒక క్రమపద్ధతిలోకి తీసుకురావడానికి దశలవారీగా ముందుకెళ్తున్నాం.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెంబర్ 2207 మినిస్టర్ ఫర్ హెచ్ ఆర్‌డి....

ప్రశ్న నెం. 2207 (145)

సర్వశ్రీ
అనిల్ కుమార్ పోలుబోయిన,
రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు,
రాజన్నదొర పీడిక,
రాచమల్లు శివప్రసాద రెడ్డి,
కంబల జోగులు,

ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :-

ఎ) స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా 2016, మార్చి నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రాథమిక సదుపాయాలను సమకూర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ;

బి) ప్రభుత్వ పాఠశాలల్లోని మరుగుదొడ్లు శిధిలావస్థలో ఉన్నాయన్న విషయం, అట్టి పాఠశాలల్లో ప్రాధమిక సదుపాయాలు లేవన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ; అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ;

సి) అట్టి పాఠశాలల నియోజకవర్గం వారీ వివరాలు ఏమిటి ?

(శ్రీ గంటా శ్రీనివాసరావు (మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి)

సమాధానం

ఎ) క్రింది విధంగా 2014-15 సంవత్సరంలో పాఠశాలల్లో 12915 కొత్త మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయడమయింది.

| | | | |
|---|---|---|---|
| (i) | స్వచ్ఛ భారత్ స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం | - | 3500 |
| (ii) | గౌరవ ప్రధానమంత్రిగారి స్వచ్ఛ భారత్ కోష్ | - | 187 |
| (iii) | ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేటు రంగం | - | 9228 |

-2-

మిస్టర్ స్పీకర్ : అనిల్ కుమార్ గారూ..

శ్రీ పి.అనిల్ కుమార్ (నెల్లూరు నగరం): థ్యాంక్యూ సర్. స్వచ్ఛభారత్ కింద దాదాపు 13 వేల టాయిలెట్స్ కట్టామని చెబుతున్నారు. నెల్లూరు మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఒక స్కూలులో దాదాపు 700 మందికి పైగా స్టూడెంట్స్ ఉంటే ముఖ్యంగా గర్ల్ స్టూడెంట్స్ కూడా ఉన్న చోట కేవలం ఒక్కటో రెండో బాత్‌రూములు లేదా టాయిలెట్లు మాత్రమే ఉన్న పరిస్థితులున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని ఇంకా ఎక్కువ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

గత సంవత్సరంలో ఈ ప్రభుత్వం దత్తత తీసుకోవడమనే ఒక కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చి దాదాపు 19 వేల గ్రామాలను దత్తత తీసుకోవాలనే విధంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించింది కాని ఆ కార్యక్రమం కింద ఎవరెవరు ఎక్కడ తీసుకున్నారన్న విషయాలను పక్కన పెడితే, మా జిల్లాకు చెందిన మునిసిపల్ మంత్రి గారు దత్తత తీసుకున్న వాటిలో కూడా తగిన బాత్‌రూములు/టాయిలెట్లు లేని పరిస్థితి ఉంది.

నిన్న ముఖ్యమంత్రి గారు ఈ సభలో మాట్లాడుతూ ప్రతిపక్షాల వారు ప్రజల పక్షాన మాట్లాడాలి, వాళ్ల తరఫున పోరాడాలి అని చెప్పడం జరిగింది. తాను ఏడవసారి శాసన సభ్యుణ్ణని, మేమంతా మొదటిసారి శాసనసభ్యులం కాబట్టి మేం ఎన్నో నేర్చుకోవాలని కూడా చెప్పారు. నేను మీ ద్వారా వారికి చెప్పేదేమిటంటే సార్, మేం మొదటిసారే వచ్చాం, కాని తమరు ఏడు సార్లు శాసనసభ్యునిగా, మూడవసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. మీరు కుప్పం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికై ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్నారు. నేను మొదటిసారి శాసనసభ్యుడిని అయిన తరువాత నా నియోజకవర్గంలోని స్కూళ్లను చూసిన తరువాత......

మిస్టర్ స్పీకర్: స్కూళ్లలో శానిటేషన్ పరిస్థితులగురించి మాట్లాడడానికి కన్‌ఫైన్ కండి.

శ్రీ పి.అనిల్ కుమార్: సర్, అయిపోయింది వన్ మినిట్‌లో క్లోజ్ చేస్తాను. నా నియోజకవర్గంలోని స్కూళ్లలో తిరిగిన తరువాత నా నియోజకవర్గంలోనే స్కూళ్లు అలా ఉన్నాయా, లేక హైదరాబాదులో హైటెక్ సిటీని నిర్మించానని, లక్షలాది మందికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కల్పించానని చెప్పుకునే ముఖ్యమంత్రి గారి కుప్పం నియోజకవర్గంలోని స్కూళ్లు ఎలా ఉన్నాయో చూసిరావాలన్న ఆలోచనతో నేను ఒక టీంను అక్కడికి పంపించడం జరిగింది. ఆ టీమ్ దాదాపు 60 స్కూళ్లకు వెళ్లి చూస్తే ఒక్క స్కూల్లో కూడా త్రాగడానికి కనీసం మంచి నీళ్లు లేవు, ఒక్క స్కూల్లో కూడా బాత్‌రూములు లేవు. దారుణమైన పరిస్థితులేమంటే కొన్ని స్కూళ్లకు రహదార్లుంటే ప్రహరీలు లేవు. అడవుల్లో స్కూళ్లున్నాయి. మొన్న మంత్రి గారు ఛాలెంజ్ చేస్తే ఆ ఛాలెంజ్‌ను నేను తీసుకున్నాను. సర్, చూడండి.... ఆ ఫోటోలు... అన్ని ఫోటోలు కూడా మీకు అందిస్తాను.( అంటూ ఆ ఫోటోలను గౌరవ సభాపతికి పంపించారు.)

మొన్న వాళ్లబ్బాయి కూడా ఎన్ఆర్ఐలదగ్గరకెళ్లి మీరంతా గ్రామాలను దత్తత తీసుకోవడానికి దాతలుగా ముందుకు రావాలని కోరడం జరిగింది. నేను మీద్వారా ముఖ్యమంత్రి గారి కాన్‌స్టిట్యుయన్సీని ఒక ఎగ్జాంపుల్‌గా సెట్ చేయమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్... కంప్లీట్ చేయండి...

శ్రీ పి.అనిల్ కుమార్ : సార్ కంప్లీటింగ్... ఓన్లీ థర్టీ సెకండ్స్... సార్, ఏడుసార్లు శాసనసభ్యులు, మూడు సార్లు ముఖ్యమంత్రి అయిన వారికి మీ ద్వారా అడుగుతున్నాను. మీకు ఓట్లు వేసి ఏడుసార్లు శాసనసభ్యునిగా, మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన మీ కుప్పం నియోజకవర్గ ప్రజలను మీరు ముందు బాగు చేయండి. వారి బిడ్డలకు నాణ్యమైన విద్యనివ్వవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.(మైకు ఆగిపోయింది.)(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

శ్రీ గంటా శ్రీనివాస రావు (భీమిలి): అధ్యక్షా, సోదరుడు అనిల్ కుమార్ గారు ఆలోచించో, ఆలోచించకుండానో ఏడు సార్లు ముఖ్యమంత్రి అన్నాడు. తప్పకుండా ఆయన మాట ప్రకారం, ఆశీస్సుల ప్రకారం ఏడుసార్లు ముఖ్యమంత్రి కావాలనికోరుకుంటున్నాను.

(చెవులు దొబ్బాయా అన్న వ్యాఖ్యలు ప్రధాన ప్రతిపక్షం వైపు నుంచి వినిపించాయి.)

అధ్యక్షా, నెల్సన్ మండేలా గారి దగ్గర్నుంచి అబ్దుల్‌కలామ్ గారి నుంచి ఈ మధ్య నోబెల్ బహుమతి అందుకున్న మలాలా దాకా అందరూ ఎడ్యుకేషన్‌కున్న ప్రాధాన్యతఏమిటో ప్రత్యేకంగా చెప్పారు. ఈ ప్రపంచాన్ని మార్చగల శక్తి ఒక్క విద్యకే ఉందని బలంగా నమ్మే ముఖ్యమంత్రి ఈనాడు ఈ రాష్ట్రంలో ఉన్నారు. అందుకే ఈ రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ స్టేట్‌గా ఎడ్యుకేషనల్ హబ్‌గా చేయాలని గత రెండు సంవత్సరాలుగా డఅనేక ఆర్థిక ఇబ్బందులన్నప్పటికీ బడ్జెట్ కేటాయింపుల్లో ఏ విధమైన ప్రాధాన్యమిస్తున్నారో మనం చూస్తున్నాం.

**ఉ.10.40 (8)**

ఈ సంవత్సరం బడ్జెట్ చూసినపుడు దాదాపు రూ.21వేల కోట్లు విద్యారంగానికి కేటాయించారు. ఒకసారి మొత్తం వివరాలలలోకి వెళతే మొత్తం రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు 46,132 ఉన్నాయి. ఇందులో విద్యార్థుల సంఖ్య 44,24,000 మంది ఉన్నారు. వారిలో బాలికలు 22లక్షలు, బాలురు 21లక్షలు. రాష్ట్రంలోని పాఠశాలలో మొత్తం టాయిలెట్లు 1,24,039 ఉన్నాయి. వాటిలో బాలికలకు 69,167 కాగా బాలురకు 54,872 ఉన్నాయి. అయితే ఇక్కడ ఒక విషయం మనం ఒప్పుకోవాలి. గత కొద్ది సంత్సరాలుగా విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసినందువలన గౌరవసభ్యులు చెప్పినట్లు కుప్పం నియోజకవర్గంలోనే 678 టీచర్ పోస్టులు గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయి. అలాగే ప్రత్యేకంగా టాయిలెట్స్ గాని, మిగతా సమస్యలు ఉన్న మాట కొంతవరకకు వాస్తవం ఈ ప్రభుత్వం దీని మీద ప్రత్యేక దృష్టి పెట్టి రాబోయే రోజులలో ప్రతి పాఠశాలలో కచ్చితంగా ఒక ఫంక్షనల్ టాయిలెట్ ఉండేలా చర్యలు తీసుకొంటున్నాం. అదే విధంగా బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్ ఉండేలా చూస్తున్నాం. దానితోబాటు విద్యార్థులు టాయిలెట్ల రేషియో 1:40గా నిర్ణయించాం. ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ ఉండాలి. రాబోయే రోజులలో కచ్చితంగా నూరు శాతం

టాయిలెట్లను ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. దీనిలో కేంద్ర ప్రభుత్వంతోబాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చాయి. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ రాష్ట్రంలో 10వేల టాయిలెట్లను పాఠశాలలో నిర్మించడానికి ముందుకు వచ్చింది. స్వచ్ఛంద సంస్థలతో కలిపి అన్ని పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మించబోతున్నాం. ఎన్ని పెట్టినప్పటికీ కొన్ని పాఠశాలల్లో టాయిలెట్లు లేవని, ఉన్న టాయిలెట్లు డిఫంక్ట్ అయ్యాయని పత్రికల్లో ఫోటోలు వస్తున్నాయి. డిఫంక్ట్ అయిన టాయిల్లెట్లను కూలగొట్టాల్సిన అవసరముంది. మొత్తం పాఠశాలల్లో కనీసం ఒక టాయిలెట్ అయినా ఇస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

నాణ్యమైన విద్యను బాలబాలికలకు అందించాలంటే కచ్చితంగా పాఠశాలల్లో మౌలికసౌకర్యాలు ఉండాలి. దానితోబాటు టీచర్లు కూడా ఉండాలి. ప్రభుత్వం టీచర్ల నియామకంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి నియామకాలు చేపడుతున్నది. మౌలికవసతులలో భాగంగా క్లాస్‌రూంలు, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, ఫర్నిచర్‌కు సంబంధించి కూడా ప్రాథమిక పాఠశాలలనుంచి ఉన్నత పాఠశాలలవరకు ఎక్కడెక్కడ అవసరమో చూసి కేటాయిస్తున్నాం. ఇవన్నీ దశలవారీగా కల్పించి రాబోయే రోజులలో ఈ రాష్ట్రాన్ని విద్యాపరంగా మోడల్ రాష్ట్రంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. తప్పకుండా ఆ విధంగా ముందుకు వెళతామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న నెం.2042, వ్యవసాయ శాఖ మంత్రిగారూ.

ప్రశ్న నెం.2042

సర్వశ్రీ వనమాడి వెంకటేశ్వరరావు, అనగాని సత్యప్రసాద్, దాట్ల సుబ్బరాజు, వాసుపల్లి గణేశ్ కుమార్, అశోక్ బెందాళం, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

అ) దశాబ్ద కాలంగా రాష్ట్రంలోని పరస్పర సంబంధిత సమస్యలతో మత్స్యకారులు సతమతమవుతున్నారా;

ఆ) అయితే, రైతులకు సహాయపడేందుకు రాష్ట్రం జిడిపిలో మత్స్యపరిశ్రమ రంగ భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు ఏమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి( శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)ః**

అ) అవునండీ.

ఆ) మత్స్యపరిశ్రమల రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ దేశీయ, సముద్ర మత్స్యకారుల అభ్యున్నతికోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నది. 2015-16 సంవత్సరంలో ప్రణాళికా పథకాల కోసం రూ.187.18కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. ఇది వారి సంక్షేమంకోసం మునుపెన్నడూ కేటాయించనంత అత్యధిక మొత్తం. సముద్ర మత్స్యకారుల సంక్షేమంకోసం డీజిల్‌పై లీటరుకు రూ.6.03పైసల సబ్సిడీని సమకూరుస్తున్నది. సముద్ర మత్స్యకారుల బ్యాంకు పొదుపు ఖాతాలకు నేరు నగదు ప్రయోజన బదిలీకోసం ఒక నినూత్న పథకాన్ని ప్రవేశపెట్టి ఏప్రిల్ నుంచి జూన్ నెలల్లో చేపల వేట నిషేధ కాలంలో సహాయంగా సమకూర్చడమయింది. చేప విత్తనాలు, పడవలు, వలలు, మార్కెటింగ్ సదుపాయాలను సమకూర్చడం ద్వారా రాష్ట్రంలోని దేశీయ మత్స్యకారులకు చేయూతనివ్వడమయింది. మహిళా మత్స్య మిత్ర గ్రూపులకు ఆర్థిక సహాయాన్ని అందించడమయింది. మత్స్యకారుల సహకార సంఘాలకు చెరువులను కౌలుకివ్వడమయింది. నామమాత్రపు ఫీజుపై రిజర్వాయర్ మత్స్యకారులకు లైసెన్సులను ఇవ్వడమయింది. రాష్ట్రంలోని జిడిపిలో మత్స్య పరిశ్రమ రంగ భాగస్వామ్యాన్ని పెంచడానికి ఈ చర్యలు తోడ్పడతాయి.

శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు (కాకినాడ నగరం)ః అధ్యక్షా, ఈరోజు ఈ రాష్ట్రంలో వ్యవసాయ రంగంతోబాటు మత్స్యపరిశ్రమ కూడా పెద్ద పరిశ్రమ. ఈ రోజు ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత గతం కంటె ఈనాడు బడ్జెట్‌లో రూ.339కోట్లు కేటాయించడంలో ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రంలోని మెరైన్ ఫిషర్‌మెన్, ఇన్‌ల్యాండ్ ఫిషర్‌మెన్ తరఫున అభినందిస్తున్నాను. ఇంత బడ్జెట్ కేటాయించినప్పటికీ ఇంకా చేయవలసినవి, చాలా కొరతలు కూడా ఉన్నాయి. ఇప్పుడు మంత్రిగారు డీజిల్ సబ్సిడీ మీద ఎంత సహాయం చేస్తున్నారో చెప్పారు. ఆ విషయం చూస్తే మన రాష్ట్రంలో మొత్తం మెకనైజ్డ్ బోట్లు 1650 ఉన్నాయి. వాటిలో ప్రస్తుతం 1100 బోట్లకు మాత్రమే డీజిల్ సబ్సిడీ వస్తుంది. 500 బోట్లకు డీజిల్ సబ్సిడీ రావడంలేదు. అదే విధంగా మోటరైజ్డ్ బోట్లు చూస్తే మన రాష్ట్రంలో 14,650 బోట్లు ఉన్నాయి కానీ వాటిలో 700 బోట్లకు మాత్రమే సబ్సిడీ వస్తుంది. 13,900 బోట్లకు సబ్సిడీ రావడరలేదు. మొత్తం 17,450 మెకనైజ్డ్ బోట్లు, మోటరైజ్డ్ బోట్లకు సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరముంది. దానిని కూడా పరిగణనలోకి తీసుకొని ఈ బడ్జెట్‌లో అధిక మొత్తం కేటాయించినట్లయితే మత్స్యసంపద ఎగుమతి వల్ల మనకు విదేశీమారక ద్రవ్యం వస్తుంది. అంతే కాకుండా కొన్ని ప్రధానమైన సమస్యలు ఉన్నాయి. మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందించాల్సిన అవసరముంది. గతంలో చేపలవేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 31 కేజీల బియ్యం ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత బ్యాన్ పీరియడ్‌లో రూ.2వేలు ఇస్తున్నారు కానీ ఆ మొత్తం సరిపోవడంలేదు. పక్క రాష్ట్రాలలో బ్యాన్ పీరియడ్‌లో రూ.4వేలు ఇస్తున్నారు. అదే

విధంగా మన రాష్ట్రంలో కూడా రూ.4వేలు ఇవ్వవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది చాలా ప్రధానమైన విషయం. మీద్వారా ఈ రోజు ఈ సభలో చాలా చెప్పాలనుకున్నాను కానీ ఇంతకు ముందు ప్రతిపక్ష సభ్యులు గొడవ చేయడంవల్ల చెప్పలేకపోయాను. ఈ సమావేశాలకు ఈరోజు ఆఖరి రోజు కాబట్టి ఈ సభ ఈ మధ్య కాలంలో జరగదు. తదుపరి సమావేశాలు నూతన రాజధానిలో జరుగుతాయంటున్నారు. కాబట్టి రెండు నిమిషాలు సమయం ఇవ్వండి. ప్రధానంగా మత్స్యకారులు వేటకు వెళ్లినపుడు కొన్ని విషయాలు చెప్పాలి. అధికారులకు కూడా కొన్ని విషయాలు సరిగా తెలియడంలేదు కాబట్టి మీద్వారా తెలియజేస్తే వారు కూడా తెలుసుకొని చేస్తారని చెబుతున్నాను. మత్స్యకారులు వేటకు వెళ్లిన తరవాత కమ్యూనికేషన్ లేక సముద్రంలో చిక్కుకుపోయి ఆపద కలిగినపుడు చనిపోయిన సందర్భాలున్నాయి. అలా చేపల వేటకు వెళ్లి సముద్రంలో చనిపోయినపుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినపుడు ట్యాగ్ మెషిన్లు ఇచ్చి కమ్యూనికేషన్ వ్యవస్థను పెంచడం జరిగింది. లారీలకు హైవేలలో చెక్‌పోస్టులు ఎలా పెడుతున్నామో, చేపల వేటకు వెళ్లే బోట్లకు కూడా రిజిస్ట్రేషన్ చేసి పంపించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేయాలని మీద్వారా కోరుతున్నాను. ఎందుకంటే రిజిస్ట్రేషన్ చేయడంవల్ల వారు వేటకు వెళ్లారా లేదా అని తెలుస్తుంది. ప్రభుత్వం సహాయం చేస్తున్నది కానీ చేసిన సహాయాన్ని సకాలంలో ఇవ్వడంలేదు. బ్యాన్ పీరియడ్‌లో ఇవ్వాల్సిన డబ్బులు వెంటనే ఇస్తే బాగుంటుంది. కానీ ఆ సమయంలో ఇవ్వకపోవడంతో వారు బయట వడ్డీలకు తెచ్చుకొని వడ్డీ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అదే విధంగా ఆయిల్ సబ్సిడీ కూడా సకాలంలో ఇచ్చేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయం అందుతుంది కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం కూడా సకాలంలో అందడంలేదు. డీజిల్ సబ్సిడీ మీద మనం సేల్స్‌ట్యాక్స్‌లో మనం రూ.6.03పై సబ్సిడీ ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు వచ్చే అవకాశం ఉంది కాబట్టి దానిని కూడా వచ్చేటట్లుగా కృషి చేసినట్లయితే వారికి సహాయం చేసినట్లవుతుంది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవసభ్యులు వెంకటేశ్వరరావుగారు మెకనైజ్డ్ బోట్లు, మోటారైజ్డ్ బోట్లు ఈ రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయో వాటికి పూర్తిస్థాయిలో అందడంలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో కేంద్రప్రభుత్వం 9వ ప్రణాళిక వరకే అంటే మార్చి 2002వరకే బోట్లను రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.

**10.50 am (9)**

తేదీ 31.03.2002 వరకు రిజిస్టర్ చేసుకున్న వాటికి మాత్రమే ఎలిజిబులిటీ లిస్టులో కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం జరిగింది. దరిమిలా దాని వరకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా మెకనైజ్డ్‌కి 3000 లీటర్లు, మోటరైజ్డ్‌కు 300 లీటర్లు ఇవ్వడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేటెస్టుగా ఉన్న మోటరైజ్డ్ గానీ, మెకనైజ్డ్ గానీ ఈ రిజిస్టర్డ్ బోర్డుల విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. 2002 వరకే రిజిస్టర్ చేసుకున్న వాటికే ఇస్తున్నారు కాబట్టి లేటెస్టుగా ఉన్న వాటిని

కూడా రిజిస్టర్ చేసుకుని వాటికి కూడా అర్హత వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి కోసం ఒక లేఖ కూడా రాయడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

బ్యాన్ పీరియడ్‌లో గతంలో కేవలం రైస్ మాత్రమే ఇచ్చారు. చంద్రబాబు గారి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గత సంవత్సరం రూ.2000 ఇచ్చాము. ఈ సంవత్సరం రూ.4000 ఇవ్వాలని బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టాము. బ్యాన్ పీరియడ్ మొత్తానికి చంద్రబాబు గారి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బడ్జెట్‌లో పొందుపరచిన విధంగా రేపు రూ.4000 ఇస్తున్నాం. ఇది ఎన్నడూ జరగనిది. ఆ విధంగా ఈ ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవడం జరుగుతుంది. డాట్ మిషన్లు కావాలని అడిగారు. 75 శాతం సబ్సిడీ మీద డాట్ మిషన్లను ప్రభుత్వం ఇస్తుంది. ఒక్కొక్క డాట్ మిషన్‌కి రూ.11,000/- అవుతుంది. 25 శాతం సిఎస్‌టీ ద్వారా మత్స్యకారులను ఆదుకోవడం జరుగుతుంది. మత్స్యకారులను ఆదుకోవడం కోసమే నూటికి నూరు శాతం డాట్ మిషన్లు పూర్తిగా రూ.11,000 విలువ కలిగిన మిషన్లను వాళ్లకు ఉచితంగా అందించడం జరుగుతుంది. తద్వారా 200 కిలోమీటర్ల పరిధి వరకు వారు ఎక్కడున్నా గుర్తించే అవకాశం ఉంటుంది.

ప్రశ్న నెం.2262 సర్వశ్రీ దాడిశెట్టి రామలింగేశ్వర రావు (రాజా), కాకాని గోవర్ధన రెడ్డి, బూడి ముత్యాల నాయుడు, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం & శిశు సంక్షేమం, గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) 2016వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా నూతన ఇసుక విధానాన్ని ప్రకటించిందా; అయితే, ఆ వివరాలు ఏమిటి ;

ఆ) గతంలో ఇసుక త్రవ్వకంలో చోటు చేసుకున్న అక్రమాలకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ; డ్వాక్రా బృందాలు లబ్ది పొందాయా ;

ఇ) ఇసుక అక్రమ రవాణా మరియు ప్రభుత్వ అధికారులపై దాడి చేసిన వారిపై, ఇసుక అక్రమ రవాణాను నివారించిన ప్రతిపక్ష పార్టీ నాయకులకు సంబంధించి, కేసులు ఏమైనా నమోదు చేయడమయిందా ; అయితే, వారిపై తీసుకున్న చర్య ఏమిటి ?

<u>మహిళాభ్యుదయం & శిశు సంక్షేమం, గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత)ః</u>

అ) అవునండీ. 15.01.2016వ తేదీ గల పరిశ్రమలు & వాణిజ్యం(ఎం.ii) శాఖ, జి.ఓ.ఎం.ఎఫ్.నెం.19 ద్వారా ప్రభుత్వం 2016 నూతన ఇసుక విధానాన్ని ప్రకటించింది. ఇది

వినియోగదారులకు సంవత్సరమంతా ఇసుక సరసమైన ధరకు అందుబాటులో ఉండే విధంగా చేసి, ఎలక్ట్రానిక్ టెండర్-కమ్-ఆక్షన్ విధానం ద్వారా ఇసుక రీచ్‌ల కేటాయింపులో పారదర్శక వ్యవస్థను అమలు చేస్తుంది. ఇంకనూ 19.01.2016 వ తేదీ గల పరిశ్రమలు & వాణిజ్య శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.21 ప్రకారం ఇసుక గరిష్ట ధర పరిమితిని రూ.500/- గా ప్రభుత్వం నిర్ణయించింది.

అంతేకాక, రాష్ట్రంలో నిర్మాణ కార్యకలాపాన్ని పెంపొందించడానికి సాధారణ ప్రజలందరికీ ఏ విధమైన రుసుము & పన్నులు లేకుండా ఇసుకను సరఫరా చేయడానికి 02.03.2016 నుండి అమలులోకి వచ్చే విధంగా ప్రభుత్వం సవరించిన విధానాన్ని రూపొందించింది.

తదనుసారంగా, 04.03.2016వ తేదీ గల ప్రభుత్వ మెమో నెం.3066/ఎం.II(1)2016-3 ద్వారా ఇసుక త్రవ్వకం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించడమయింది.

ఆ) ఇసుక త్రవ్వకంలో అక్రమాలకు పాల్పడిన వారిపై 2727 కేసులను నమోదు చేసి, రూ.22.39 కోట్ల అపరాధ రుసుంను విధించడమయింది.

డ్వాక్రా బృందాలకు ప్రోత్సాహకాలకు సంబంధించి, వినియోగదారులకు అందించిన ఒక్కో క్యూబిక్ మీటర్ ఇసుకకు రూ.5/- చొప్పున ఎం.ఎ.సి.ఎస్. పరిధిలోని గ్రామ సంఘాలకు ప్రోత్సాహక నిమిత్తం రూ.7,70,04,970/- ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. కూలి నిమిత్తం మహిళలకు రూ.24,60,92,448/- ల మొత్తాన్ని చెల్లించడమయింది.

ఇ) అవునండీ. చిత్తూరు, కృష్ణా, వై.ఎస్.ఆర్. కడప జిల్లాలలో 10 కేసులను నమోదు చేయడమయింది. 10 కేసులకు గాను 7 క్రిమినల్ కేసులను నమోదు చేయడమయింది. 3 కేసులు విచారణలో ఉన్నాయి.

శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వరరావు (తుని): అధ్యక్షా, 2014 జీఓ నెం.94, 95 ద్వారా ఇసుక ద్వారా వచ్చే ఆదాయంలో డ్వాక్రా సంఘాలకు 25 శాతం ఇస్తామని ప్రభుత్వం బ్రహ్మాండంగా పబ్లిసిటీ చేసుకున్నది. కానీ 13 జిల్లాల్లో నాకు తెలిసీ ఒక్క సంఘానికి కూడా మీరు ఇచ్చినట్లుగా ఆధారాలు కనబడలేదు. 2016 పాలసీ ద్వారా ఇసుక పేదవారికి, మధ్య తరగతి వారికి ఉచితంగా ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ ర్యాంప్ మెయింటెనెన్స్ పేరుతో, లోడింగ్ ఛార్జెస్ పేరుతో విపరీతంగా రేట్లు పెంచి, పాత ఇసుక మాఫియాను ప్రోత్సహించే విధంగా మరలా రాష్ట్రంలో మామూలుగానే యథేచ్ఛగా ఇసుకను తోలుకుంటున్నారు తప్ప ఎటువంటి మార్పు లేదు. అదే విధంగా థర్డ్ స్ట్రీమ్ రివర్స్‌లో ప్రభుత్వం ఎటువంటి అనుమతి ఇవ్వలేదు. ఏలేరు,

తాండవ నదుల్లో ఇష్టానుసారంగా పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక తవ్వడం వలన సుమారు తుని పట్టణంలో 70,000 మంది బురద నీరు తాగే పరిస్థితి వచ్చింది. తాండవ నది యొక్క 26 కిలోమీటర్ల పరివాహక ప్రాంతంలో సుమారు 40 బోర్లు వట్టిపోవడం జరిగింది. ఎకరం, రెండెకరాలు ఉన్న రైతుల దగ్గర ఇసుక గట్లు కొట్టేసి రైతుల పొలాలు ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. నేను స్థానిక శాసనసభ్యుణ్ణి. తుని పట్టణంలో నాకు సుమారు 10 ఎకరాల భూమి ఉంది. అందులో సుమారు ఎకరం భూమి.... అధ్యక్షా, ఇదుగో, ఫొటోలు చూడండి. శాసనసభ్యుణ్ణి నా భూమిలో ఈ విధంగా అన్యాయంగా పగలు, రాత్రి తేడా లేకుండా తవ్వేస్తున్నారు. ఇసుకలో రూ.2000 కోట్లు అక్రమాలు జరిగాయని క్లియర్‌గా ఆర్థిక మంత్రి గారే ప్రెస్‌మీట్ పెట్టి మరీ చెప్పారు.

MR.SPEAKER: Please put your question.

శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వరరావుః ఒక్క నిమిషం సార్. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఒప్పుకున్నారు. కానీ మైనింగ్ మంత్రి గారు ఎటువంటి అవినీతి జరగలేదని చెబుతున్నారు. గత మార్చి, 29 నాడు సుమారు 30,000 క్యూబిక్కుల ఇసుక మిడ్‌పెన్నార్ డ్యాములో పట్టుకోవడం జరిగింది. కానీ వాళ్ల మీద చర్యలు లేవు. తహశీల్దారు వనజాక్షి మీద దాడి చేసిన వారి మీద చర్యలు లేవు. అదే విధంగా తుని శాసనసభ్యుడినైన నా మీదే దాడి జరిగింది. దాని మీద ఎటువంటి చర్యలూ లేవు. ఈ విధంగా ఉంటే రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకు వెళుతున్నారో నాకు అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం (బెల్) డ్వాక్రా సంఘాలను మేము ఈ ఇసుక పాలసీ ద్వారా అద్భుతంగా ఆదుకుంటున్నామని ప్రచారం చేసుకోవడం జరిగింది. ఏ విధంగా ఆదుకున్నారో, ఏ సంఘాన్ని ఆదుకున్నారో తెలియచేస్తే అందంగా ఉంటుందని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి)ః అధ్యక్షా, రాష్ట్రం విడిపోయిన తరువాత చాలా ఇబ్బందుల్లో కొత్త రాష్ట్రం ఉంది. గత పాలకులు శ్యాండ్ మాఫియాగా, ల్యాండ్ మాఫియాగా, వైన్ మాఫియాగా, మైనింగ్ మాఫియాగా చేసి రాష్ట్రాన్ని కొల్లగొట్టేశారు. ఇట్లాంటి పరిస్థితుల్లో రాష్ట్రానికి ఒక దశ, దిశ తీసుకు రావాలంటే కొల్లగొట్టేసింది అంతా పూడ్చి ప్రజల ఖనిజ సంపదను కాపాడాలంటే చాలా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఆ దిశగానే మా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా చాలా పటిష్టమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. గత పది సంవత్సరాల కాలంలో శాండ్ మాఫియా చేసి భూగర్భ జలాలను కూడా ఆ మహానుభావులందరూ తోడేశారు. ఈరోజున మనం ఎన్విరాన్‌మెంటును కాపాడుకుంటున్నాం. ప్రజలకు ఎట్లాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే ఒకే ఒక్క మంచి ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉచిత ఇసుక విధానాన్ని తీసుకు రావడం జరిగింది. అధ్యక్షా, గత పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వానికి ఆదాయం రాలేదు. వేల కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాల కాలంలో దోచేసి అందరూ బొక్కేశారు. పది

సంవత్సరాల కాలంలో కనీసం రూ.600 కోట్లు రెవెన్యూ కూడా ప్రభుత్వానికి రానివ్వలేదు. అయితే ఒక మంచి ఆలోచనతో మన ప్రభుత్వం వచ్చిన తరువాత డ్వాక్రా సంఘాలకు ఇద్దాం, వాళ్లకు మంచిగా పని కల్పిస్తే వాళ్ల కుటుంబానికి ఆసరాగా ఉంటారనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 2014 లో జీఓ నెం.94, 95 ల ద్వారా డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన మాట వాస్తవం. అయితే డ్వాక్రా సంఘ సభ్యులకు ఇసుక తవ్వుకునేందుకు సాయంత్రం 5.00 గం.ల వరకే టైము ఇచ్చాం. వాళ్లు డిమాండ్‌కు తగ్గ సప్లై చేయలేకపోవడం వాస్తవం. ఇది అందరికీ తెలుసు. గతంలో 24 గంటలూ ఇసుక కొల్లగొట్టి దోచేశారు. అయితే మహిళలకు రాత్రి పూట ఇస్తే ఇబ్బందులు ఎదురవుతాయని శాంతి భద్రతల విషయం ఆలోచించి వాళ్లకు సాయంత్రం 5.00 గం.ల వరకే సమయమివ్వడం జరిగింది. అందువలన వాళ్లు సప్లై చేయలేకపోయారు. అందుకోసమే అందరి దగ్గరి నుంచీ వచ్చిన విజ్ఞప్తుల మేరకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్న ఫ్యాక్ట్స్ అన్నీ చెబుతూ వైట్ పేపర్ రిలీజ్ చేయడం జరిగింది. ఆ వైట్ పేపరులో ఎందువలన డ్వాక్రా సంఘాలకు ఇవ్వడం జరిగింది, తరువాత ఉన్న ఇబ్బందులు అవన్నీ వివరిస్తూ వైట్ పేపరు రిలీజ్ చేయడం జరిగింది.

**11.00 AM (10)**

మీకందరికీ తెలుసు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులన్నీ చూసిన తర్వాత ఆక్షన్ పెడదామని మెజారిటీ సభ్యులు ఆలోచన చేసి చెప్పడం వలన, ఆ ఆక్షన్‌కి సంబంధించి మనం 1920 జిఓని ఇవ్వడం జరిగింది. 157 రీచెస్‌లో మనం ఆక్షన్‌కి పిలవడం జరిగింది. తదనంతర పరిణామాలు మీ అందరికీ తెలుసు. మన ప్రజలు ఎందుకు ఇంత ఇబ్బందులు పడుతున్నారో, ఇసుక ధర ఎందుకుఎక్కువ అవుతుందన్నది అందరం గ్రహించాలి. సామాన్య ప్రజల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదల పక్షపాతిగా, ఎప్పుడూ ప్రజల కోసం జీవించే వ్యక్తిగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు దేశ చరిత్రలో ఎవ్వరూ తీసుకోలేని ఒక సాహసోపేత నిర్ణయాన్ని తీసుకొని ఉచిత ఇసుక విధానాన్ని తీసుకురావడం జరిగింది. దీనికి మీరందరూ సపోర్టు చేయాలి అభినందించాలి. కానీ మీకేంటంటే గతంలో బొక్కేసిన ఆనవాలు ఇంకా మీకు పోలేదు. అందుకోసం ఫ్రీ-శాండ్ విధానం చేసేసరికి మీ హార్ట్ బీట్ రెయిజ్ అయిపోతుంది. అందుకోసం ఈ ఫ్రీ-శాండ్ విధానాన్ని ఎట్లా చెడగొట్టాలనే ఒకే ఒక్క ఆలోచనతో మీరందరూ చాలా కుట్రపూరితమైన ఆరోపణలు చేస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖ ండిస్తున్నాం. మహిళా సంఘాలు 15 నెలల కాలంలో రూ.927 కోట్లను ఆర్జించడం జరిగింది. అదంతా మహిళాసాధికారత క్రింద వాళ్ల అకౌంటులో జమైన విషయాన్ని తెలియజేస్తున్నాను. అదేవిధంగా పాత మాఫియానే కంటిన్యూ అయి 2014కి మహిళా సంఘాల రూపంలో ఆ ఇసుక రీచ్‌లకు వచ్చి దోచేసి, ఆ మహిళా సంఘాలకు ఇచ్చిన రీచ్‌లను కూడా, ఆ పాలసీని కూడా ఫెయిల్ చేద్దామనుకున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని పెయిల్ చేద్దామని చూస్తే ఎవరి తాటైనా తీయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కఠిన శిక్షలను విధించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. లా అండ్ ఆర్డర్‌ని కఠినంగా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అది ప్రభుత్వం అయినా ప్రతిపక్షం అయినా ఎవ్వరైనా సరే ప్రజల యొక్క ఖనిజ సంపదను దోపిడీ చేస్తే, నష్టం

కలిగిస్తే చూస్తూ ప్రభుత్వం ఊరుకోదు. కఠిన చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా ఇసుకకు సంబంధించి ఇదే చట్టసభలో ఆర్థికమంత్రిగా ఉన్న శ్రీ యనమల రామకృష్ణుడుగారు అఫీషియల్‌గా ఆన్-రికార్డ్ చెప్పారు. ఇసుక విషయంలో రూ.2 వేల కోట్ల కుంభకోణం జరిగిందని, స్కామ్ జరిగిందని, ఈ గవర్నమెంటులోనే జరిగిందని, ఇదే సభలో అఫీషియల్‌గా చెప్పడం జరిగింది. ఎక్కడైనా, స్కామ్ జరిగిందా లేదా అనేది తెలుసుకోడానికి క్వాంటిటీ ఎంత అన్నది లెక్కవేయాల్సివుంటుంది. ఇంతకు ముందు ప్రభుత్వాలు పర్ క్యూబిక్ మీటరుకు రూ.40, రూ.50 ఛార్జ్ చేసేటప్పుడు, క్వాంటిటీ x రూ.40, అంటే క్వాంటిటీ x ఇవాళ మీరు చెబుతున్న రూ.550 నుంచి రూ.600 చార్జ్ చేశారు. అది లెక్క కడితే అప్పటికీ ఇప్పటికీ రెవెన్యూస్ 12 రెట్లు పెరిగి ఉండాలి. కానీ ఆ రెవెన్యూసు 12 రెట్లు ఎందుకు పెరగలేదన్నది ఒక్కసారి లెక్కేస్తే మిగిలిందంతా దోపిడీకి గురైందని ఎవ్వరూ చెప్పకపోయినా చెప్పినట్లే తెలిసిపోతుంది. ఇదే విషయం యాక్సెప్ట్ చేస్తూ యనమల రామకృష్ణుడు గారు అఫీషియల్‌గా రూ.2 వేల కోట్ల కుంభకోణం జరిగిందని, ఇదే సభలోని మంత్రే ఆ మాట అంటుంటే, నేను ఒకటే అడుగుతున్నాను. ఏమి యాక్షన్ తీసుకున్నారు? ఎవరిని పట్టుకున్నారనేది నిజంగా చూస్తే చేసేదంతా అధికార పార్టీకి చెందిన నాయకులు, డైరెక్ట్‌గా ఈ కుంభకోణాల్లో స్కాముల్లో డైరెక్ట్‌గా నాకింత నీకింత అని డైరెక్ట్‌గా జిల్లాల్లో పలుకుబడి ఉన్న నాయకులు టు డైరెక్ట్‌గా చంద్రబాబు నాయుడు గారి కొడుకు, చంద్రబాబు నాయుడు గారితో లింకులు. (మైక్ కట్ అయ్యింది)

శ్రీమతి పీతల సుజాతః అధ్యక్షా ప్రతిపక్ష నాయకుడు మాట్లాడిన మాటలను నేను ఖండిస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు, లోకేష్ బాబు గారి పేర్లను ఈ విషయంలో తీసుకొస్తే గనుక మర్యాదగా ఉండదు. ఎందుకంటే అవినీతిని కంటిచూపుతో నరికేయగల శక్తి ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. అవినీతిని కూకటి వేళ్లతో పెకిలించి వేయగల శక్తి గల నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. ఆయన గురించా మీరు మాట్లాడేది. సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు చేసిన ఇల్లీగల్ శాన్డ్ మైనింగ్ విషయంలో 293 విజిలెన్స్ కేసులను, 1861 పోలీసు కేసులను, 3411 రెవెన్యూ కేసులను బుక్ చేయడం జరిగింది. మొత్తంగా 5565 కేసులను సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల వారు చేసిన ఇల్లీగల్ ట్రాన్స్‌పోర్టేషన్ మరియు ఇల్లీగల్ శాన్డ్ మైనింగ్ పైన మనం కేసులను బుక్ చేయడం జరిగింది. తప్పకుండా వాటి మీద చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఇసుక తీసుకెళ్లడానికి ఎక్కడా ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో ఈరోజు ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈరోజు కష్టాల్లో ఉన్నాం ప్రతి పైసా మనకు చాలా అవసరం, అయినప్పటికీ 15 నెలల కాలంలో డ్వాక్రా సోదరీమణులు రూ.927 కోట్లను

కష్టపడి సంపాదించారు. ఈరోజు కష్టాల్లో ఉన్నాం రెవెన్యూ చాలా అవసరం. అయినా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా ప్రజల సమస్యలను తీర్చడం ముఖ్యంగా భావించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మంచి ఆలోచనతో ఉచిత ఇసుక విధానాన్ని తీసుకురావడం జరిగింది. దీనిని మీరందరూ మానవత్వం ఉంటే గనుక, ప్రజల మీద మీకు ఏమాత్రం ప్రేమాభిమానాలు ఉంటే గనుక, మీకు ఓటు వేసిన ప్రజల మీద మీకేమైనా విశ్వాసం ఉంటే గనుక, ఉచిత ఇసుక విధానాన్ని మీరందరూ అభినందించాలి సపోర్టు చేసి తీరాలి. మీరు సపోర్టు చేయడం లేదంటే మీ సంపాదన మీ మాఫియాకి ప్రభుత్వం అడ్డు తగులుతుందనే ఏకైక కారణంతో దీనిని మీరు వ్యతిరేకిస్తున్నారని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

కొత్త ఇసుక విధానాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. నడుస్తున్న 491 రీచ్‌లను కొత్త విధానంలో ప్రస్తుతం ఓపెన్ చేయడం జరిగింది. ఇందులో పెద్దవి మెయిన్ రివర్ రీచ్‌లు 133 ఉన్నాయి. 3rd order రీచ్‌లు 358 రీచ్‌లను ప్రస్తుతం మనం నడిపిస్తున్నాము. ప్రజలు ఆ రీచ్‌లకు వెళ్లి ఉచితంగా ఇసుకను తీసుకెళ్లే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. వాళ్లు మరుగుదొడ్లు కానివ్వండి, గృహ నిర్మాణం నిమిత్తం కానివ్వండి, ఇతరత్రా ఏవైనా నిర్మించుకోవడానికి ప్రజలందరూ ఉచితంగా ధైర్యంగా ఉచిత ఇసుకను తెచ్చుకొని ఉపయోగించుకోవచ్చు. దానికి ఒక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఇవ్వడం జరిగింది. ఇది నా ఏరియా నా అడ్డా అని ఎవరైనా అడ్డు పడితే ఇమ్మీడియట్‌గా పీ.డీ. యాక్ట్ ప్రకారం కేసు బుక్ చేస్తాం. అది అధికారపక్షమైనా ప్రతిపక్షమైనా ఎవరైనా పీ.డీ. యాక్ట్ ప్రకారం కేసు పెడతాము. స్టేట్ బౌండరీస్ దాటితే గనుక తప్పకుండా పీ.డీ. యాక్ట్‌లో బుక్ చేస్తాం. స్టేట్ బౌండరీస్ దగ్గర చెక్ పోస్టులను కూడా ఏర్పాటు చేస్తున్నాము. మోనోపలి చేస్తే ఇమ్మిడియట్‌గా కేసులను బుక్ చేస్తాం. ప్రజలందరికీ కూడా ఉచిత ఇసుక అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి ఒక కాల్ సెంటర్‌ని కూడా ఏర్పాటు చేశాము. ఆయా రీచ్‌ల్లో ప్రజలకు ఎవరైనా నాయకులు ఇబ్బందులను కలిగిస్తే వెంటనే ఫలానా టోల్ ఫ్రీ నెంబర్ 18005994599కి ఫోన్ చేయమని ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చాము. దయచేసి మీకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఏదైనా ఇబ్బంది ఉంటే ఈ నెంబర్‌కి ఫోన్ చేయండి, ఎవరికైనా సరే ఏ రీచ్ అయినా సరే ఉచిత ఇసుక అందడం లేదంటే తప్పకుండా వెంటనే యాక్షన్ తీసుకుంటామని సభాముఖంగా తెలియజేస్తున్నాము. గతంలో సీనరేజ్ ఫీజుగా రూ.40లను మాత్రమే వసూలు చేసేవారు. ఆ మాఫీయా ప్రైమ్ రేటు క్రింద రూ.1000లకు మార్కెట్లో అమ్ముకునేవారు. కానీ మా ప్రభుత్వంలో రూ.550 ఇందులో సీనరేజ్ ఫీ రూ.50 త్రవ్వకం ఛార్జీలు రూ.200 మరియు ర్యాంప్ ఖర్చులు ఇవన్నీ ఉన్నాయి. వాటితో కలిపి రూ.550కి అమ్మడం జరిగింది. కాబట్టి మా ఏకైక ఉద్దేశం ఒక్కటే కష్టాలు ఎన్ని ఉన్నా సరే, ప్రజలందరూ సంతోషంగా ఉండాలి, వాళ్ల ఇబ్బందులను తొలగించాలి, వాళ్లందరూ ఇంటిల్లిపాది ఆనందంగా ఉంటేనే పేదరికంలేని సమాజాన్ని నిర్మించగలమనే ఏకైక లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు

నాయుడు గారు ముందుకెళుతున్నారు. ఇది గమనించి మీకు ఏదైనా కనీస బుద్ధి ఉంటే సపోర్ట్ చేయండి.

ప్రశ్న నెం.2555 (148)

సర్వశ్రీ
ఐతాబత్తుల ఆనందరావు,
డా. అప్పల నాయుడు కొండపల్లి,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన వ్యవసాయం & మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) రాష్ట్రంలోని మత్స్యకారుల సామాజిక వర్గానికి ప్రభుత్వం ఏదేని విద్యా సంబంధిత లేదా ఉపాధికల్పన అవకాశాలను కల్పిస్తున్నదా ; అయితే, ఆ వివరాలేమిటి ;

బి) తమ వృత్తిని మెరుగుపరచుకునేందుకు వారికి వీలుకల్పిస్తూ అమలుచేస్తున్న పథకాలు మరియు వారి సర్వతోముఖాభివృద్ధి కోసం అమలు చేస్తున్న ఇతర పథకాల వివరాలేమిటి ;

సి) మత్స్య కారుల సామాజిక వర్గానికి చెందిన ప్రజల అవసరాలను తీర్చడానికి మాత్రమే నైవాసిక పాఠశాలలు మరియు కళాశాలలను ఏర్పాటుచేయడానికి మరియు ఇంటర్మీడియట్ కోర్సును ప్రవేశపెట్టడానికి ఏదేని ప్రతిపాదన ఉందా; అయితే, ఆ వివరాలేమిటి ?

వ్యవసాయ మరియు మత్స్య పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)

సమాధానం

ఎ) అవునండీ.

మత్స్యకారుల సామాజిక వర్గానికి మెరుగైన విద్యా సంబంధిత అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకారుల సామాజిక వర్గం కోసం బి.సి సంక్షేమ శాఖ నాలుగు (4) బి.సి నైవాసిక పాఠశాలలను నిర్వహిస్తున్నది. చిత్తూరు జిల్లాలోని సత్యవేడు, తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురం, కృష్ణా జిల్లాలోని మోపిదేవిలలో బాలుర కోసం మూడు మరియు ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని గొలగమూడిలో బాలికల కోసం ఒకదానిని నిర్వహించడమవుతున్నది. ఈ పాఠశాలల్లో మత్స్యకారుల సామాజిక వర్గం కోసం మాత్రమే 46 శాతం సీట్లను రిజర్వు చేయడమయింది.

బి) వారి వృత్తిని మెరుగుపరచడానికి మరియు సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం వివిధ పథకాలను అమలుచేస్తున్నది.

1. చెరువులు మరియు రిజర్వాయర్లలో ఫింగర్ లింగ్స్‌ను నిల్వఉంచడమవుతున్నది.
2. మత్స్యకారుల సామాజిక వర్గాలకు జీవనోపాధి అవకాశాలను కల్పిస్తున్న మత్స్యకారుల సహకార సంఘాలకు, నామమాత్రపు అద్దెలపై ప్రభుత్వ చెరువులలో చేపలు పట్టే కౌలు హక్కులను ఇవ్వడం.
3. సముద్రంలో చేపలు పట్టడానికి వెళ్లే పెద్ద పడవలకు సరఫరా చేసిన హెచ్‌ఎస్‌డి ఆయిల్ పై అమ్మకపు పన్నును తిరిగి చెల్లించడమయింది.
4. చేపల వేటపై నిషేధం ఉన్న (61) రోజులలో మత్స్యకారులకు చెందిన మోటారు మరియు యాంత్రిక పడవలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.2000/-ల చొప్పున సహాయం చేయడమయింది. ఈ సహాయాన్ని 2016-17 నుండి ఒక్కొక్క కుటుంబానికి రూ.4,000/-లకు పెంచడమయింది.
5. దేశీయ మరియు సముద్రంలో చేపలు పట్టే మత్స్యకారులకు 50 శాతం సబ్సిడీపై పడవలు మరియు వలలను సరఫరా చేయడమయింది.
6. రిజర్వాయర్లలో కేజ్ కల్చరును ప్రోత్సహించడమవుతున్నది.

సి) అవునండీ.

ఆంధ్రప్రదేశ్ కోస్తా తీర ప్రాంత జిల్లాలు అంటే ; శ్రీకాకుళం (బాలురు), విజయనగరం (బాలురు), పశ్చిమగోదావరి (బాలురు), విశాఖపట్టణం (బాలికలు), గుంటూరు (బాలికలు) మరియు ప్రకాశం (బాలికలు) జిల్లాలలో మత్స్యకారుల సామాజిక వర్గం కోసం ఆరు కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది. ఆ ప్రతిపాదన ప్రభుత్వ స్థాయిలో క్రియాశీలక పరిశీలనలో వుంది.

ఉ. 11.10 (11)

శ్రీ ఐతాబత్తుల ఆనందరావు (అమలాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఈ ప్రాథమిక రంగంలోని మత్స్యశాఖ అభివృద్ధికి సంబంధించి **32%** వృద్ధిరేటును సాధించడం జరిగింది. అలాగే ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ సుమారు **14** లక్షల **50** వేల మంది ఈ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. దీంట్లో మెజారిటీ వర్గం మత్స్యకార వర్గం ఉంది. మత్స్యకారులకు సంబంధించి ప్రభుత్వం ఏదైతే ప్రస్తుతం వలల మీద గానీ, బోట్ల మీద గానీ అనేక రకాలైనటువంటి సబ్సిడీలను ఇవ్వడం జరుగుతోంది. అదే సందర్భంగా ముఖ్యంగా

మత్స్యకారుల యొక్క పిల్లలు ఎవరైతే ఉన్నారో, ఆ విద్యార్థిని, విద్యార్థుల కోసం ఈ రాష్ట్రంలో ఎప్పుడైనా సరే గురుకుల పాఠశాలల ఏర్పాటు ఎక్కడైనా జరిగిందంటే, అది గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి గారు, ప్రస్తుత ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో జరిగింది.

ఆనాడే వారి ఆధ్వర్యంలో మా అమలాపురం నియోజకవర్గంలో కూడా "సమనాసి" అనే గ్రామంలో ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. కానీ, అక్కడేమిటంటే, ఇవాళ రాష్ట్రంలో మంచి ఎడ్యుకేషన్ ఇచ్చి, అన్ని వర్గాల వారిని ఎడ్యుకేషన్ పరంగా ముందుకుతీసుకెళ్లి భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలనే సంకల్పంతో ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆ దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా మా తూర్పు గోదావరి జిల్లా విషయానికొస్తే, జిల్లాలోని రాజోలు గానీ, గన్నవరం గానీ, అమలాపురం గానీ, ముమ్మిడివరం గానీ, అలాగే కాకినాడ గానీ, కాకినాడ రూరల్ గానీ మొత్తం తుని వరకు చూస్తే చాలా అధికసంఖ్యలో మత్స్యకారుల కుటుంబాలున్నాయి. కానీ, ఆయా ప్రాంతాల్లోని మత్స్యకారుల కుటుంబం నుంచి చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసినటువంటి మామూలు రెసిడెన్షియల్ స్కూల్స్ కంటే కూడా కొత్తగా ఏర్పాటు చేసినటువంటి గురుకుల పాఠశాలల్లోనే బాగా చదువుకుంటున్నారు. కాబట్టి, నేను ఈ గౌరవ సభ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తెచ్చేదేమిటంటే, మత్స్యకార విద్యార్థులు ఇంకా బాగా చదువుకుని, మరింత అభివృద్ధి చెందడం కోసం భవిష్యత్తులో ఏవైతే ప్రస్తుతం గురుకుల పాఠశాలలున్నాయో వాటి స్థాయిని ఇంటర్మీడియట్ విద్య స్థాయికి పెంచాలని కోరుతున్నాను. అలాగే మరొక విషయమేమిటంటే, మా తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురం నందు ఉన్న గురుకుల పాఠశాలలో సుమారు ఐదారు జిల్లాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారు. ఆ పాఠశాలల్లో అడ్మిషన్ విషయంలో కొంత ఇబ్బందికరంగా ఉంది కాబట్టి భవిష్యత్తులో మా నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటుచేసి, అడ్మిషన్ విషయంలో నిబంధనలను సడలింపు చేసినట్లైతే మరింత మంది మత్స్యకార విద్యార్థులు చదువుకుని భవిష్యత్తులో ముందుకుపోవడానికి అవకాశం ఉంది. అలాగే, ఈ వర్గాలకు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రస్తుత బడ్జెట్‌లో సుమారు రూ. 291.00 కోట్లు కేటాయింపులు జరిపినందుకు మరొకసారి మీ ద్వారా నా యొక్క కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆనందరావు గారు చెప్పినట్టుగా గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రూ. 339.00 కోట్లు మత్స్యశాఖకు కేటాయించినటువంటి ఘన చరిత్ర ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదే. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే ఆ కీర్తి దక్కుతుంది. గౌరవ సభ్యులు గురుకుల

పాఠశాలల ఏర్పాటు, స్థాయి పెంపు వంటి అంశాలను ప్రస్తావించారు. గురుకుల పాఠశాలల విషయానికొస్తే, మత్స్యకారుల కుటుంబంలో చదివే విద్యార్థుల విషయంలో మెరుగైన విద్యావకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగానే మూడు ప్రాంతాల్లో మొదటగా తూర్పు గోదావరి జిల్లా అమలాపురం నందు, రెండవది కృష్ణా జిల్లా మోపిదేవి నందు మరియు మూడవది చిత్తూరు జిల్లా సత్యవేడు నందు మూడు పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో ఒక్కొక్క గురుకుల పాఠశాలలో 480 మంది (బాలురు) విద్యార్థులు చదువుకుంటున్నారు. అదే విధంగా నెల్లూరు జిల్లా గొలగమూడి నందు బాలికలకు సంబంధించిన గురుకుల పాఠశాలలో 240 మంది బాలికలు చదువుకుంటున్నారు. ఈ విధంగా మొత్తం నాలుగు పాఠశాలలో మత్స్యకారులకు సంబంధించి 46% రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పిస్తూ అడ్మిషన్స్‌లో వెసులుబాటు కల్పించి సీట్లను కేటాయించడం జరిగింది. ఇప్పుడు ఆ గురుకుల పాఠశాలలకు స్థాయి పెంపు విషయంలో కూడా  పరిశీలన నిమిత్తం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అదే విధంగా గురుకుల పాఠశాలల విషయంలో ఆరు చోట్ల శ్రీకాకుళంలో బాలురకు, విజయనగరంలో బాలురకు, పశ్చిమ గోదావరి జిల్లాలో బాలురకు ఒక్కొక్క గురుకుల పాఠశాల చొప్పున,  విశాఖపట్టణంలో బాలికలకు, గుంటూరులో బాలికలకు, ప్రకాశం జిల్లాలో బాలికలకు కొత్తగా మొత్తం ఆరు పాఠశాలలను  ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలున్నాయి. సదరు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి కూడా ఎటువంటి అభ్యంతరం లేదు. ఇది పరిశీలనలో ఉంది.

MR SPEAKER: Question No. 2364 (149) Minister for Women Development................

ప్రశ్న నంబర్: 2364 (149) శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే

గౌరవనీయులైన మహిళాభ్యుదయం మరియు స్త్రీ శిశు సంక్షేమ, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి గారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) పొదలకూరు మండలంలోని విరువూరు, సూరాయపాలెం ఇసుకరీచ్‌లో చోటుచేసుకుంటున్న అవకతవకలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా;

ఆ) అయితే, వాటికి సంబంధించి తీసుకున్న చర్యలేమిటి;

ఇ) సదరు ఇసుక రీచ్ వద్ద సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**గౌరవ మహిళాభ్యుదయం మరియు శిశు సంక్షేమ, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి):**

అ) అవునండి.

ఆ) (i) ఇసుక అక్రమ రవాణకు సంబంధించి 29-08-2014, 13-09-2014, 27-11-2014 మరియు 01-05-2015 తేదీలలో పొదలకూరు పోలీసులు 4 కేసులను నమోదు చేశారు. అందుకు సంబంధించి ముగ్గురు (3) వ్యక్తులను అరెస్టు చేసి, 5 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవడమయింది.

(ii) పొదలకూరు మండలం తహసీల్దార్ కూడా ఒక (1) కేసును నమోదు చేసి నెల్లూరు ఆర్.డి.ఓ.కు రిఫర్ చేయడం జరిగింది. ఆయన ఈ కేసులో రూ. 15,000/- ల జరిమానాను విధించారు. నెల్లూరు ఆర్.డి.ఓ. 5 కేసులను (15 సిబిఎం లతో పాటు 8 ట్రాక్టర్లు) విచారించి, 01-10-2015 తేదీ నాటికి రూ.80,000/- ల జరిమానాను కూడా విధించారు.

(iii) 18-08-2015 తేదీన పొదలకూరు మండలంలోని సూరాయపాలెం ఇసుక రీచ్‌ల వద్ద 4 టిప్పర్లలో అధికంగా ఇసుకను నింపుతున్న విషయం గుర్తించి విశ్వసనీయమైన సమాచారం అందిన మీదట నెల్లూరు, డిఆర్‌డిఎ పిడి కార్యాలయంలోని పరిపాలన మేనేజరు (తహసీల్దార్ గ్రేడ్) పంచనామాను నిర్వహించి భద్రత కోసం పొదలకూరు ఎస్.హెచ్.ఓ.కు స్వాధీనపరచి, జరిమానా విధించడానికి అమలు యంత్రాంగానికి అంటే నెల్లూరు ఆర్.డి.ఓ., పొదలకూరు తహసీల్దార్, పొదలకూరు ఎస్.హెచ్.ఓ. మరియు నెల్లూరులోని డిప్యూటీ రవాణా కమీషనర్‌లకు తెలియజేశారు. నెల్లూరులోని మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ మోటారు వాహనాల చట్టంలోని 200(1) వ సెక్షన్ క్రింద 4 టిప్పర్లకు రూ. 25,600/- ల జరిమానాను విధించారు. నెల్లూరు లోని ఎం.వి.ఐ. నుండి విడుదల ఉత్తర్వు అందిన మీదట పొదలకూరు ఎస్.హెచ్.ఓ. వాహనాలను విడుదల చేశారు.

ఇ) నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, సూరాయపాలెం ఇసుక రీచ్ వద్ద సి.సి. కెమెరాలను ఇప్పటికే అమర్చడమయింది.

దరిమిలా భూగర్భ జలం క్షీణించే అవకాశం ఉందన్న భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టరు నివేదిక అందిన మీదట సూరాయపాలెం ఇసుక రీచ్ మరియు విరువూరు ఇసుక రీచ్‌లను 29-09-2015 నుండి నిలిపివేయడమయింది.

అయితే, ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక మంచి నిర్ణయం తీసుకుని పేదలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని నిశ్చయించారు. త్వరలోనే నిర్ణయాన్ని అమలు చేసే దిశలో భాగంగా ఇసుక రీచ్‌లను కూడా ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి (సర్వేపల్లి): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చాలా సుదీర్ఘమైనటువంటి వివరణ ఇచ్చారు. బహుశా ముఖ్యమంత్రి గారు అనుకుంటే, "కంటి చూపుతో కూడా నరికేస్తారు" అని చెప్పినట్టుగా ఉంది.

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచెస్ వైపు కూర్చున్న గౌరవ వెంకటగిరి శాసన సభ్యులు శ్రీ కె.రామకృష్ణ మరి కొందరు "అవినీతిని" అన్నట్టుగా మాట్లాడారు)

వస్తున్నా, వస్తున్నా, దానికే వస్తున్నా. ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు. పోయినసారి కూడా ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారంటే, మీరు ఏదైనా సరే, ఈ సభలో మాట్లాడితే దానికి సంబంధించినటువంటి ఆధారాలు చూపెడితే, విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని అన్నారు. కాబట్టి, ఆ నమ్మకంతోనే ఈరోజున దానికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి గారికి ఇవి (ఆ సందర్భంగా వారి చేతుల్లో ఉన్న సమాచారానికి సంబంధించిన పత్రాలు గౌరవ సభాపతి స్థానం వైపుకు చూపిస్తూ) వారికి గౌరవ సభాపతి గారి ద్వారా పంపిస్తున్నాను. అయితే, ఈరోజు స్పష్టంగా జి.వొ.ఎం.ఎస్. నంబర్: 94 and 95 గురించి మంత్రి గారే సమాధానం చెప్పారు. "18-08-2015 వ తేదీన పొదలకూరు మండలంలోని సూరాయపాలెం గ్రామంలోని ఇసుక రీచ్‌ల వద్ద 4 టిప్పర్లలో అధికంగా ఇసుకను నింపుతున్న విషయమును గుర్తించి విశ్వసనీయమైన సమాచారం అందిన మీదట నెల్లూరు, డిఆర్‌డిఏ అధికారులను పిలిపించాం" అని మంత్రి గారు రెండవ ప్రశ్నకు సంబంధించి సమాధానం క్రింద ఇందాక చెప్పారు.

అధ్యక్షా, అక్కడ ఇసుక విపరీతంగా అక్రమంగా దోపిడి జరుగుతుంటే, నేను ఆరోజున స్వయంగా ఇసుక రీచ్ దగ్గరకు వెళ్లాను. వెళ్తే 2 క్యూబిక్ మీటర్ల ఇసుకను నింపాల్సిన ఒక్కొక్క టిప్పర్‌లో 6 క్యూబిక్ మీటర్ల ఇసుకను నింపారు. 2 క్యూబిక్ మీటర్ల ఇసుక నింపాల్సిన ఒక్కొక్క టిప్పర్‌లో 6 క్యూబిక్ మీటర్ల ఇసుక నింపడం జరిగింది. మళ్లీ జి.వొ. ఏమని చెబుతుందంటే, మీరిచ్చిన G.O.Ms.No. 94 ఏమని చెబుతుందో చదివి వినిపిస్తాను.

"If any vehicle is found to be involved in illegal extraction and transportation of sand under these rules shall be levied penalty for each vehicle as detailed below.

Lorry up to 10 tonnes capacity first time offender fine amount is Rs.45,000/-".

అంటే, నాలుగు లారీలు పట్టుకుంటే జి.వొ. ప్రకారం ఒక్కొక్క లారీకి రూ.45,000/- లు పెనాల్టీ క్రింద వేయాల్సి ఉంటే, మొత్తం రూ.1,80,000/- లు పెనాల్టీ క్రింద వసూలు చేయాల్సిన మీరు రూ.25,600/- లు వసూలు చేశామని చెబుతున్నారు. అంటే, 2 క్యూబిక్ మీటర్ల ఇసుక రీచ్‌ల నుంచి వెళ్లాల్సిన చోట 6 క్యూబిక్ మీటర్ల ఇసుక తరలివెళ్తుంటే, అది అక్రమ ఇసుక రవాణా అంటారా, కాదా? అది లెక్కలోకి రాదా? అంటే కేవలం మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ దగ్గరకు లారీ డ్రైవర్‌ను పంపించి మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ దగ్గర మీరు రూ.24,000/- లు పెనాల్టీ క్రింద వసూలు చేశారు. మరోమాట చాలా క్లియర్‌గా ఒక లెటర్ వ్రాశారు. ఈ లెటర్‌ను పి.డి. డిఆర్‌డిఎ గారు District Level Sand Committee కి వ్రాశారు. ఎందుకంటే, ఇందాక చెప్పారు సార్. అంతకు ముందు ప్రభుత్వాలు ఇసుకను విపరీతంగా త్రవ్వడం జరిగింది, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాన్ని నివారిస్తున్నామని చెప్పారు. ఇది అఫిషియల్ లెటర్. ఈ అఫిషియల్ లెటర్‌లో ఉన్న సారాంశాన్ని చదివి వినిపిస్తాను. "That the officials of the Ground Water Department have inspected Viruvuru and Surayapalem sand reaches and they have reported that the depth of excavation of sand is more than the permissible limit and due to which there is likelihood of depletion of Ground Water around the sand reaches".

మిస్టర్ స్పీకర్: ఓ.కె. రైట్.........

శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి(సర్వేపల్లి): అంటే, క్లియర్‌గా అక్కడ అక్రమ ఇసుక రవాణా జరిగింది.

**11.20AM (12)**

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి : దానికి సంబంధించి మీరు వెయాల్సిన పెనాల్టీ గురించి నేను వెళ్లితే నాముందు వీళ్లందరికి చెబితే RDO Competent Authority అయితే, ఆర్‌డీఓ పెనాలిటీ వేయకుండా వదిలేస్తే ఈరోజు మీరు అక్రమ ఇసుక రవాణా అరికట్టామని చెబుతున్నారు. ఇందులో ఒక విషయం చెప్పాలి సార్, ఎందుకంటే సబ్జెక్ట్ వచ్చింది కాబట్టి చెబుతున్నాను. ఏ స్థాయిలో అక్రమ రవాణా జరిగిందంటే, జిఓ.ఎంస్‌నం.95 అదే తేదితో ఇచ్చారు సార్, దాంట్లో క్లియర్‌గా ఏముందంటే The extraction will be carried out scientifically and the entire process will be monitored using C.C. cameras at quarry sites as well as stock points. అంటే మీరు జిఓ ఇచ్చిన తరువాత ఒక సంవత్సరానికి ఇది జరిగితే ఈ ఒక్క సంవత్సరం లోపల కూడా దానికి సంబంధించినటువంటివి ఏమీ లేవు కాబట్టి ఇది పెద్ద కుంభకోణం.

ఆధారాలతో సహా తమ దగ్గరకు పంపిస్తాము సార్, ఇది అతిపెద్ద కుంభకోణం సార్. ఈరోజు ఉచిత ఇసుక పేరుతో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఎందుకంటే మాది సరిహద్దు

జిల్లా కాబట్టి మద్రాసుకు విచ్చలవిడిగా ఇసుక వెళ్లిపోతుంది. ఇష్టారాజ్యంగా అక్కడ ఉండే అధికారపార్టీ వ్యవహరించే మాట వాస్తవం ఆధారాలతోసహా ఇస్తాను. మహిళా సంఘాల ముసుగులో అవినీతి జరిగింది. అక్రమంగా ఇసుక రీచ్‌ను కొల్లగొట్టారు. ఈ మధ్య జరిగిన టెండర్లలో జరిగిన అక్రమాల గురించి పేపర్స్‌లో వచ్చాయి. అధికారపార్టీ నాయకులు కాంప్రమైజ్ అమౌంట్ పేరుతో కోట్లలో తీసుకున్నారు. దానిసంగతి ఏంటి అని పేపర్లలో వచ్చింది సార్. అంతకంటే దౌర్భాగ్యం ఏముంది?

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ..

శ్రీమతి పి.సుజాత : అధ్యక్షా గౌరవ సభ్యులు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

దోచేసిందంతా మీరు, బొక్కేసిందంతా మీరు, ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చిన తరువాత రెవెన్యూ చాలా అవసరం అయినప్పటికీ కూడా మేము రెవెన్యూ కన్నా ప్రజల ఇబ్బందులు తీర్చడమే ముఖ్యమని మా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక మంచి ప్రయత్నం చేసి ఉచిత ఇసుక విధానాన్ని తీసుకు వస్తే, దానిని చూసి ఓర్వలేక బమ్మిని తిమ్మిని, తిమ్మిని బమ్మిని చేసి దీనిని ఎలాగైనా సరే ఫెయిల్యూర్ చేద్దామనే ఒక కుట్ర మీరందరూ పన్నుతున్నారన్న విషయాన్ని ప్రతిపక్ష నాయకునికి తెలియజేస్తున్నాను. . ఇంత నీతులు చెపుతున్నారు పిడతాపోలూరు గ్రామంలో మీ వైఎస్ఆర్ నాయుకుడు చిన్నపరెడ్డి కల్తీ మద్యంకేసులో నిందితుడుగా ఉన్నాడు. అతను ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే మైనింగ్ డిపార్ట్‌మెంట్ రూ.8.00లక్షలు పెనాలిటీ విధించింది. దానిగురించి ఏం చెబుతారు మీరు? దోచేసిందంతా మీరు. అక్కడ ఎంఎల్ఏ మీరు, అక్కడ ఇసుక క్వారీలు మీ కనుసన్నల్లో జరగాలని మీరు పెత్తనం చలాయించాలని చూస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.. దాంట్లో మీరు రెండు పాయింట్స్ చెప్పారు. Irregular Mining జరుగుతుంది పట్టుకున్నాం, శిక్షిస్తున్నాం అని చెప్పారు. రెండవది Beyound a point జరుగుతుంది Mining Close చేశామని చెప్పారు. confine to that.

శ్రీమతి పి.సుజాత : క్లోజ్ చేశాం అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఉచిత ఇసుక విధానంపై అన్ని క్వారీలను ఓపెన్ చేయాలి. అన్నీ క్వారీలు ప్రజలకు అందుబాటులో ఉంచి లిబరలైజ్ చేయాలని గౌరవ సీఎం గారు చెప్పిన దరిమిలా మేము అన్నీ ఇసుక క్వారీలను ఓపెన్ చేస్తున్నాం ఈ క్వారీని కూడా ఉచిత ఇసుక విధానంలో ఓపెన్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ః లీడర్ ఆఫ్ ది హౌస్..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః ఇసుక విషయంలో డ్వాక్రా సంఘాలకు ఇసుక రేవులను  అప్పగించడం ఏదైతే ఉందో అది ఒక ప్రయత్నం చేశాం. ముందుగా డ్వాక్రా సంఘాలకు ఇచ్చి రెగ్యులరైజ్ చేయాలని చూశాం. అందులో సరైన ఫలితాలు రాలేదనే ఉద్దేశంతోనే ఈరోజు భారతదేశంలో ఏరాష్ట్రం చేయని విధంగా ఇసుకను ఉచితంగా ఇవ్వడానికి ఈ ప్రభుత్వ నిర్ణయించింది.

(అధికారపక్ష సభ్యులచే చప్పట్లు. )

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు ఎవరికీ...  అన్నారు. కొందరు దోపిడి అన్నారు. )

ఎవరికీ అంటే దొంగలకు మాత్రం కాదు. లేకుంటే వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ దొంగలకు కాదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవల్సిన అవసరం ఉంది. ఎవరికంటే ప్రజలకు ఇస్తాం మీకు కాదు. మీరు  రన్నింగ్ కామెంట్రీ మానాలి. సబ్జెక్ట్  నేర్చుకోవాలి. నిన్నకూడా చెప్పాను.  గ్రామాలకు పోతే మిమ్మల్ని ప్రజలు అపహస్యాలు చేసే పరిస్థితికి వస్తారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఇప్పటికే ప్రజలు మీ వెంట పడుతున్నారు. ఇదేవిధంగా చేస్తే రేపు ప్రజలు మిమ్మల్ని క్షమించరు. నేను చెప్పిన తరువాత విని  ఏమన్నా తప్పులుంటే, ఏవిధంగా అమలు చేయాలి అని సలహాలు ఇస్తే, ఒప్పుకుంటాను కాని రన్నింగ్ కామెంట్రీ చేయకండని చెప్పాను. కొత్తగా శాసనసభ్యులయ్యారు కొత్తగా ఎంఎల్ఏలు అయ్యారు కాబట్టి నేర్చుకోండి.

(ఈ దశలో వైఎస్ఆర్సీపి సభ్యురాలు శ్రీమతి జి.ఈశ్వరి  తమ స్థానం నుండి లేచారు.)

అమ్మా నీకు తెలుసు పాడేరులో ఏం చేశావో నీకు తెలుసు కాసేపు ఓపికపట్టు. తొందరపడుతున్నావు. ఉత్సాహం చాలా ఎక్కువైపోయింది. ఓపికపట్టు. ఓపికపట్టమన్నాను, ఓపికపట్టు.

(వైఎస్ఆర్సీపి సభ్యులచే సభకు అంతరాయం)

చాలా స్పష్టంగా చెప్పాను, మళ్లీ ఒకసారి చెబుతున్నాను. రాష్ట్రం మొత్తం ఇసుక విషయంలో ఉచితంగా ఇవ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఏ రాష్ట్రంలో తీసుకోని విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సరిహద్దులు దాటి చెన్నైకి పోయినా, హైదరాబాద్కు వచ్చినా, బెంగళూరుకు వెళ్లినా, అన్నీ దిక్కులా చెక్పోస్టులు ఏర్పాటుచేసి ఎట్టి పరిస్థితుల్లో సరిహద్దులు దాటకుంటా చర్యలు తీసుకోమన్నాం. ఎవరైనాసరే ఇసుక వాహనంతో సరిహద్దులు

దాటి పోతూ పట్టుబడితే, మామూలుగా కాదు, ఆ వాహనాన్ని సీజ్ చేయడమే కాకుండా 15రోజుల్లో ఆక్షన్‌పెట్టి ఆవాహనం అమ్మడమే కాకుండా ఆవ్యక్తులపై పీ.డి. యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఈ సభద్వారా మీకు తెలియజేస్తున్నాను.

(అధికారపార్టీ సభ్యులచే చప్పట్లు )

వాహనాలే కాదు, వాహన యజమానులంతా గుర్తుంచుకోవాలి, వాహన యజమానులపై కూడా కేసులు నమోదవుతాయి. డ్రైవర్‌కు వాహనం ఇచ్చి, ఆ వాహనంతో దొంగ ఇసుక వ్యాపారం చేస్తానంటే, తప్పకుండా వాహన యజమానిని కూడా పీడి.యాక్ట్ కింద కేసు నమోదు చేస్తాం. వదలిపెట్టే సమస్య లేదని కూడా మీకు తెలియజేస్తున్నాను.

ఈరోజు ఇసుకపై కొంత ఆదాయం వస్తున్నప్పటికీ ఇసుక అనేది ప్రతిఒక్కరూ, గృహ నిర్మాణాలకు కాని, మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు కాని, గ్రామీణ ప్రాంతాల్లో కాని పట్టణ ప్రాంతాల్లో కాని నిర్మాణాలు చాలా అవసరం. మనకుండే నిర్మాణాల ఆవశ్యకత దృష్ట్యా రాబోయే రోజుల్లో ఇసుక ఇంకా కొరత వస్తుందనే ఉద్దేశంతోనే, rock sand ఏదైతే ఉందో దానికి కూడా ఒక పాలసీ ఇచ్చాం. దానిని కూడా సప్లమెంట్ చేస్తున్నాం. ఈ ప్రభుత్వ ఉద్దేశం ఎక్కడ ఇసుక ఉన్నా అక్కడ పర్యావరణానికి ఇబ్బంది లేకుండా చేయడం. ఎందుకంటే ఇష్టానుసారంగా ఇసుక త్రవ్వితే, ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు దెబ్బతినడం వంటి ఇబ్బందులు వస్తాయి. అది వదిలిపెట్టి నేను డిపార్ట్‌మెంట్‌కు అన్నీ క్వారీలు ఓపన్ చెయ్యమన్నాను. ఇసుక క్వారీలు దగ్గరలో ఎక్కడ ఉంటే అక్కడనుండి ఇసుక తీసుకుపోవడానికి అవకాశం కల్పించాం.

దానిని ఎవరూ అడ్డుకోటానికి వీలు లేదు కడానా పంచాయితీల్లో ఎక్కువ త్రవ్వకాలు జరిపి ఉండి ఇంకా త్రవ్వినట్లైతే భూగర్భ జలాలు దెబ్బతినే అవకాశం ఉంటే తప్ప ఎక్కడా ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇసుక అక్రమంగా త్రవ్వుకోడానికి వీలు లేదని చాలా స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాను. ఈ సభ ద్వారా మళ్లీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ రాజకీయపార్టీ అనేది ముఖ్యం కాదు. ఇసుక అడ్డం పెట్టుకొని ఎక్కడన్నా డబ్బులు వసూలు చేస్తే మాత్రం చాలా కఠిన చర్యలు ఉంటాయి. అవసరమైతే ఎవరైనాసరే పీ.డి.యాక్ట్ నమోదు చేయడానికి వెనుకాడదు ఈ ప్రభుత్వం అని మరొకసారి ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ప్రతి ఒక్కరికీ అప్పీలు చేస్తున్నాను. తెలిసో, తెలియకో తప్పు చేసి మళ్లీ బాధపడటం మంచిది కాదు. ఇసుక పాలసీ నేను వ్యక్తిగతంగా కూడా మానిటర్ చేస్తున్నాను. అధికార యంత్రాంగానికి కూడా చెప్పాను. కలెక్టరుకు, ఎస్పీ గారితో కూడా చెప్పాను, ఇక్కడ ఎంఎల్ఏలు ఉన్నారు వారికి కూడా చెబుతున్నాను, ఇది true spirit తో మీకు చాతనైతే మీరు కూడా వెళ్లి ఎవరైనా పేదవారు ఉంటే మీ కూలి మనుష్యులను పెట్టుకొని ఆ ఇసుకను లోడ్ చేసి

పంపించండి. మీరు ట్రాక్టర్లు పెట్టి వాళ్ల ఇంటికి తీసుకెళ్లి ఇసుక ఇవ్వండి కాని, ఒక్కపైసా అవినీతి జరిగినా వదలిపెట్టే సమస్యలేదని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులచే చప్పట్లు )

ఒకప్పుడు 300పెద్ద ఇసుక క్వారీలు ఉంటే ప్రస్తుతం 133 ఉన్నాయి. అదనంగా 350 చిన్న క్వారీలను తీసుకువచ్చాం. మొత్తం 491 క్వారీలను ఈరోజు తీసుకు రావడం జరిగింది.

**11.30 am (13)**

ఇంకొక విషయం. ఎవరైనా సరే ఇసుకను తీసుకుపోయి పొలాలు బాగుచేసుకోవడానికో, ఇంటి పునాది వేసుకోవడమో, లేక లెవెల్ చేసుకోవడానికి ఉపయోగించుకోవడమో కరెక్ట్ కాదు. ఇసుక తక్కువగా ఉంది. తక్కువ ఇసుక ఉన్నప్పుడు ఈ ఇసుకను ఏదైతే కన్‌స్ట్రక్షన్‌కు కావాలో దానికే వాడుకోవలసిన అవసరముంది. ఈ 491 కాకుండా ఎక్కడన్నా nearby ఒక ఊరుంటే, పక్కనే ఇసుక ఉంటే, ఆ ఇసుకను తెచ్చుకోవడానికి కూడా ఎవరి పర్మిషన్ అవసరం లేదు. వాళ్లు తెచ్చుకునే అవకాశం ఉంది. ఎక్కడైనా పొలాల్లో ఇసుక పెట్టి ఉంటే, ఆ ఇసుక పూర్తిగా అమ్ముకొనే స్వేచ్ఛ ఆ రైతుకే ఇస్తున్నాము. ఎవరూ అబ్జెక్ట్ చేయడానికి వీల్లేదని కూడా మరొక్కసారి తెలియజేస్తున్నాను. ఒకవేళ ఎక్కడైనా గాని ఇసుకను తీసుకుపోయి స్టోర్ చేసుకుని మీకు అవసరమున్నప్పుడు వాడుకోవాలి తప్ప అమ్ముకోకూడదు. ఒక కంప్లైంట్ వచ్చింది. మామూలుగా వర్షాకాలం వస్తోంది, మళ్లీ నేను కన్‌స్ట్రక్షన్ చేసుకోవాలి కాబట్టి ఇసుక కావాలంటే మీ ఇంటికి అవసరమై పర్మిషన్ తెచ్చుకుని, దానికి అవసరమైన ఇసుక మీ ఇంట్లో పెట్టుకుంటే ఫర్వాలేదు గాని, మళ్లీ దానిని స్టోర్ చేసి పెద్ద ఎత్తున హోర్డింగ్ పెట్టి అమ్ముకోవాలంటే మాత్రం తప్పకుండా యాక్షన్ ఉంటుంది. నేను అందుకే చాలా గట్టిగా చెబుతున్నాను. ఈ సభ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతవరకు ఎవరైనా సరే ఇసుక దందా చేస్తే మానేయండి. మానకపోతే మాత్రం చాలా కఠినమైన చర్యలుంటాయి. మేము ఒక కాల్ సెంటర్‌ను పెట్టాము. కాల్‌సెంటర్ నెంబరు 18005994599. ఈ నెంబరుకు గాని ఫోన్ చేస్తే ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకుంటాం. నేను అధికారులకు కూడా చెప్పాను. ఇప్పటికే మీరు చూస్తే 29.03.2016న కొన్ని కేసులు కూడా బుక్ చేశారు. ఎన్ని కేసులు బుక్ చేశారనేది ముఖ్యం కాదు. ఎక్కడైనా గాని వెహికల్ పట్టుబడితే ఆ వెహికల్‌ని ఆక్షన్ వేయడం, ఆ వెహికల్ యజమానిని పనిష్ చేయడం, ఆ వెహికల్ యజమాని మీద వీలైతే పి.డి. యాక్ట్‌ను కూడా ఉపయోగించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేసుకుంటూ, మీరు ఎవరైనా బురద జల్లాలంటే జల్లలేరు. ఈరోజు నేను చెబుతున్నాను. మీకు కూడా ధైర్యం ఉంటే, ఎక్కడైనా గాని చేస్తే మీరు కూడా పట్టుకోండి. పట్టుకొని అప్పజెప్పండి. వాళ్లపైన ఏమి యాక్షన్ తీసుకుంటామో, demonstration చేసి వాళ్లపైన కఠిన చర్యలుంటాయని కూడా నేను మీకు తెలియజేసుకొంటున్నాను.

అందుకనే అధ్యక్షా, ఈమధ్య కాలంలో  ఎవరైనా సరే, కొంతమంది ఇది ఒక నెలే ఉంటుంది, రెండు నెలలు ఉంటుంది  అనుకుంటున్నారు.  చాలా తెలివైన వాళ్లు.  మేము ఒకటి అనుకుంటే వాళ్లు ఒకటి చేస్తామంటారు. అదేమాదిరిగా  అపోజిషన్‌వాళ్లు ఇంకొకటి చేస్తా ఉంటారు. అందుకనే నెల, రెండు నెలలు కాదు, శాశ్వతంగా ఇసుక ఉచితంగా ఇస్తాము. మీ గ్రామంలో ఉండే ఇసుక మీరు వాడుకొనే అవకాశం ఉంది. (అధికార పక్షం చప్పట్లు) ఎవరికీ అనుమానం అవసరం లేదు.  కాబట్టి మీరు ఎవరో చెప్పారని నెలే ఉంటుందని ఇసుక అంతా తీసుకుపోయి ఇంట్లో పెడితే లేనిపోని కేసులు పెడతారు.  కాబట్టి ఆ పని చేయొద్దండీ, అవసరం కొరకే మీరు చూసుకోండి.  దానికంటే మించి ఎక్కడా కూడా తీసుకోవద్దని  వారందర్నీ కోరుతున్నాను.

పట్టా భూముల విషయం ఇప్పుడే చెప్పాను. అంటే ఇది ఫ్రీగా ఆ రైతు అమ్ముకోవడం కోసం. (ఈ సందర్భంలో కార్మిక మరియు ఉపాధి శాఖామంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు గౌరవ ముఖ్యమంత్రిగారితో సంభాషించారు.) ఆ రైతు కూడా మళ్లీ అమ్ముకోవడానికి వీల్లేదు. ఆయన పొలంలో ఉన్నా, లేబర్ చార్జీలు తీసుకుని ఆయన కూడా ఇవ్వాలి తప్ప,  ఆయన వ్యాపారం చేస్తే సమస్య వస్తుంది. అది కూడా రైతులందరికీ స్పష్టంగా విజ్ఞప్తి చేస్తున్నాను. వాళ్ల పొలంలో ఉండేది ప్రైవేటు పొలంలో ఉన్నా అమ్మడానికి వీల్లేదు. ఆయనకి కావాలంటే లేబర్ తీసుకుని dispose చేస్తే బెటర్.

అదేమాదిరిగా  ఇంకోపక్కన చూస్తే, Manufacturing of Sand Policy   గురించి G.O.Ms.No.37, dated 14.03.2016 న ఇచ్చాము. దీంట్లో చాలా incentives ఇచ్చాము. ఆ incentives అన్నీ కూడా పని చేస్తాయి. దానివల్ల పెద్ద ఎత్తున Manufacturing of Sand వచ్చే అవకాశం ఉంటుంది. దానివల్ల కొంతవరకూ  డిమాండ్ తగ్గే పరిస్థితి వస్తుంది.

ఇది బ్రీఫ్‌గా అధ్యక్షా, ఎందుకంటే Enforcement Agencies కి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.  ఈరోజు ఎవరైనా సరే ట్రాక్టర్లో తీసుకుపోతున్నా, లేక లారీలలో తీసుకుపోతున్నా, వాళ్ల సొంత అవసరాలకు అయినప్పుడు మాత్రం వాళ్లని ఇబ్బంది పెట్టకుండా చూసుకోవలసిందిగా నేను వాళ్లని కోరుతున్నాను. బోర్డరులో మాత్రం అటు వేరే రాష్ట్రాలకు పోయే  వాహనం  ఏదైనా సరే చాలా స్ట్రిక్ట్‌గా విజిలెన్స్ పెట్టమని చెప్పాము. అవన్నీ చెక్‌పోస్టులు పెట్టమన్నాము. అక్కడ మాత్రం చాలా స్ట్రిక్ట్‌గా ఉండమని చెప్పి చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము.

రెండవది అధ్యక్షా, మళ్లీ రిపీట్ చేస్తున్నాను. ఈ ఇసుకను తీసుకుపోయి పొలాలను లెవెల్ చేసుకోవడానికి, లేకపోతే ఫౌండేషన్ వేసిన తర్వాత దానిని లెవెల్ చేసుకోవడానికి

మామూలుగా మొరం వేస్తే సరిపోతుంది, అక్కడ ఇసుక వేస్తే, అస్సలు ఇసుక కన్‌స్ట్రక్షన్‌కు దొరికే పరిస్థితి రాదు. అక్కడ వాడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. వాళ్ల ఊరు దగ్గర ఎక్కడ nearest spot ఉన్నా అక్కడ ఇసుక ఉంటే సొంత అవసరాలకు వారు ఇసుకను తీసుకునే అవకాశం ఉంటుంది. పూర్తిగా ఆ స్వేచ్ఛ ఉంది. వాళ్లని తీసుకోమని చెప్పి కూడా కోరుతున్నాము. మొత్తం మీరు చూస్తే ఈరోజుకి 491 రీచ్‌లకు Environment clearance తీసుకొచ్చాము. అవన్నీ కూడా ఫ్రీ చేశాము. 491 రీచ్‌లలో పనిచేసుకుని మీరు తీసుకునే అవకాశం ఉంది. ఎక్కడైనా రీచ్‌లకు వెళ్లే దారి సరిగా లేకపోతే కొంతమంది దానికి డబ్బులు వసూలు చేసే అవకాశం ఉంటుంది. అది కూడా వసూలుచేయటానికి వీల్లేదు. ప్రభుత్వమే తన ఖర్చులతో ఆ రీచ్‌లకు పోయే దారిని కూడా రిపేరు చేయిస్తుంది కాబట్టి మీరు ఫ్రీగా తీసుకుపోయే అవకాశం ఉంది. ఎక్కడికక్కడ కూలి రేట్లు తప్ప, లోడింగ్ కోసం కూలి రేట్లు తప్ప, అక్కడ నుంచి ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చులు తప్ప, ఇక్కడివన్నీ ఫ్రీగా ఉండాల్సిన అవసరముంది. అది వాళ్లు వాళ్లే మాట్లాడుకుని రీజనబుల్ రేటుతో సెటిల్ చేసుకుంటారు. అందులో కూడా ప్రభుత్వ ప్రమేయం ఉండదు. ఏ లారీ కావాలి, ఎక్కడ కూలి మనుషులు పెట్టుకోవాలి, అవన్నీ కూడా వాళ్లకే ఫ్రీడం ఇచ్చాము. ఎవరైనా సరే రీచ్‌లలో మోనోపోలీ చేయాలని, అక్కడా కూడా పెత్తనం చేయాలని, అక్కడ కూడా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలుంటాయి. అంతవరకే ఈ ప్రభుత్వం పరిమితం. ఆ విషయం గుర్తుపెట్టుకోవల్సిందిగా మరొక్కసారి భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఇసుక ఫ్రీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అని తెలియజేస్తున్నాను.

(అధికార పక్షం చప్పట్లు)

ఈ ఉద్దేశం అర్థం చేసుకోమని వినియోగదారులను, పేద ప్రజలను కోరుతున్నాను. ఎవరైనా డబ్బులు అడిగితే నిలదీయండి. నిలదీయడమే కాదు, అడ్డం తిరగండి. అవసరమైతే రెండు దెబ్బలు కొట్టినా కేసు కూడా పెట్టము. భయపడాల్సిన అవసరం లేదు. కాబట్టి ధైర్యంగా ముందుకు వెళ్లమని, డిమాండ్ చేసి తీసుకోమని, ఈ ఇసుక ఫ్రీ ఇసుక, ఇది మీ హక్కు. ఎవరు కాదన్నా వినొద్దని మాత్రం తెలియజేసుకుంటూ, ప్రతిపక్షాలు కావాలని చెడు ప్రచారాలు చేసినా నమ్మవద్దు అని మాత్రం ప్రజలందర్నీ కోరుకుంటూ ఈ పాలసీ మరొక్కసారి reinforce చేస్తూ, దీనిని పూర్తిగా అమలుచేయడం కోసం ప్రతీ ఒక్కరూ సహకరించవలసిందిగా మరొక్కసారి అందర్నీ కోరుకుంటూ మీదగ్గర సెలవు తీసుకొంటున్నాను. ధన్యవాదాలు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

MR SPEAKER: Sufficient discussion has been done. పాలసీ మొత్తం చెప్పారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, రెండు సంవత్సరాల్లో ఇసుకను దోచేశారు. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులచే అభ్యంతరం) రూ.2,000 కోట్లు కుంభకోణం జరిగిందన్నది సాక్షాత్తు ఇదే సభలో సభ్యులు శ్రీ యనమల రామకృష్ణుడుగారే ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి రూ.2,000 కోట్లు కుంభకోణం జరిగిందని చెప్పారు. ఇసుకకు సంబంధించి ఇంతటి దారుణంగా ..

(మైకు నిలిపివేయబడింది)

మిస్టర్ స్పీకర్ః ఇందాక మీరు చెప్పారండి. మీరు ఆల్‌రెడీ చెప్పారు. You are repeating the same thing. You have already mentioned it. మీరు రెయిజ్ చేశారు, మొత్తం మీరు డిస్కస్ చేశారు. చెప్పిందే మళ్లీ మీరు చెబుతున్నారు.

(ఈ సందర్భంలో శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

MR SPEAKER: Minister for Legislative Affairs.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి మరియు పోడియంలోకి వచ్చారు)

దయచేసి కూర్చోండి.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి)ః అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. అస్తమానం సుమారు అన్ని సందర్భాల్లో కూడా ఈ ప్రతిపక్ష నాయకుడు చెప్పేదానిని కరెక్ట్ చేయడానికే సరిపోతుంది. ఆయన సత్యదూరమైన మాటలు చెప్పడం, మళ్లీ మేము ఆయన్ని కరెక్ట్ చేయడం, అదే తంతు. ప్రిపరేషన్ సరిగా లేకపోతే ఇదే సమస్య వస్తుంది. ఆరోజు నేను ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టినప్పుడు చెప్పింది ఏంటంటే, పేపర్లో రిపోర్టులు వచ్చాయి.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ః మొత్తం మాట్లాడారండీ. Chief Minister has announced his Policy.

**11.40am (14)**

శ్రీ యనమల రామకృష్ణుడు : పేపర్లలో రిపోర్టుల ప్రకారంగా దాదాపు రూ.2000 కోట్లు అవినీతి జరిగింది. అందులోకి  మాఫియాలు అంతా కూడా వచ్చాయి. నేనింకా అక్కడ ప్రెస్‌లో డీటెయిల్స్ చెప్పలేదు. ఈ మాఫియాలు ఎప్పుడు తయారయ్యాయంటే, వాళ్ళ టైమ్‌లోనే తయారయ్యాయి.

(ప్రతిపక్ష నాయకుడుకి మాట్లాడే అవకాశమివ్వాలని అప్పటికే వెల్ మరియు పోడియంలోకి వచ్చిన వైఎస్సార్ సీపీ సభ్యులు చేస్తున్న నినాదాలచే సభకు అంతరాయం కలుగసాగింది)

ఈ మాఫియాల వల్ల దాదాపు రూ.2000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వస్తుందని పేపర్లు రిపోర్టు చేశాయి. ఆ పేపర్లలో రిపోర్టు చేసిందే, నేను ప్రెస్ కాన్ఫరెన్సులో చెప్పాను. నేను స్వంతంగా చెప్పలేదు. మాఫియాలను  తయారు చేసిందే వాళ్ళు. ఇసుక అంతా దోచేసింది వాళ్ళు. ఆ మాఫియాను కట్ చేయడానికే 'ఉచిత ఇసుక' అనే కొత్త పాలసీని తీసుకురావడం జరిగింది.

MR. SPEAKER: Question No.2370 is deemed to have been answered.

ప్రశ్న నెం.2370 (150)

శ్రీ జనార్ధన్ రెడ్డి, బి.సి., ఎం.ఎల్.ఏ.

**గౌరవనీయులైన ఆరోగ్య & వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :**

అ) బనగానపల్లి నియోజకవర్గంలోని సిహెచ్‌సిలు మరియు పిహెచ్‌సిలలో అనేక ఖాళీలు ఉన్నందున ప్రజలు సరైన వైద్యాన్ని పొందలేకపోతున్నారనే విషయం వాస్తవమేనా :

ఆ) అయితే, సదరు ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేయడం జరుగుతుంది?

**ఆరోగ్య & వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీ కామినేని శ్రీనివాస్):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అయితే, ఇటీవల కాంట్రాక్టు పద్ధతిపై 501 వైద్యాధికారుల పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. వాటిలో కర్నూలు జిల్లాలో 40 పోస్టులు ఉన్నాయి.

MR. SPEAKER: There is one announcement.

**ANNOUNCEMENT**

I am to announce to the House that I have received a message from the Legislative Council in accordance with the Rules 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith, a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 28th March, 2016 and transmit it to the Andhra Pradesh Legislative Council for its consideration and state that the Andhra Pradesh Legislative Council has passed the following Bills on 29th March, 2016 without any amendments".

(ఆ సందర్భంలో అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు 'ఇసుక దొంగ చంద్రబాబు' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయసాగడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

1. The Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016. ie.,(L.A.Bill.No.1 of 2016).

2. The Andhra Pradesh Forest (Amendment) Bill, 2016 (L.A. Bill No. 2 of 2016)

3. The Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 (L.A.Bill No. 3 of 2016).

4. Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016 (L.A.Bill No.4 of 2016)

5. The Andhra Pradesh Electricity Laws (ANDHDRA PRADESH AMENDMENT) Bill, 2016 (L.A.Bill No.5 of 2016)

6. The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 (L.A.Bill No.6 of 2016).

Now, Papers included in the agenda are deemed to have been laid on the table of the House.

## PAPERS LAID ON THE TABLE

1. "A copy in each of Audit Certificate And Annual Accounts of Andhra Pradesh Khadi & Village Industries Board, Khadi – N – Crafts, Khadi Gramodyog Mahavidhyalaya for the Years 2000-2001 to 2010-2011 and for the years 2011-2012 to 2013-2014 (up to 01.06.2014) as required under Section 22 (2) of the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958.

2. "A copy of the Report of the Comptroller and Auditor General of India on the State Finance relating to the State of Andhra Pradesh for the year ended 31$^{st}$ March, 2015, as required under Article 151 (2) of the Constitution of India read with Section 45 (1) of the Andhra Pradesh Reorganization Act, 2014.

3. "A copy of the Report of the Comptroller and Auditor General of India on the Revenue Sector relating to the State of Andhra Pradesh for the year ended 31$^{st}$ March, 2015, as required under Article 151 (2) of the Constitution of India read with section 45 (1) of the Andhra Pradesh Reorganization Act, 2014.

4. "A copy of the Report of the Comptroller and Auditor General of India on the General & Social Sector relating to the State of Andhra Pradesh for the year ended 31$^{st}$ March, 2015, as required under Article 151 (2) of the Constitution of India read with Section 45 (1) of the Andhra Pradesh Reorganization Act, 2014.

5. "A copy of the Report of the Comptroller and Auditor General of India on the Economic Sector relating to the State of Andhra Pradesh for the year ended 31$^{st}$ March, 2015, as required under Article 151 (2) of the Constitution of India read with Section 45 (1) of the Andhra Pradesh Reorganisation Act, 2014.

6. "A copy in each of the Reports of the Comptroller and Auditor General of India on the Local Bodies relating to the State of Andhra Pradesh for the year ended 31$^{st}$ March, 2015, as required under Article 151 (2) of the Constitution of India read with Section 45 (1) of the Andhra Pradesh Reorganisation Act, 2014.

7. "A copy of the Consolidated Audit and Review Report (CARR) on the Accounts of Panchayat Raj Institutions, Municipal Corporations, Municipal Councils, Agricultural Market Committees and Zill Parishads for the year 2011-2012, as required under Article 151 (2) of the Constitution of India read with Section 45 (1) of the Andhra Pradesh Reorganisation Act, 2014.

8. "A copy of the Report of the Comptroller and Auditor General of India on the Public Sector Undertakings relating to the State of Andhra Pradesh for the year ended 31$^{st}$ March, 2015, as required under Clause (2) of Article 151 of Constitution of India.

9. “A copy of the Report of the Comptroller and Auditor General of India on the Finance Accounts 2014-15 (01.04.2014 to 01.06.2014), Finance Accounts 2014-15 (02.06.2014 to 31.03.2015) and Appropriation Accounts for the year 2014-15 relating to the State of Andhra Pradesh, as required under Article 151 (2) of the Constitution of India read with Section 45 (1) of the Andhra Pradesh Reorganisation Act, 2014.

10. “A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

11. “A copy in each of the Audited Annual Accounts of the Andhra Pradesh Medical Services & Infrastructure Development Corporation for the years 2007-2008 to 2011-2012 as required under Clause I-6 of Memorandum and Articles of Association of Andhra Pradesh Medical Services & Infrastructure Development Corporation.

12. “A copy of the 1st Annual Report of the Andhra Pradesh State Skill Development Corporation for the year 2014-15 in compliance with Section 394 (1) (b) of the Companies Act, 2013.

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు ‘ఇసుక దొంగ చంద్రబాబు’, ‘ఇసుక దొంగ లోకేష్ బాబు’ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు కొనసాగించడంతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

(ఆ సందర్భంలో శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి  పోడియం వద్ద నిలబడి ‘సార్, మామూలుగా మాట్లాడితే ఆధారాలు తెమ్మంటారు. ఆధారాలు తెస్తే మాట్లాడనివ్వరు సార్’ అంటూ తమ వెంట తెచ్చిన ఆధారాలను గౌరవ సభాపతికి చూపించగా, అందుకు గౌరవ సభాపతి అనుమతిని ఇవ్వడంతో ప్రతిపక్ష సభ్యులు శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి తమ వద్దనున్న ఆధారాల ప్రతులను గౌరవ సభాపతికి పంపించారు.  వెంటనే అక్కడి నుండి తమ స్థానానికి వెళ్ళారు. వారితోపాటు వెల్ మరియు పోడియం వద్దనున్న అందరు వైఎస్సార్ సీపీ సభ్యులు కూడా వారి వారి స్థానాలకు వెళ్లిపోయారు.)

**PRESENTATION OF REPORT OF COMMITTEE ON PUBLIC ACCOUNTS:**

SRI BHUMA NAGI REDDY, CHAIRMAN:  Sir, I beg to present:

“The Report of the Committee on Public Accounts on the Report of the Comptroller and Auditor General of India (G & SSA) for the year 2011-12 pertaining to Higher Education Department”.

"The Report of the Committee on Public Accounts on the Report of the Comptroller and Auditor General of India (Civil) for the year 2007-08 pertaining to Agriculture and Cooperation Department".

"The Committee on Public Accounts on the Report of the Comptroller and Auditor General of India (Revenue Sector) on the functioning of Directorate of Mines and Geology (Report No.2 of 2014) pertaining to Industries and Commerce Department".

MR.SPEAKER: The Reports of the Public Accounts were presented. Now Zero Hour. Vishnu Kumar Raju garu.

## జీరో అవర్

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, అగ్రిగోల్డ్ విషయంలో కంప్లైంట్స్ వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు సీ.ఐ.డి. ఎంక్వైరీ వేయడం జరిగింది. మీద్వారా నేను కోరేదేమంటే, ఎవరైతే బాధితుల లిస్ట్ ఉందో... అది 20 లక్షలా, 25 లక్షలా, 30 లక్షలా, 40 లక్షలా... ఆ లిస్ట్‌నూ, అమౌంట్స్‌నూ కూడా ఒక వెబ్‌సైట్‌లో పెడితే, బాధితులకి కొంత మనోధైర్యం వస్తుంది. ప్రభుత్వం మా డబ్బులు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తోందని మనోధైర్యం వస్తుంది.

**11.50 AM (15)**

అదొక్కటే కాకుండా, అగ్రిగోల్డ్‌కి విశాఖపట్నంలో యారాడ కొండల దగ్గర, విజయవాడలో కొన్ని valuable assets ఉన్నాయి. వాటిని ప్రభుత్వమే తీసుకొని దాని amount calculate చేసి అది రూ.300 కోట్లా, రూ.400 కోట్లా క్యాలిక్యులేట్ చేసి ఎవరైతే అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారో రూ.10,000, రూ.20,000 తక్కువతో ఉన్న వారందరికీ కూడా ఆ డబ్బు రూపంలో ఇస్తే చాలామందికి మనోధైర్యం వస్తుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. (బెల్) అధ్యక్షా, ఒక్క నిమిషం, లాస్ట్‌ది అధ్యక్షా. ఇంకొకటి సీఐడీ ఎంక్వైరీ జనవరి నెలలో పెట్టారో, జనవరి కంటే ముందు కూడా అగ్రిగోల్డ్ సంస్థ ఎవరెవరికి అమ్మింది, ఆ సంస్థ తాలూకు ప్రాపర్టీస్ ఆరు నెలలు, సంవత్సరం కాలం వరకు కూడా ఎంక్వైరీ చేసి ఒక రిపోర్ట్ రూపంలో పెట్టాల్సిన అవసరం ఉంది. అలా చేస్తే ప్రభుత్వంపై కూడా చాలా భరోసా ఏర్పడుతుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను.

MR.SPEAKER: Minister garu.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాం. వాటిపై తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ పంచకర్ల రమేశ్ బాబు (ఎలమంచిలి)ః ధన్యవాదాలు అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో మూడు సంవత్సరాల క్రితం railway line crossing flyover bridge స్టార్ట్ చేయడం జరిగింది. Contract period one and half year అయిపోయినప్పటికి కూడా 70 శాతం పనులు అయ్యి ఇంకా 30 శాతం పనులు మిగిలి ఉండగా కాంట్రాక్టర్ ల్యాప్స్ వల్ల గత సంవత్సరం ఆరు నెలల నుంచి కూడా పనులు మొదలు కాలేదు.

(అధ్యక్ష స్థానంలో ప్యానల్ ఛైర్మన్ శ్రీ అత్తర్ చాంద్ బాషా గారు ఉన్నారు)

అనేక సందర్భాలలో R & B Department తో, కలెక్టర్‌తో సమీక్షించినప్పటికి కూడా, కాంట్రాక్టర్‌ను మారుస్తామని చెప్పడమే తప్ప ఇప్పటి వరకు కార్యక్రమాలు మొదలవ్వలేదు. ఇది విశాఖపట్నానికి వెళ్లే main railway line కావడం వల్ల ప్రతి అరగంటకు ఒకసారి railway gate పడటం ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

నిన్ననే రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి గారికి కూడా నేను ఒక లెటర్ ఇచ్చాను. గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా లెటర్ ఇచ్చాను. అధికారులతో వెంటనే సమీక్ష చేసి ఆ flyover bridge పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ శిద్ధా రాఘవ రావు (దర్శి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వాటిని తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్యానల్ ఛైర్మన్ః రక్షణ నిధిగారు.

శ్రీ కొక్కిలిగడ్డ రక్షణ నిధి (తిరువూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా. కృష్ణా జిల్లా తిరువూరు నియోజక వర్గంలో హైవే రోడ్ ఖమ్మంజిల్లా వరకు వెళుతోంది. దానిలో రామచంద్రాపురం, ఎ.కొండూరు అనే గ్రామం ఉంది. దానిలో 103 భవనాలు పోతున్నాయి. దానిని ప్రక్కకు మార్చమని ప్రభుత్వానికి లెటర్ రూపంలో గానీ, కలెక్టర్‌కు, జాయింట్ కలెక్టర్‌కు నివేదించారు. ఆ అలైన్‌మెంట్ మార్చి 103 కుటుంబాలలో 500 మంది సభ్యులు ఉన్నారు. వారికి న్యాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంతేకాకుండా ప్రభుత్వం రోడ్లు వేసుకుంటుందని అనకుండా, దీనిని తప్పకుండా గౌరవ మంత్రి గారు శాసనసభలో ఉన్నారు కనుక వారికి న్యాయం జరిగేవిధంగా చర్య తీసుకోవాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ శిద్ధా రాఘవ రావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వాటిని తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

PANEL CHAIRMAN: Leader of Opposition.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, జీరో అవర్‌లో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు నవ్వుతూ మాట్లాడారు)

నిన్న చంద్రబాబు నాయుడు గారు NREGA మీద ఇదే సభలో మాట్లాడుతూ కొన్ని కొన్ని సత్యదూరమైన మాటలు చెప్పారు. NREGA Act, Financial NREGA Labour budget Page No:43.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు యాక్ట్ ప్రతిని సభకు చూపించసాగారు)

ఇందులో క్లియర్‌గా మెన్షన్ చేశారు అధ్యక్షా. In Financial, Point No: ii, Conformity to the 60:40 wage material ratio in cost. Unskilled Wage cost may be more than 60% but material cost cannot exceed 40%. అని చాలా క్లియర్‌గా రాశారు. దాని అర్థమేమంటే minimum Labour Component 60% ఉండాలి అంతకన్నా ఎక్కువ డెఫనెట్‌గా ఉండవచ్చు అని చెబుతున్న డాక్యుమెంట్ అధ్యక్షా ఇది. Material cost మాత్రం ఎట్టి పరిస్థితులలో 40 శాతం దాటిఉండకూడదని చెబుతోంది.

(ఈ సందర్భంగా ప్రధాన సచేతక్ మైక్ లేకుండా మాట్లాడుతూ 'ఇది జీరో అవర్ అధ్యక్షా' అని అన్నారు)

మెటీరియల్ మాత్రం 40 శాతం ఎట్టి పరిస్థితులలో దాటకూడదు, కానీ wage cost మాత్రం may be more than 60% అని very very clear గా చెబుతుంటే చంద్రబాబు నాయుడు గారు NREGA యాక్ట్‌ను నిన్న వక్రీకరిస్తూ చెప్పిన భాష్యం అధ్యక్షా. NREGA యాక్ట్ పేజి నెంబర్ 43, కావాలంటే మీరంతా ఎంక్వైరీ చేసుకోండి.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

అదేవిధంగా ఇంకొక విషయం అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో NREGA లో Labour Component ఎంతా అని ఒకసారి చూస్తే 97.54 శాతం NREGA నిధులు పూర్తిగా Labour Component కు కేటాయింపులు చేసినట్లుగా with evidence అధ్యక్షా ఇది. ఎవిడెన్స్ చూపిస్తున్నాను. ఎవిడెన్స్ చూపిస్తున్నా కూడా చంద్రబాబు నాయుడు గారు నిన్న మాట్లాడిన మాటలు నిజంగా సభను ఏ రకంగా వక్రీకరించవచ్చు, సభను ఏరకంగా పెడదోవ పట్టించవచ్చు అని నిన్న మనమంతా చూశాం. చంద్రబాబు నాయుడు గారు నిజంగా అబద్ధాలు ఆడే తీరును చూస్తే..(మైక్ కట్ చేయబడింది)

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ప్యానల్ ఛైర్మన్: చీఫ్ విప్‌గారూ.

(ఈ సందర్భంలో కార్మిక, ఉపాధి శాఖా మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని ప్యానల్ ఛైర్మన్‌ను కోరసాగారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ఈ సెషన్ మనకు సుమారుగా 16 రోజులు జరిగింది. ఏ విషయం మీద కూడా సభ్యులకు మాట్లాడే అవకాశం ప్రతిపక్ష నాయకుడు ఇవ్వలేదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

చివరకు 'జీరో అవర్' లో కూడా ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ప్రతిపక్ష నాయకుడు ఇవ్వలేదు. ఏదైనాసరే ప్రతిపక్ష నాయకుడు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా దానిపై తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ బొల్లినేని వెంకట రామారావు (ఉదయగిరి): అధ్యక్షా, గ్రామాలలో రోడ్లు వేసే దగ్గర ఫారెస్ట్ వాళ్లు ప్రతిచోట అడ్డుకుంటున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ శిద్దా రాఘవ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

PANEL CHAIRMAN: K. Narayanaswamy garu.

శ్రీ కె.నారాయణస్వామి (గంగాధర నెల్లూరు): అధ్యక్షా, నేను మాట్లాడడానికి అనుమతించినందుకు మీకు ప్రత్యేక అభివందనాలు. గంగాధర నెల్లూరు రిజర్వ్డు నియోజకవర్గం. ఈ నియోజకవర్గం ఏర్పడి దాదాపు 69 సంవత్సరాలు అవుతోంది. రిజర్వ్డు నియోజకవర్గాలలో ఓట్లు కేవలం ఎస్సీ, ఎస్టీ మాత్రమే వేయరు. అన్ని కులాల వాళ్లు ఓట్లు వేస్తే మేము ఎమ్మెల్యేలుగా ఈ సభకు వస్తున్నాం. కాని ఎందుకో ఇప్పటి వరకు కూడా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు. మన ముఖ్యమంత్రి గారు మొట్టమొదటగా శాసనసభ్యులుగా కాంగ్రెస్ పార్టీ నుంచి నిలబడ్డారు. ఆనాడు మా నియోజకవర్గానికి ఇప్పుడు వచ్చిన గ్రామాలు జక్కిదొన నుంచి నచ్చుకూరు వరకు, కొన్ని గ్రామాలు పుత్తూరు–చిత్తూరు రోడ్డున ఉన్నాయి. అక్కడి వారు ఓట్లు వేసినపుడు సాక్షాత్తు మన ముఖ్యమంత్రి గారు ప్రామిస్ కూడా చేయడం జరిగింది. బస్సులు నడిచే రోడ్లన్నింటిని కూడా బీటీ రోడ్లు చేస్తానని ఆనాడు మాట ఇవ్వడం జరిగింది. దాదాపు 30 సంవత్సరాలు అయినప్పటికీ, దాదాపు 62 రోడ్లు, 9 కిలోమీటర్ల వరకు bus flying roads ఉన్నాయి. ఎక్కడ కూడా బీటీ రోడ్లు వేయించలేదు. దీనికోసం నేను గతంలో 1000 మందితో పాదయాత్ర కూడా చేశాను. మా నియోజకవర్గం దాదాపు అభివృద్ధి లేకుండా కుంటుపడిపోతున్నది.

**12.00PM (16)**

వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను సత్యవేడు నియోజకవర్గానికి ఎంఎల్ఏ అయినప్పుడు గ్రామాలను దత్తతకి తీసుకుని, ఆ గ్రామాలంతా కూడా బి.టి.రోడ్లన్ని చేయడం జరిగింది. ఈరోజు చాలా ఆవేదనగా ఉంది. మాకు ఎలాగూ అధికారాలు లేవు. మాకు ఎలాగూ ఫండ్స్ ఇవ్వడం లేదు. ఇప్పుడే యనమల రామకృష్ణుడు గారు ఈ సభలో మంచి మాట అన్నారు. అయ్యా, మీకు ఎటువంటి పరిస్థితుల్లో, మీరు ప్రజలచేత ఎన్నుకొన్నా, మీరు వైఎస్సార్ పార్టీకి ఎంఎల్ఏలు కాబట్టి మేము ఫండ్స్ ఇవ్వడానికి వీలు లేదు. మా దగ్గర కొంత నిధి ఉంది. మీరు డైరక్ట్‌గా సి.ఎం.దగ్గరికి వచ్చి చేసుకోవచ్చని యనమల రామకృష్ణుడు గారు చెప్పడం మీరే సభలో చూశారు. నేను ఈ వరసంతా కూడా ఇచ్చాను. ఎందుకంటే ఆయన గతంలో ముఖ్యమంతిగా ఉన్నప్పుడు నేను మా జిల్లా వర్క్స్ అంతా ఇచ్చాను. కానీ ఒక్క వర్క్ కూడా సాంక్షన్ కాలేదు. అదేవిధంగా ప్రతీ మండలానికి 9కి.మీలు ఉండే రెండు రోడ్ల లిస్ట్ కూడా నేను ఇప్పుడు ఇస్తాను. కనీసం అవి అయినా చెయ్యమనండి. ఎందుకంటే ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వాలు కావాలి. కక్షపూరితంగాపనిచేసే ప్రభుత్వాలు అవసరం లేదు. ప్రజలకు పనిచేసేటట్టు చూడండి. Reserved constituencies లో పరిస్థితి ఏవిధంగా ఉంది అంటే చాలా దారుణంగా ఉంది. అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు.(బెల్) రోడ్లు లేవు. ఖచ్చితంగా మీ ద్వారా ప్రభుత్వానికి నేను ఈ వర్క్స్ అంతా కూడా ఇస్తున్నాను. మీరైనా రికమెండ్ చేసి మా నియోజకవర్గంలో ఈ బీటీ రోడ్లు చెయ్యాల్సిందిగా కోరుతున్నాను.

ప్యానల్ ఛైర్మన్ః మినిష్టరు గారూ..

శ్రీ శిద్ధా రాఘవరావుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. తప్పకుండా అధికారులతో సంప్రదించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్యానల్ ఛైర్మన్ః బోడె ప్రసాద్ గారూ..

శ్రీ బోడె ప్రసాద్ (పెనమలూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా, గత రెండు రోజుల నుంచి కూడా జీరో అవర్‌లో మాట్లాడాలని ప్రయత్నం చేస్తుంటే అవకాశం రాలేదు. సంబంధిత మంత్రులు కూడా ఇక్కడ పి.ఆర్. మినిష్టరు గారు, ఆర్ అండ్ బి మినిష్టరు గారు కూడా ఉన్నారు. రాష్ట్రంలో విభజన జరిగిన తరువాత రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నా మనం రహదార్లు అభివృద్ధి చేసుకుంటూ ఉన్నాం. గ్రామీణ అప్రోచ్ రోడ్లు ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా సంబంధిత రైతులు ఈ దమ్ము చక్రాల అంటే ట్రాక్టర్లకి దమ్ము చక్రాలతో ఉండి కోట్ల రూపాయలతో రోడ్లు అభివృద్ధి చేస్తున్నా కానీ మళ్లీ వెంటనే ఆరోడ్లన్నీ కూడా ధ్వంసం అవుతున్నాయి. నేను రైతులని ఇబ్బంది పెట్టమని చెప్పడం లేదు. కేవలం ఆ ట్రాక్టరుకి సంబంధించిన దమ్ము వీల్స్‌కి ఆర్.టి.ఎ. అధికారులు ఎవరైతే ఉన్నారో వారి ద్వారా రైతులందరికీ కూడా ఒక awareness programme పెట్టి, దానికి సన్నని బద్ద ఒకటి వెల్డింగ్ చేస్తే రోడ్లు ధ్వంసం అవ్వకుండా ఉంటాయని రాష్ట్ర బడ్జెట్లో డబ్బులు కూడా మిగిలే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఆర్ అండ్ బి మినిష్టరు గారిని ఆర్.టి.ఎ. అధికారులకి తక్షణమే ఆదేశాలు ఇవ్వమని కోరుకుంటున్నాను. అలాగే దీనికి సంబంధించి ఏవైతే వీల్స్ తయారు చేస్తున్నారో వారు కూడా వీల్స్ బయటికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఆ యొక్క బద్దిని వెల్డింగ్ చేసి బయటికి ఇచ్చే విధంగా మీ ద్వారా ఆదేశాలు ఇవ్వమని కోరుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ..

శ్రీ శిద్ధా రాఘవరావుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా వాటిమీద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER: Now, Zero Hour is over. Under Rule 344 వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి చర్చ ...... బి.కె.పార్థసారధిగారూ ప్లీజ్..

(శ్రీ ఆదిమూలపు సురేష్ పిటీషన్‌ను చదవడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

MR.SPEAKER: Yes.

శ్రీ ఆదిమూలపు సురేష్ (సంతనూతలపాడు): అధ్యక్షా, ఇది సంతనూతలపాడు నియోజకవర్గంలోని సుబాబుల్ మరియు జామాయిల్ పండించే రైతుల యొక్క సమస్యలు. వారికి రావలసిన బకాయిలు పేపర్ మిల్స్ నుంచి ఏవైతే ఉన్నాయో వాటి గురించి, ఆయకట్టు చివరిభూముల వారు పంటలు వేసుకుంటూ గిట్టుబాటుధర లేక ఇబ్బందిపడుతున్న అంశాలు గౌరవ అగ్రికల్చర్ మినిష్టరు దృష్టికి రావాలని చెప్పి ఈ పిటీషన్ మీకు ఇవ్వడం జరిగింది. దయచేసి దీనిమీద పరిశీలించవలసిందిగా కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్: పార్థసారథిగారూ.

శ్రీ బి.కె.పార్థసారథి (పెనుకొండ): నమస్కారం అధ్యక్షా, కలిసి ఉన్నటువంటి రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్తంగా, అశాస్త్రీయంగా విభజన చెయ్యడం జరిగింది. తరువాత నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడడం జరిగింది. కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత వెనుకబడిన ప్రాంతాలైనటువంటి సీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అభివృద్ధి అనేది లేదు. అయితే ఆనాడు పార్లమెంటులో విభజన సందర్భంగా ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌గారు నవ్యాంధ్రప్రదేశ్‌లోని వెనుకబడినటువంటి రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేకమైనటువంటి ప్యాకేజ్ కల్పిస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా మన్మోహన్‌సింగ్‌గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు రాజ్యసభలో కూడా ఒక ప్రకటన చేశారు. ముఖ్యంగా వెనుకబడినటువంటి ఒరిస్సాలోని కోరాపుట్, భోలంగీర్, కల్హాండీ, అదేవిధంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్‌కి ఏవిధమైనటువంటి ప్యాకేజ్ ఇచ్చారో ఆ విధమైనటువంటి ప్యాకేజ్‌ని ప్రధానమంతిగారు ఇస్తామని ఆనాడు చెప్పారు. అదేవిధంగా ఆర్థికంగా, అభివృద్ధి పరంగా వెనుబడినటువంటి రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలను తీసుకున్నట్లైతే ఆనాడు దాదాపుగా 67సంవత్సరాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా రాష్ట్ర ప్రగతిలో తమవంతు పాత్రను కూడా పోషించడం జరిగింది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో అత్యున్నతమైనటువంటి స్థానానికి చేరుకోవడానికి సీమాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్నటువంటి ప్రజల యొక్క శ్రమ ఎంతగానో ఉంది.

ఆనాడు కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన శాపంలో భాగంగా ఈ రెండు ప్రాంతాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉంది. అయితే ఒక నమ్మకాన్ని, ఒక విశ్వాసాన్ని బాబుగారిమీద, మోడీగారిమీద ఉంచి వారిని గెలిపించిన ప్రజల్లో ఈ పునర్నిర్మాణ కార్యక్రమంలో తప్పనిసరిగా ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి అనేటటువంటి నమ్మకం, విశ్వాసం ఉంది. అదేవిధంగా ఈ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెనుకబడినటువంటి రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలపై తొలినుండి ఒక ప్రత్యేకమైనటువంటి దృష్టి కూడా పెట్టడం జరుగుతుంది. అదేవిధంగా కేంద్రం నుండి కూడా రాయలసీమలోని ఈ నాలుగు జిల్లాలు

మరియు మూడు జిల్లాలైనటువంటి ఉత్తరాంధ్ర జిల్లాలకు కూడా ఇప్పుడు దాదాపుగా రూ.700కోట్లు అభివృద్ధికి ఇవ్వడం జరిగింది. అయితే ముఖ్యంగా కేంద్రం కూడా ఒకొక్క జిల్లాకి రూ.200కోట్లు చొప్పున దాదాపుగా రూ.1400కోట్లు ప్రతీ సంవత్సరం అంటే ఐదు సంవత్సరాలకీ దాదాపుగా రూ.5600కోట్లు కూడా ఇవ్వాల్సినటువంటి అవసరం ఉంది. అయితే ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌గారు ఆనాడు ప్రకటించిన విధంగా బుందేల్‌ఖండ్ తరహా ఒరిస్సాలోని కె.బి.కె. తరహా ప్రత్యేకమైనటువంటి ప్యాకేజీని సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు తక్షణమే విడుదల చెయ్యాలని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కూడా డిమాండ్ చెయ్యడం జరిగింది.

అయితే కేంద్రం చేసినటువంటి అడ్డగోలు విభజన కారణంగా దెబ్బతిన్నటువంటి నవ్యాంధ్రప్రదేశ్ తిరిగి కోలుకోవడానికి కేంద్రం అత్యంత ఉదారంగా, విస్తృతంగా సహాయాన్ని అందించాల్సినటువంటి అవసరం ఉంది. అయితే విభజన చట్టంలోనూ, విభజన సందర్భంగానూ కేంద్రం ఇచ్చిన ప్రతీ హామీని తూచ తప్పకుండా నెరవేరుస్తామని ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు ఆనాడు అమరావతి శంకుస్థాపన సందర్భంగా యావత్ తెలుగు ప్రజల సమక్షంలో ప్రకటించడం జరిగింది. అయితే 2015 అక్టోబరు 16న కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం రాసిన లేఖలో రాష్ట్రంలోని వెనుకబడినటువంటి ప్రాంతాలు ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరకోస్తా ప్రాంతాల అభివృద్ధి కోసం 2014-15 నుండి 2018-19వరకూ ఐదు సంవత్సరాల వ్యవధిలో రూ.24,350కోట్ల ప్యాకేజీని అందించాలని ఆరోజు కోరడం జరిగింది. అయితే 2014-15లో రాయలసీమ, ఉత్తరకోస్తా ఏడు జిల్లాలకు కలిపి దాదాపుగా రూ.350కోట్లు నిధులు మాత్రమే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేశంలో మిగిలినటువంటి రాష్ట్రాలతో సమానంగా level playing ground స్థానానికి వచ్చేంతవరకూ కేంద్రం సాయం అందించాల్సినటువంటి అవసరమందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అయితే నేనొక్కసారి మా జిల్లా గురించి కూడా చెప్పాల్సినటువంటి అవసరం ఉంది. మా అనంతపురం జిల్లాని తీసుకున్నట్లైతే భారతదేశంలోనే జైసల్మేర్ తరువాత రెండవ అతి తక్కువ వర్షపాతం కురిసే జిల్లా అనంతపురం జిల్లా. అయితే ముఖ్యంగా మాప్రాంతాల గురించి చెప్పాలంటే ఆనాడు మహాచక్రవర్తి కృష్ణదేవరాయలు పాలించినటువంటి ప్రాంతం. ఆనాడు మా ప్రాంతంలో కూడా రత్నాలు రాసులుగా పోసి అమ్మినారని ఒక చరిత్ర ఉంది.

**12.10pm (17)**

అయితే ఈనాడు రాళ్ల బీడు భూములతో ఉన్నటువంటి ప్రాంతంగా మిగిలిపోయింది. ఒక సామెత కూడా ఉంది. మా ప్రాంతంలో మా తాతలు నేతులు తాగారు. మా మూతులు వాసన చూడండీ అన్నట్లు ఈరోజు మాప్రాంతంలో మొద్దు బారిననటువంటి చెట్లతో, బీడులు బారిన భూమితో, ఎండిపోయిన బావులతో కరవు కూడా విలయ తాండవం చేస్తున్న పరిస్థితి ఉంది.

అక్కడ ఉన్న స్థితిగతులు చూసినట్లయితే మాప్రాంతంలో ఎండాకాలం వస్తే తాగడానికి నీళ్లు కూడా ఉండవు. గడ్డి కొరత ఉంటుంది. పశువులకు మేత కూడా లేకుండా ఉంటుంది. ఈరోజు భూగర్భ జలాలు కూడా దాదాపుగా 700 అడుగుల నుండి 1500అడుగుల వరకు వెళ్తే కాని దొరకని పరిస్థితి. భూగర్భ జలాలు పూర్తిగా ఇంకిపోవడం జరుగుతుంది. మాప్రాంతంలో ఆకలి చావులు, ఆత్మహత్యలు దగ్గరి బంధువులు. అదేవిధంగా దాత కరవు, డొక్కల కరవు, గంజి కరవు ఎన్నో కరవులు చూసినటువంటిది అనంతపురం జిల్లా. మాప్రాంతంలో వర్షాలు లేక గడ్డి కూడా లేనటువంటి పరిస్థితుల్లో పశువులను సంతలో అమ్ముతారు. పశువులనుకూడా మేము కుటుంబ సభ్యులుగా భావిస్తాం. మా ప్రాంతంలో ఇంట్లోకి ఎంటర్ అయినవెంటనే మొట్టమొదట పశువులను చూస్తాం. పశువులను చూసిన తరువాతనే లోనికి వెళ్లేటువంటి పరిస్థితి. పశువులను అమ్మినప్పుడు, తీసుకువెళ్తున్నప్పుడు కాళ్లు విరగగొట్టి లారీల్లోకి ఎత్తుతుంటే మా కళ్లల్లో నీళ్లు వస్తాయి. అలాంటి సన్నివేశాలు మాప్రాంతంలో ప్రస్తుతం ఉన్నాయి. ఇక్కడ ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయంటే, మాప్రాంతంలో ఎన్నో సామెతలు కూడా ఉన్నాయి. ఆ సామెతలకు అనుగుణంగానే మాప్రాంతం అధ్వాన్న పరిస్థితుల్లో ఉంది. స్వరాజ్యం వచ్చి 69 సంవత్సరాలు అయ్యింది. ఈ 69 సంవత్సరాల్లో అత్యధికంగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించినటువంటి ప్రభుత్వాలు పాలకులు రాయలసీమ ప్రాంత అభివృద్ధి మీద ఏ మాత్రం శ్రద్ధ వహించకపోవడం వల్లనే ఈ దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితులు నెలకొన్నాయంటే దాంట్లో ఎలాంటి సందేహం లేదు. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడానికి ఈప్రాంత కరవును ఒక సాధనంగా వాడుకోవడం జరిగింది. అదేవిధంగా జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారు. కృత్రిమ వర్షాల పేరుతో cold storage కూడా కట్టారు. అదేవిధంగా అనంతపురం జిల్లాను తీసుకున్నట్లయితే దాదాపుగా 11లక్షల హెక్టార్లు సాగుభూమిలో 85శాతం ఎర్రనేలలు. 11శాతం నల్లరేగడులు. ఈభూమి మొత్తం వర్షధారం మీద ఆధారపడి ఉంది. అయితే 7లక్షల రైతు కుటుంబాల్లో 90శాతం చిన్నకారు, సన్నకారు రైతులు ఉన్నారు. ఆవిధంగా మా ప్రాంతం ఉంటుంది. అయితే వర్షాకాలంలో వర్షాలు కురవకపోవడం వలన బోరులు కూడా వేయవలసినటువంటి సందర్భాల్లో 700, 1200 అడుగుల వరకు కూడా బోర్లు వేసినటువంటి పరిస్థితి ఉంది. మా ప్రాంతంలో ఇంకొక సామెత ఉంది. "పాతాళ గంగమ్మ పైకి రానంటోంది, ఆకాశగంగమ్మ అలిగి వెళ్లిపోయిందనేటువంటి" సామెతలు కూడా ఉంది. అదేవిధంగా అప్పులు చేసి బోర్లు వేసినటువంటి రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఈ పరిస్థితులన్నింటికి కారణం ఈరాష్ట్రాన్ని శనిలా పట్టి పాలించినటువంటి కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్య వైఖరి, నిర్లక్ష్యమైనటువంటి బాధ్యతారాహిత్యమే. ఇలాంటి దుర్భరమైనటువంటి పరిస్థితులు మా అనంతపురం జిల్లాలో ఉన్నాయి. రాయలసీమ ఎడారిగా మారిపోతోందని ఎంతో మంది శాస్త్రవేత్తలు చెప్పారు. అయితే ఈరాష్ట్రానికి దశ, దిశ చూపించడానికి, రాష్ట్ర రాజకీయ రూపురేఖలను మార్చడానికి ఆనాడు అధికారం చేపట్టినటువంటి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు ఆనాటి ప్రముఖ ఇంజనీరు శివరామయ్య కృష్ణయ్య గారి నేతృత్వంలో హంద్రీనీవా, గాలేరు-నగరి, తోటపల్లి, వెలిగొండ మొదలగు ప్రాజెక్టులను రూపకల్పన చేయడం

జరిగింది. అనంతపురం జిల్లాలో ప్రధానమైనటువంటి పంట వేరుశనగ పంట. ఎప్పుడో పది సంవత్సరాలకి ఒక రెండు సంవత్సరాలు మాత్రమే పంటలు పండుతాయి. అయితే, మా రైతులు కూడా అనంతపురం జిల్లాలో ఇన్‌పుట్ సబ్సిడీ కోసం మరియు క్రాప్ ఇన్స్యూరెన్స్‌కి కూడా ఎదురుచూసే పరిస్థితులు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆనాడు 1997వ సంవత్సరంలోనే అలాంటి దుర్భరమైనటువంటి పరిస్థితులు ఉన్న అనంతపురం జిల్లాలో ఆనాడు ఇన్‌పుట్ సబ్సిడీ మరియు క్రాప్ ఇన్స్యూరెన్స్ చంద్రబాబు నాయుడు గారే తీసుకురావడం జరిగిందనేటువంటి విషయాన్ని మీ ముందు ఉంచుతున్నాను. ఈరోజు చూసినట్లయితే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి యొక్క కృషి మరవలేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒకనాడు, ఏవిధంగా రత్నాలు పోసి, అమ్మారో ఈ ప్రాంతంలో తిరిగి ఆవిధమైనటువంటి పరిస్థితులు నెలకొనే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా, "గల గల గోదారి కదలిపోతుంటే, బిర బిర కృష్ణమ్మ పరుగులిడుతుంటే బంగారు పంటలే పండుతాయి, మురిపాల ముత్యాలు దొర్లుతాయి". అన్నట్లు ఈ నాలుగు పంక్తులు కూడా ఒక్కటై నిలిచిన చారిత్రాత్మక మైనటువంటి సృజనాత్మకమైన బహుళ ప్రయోజనాత్మకమైన ఘట్టాన్ని ఆవిష్కరించినటువంటి యోగి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారని చెప్పక తప్పదు. ఈరోజు కృష్ణానది నదీ జలాన్ని అనుసంధానం చేసినటువంటి వ్యక్తి చంద్రబాబు నాయడుగారు. ఆనాడు కృష్ణదేవరాయులు మాప్రాంతంలో ఎన్నో చెరువులను కూడా తవ్వించారు. కాలక్రమేణా ఆ ప్రాంతమంతా భూములు, చెరువులు ఎండిపోయి ఈరోజు భూగర్భ జలాలన్ని అడుగంటిపోతున్నటువంటి తరుణంలో ఒక ఆశ వచ్చింది. ఈరోజు భారతదేశ చరిత్రలోనే నదుల అనుసంధానం చేసినటువంటి ఏకైక వ్యక్తి అపర భగీరథుడు మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారని చెప్పక తప్పదు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు కృష్ణాకు వస్తే ముఖ్యంగా ఆ కృష్ణా జలాలు కరవు ప్రాంతమైనటువంటి అనంతపురం జిల్లాకు వస్తాయి తద్వారా వెనుకబడినటువంటి అనంతపురం జిల్లానే కాదు రాయలసీమ నాలుగు జిల్లాల్లో కూడా ఆనీళ్లు వస్తాయనేటువంటి ఆశ, ఒక నమ్మకం ఉంది. తద్వారా మా ప్రాంతంలో ఉన్న భూములు కూడా సారవంతమైనవి ఎర్రనేలలు కాబట్టి హంద్రీనీవా నీళ్లు వస్తే, మాప్రాంతం కొనసీమ కన్నా మించిన అభివృద్ధి చెందుతున్నదనే ఒక నమ్మకం,ఒక ఆశ మాప్రాంతంలో ఉంది. మేము ఎప్పుడూ కూడా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడుగారిని ఎన్ని జన్మలు ఎత్తినా మా ప్రాంతం ప్రజలు మరచిపోరని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. (బెల్) అయితే, ఆనాడు పట్టిసీమను తీసుకువస్తాం. వెనుకబడినటువంటి రాయలసీమ ప్రాంతాన్ని ఆదుకొంటామని చెబితే ఆనాడు ముఖ్యంగాఈ ప్రతిపక్ష నాయకుడు పట్టిసీమకు వ్యతిరేకమని చెప్పాడు. ఒకటే ఒకటి, పట్టిసీమ ద్వారా ముఖ్యంగా ఆ వెనుకబడిన ప్రాంతాలకు నీళ్లు వస్తే మాప్రాంతంలో ఆ పార్టీకి పుట్టగతులు ఉండవని ఒక భయంతో ఆనాడు ఈ పట్టిసీమను వ్యతిరేకించారు. ఏదిఏమైనా అపర భగీరథుడు చంద్రబాబు నాయుడుగారి కృషి వలన

వస్తాయనేటువంటి నమ్మకం వచ్చింది. అదేవిధంగా, మా ప్రాంతం సస్యశ్యామలం అవుతుందనే భావన వచ్చింది. అదేవిధంగా ఈనాడు సెంట్రల్ యూనివర్సిటీ అయితే నేమి అదేవిధంగా పరిశ్రమలు కూడా వస్తాయనే ఒక నమ్మకం వచ్చింది. ఈరోజు డిఫెన్స్ ఫ్యాక్టరీ గానీ, ఎక్సైజ్ అండ్ కస్టమ్ గానీ, ఎయిర్ బస్ గానీ అదేవిధంగా ఎనర్జీ యూనివర్సిటీ అయితేనేమి, ఎలక్ట్రానిక్ అండ్ కస్టమ్స్ లాంటి ఎన్నో పరిశ్రమలు కూడా మా ప్రాంతానికి వస్తాయి. బాబు గారు వస్తే జాబ్ వస్తుందనేటువంటి నమ్మకం, విశ్వాసం వచ్చింది. తద్వారా చెరువులన్నింటిలోకి నీళ్లు వస్తాయి. తప్పకుండా ఉద్యోగాలు వస్తాయి. పారిశ్రామికంగా అనంతపురం జిల్లా అభివృద్ధి చెందుతుందనేటువంటి నమ్మకం, విశ్వాసం మా ప్రాంతంలో ఉంది. అందుకోసం చంద్రబాబు నాయుడుగారిని మా ప్రజలంతా నమ్ముతున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే, మొన్న మనందరికీ తెలుసు. విశాఖపట్నంలోనే దాదాపుగా 43 విదేశాలకు చెందినటువంటి విదేశీ పారిశ్రామికవేత్తలు 300 మంది ప్రతినిధులు 1100 మంది పారిశ్రామికవేత్తలు అక్కడకు రావడం, 4 లక్షల 60 వేల కోట్లరూపాయలకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకోవడం మనకందరికీ తెలుసు. తద్వారా ఈఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడినటువంటి ప్రాంతాలన్నీ కూడా అభివృద్ధి చెందుతాయనే నమ్మకం, విశ్వాసం మనకందరికీ ఉంది. అదేవిధంగా ముఖ్యమంత్రిగారి కృషి వల్ల వలసలు అరికట్టేదానికి, కరవు నివారించడానికి , ఉద్యోగాలు వచ్చేదానికి, ఆర్థిక పరిపుష్టి కలగడానికి మాప్రాంతంలో ఇవన్నీ కూడా ముఖ్యమంత్రిగారి కృషి వల్ల తప్పకుండా వస్తాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా వెనుకబడిన తరగతిలో జన్మించిన నాకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**మ.12.20 (18)**

శ్రీ ఆర్. వెంకట సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి): అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై చర్చ కోసం ఐదు రోజులుగా ఎదురు చూస్తుండగా ఎట్టకేలకు ఈ రోజు మీరు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1956లో ఏర్పడ్డాక విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంతో కూడిన ఉత్తరాంధ్ర జిల్లాలేవైతే ఉన్నాయో అవి ఈ రోజు దాకా అత్యంత వెనుకబడివున్నాయని ప్రతిఒక రిపోర్టు చెబుతుందంటే ఆ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధిగా చాలా బాధ మరియు సిగ్గు కలుగుతుంది. అనేక పరిస్థితుల వల్ల ఆ ప్రాంతం వెనుకబడివుందన్నది మనందరం అంగీకరిస్తే మన రాష్ట్రం ఏర్పడ్డాక గత 60 సంవత్సరాల్లో ఏ మేరకు ఏ విధంగా మనం అభివృద్ధి చేశామన్నది ఒకసారి చూస్తే ప్రాధాన్యతతో మనం అభివృద్ధి చేయలేకపోయామన్నది తెలుస్తుంది. దీనికి సంబంధించి సోసియో ఎకనమిక్ సర్వే పుస్తకాన్ని ఒకసారి తిరగేస్తే చాలా భయమేసే పరిస్థితి ఉంది. వెనుకబాటుతనానికి ఏ ఒక్క పెరామీటర్ చూసినా అత్యంత వెనుకబడిన జిల్లాలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు ఉన్నాయన్నది అత్యంత స్పష్టంగా మనకు బోధపడుతుంది. వివరాల్లోకి

వెళ్లటానికి సమయం లేదు కాని ముఖ్యంగా డిస్ట్రిక్ట్ పర్‌క్యాపిటా ఇన్‌కం చూసినట్లయితే అన్నిటికన్నా తక్కువగా ఆఖరి స్థానంలో ఉన్నది శ్రీకాకుళం జిల్లా. అక్కడ రూ. 64,971 ఉంటే తరువాత విజయనగరం జిల్లాలో రూ.76,623 ఉంది. గ్రాస్ వాల్యూ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ అలైడ్ సెక్టార్స్‌కు సంబంధించి ఆఖరుస్థానంలో ఉన్న జిల్లాగా శ్రీకాకుళంలో రూ.4,215 ఉంటే విజయనగరం జిల్లాలో రూ.5,271, విశాఖపట్నం జిల్లాలో రూ.6,814 చొప్పున ఉండి ఆఖరు మూడు స్థానాలుగా ఉన్నాయి. ఈ విధంగా ఏ ఒక్క పెరామీటర్ తీసుకున్నా అక్కడ వెనుకబాటుతనమున్నట్లుగా చాలా స్పష్టంగా బోధపడుతుంది. నిన్ననే మన శాసన సభ బయట మనకిచ్చిన "Constituency Wise Analysis of Drinking Water and Sanitation Conditions in Andhra Pradesh" అనే పుస్తకంలో నియోజకవర్గాల వారీగా ఇచ్చిన ఆ పుస్తకాన్ని కూడా ఒకసారి తిరగేస్తే డ్రింకింగ్ వాటర్‌లో శ్రీకాకుళం జిల్లా ఆఖరు స్థానంలో అనగా 13వ స్థానంలో ఉంది. అలాగే లెట్రిన్ ఫెసిలిటీస్ విషయంలో కూడా శ్రీకాకుళం జిల్లా 13వ స్థానంలో ఉంది. పై రెండింటిలోనూ విజయనగరం జిల్లా 12వ స్థానంలో ఉంది. కాబట్టి ఈ విధంగా దేనిలో చూసినా ఉత్తరాంధ్ర జిల్లాలు అత్యంత వెనుకబడివున్నాయి. ఈ విధంగా ఆ జిల్లాలు వెనుకబడివున్నప్పటికీ ఈ ప్రభుత్వం వాటి అభివృద్ధికి ఈ రెండు సంవత్సరాల కాలంలో ఏవిధంగా కృషి చేసిందన్నది చూస్తే మీరిచ్చిన ప్రాధాన్యత చాలలేదని, ఇంకా చేయవలసింది చాలా ఉందని తెలుసుకోవలసిన అవసరముంది.

వ్యవసాయం మీద ఆధారపడిన జనాభా విషయానికొస్తే శ్రీకాకుళం జిల్లాలో 78 శాతం పైగా వుంటే విజయనగరం జిల్లాలో 74 శాతం, విశాఖపట్నం జిల్లాలో 62 శాతముంది. కాబట్టి ఈ జిల్లాలలో అత్యధిక జనాభా ఇంతపెద్ద యెత్తున వ్యవసాయం మీద ఆధారపడిన పరిస్థితుల్లో వ్యవసాయానికి అత్యంతావశ్యకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారిస్తుందని ఎంతో ఆశపడ్డాం. కాని ముఖ్యమంత్రి గారు కాని, నీటిపారుదల శాఖ మంత్రి గారు కాని లేదా ప్రభుత్వం నుంచి ఎవరు మాట్లాడినా పోలవరం గురించి కేవలం కుడి ప్రధాన కాలువ మాత్రమే ఉంది కాని ఎడమ ప్రధాన కాలువ లేదు అన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఎడమ ప్రధాన కాలువ గురించి ఏ ఒక్కరైనా మాట్లాడకపోతారా అని మేం ఆశించాం. కాని కుడి ప్రధాన కాలువ, పట్టిసీమ ప్రాజెక్టు వీటి గురించే మాట్లాడుతున్నారు తప్ప దాని గురించి మాట్లాడడం లేదు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు (మైలవరం): అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలియాలి. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు ఆయువుపట్టు తోటపల్లి ప్రాజెక్టు. 2003లో నారా చంద్రబాబు నాయుడు గారు శంకుస్థాపన చేశారు. వీళ్లు జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు మొదలుపెట్టారు. పీసీసీ అధ్యక్షుల దగ్గర్నుంచి పెద్ద పెద్ద మంత్రులవరకు పదవులు వెలగబెట్టారు. దశాబ్ద కాలంలో తోటపల్లి ప్రాజెక్టు ద్వారా నీళ్లు నీళ్లు ఎందుకివ్వలేకపోయారు? ఎందుకు జాతికి అంకితం చెయ్యలేకపోయారు? ఇవ్వాళ మేం ప్రాధాన్యత పెట్టుకుని తోటపల్లి

ప్రాజెక్టు ద్వారా 2015వ సంవత్సరంలో 70 వేల ఎకరాలకు నీళ్లిచ్చాం. 2016లో ఒక లక్షా 50 వేల ఎకరాలకు నీళ్లిస్తున్నాం. వేల కోట్లు ఖర్చు పెట్టామంటున్నారు. మరి ఎందుకు నీళ్లివ్వలేకపోయారు? ఎందుకు జాతికి అంకితం చెయ్యలేకపోయారు? ఎందుకు ప్రారంభించలేకపోయారు? ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి. దయచేసి ఇవ్వాళ రాళ్లు వేసే కార్యక్రమం పక్కన పెట్టండి. ఇవ్వాళ నాగావళి దగ్గర్నుంచి సోనముఖి, వేగావతి, గనగడ్డ, చంపావతి వరకు లింకేజ్ కలుపుకోవచ్చు. గౌరవ సభ్యులకు తెలియజేసేదేమంటే పోలవరం రైట్‌కెనాల్ మీద ఏవిధమైన శ్రద్ధపెట్టామో లెఫ్ట్ కెనాల్ మీద కూడా అంతే శ్రద్ధ పెట్టి ఏలేరు రిజర్వాయర్‌కు నీళ్లు తెస్తే, 40 కిలోమీటర్ల పరిధిలో ఆరేడు బ్రిడ్జీలు కట్టుకుంటే ఏలేరు రిజర్వాయరులో నీళ్లు పడితే విశాఖపట్నానికి బ్రహ్మాండంగా నీళ్లివ్వవచ్చు. డెఫినిట్‌గా పోలవరం రైట్ కెనాల్ పట్టిసీమ ద్వారా 80 టిఎమ్‌సీలు ప్రకాశం బ్యారేజ్‌కు ఎట్లా తీసికెళ్తున్నామో అదేవిధంగా జూన్ 2017 లోపు విశాఖపట్నానికి, ఇటు ఏలేరుకు కూడా పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా మా రామకృష్ణుడు గారు, మా చిన రాజప్పగారు మరియు విశాఖపట్నానికి చెందిన గంటా గారు, అయ్యన్నపాత్రుడు గారు వీళ్లందరూ శ్రద్ధ పెట్టి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినందువల్ల రైట్ మెయిన్ కెనాల్‌కన్నా కూడా ఎక్కువ శ్రద్ధ పెట్టబోతున్నాం. డెఫినిట్‌గా పోలవరం లెఫ్ట్ కెనాల్ చేస్తాం. విజయనగరంలో, విశాఖపట్నంలో, శ్రీకాకుళంలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ ఈ ప్రభుత్వం రాబోయే రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి తీరుతుంది. ఈ మాత్రం మాట్లాడడానికి కూడా మీకు అవకాశమివ్వం.

శ్రీ ఆర్. వెంకట సుజయ్ కృష్ణ రంగారావు: అధ్యక్షా, మంత్రి గారు చేస్తామన్నారు. చాలా సంతోషం. కాని మేం అనుభవం మీద ఆధారపడాలి. వాళ్ల ప్రభుత్వమొచ్చి రెండు సంవత్సరాలైంది. పోలవరం కుడి ప్రధాన కాలువకు రెండు వేల కోట్లు ఖర్చు పెట్టామని అనేకసార్లు చెప్పడం జరిగింది. దానిలో కనీసం 50 శాతమైనా ఎడమ కాలువకు ఖర్చు పెట్టారా? ఈ రెండేళ్లలో 50 శాతమైనా ఖర్చు పెట్టొచ్చు కదా? ప్రాధాన్యత కింద తీసుకుని ప్రాజెక్టులు చేస్తున్నామని చెప్పారు. మంచిదే. కుడి కాలువకు రూ.రెండు వేల కోట్లు ఖర్చుపెట్టినప్పుడు వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల వెనుకబాటు తనాన్ని నిర్మూలించడానికి కనీసం రూ.వెయ్యి కోట్లయినా ఖర్చు పెట్టి అక్కడ వెనుకబాటు తనాన్ని నిర్మూలించడానికి ప్రయత్నించి వుండవచ్చు కదా? తోటపల్లి రిజర్వాయర్ గురించి మంత్రి గారు చెప్పారు. దానికి కూడా నేను చెబుతాను. ముఖ్యంగా నేను కోరేది ఎడమ ప్రధాన కాలువకు సంబంధించి విశాఖపట్నానికి ముందు నీరు తీసికెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే తూర్పుగోదావరి జిల్లాలో రెండు లక్షల 50 వేల ఎకరాలకు, అదేవిధంగా విశాఖపట్నం జిల్లాలోని లక్షా 50 వేల ఎకరాలకు అట్లాగే విశాఖపట్నం నగరానికి 24 టిఎమ్‌సీలు తీసికెళ్లడానికి ఏదైతే ప్రయత్నం చేస్తున్నారో దానికి సంబంధించి పూర్తి స్థాయిలో డీటెయిల్డ్ ఎంక్వయిరీ చేసి ఒక పద్ధతి ప్రకారం స్టడీ చేసి, చేయటంలేదు. ఎందుకంటే అక్కడ అనేక బాటిల్ నెక్స్ ఉన్నాయి కాబట్టి మీరు కచ్చితంగా స్టడీ చేసినట్లయితే వాటిని అధిగమించటానికి అవకాశముంటుంది. మీరు 24 టిఎమ్‌సీలు విశాఖట్నం నగరానికి

తీసికెళ్తామంటున్నారు. అక్కడ స్టోరేజ్ ఫెసిలిటీ ఉందా? మీరు అది ఆలోచించాలి కదా? స్టోరేజ్ ఫెసిలిటీ కల్పించకుండా 24 టిఎమ్‌సీలు తీసికెళ్లి ఏంచేస్తారు? ఎక్కడ పెడతారు? మెయిన్ కాలువ త్రవ్వకపోతే కుదరదు. అది చాలదు. డిస్ట్రిబ్యూటరీస్, బ్రాంచ్ కెనాల్స్ త్రవ్వితేనే పూర్తి స్థాయిలో ఆయకట్టు వెళ్లే పరిస్థితి ఉంటుంది. మెయిన్ కెనాల్‌కు సంబంధించి ఎక్కువ పనులు దివంగత నేత రాజశేఖర రెడ్డి గారి హయాంలో అయ్యాయి కాబట్టి అది ఎంతదూరం వెళితే అంత దూరం ఆయకట్టు వెళ్తుందనుకోవటం పొరపాటు.

మ.12.30 (19)

బ్రాంచ్ కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పూర్తి అయితేనే ఆయకట్టుకు నీరు వచ్చే పరిస్థితి ఉంటుంది. విశాఖపట్నం జిల్లాకు నీరు తరలించినా అక్కడ నీరు నిల్వచేసుకొనే సదుపాయం లేదు. కెనాల్స్ చాలా చోట్ల జాతీయ రహదారిని దాటవలసి ఉంటుంది. అందుకోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకోవాలి. అలాగే మధ్యలో గెయిల్ పైప్‌లైన్లు కూడా ఉన్నాయి. వాటికోసం ప్రత్యేక అనుమతులు తెచ్చుకోకపోతే ఈ పనులు ఎపుడు పూర్తవుతాయి? బడ్జెట్ కేటాయించాలి, దానిమీద వివరంగా చర్చించిన తర్వాతనే ఇవ్వగలిగితే బాగుంటుంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించి తాళ్లపాలెం-గరివిడి కెనాల్ మీద మీరు దృష్టి సారించాలి. విజయనగరం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలు అనుకున్నారు, అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో 75వేల ఎకరాలు అనుకున్నారు కాబట్టి అది వచ్చే పరిస్థితి ఉంటుంది. కాబట్టి అది కూడా ప్రాధాన్యతాక్రమంలో తీసుకొని తాళ్లపాలెం-గరివిడి కెనాల్ తవ్వకం పనులు వెంటనే మొదలుపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విశాఖపట్నానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులలో తాండవ రిజర్వాయర్ కింద 50వేల ఎకరాల పైచిలుకు ఆయకట్టు ఉంటే దానికి రూ.14కోట్లు అవసరమైతే ప్రభుత్వం కేవలం రూ.3కోట్లు కేటాయించింది. పెద్దేరు కింద 20వేల ఆయకట్టు ఉంటే దానికి రూ.29కోట్లు అవసరమైతే కేవలం రూ.5లక్షలు ఈ బడ్జెట్‌లో పెట్టారు. రైవాడ కెనాల్, కల్యాణలోవ ప్రాజెక్టులకు అవసరమైన కేటాయింపులు ఈ బడ్జెట్‌లో పెట్టలేదు. వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేయాలంటే మీరు కచ్చితంగా ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాల్సిన అవసరముంది. శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి వంశధార ఫేజ్-2 స్టేజ్-2కు రూ.500కోట్లు పైగా అవసరముంటే మీరు రూ.200కోట్లు కూడా కేటాయించలేదు. ఆఫ్‌షోర్ జలాశయానికి రూ.236కోట్లు కేటాయించి గతంలో రాజశేఖరరెడ్డిగారు తలపెట్టడం జరిగింది. కానీ దానికి ఒక్క రూపాయి కూడా ఈ బడ్జెట్‌లో కేటాయించలేదు. మద్దువలస ప్రాజెక్టుకు రూ.13కోట్లు అవసరమైతే దానికి కూడా ఒక్క రూపాయి కూడా ఈ బడ్జెట్‌లో కేటాయించలేదు.

విజయనగరం జిల్లాలో తోటపల్లి గురించి ఇందాక చెప్పాను. తోటపల్లి ప్రాజెక్టు కింద 70వేల ఎకరాలకు నీరిచ్చామని ఇందాక మంత్రిగారు చెప్పారు. అక్కడ కూడా బ్రాంచ్ కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వలేదు. బొబ్బిలి నియోజకవర్గం నుంచి తోటపల్లి రిజర్వాయర్ చాలా దూరం కెనాల్ వెళుతుంది. (బెల్) కెనాల్ చూస్తే శ్రీకాకుళం జిల్లా, విజయనగరం జిల్లా గజపతినగరం నుంచి, బొబ్బిలి నియోజకవర్గం నుంచి నీరు వెళుతుంది. కాబట్టి బ్రాంచ్ కెనాల్స్ తవ్వకం జరగకపోతే రైతులకు నీరు అందే పరిస్థితి ఉండదు. పక్కనే కెనాల్‌లో నీరు వెళుతున్నా వారి పొలాలకు నీరు అందకపోతే రైతులకు అత్యంత బాధాకరంగా ఉంటుంది. ప్రధాన కాల్వల తవ్వకంతోబాటు బ్రాంచ్ కెనాల్స్ తవ్వకంపై దృష్టి సారించాలని కోరుతున్నాను. విజయనగరం జిల్లాలో జంజావతి ప్రాజెక్టు కింద 24వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా అందులో సగానికి కూడా నీరు వచ్చే పరిస్థితి లేదు. అక్కడ వివాదం ఉన్న అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి.

పరిశ్రమలకు సంబంధించి చూస్తే బాబు వస్తారు, జాబు వస్తుందని ఎన్నికల సమయంలో చెప్పారు. కానీ ప్రస్తుతం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో పరిస్థితి చూస్తే విజయనగరం జిల్లాలో తొమ్మిది జూట్ మిల్లులు ఉంటే వాటిలో ఏడు మిల్లులు మూతపడ్డాయి. కొత్త జాబులు రాకపోగా ఉన్న జాబులు పోయాయి కాబట్టి ఆ మిల్లులను మరలా తెరిపించే ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాయి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలు 14 ఉంటే వాటిలో పది మూతపడ్డాయి.

అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో కూడా అనేక మిల్లులు మూతపడ్డాయి. ఆముదాలవలసలోని చక్కెర కర్మాగారం మూతపడింది. దానిని తెరిపిస్తానని ప్రభుత్వ విప్ గారు చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతంలో కొబ్బరి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఫైలిన్ తుపానులో తీవ్రంగా నష్టపోయారు కాబట్టి వారిని ఆదుకోవలసిన అవసరముంది. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి దీనిపైన ప్రత్యేక శ్రద్ధ ప్రభుత్వం పెట్టాలి. శ్రీకాకుళం వచ్చి రోగులు డయాలసిస్ చేయించుకోలేని పరిస్థితిలో వారున్నారు. కాబట్టి కచ్చితంగా ఆ ప్రాంతంలో డయాలసిస్ యూనిట్లు పెట్టి వారిని ఆదుకోవలసిన అవసరముంది.

వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి కింద కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని సెక్షన్ 46(3) కింద రెండు విడతలుగా ఇప్పటికే జిల్లాకు రూ.50కోట్ల చొప్పున ఇవ్వడం జరిగింది. (బెల్) అధ్యక్షా, మూడు నిమిషాలు ఇవ్వండి. ఉదాహరణకు విజయనగరం జిల్లా తీసుకుంటే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం కింద సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.26కోట్లు వచ్చేది. కానీ ఇపుడు సంవత్సరానికి జిల్లాకు రూ.50కోట్లు ఇచ్చి స్పెషల్ ప్యాకేజ్ అని దానిని ఎలా పిలుస్తారు? కేవలం రూ.24కోట్లు అదనంగా ఇచ్చి అది స్పెషల్ ప్యాకేజ్ అంటే సరిపోదు. గౌరవ ఆర్థిక శాఖమంత్రిగారు సంవత్సరానికి రూ.700కోట్లు కావాలని

చెప్పారు. కానీ ఆయనే మరలా మాట మార్చి సంవత్సరానికి రూ.200కోట్లు చాలని చెప్పారు. ఈ విధంగా కేంద్రప్రభుత్వాన్ని అడిగే దానిలో కూడా రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడితే ఏవిధంగా వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం జరుగుతుందో ఒకసారి ఆలోచించాలి.

ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ గురించి రెండు సంవత్సరాల కాలమైనా కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు మంజూరు చేయలేదు. ఈ బడ్జెట్‌లో అయినా వస్తుందని ఆశించాం కానీ రాలేదు. ఇపుడు బడ్జెట్‌లో కాకపోయినా తరవాతైనా పెట్టవచ్చునని అన్నారు. కానీ రైల్వే జోన్ రావడంలో రెండు సంవత్సరాల జాప్యం కావడంతో ఉత్తరాంధ్ర ప్రాంతం తీవ్ర అన్యాయానికి గురైనది. మన రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావడంలేదు. భువనేశ్వర్‌లో జోన్ ఉండడంతో వారు విశాఖపట్నాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. విశాఖపట్నం పోర్టుకు అవసరమైన రేక్స్ కూడా ఇవ్వడంలేదు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్షలు రాయడానికి భువనేశ్వర్ వెళ్లిన విద్యార్థులను తరిమికొడుతున్నారు, పరీక్ష రాయడానికి కూడా అవకాశమివ్వడంలేదు. ఈ విధంగా చేస్తే ఏ విధంగా న్యాయం జరుగుతుంది? కాబట్టి రైల్వే జోన్ రావడంలో రెండు సంవత్సరాల జాప్యంవలన మన రాష్ట్ర ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా న్యాయం చేస్తారా అని కోరుతున్నాను. ప్రభుత్వం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గురించి కృషి చేస్తుందంటే చాలదు. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరముంది, నిధులు కేటాయింపు పెంచాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా రప్పించి మా వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా కలుగజేసుకొని చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లు చాలని ఆర్థికమంత్రిగారు అన్నారని చెప్పడం కరెక్ట్ కాదు. గ్రాంట్లు ఎన్ని వచ్చినా సరిపోవు. కంటిన్యువస్‌గా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూనే ఉన్నాం. కొంతవరకు ఇస్తున్నారు, ఇంకా ఇవ్వడానికి అవకాశం ఉంది. చాలని నేనెప్పుడూ చెప్పలేదు.

డా. డోలా బాలవీరాంజనేయ స్వామి (కొండేపి)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు రాష్ట్రంలో రాయలసీమ నాలుగు జిల్లాలతోబాటు ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలు కూడా వెనుకబడిన జిల్లాలని అందరికీ తెలిసిన విషయమే. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన ప్రకారం ఆయా జిల్లాల అభివృద్ధికోసం ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఆనాడు ప్రకటించింది. వెనుకబాటుతనానికి ప్రధాన కారణాలేమంటే, నీటి ప్రవాహం లేకపోవడం, భూగర్భజలాలు అందుబాటులో లేకపోవడం. దానితోబాటు పరిశ్రమలు లేకపోవడం కావచ్చు. విద్యాపరంగా కూడా వెనుకబాటుతనానికి కారణాలున్నాయి. కాబట్టి వెనుకబడిన ప్రాంతాలలో నీటిపారుదలకోసం అపర భగీరథుడిగా ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఈరోజు రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఎక్కడా లేని విధంగా నదుల అనుసంధానం చేసి చూపించారు. పట్టిసీమ ప్రాజెక్టు

తీసుకురావడంద్వారా గోదావరిలో మిగులు జలాలను హంద్రీ-నీవా ద్వారా రాయలసీమ ప్రాంతానికి ఇవ్వడం అనేది గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రయత్నం. నిన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలో ప్రకటన చేస్తూ ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని, 2022 నాటికి దేశంలో మన రాష్ట్రంలో అత్యధిక గ్రామాలలో వెనుకబాటుతనం లేకుండా చేయాలని ముఖ్యమంత్రిగారి సంకల్పం. దీనిలో భాగంగానే నీరు-చెట్టు కార్యక్రమం తీసుకొచ్చారు. గత సంవత్సరం తీసుకొచ్చిన ఈ కార్యక్రమం ద్వారా ఈ రాష్ట్రంలో భూగర్భజలాలు బాగా పెరిగాయని మనందరికీ తెలిసిన విషయమే. ఈరోజున మన రాష్ట్రంలో పది లక్షల ఫామ్ పాండ్స్ తవ్వడంద్వారా రైతులకు లబ్ధి చేకూరాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ విధంగా మన రాష్ట్రంలో ప్రజలకు ఉపాధి కల్పించేందుకు మన రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. రాయలసీమలోని నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలతోబాటు మా ప్రకాశం జిల్లా కూడా బాగా వెనుకబడిన ప్రాంతం. మా జిల్లా ఏర్పాటు సమయంలోనే మూడు జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలతో ఏర్పాటుచేశారు.

**12.40 pm (20)**

అధ్యక్షా, మా ప్రాంతంలోని పశ్చిమ ప్రాంతానికి వెళితే కరవు తీవ్రంగా ఉంది. వర్షాభావ పరిస్థితితో బాటు, విపరీతమైన ఎండల వలన గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటడం వలన వెయ్యి అడుగుల లోతుకు వెళితే గానీ నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. ఎన్‌టిఆర్ జలసిరి కావచ్చు ఇతర  పథకాల్లో కూడా  నీటి లభ్యత కోసం బోర్ల పరిమితి పెంచాల్సిన అవసరముందనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్నాను. విద్యాపరంగా వెనుకబడిన మా ప్రకాశం జిల్లాకు మినరల్ యూనివర్సిటీని, వెటర్నరీ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించి ఉన్నారు. విభజన చట్టంలో చెప్పిన విద్యా సంస్థల్లో భాగంగా మా ప్రకాశం జిల్లాకు అబ్దుల్ కలాం పేరిట ట్రిపుల్ ఐటీని ఏర్పాటు చేసినందుకు మా ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పారిశ్రామికీకరణ జరిగితేనే వృద్ధి జరుగుతుంది, వెనుకబాటుతనం పోయి ఉపాధి వస్తుందనే సంకల్పంతో రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కొరకు ముందుకు వస్తోంది. అందులో భాగంగా మా ప్రకాశం జిల్లాలో, కనిగిరి నియోజక వర్గంలో నిమ్జ్‌ని ఏర్పాటు చేయడంతోబాటు, దొనకొండలో పారిశ్రామిక అభివృద్ధిని తీసుకు వస్తారనే విషయాన్ని తెలియచేస్తున్నాను.

ప్రకాశం జిల్లాలోని  దొనకొండలో ఒక ఎయిర్‌పోర్టుని, కర్నూలులో ఒక ఎయిర్‌పోర్టుని తీసుకువచ్చి ప్రజలకు సత్వర ప్రయాణ  వసతి ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ముందుకు వస్తుందనే విషయాన్ని మీద్వారా తెలియచేస్తున్నాను. ప్రకాశం జిల్లాలో మైనింగ్‌కు సంబంధించి గ్రానైట్ ఉంది. దీంట్లో ప్రకాశం జిల్లా ప్రజలకు ఉపాధి లేకుండా పోయింది. ఆ గ్రానైట్ పరిశ్రమల్లో పనిచేసేందుకు  ఒరిస్సా నుంచి, తమిళనాడు నుంచి ఉద్యోగులు వస్తున్నారు. అందువలన స్కిల్ డెవలప్‌మెంటు కోర్సు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉన్న యువకులకు ఉపాధి

కలుగుతుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ప్రభుత్వం ఒక దృఢ సంకల్పంతో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తేనే, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే లక్ష్యంతో ముందుకు వెళుతోంది. కాబట్టి ప్రభుత్వం ప్రకటించిన విధంగా అన్ని చర్యలు చేపడితే ఈ రాష్ట్రంలో వెనుకబాటుతనం తొలగిపోతుందని మీద్వారా తెలియచేస్తున్నాను. ధన్యవాదాలు.

MR.SPEAKER: Srikanth Reddy garu, 10 minutes.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి): సార్, మామూలుగా వెనుకబడిన ప్రాంతాలలో ఉత్తరాంధ్రకు చెందిన మూడు జిల్లాలని, రాయలసీమ నాలుగు జిల్లాలు, ప్రకాశం జిల్లాలో సగం జిల్లా ను ఆ విధంగా వెనుకబడిన జిల్లాలుగా గుర్తించాలి. ప్రధానంగా మాకు జరుగుతున్న అన్యాయం ఏమిటంటే... మామూలుగా మనకు రెండు రెయిన్ ఫాల్స్ ఉంటాయి. ఈశాన్య ఋతు పవనాలు, సౌత్-వెస్ట్ ఋతుపవనాలు ఈ రెండూ కూడా సెంటర్ పాయింటులో ఉండి ఉత్తరాంధ్రకు ఆ రెయిన్‌ఫాల్ వస్తుంది గానీ రాయలసీమకు ఆ రెండింటి నుంచీ రెయిన్‌ఫాల్ రాదు. అంటే పుట్టుకతోనే మేము హ్యాండీక్యాప్‌తో పుట్టిన పరిస్థితి. తల్లిదండ్రులు హ్యాండీక్యాప్‌తో పుట్టిన బిడ్డను కొంచెం ప్రత్యేక శ్రద్ధతో చూసే పరిస్థితి వస్తుంది. ఆ రకంగా ప్రభుత్వాలు చూడాలని మీద్వారా కోరుతున్నాను. అందులో భాగంగా శ్రీకృష్ణ కమిటి రిపోర్టులో ఇండస్ట్రీస్ పరంగా గానీ, ఆర్థికంగా తెలంగాణ బాగానే ఉంది. అలాగే ఆంధ్ర కూడా బాగుంది, అన్ని స్టాటిస్టిక్స్ చూస్తే రాయలసీమ, నార్త్ కోస్టల్ చాలా వెనుకబడి ఉంటాయని శ్రీకృష్ణ కమిటీ రిపోర్టులో చెప్పడం జరిగింది.

శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టు..... అంటే రాజధాని ప్రాంతం ఏర్పాటుకు సంబంధించినది. అది అయిపోయిన అంశం కాబట్టి దాని మీద నేను ఇష్యూ చేయదలచుకోలేదు. రాజధాని ప్రాంతాన్ని కూడా సెంట్రలైజ్డ్‌గా పెట్టండని వాళ్లు ఎక్కడా మెన్షన్ చేయలేదు. కానీ కొన్ని ఉద్దేశాలతో ఒకచోటే రాజధాని పెట్టడం జరిగింది. ముఖ్యంగా విభజన జరిగిన తరువాత రాజధాని ప్రకటించే సమయంలో ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంటును బ్రహ్మాండంగా ఇచ్చారు. ఈ జిల్లాకు ఇవి చేస్తాను, ఫుడ్ పార్కులు పెడతాను, ఉర్దూ యూనివర్సిటీలు పెడతాను, గార్మెంట్ క్లస్టర్లు పెడతాను, ఎయిర్‌పోర్టులు ఈ విధంగా ఏవేవో చెప్పారు. ఆరోజే ముఖ్యమంత్రి గారి స్పీచ్ అయిన తరువాత నేను లేచి చెప్పాను. ముఖ్యమంత్రి గారు ఇవన్నీ చెబుతారు గానీ అవి ఎప్పటికీ చేయరు, ఆయన ఎప్పుడూ ఫౌండేషన్ స్టోన్లు వేస్తారు పట్టించుకోరని మేము భయపడటం జరిగింది. ఇప్పుడు రెండు సంవత్సరాల్లో అదే కళ్ల ముందు కనబడుతోంది.

శ్రీకృష్ణ కమిటీరిపోర్టులో క్లియర్‌గా చెప్పడం జరిగింది. అభివృద్ధి కేంద్రీకరణ కారణంగా, ఒకేచోట అభివృద్ధికేంద్రీకృతం కావడం వలన అభివృద్ధిని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఈరోజు ఏదైనా తీసుకోండి. రాజధాని నిర్ణయించిన తరువాత

అక్కడ అనేక ప్రభుత్వ ఆఫీసులు వస్తాయి, చాలా అభివృద్ధి జరిగే అవకాశముంటుంది. అప్పటికే అది అభివృద్ధి చెందిన ఏరియా. మరలా అవే ప్రాంతాల్లో పరిశ్రమలు, ఐటీ హబ్‌లు, కెమికల్ హబ్‌లు, పారిశ్రామిక కారిడార్, నూతన ఓడరేవుల నిర్మాణం, కేంద్ర ప్రభుత్వ విద్యాలయాలు, వైద్యశాలలు, ఎయిమ్స్ తరహా ఆసుపత్రులు, రింగ్ రోడ్డులు, మెట్రో రైల్వే, రైల్వే జోను ఇవన్నీ మరలా అదే ప్రాంతాలలో పెట్టాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుందో ఒకసారి ఆలోచన చేయాలి. గతంలో మనం చేసిన తప్పులను మరలా చేస్తున్నాం. అలాకాకుండా డీసెంట్రలైజ్ చేసి మా వెనుకబడిన ప్రాంతాలలో కూడా పారిశ్రామికంగా అనేక వృధా భూములు ఉంటాయి కాబట్టి అభివృద్ధి చేసి ఉంటే చాలా బాగుండేది. చాలా గొప్పగా సోలార్ ప్రాజెక్టులు కట్టేశాము, సోలార్ ప్రాజెక్టుల వలన ఉద్యోగాలొస్తాయని చెబుతున్నారు. సోలార్ ప్రాజెక్టుల వలన ఏమి వస్తాయి? ఒక్కొక్క చోట 20,000 ఎకరాలు తీసుకుంటున్నారు. 10, 15 ఉద్యోగాలు కూడా రావు. మరలా ఆ ఎలక్ట్రిసిటీ నేషనల్ గ్రిడ్‌కు కనెక్ట్ అవుతుంది. అది అందరికీ వెళుతుంది. మాకేమి వస్తుంది? మాకున్న విలువైన భూములన్నీ సోలార్ ప్రాజెక్టుల కోసం ఆక్యుపై చేసుకోవడం వలన ఎంతో మంది ఉపాధి కోల్పేయే పరిస్థితి వస్తోంది. సోలార్ ఫ్యాక్టరీ పెట్టారు గానీ దానికి సంబంధించిన ప్యానెల్స్ అయినా మా ప్రాంతంలో పెడతారంటే అదీ లేదు. దానిని కూడా అభివృద్ధి చెందిన ప్రాంతాలకే తీసుకు వెళతారు. ఎయిమ్స్‌ని అనంతపురం జిల్లాలో పెడితే బాగుంటుందని రిఫర్ చేస్తే ఆ ఎయిమ్స్ హాస్పిటల్‌ను కూడా తిరిగి అక్కడకే తీసుకు వెళ్లారు. అంతర్జాతీయంగా ఏవో హాస్పిటల్స్ వస్తాయంటే అవి కూడా ఆ ప్రాంతానికి చేయాలంటారు. ఇంత మంది జనాభా ఉన్నారు. ఇంత వెనుకబడిన ప్రాంతంగా ఉంది, ప్రతీసారీ వెనుకబడిన ప్రాంతమని మేము గొంతు చించుకుని అరుస్తున్నాం. కానీ వీళ్ల కళ్లకు కనబడనట్లుగా అనిపిస్తోంది. పట్టిసీమ గురించి గొప్పగా చెబుతున్నారు. మేము ఏరోజూ పట్టిసీమ నీరు డెల్టాకు నీళ్లివ్వకండి అది తప్పని చెప్పలేదు. పట్టిసీమకు సంబంధించి 7ఎ, 7ఎఫ్ క్లాజుల వలన మనం కొన్ని కోల్పోతున్నామని హైలైట్ చేస్తుంటే దానిమీద కూడా ఎదురుదాడి చేస్తున్నారు. పట్టిసీమ ప్రాజెక్టు 172 కిలోమీటర్లుంటే అందులో 152 కిలోమీటర్లు మాన్యులు రాజశేఖర్ రెడ్డి గారు చేశారనే విషయం కూడా గుర్తుండదు. ఏదో మొత్తం నాలుగు మోటార్లు బిగించి నదుల అనుసంధానం చేశామని అంటున్నారు. నదుల అనుసంధానమంటే......

(ఈ సందర్భంలో శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు తమ స్థానం ముందు నిలబడి మాట్లాడడానికి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు)

మరలా చెబుదురు గాని దయచేసి కూర్చోండి. మాకు స్పీకర్ గారు తక్కువ సమయం ఇస్తున్నారు. దయచేసి కూర్చోండి. అధ్యక్షా, మేము మాట్లాడే ప్రతీమాటా స్టాటిస్టిక్స్‌ని పేపర్లలో రాసుకుని మాట్లాడటం లేదు గుండెల్లో నుంచి మాట్లాడుతున్నామని గమనించి దయచేసి మంత్రి గారు కూర్చోవాలి. సార్, పట్టిసీమ అయిపోతూనే రాయలసీమకు నీళొస్తాయని అన్నారు.

(ఈ సందర్భంలో శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు తమ స్థానంలో కూర్చున్నారు)

ఈరోజు పట్టిసీమ పూర్తైంది, నదుల అనుసంధానం చేశామని చెప్పారు. మరి మాకు నీళ్లేవి? శ్రీశైలంలో 854 అడుగుల నీటిమట్టాన్ని మెయిన్‌టెయిన్ చేయమని మేము గొంతు చించుకుని అరుస్తున్నాం. ఈరోజు డెడ్ స్టోరేజీ 790 అడుగులకు వెళ్లింది. దయచేసి ఒకటే అడుగుతున్నాను. కెసిఆర్ గారు మహారాష్ట్ర గవర్నమెంటుతో సంప్రదించి ఆనకట్టలు నిర్మించుకోవడానికి రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య చేసుకుంటున్నారు. మరొకప్రక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగేలా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు కడుతుంటే మా ప్రాంతానికి ఎంత నష్టం జరుగుతుంది. దానిని ఒక్కసారి కూడా నిలదీయలేదు. అందుకనే ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మీరు తెలంగాణ ప్రభుత్వంతో సంప్రదించి పర్మినెంట్‌గా పోతిరెడ్డిపాడుకు 854 అడుగుల నీటిమట్టం ఉండేలా సిద్ధేశ్వరం ప్రాజెక్టు కట్టి మీ నిజాయితీని నిరూపించుకోమని కోరుతున్నాను. ఆరోజు పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు కడుతుంటే ఉమా గారు బ్యారేజీ మీద ధర్నా చేశారు. ఈరోజు గాలేరి నగరి –హంద్రీనీవా ఆయన చేసానని చెప్పుకుంటున్నారు. ఎలాగ? ఇప్పటికి 16 నెలలు పట్టింది. మోటార్లు బిగించి.....

(ఈ సందర్భంలో శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

ఒక్క నిమిషం. క్లారిఫికేషన్స్ మరలా చెబుదురు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు నిన్న రెండు గంటల ప్రసంగంలో చాలా చక్కగా అర్ధమయ్యే విధంగా చెప్పారు. పోలవరం రైట్ కెనాల్ మీద రామిలేరు గానీ, తమ్మిలేరు గానీ, గుండేరు గానీ, ఎక్కడా కన్‌స్ట్రక్షన్స్ గానీ, స్ట్రక్చర్స్ ముట్టుకోకుండా మట్టి పనుల్లో డబ్బులు చేసుకుని వెళ్లిపోయారు. ఇవాళ వాటిల్లో మేము నీళ్లు తీసుకుని వచ్చి 8.8 టిఎంసీలతో కృష్ణా డెల్టాలో రూ.2500 కోట్ల పంట 8 లక్షల ఎకరాలు కాపాడితే డైజెస్ట్ చేసుకోలేకపోతున్నారు. పూర్తి సమాచారం కూడా మీకు ఇస్తాను. ఈ నీళ్లు ఇక్కడ ఇచ్చి 8 టిఎంసీలను శ్రీశైలం దగ్గర నుంచి కర్నూలు, పత్తికొండ, డోన్, అనంతపురం జిల్లాలో జీడిపల్లి వరకు 8 టిఎంసీలు ఇచ్చి ఈ కష్టకాలంలో రైతాంగాన్ని కాపాడాం. ప్రజల్ని కాపాడాం. తప్పనిసరిగా రేపు తెచ్చే 80 టిఎంసీలను ప్రకాశం బ్యారేజీ దగ్గర కాపాడి ఆమేరకు ఆ నీళ్లు కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలో హంద్రీనీవా..... శ్రీకాంత్ మరలా చెబుతున్నాను. మొన్న చెప్పాను. మరలా చెబుతున్నాను. పట్టిసీమ మీద డబుల్ స్పీడుతో హంద్రీనీవా ఫేజ్.1, ఫేజ్.2 ఈ సంవత్సరం పూర్తి చేసి కర్నూలు, అనంతపూర్, చిత్తూరు, మదనపల్లి, తంబెళ్లపల్లి, పలమనేరు, మడకశిర, కుప్పం, హిందూపూర్‌కు నీళ్లిచ్చే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు పోతుంది. గుర్తు పెట్టుకోండి. ఏదైతే గాలేరు నగరి ద్వారా బ్రహ్మాండంగా మైలవరం గానీ, గండికోట గానీ, వామికొండ సాగర్ గానీ, సర్వారాయ సాగర్ గాని, చిత్రావతీ లిఫ్టు గానీ

కడప జిల్లాలో 40 టిఎంసీల నీళ్లు తెచ్చి ఈ సంవత్సరం 2016 సంవత్సరంలో పోలవరం రైట్ కెనాల్‌కు పట్టిసీమకు ఏ శ్రద్ధ పెట్టామో, దానికంటే ఎక్కువ శ్రద్ధ పెట్టి హంద్రీనీవా ఫేజ్.1, ఫేజ్.2, గాలేరు నగరి పూర్తి చేసి నీళ్లిస్తామని మీద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తున్నాను.

**12.50 pm (21)**

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి : అధ్యక్షా ఇవి రోజు వింటూనే ఉన్నాము. ఒక కెనాల్‌ను 152 కిలో మీటర్లు ఒక మహనీయుడు తీస్తే నదుల అనుసంధానం చేసేశామని పబ్లిసిటీ చేసుకునే వాళ్ల గురించి నేను ఎక్కువగా మాట్లాడను. నదుల అనుసంధానం అంటే కృష్ణా పెన్నార్‌ని 250 సంవత్సరాల క్రితం డచ్ వారు అనుసంధానం చేశారు. అది మర్చిపోయి ఈయనేదో ఒక బిందె నీళ్లు పోసేసి నేను అనుసంధానం చేశానంటే ఎట్లా? ఏ రకంగా నమ్మాలి? కృష్ణా పెన్నార్‌ని అనుసంధానం చేసింది ఎవరో ఒక్కసారి చదువుకుంటే బాగుంటుంది. అదేరకంగా కల్చర్ గురించి చూస్తే, అక్కడెక్కడో రైలు కాలిపోతే రాయలసీమ గూండాలు, రాయలసీమ రౌడీలు అని మాట్లాడతారు. ఏమిటధ్యక్షా? నేను ఒక్కటే అంటున్నాను మీకు చేతనైతే మా వెనుకబాటుతనాన్ని గుర్తించండిగానీ ఈ రకంగా మమ్మల్ని వేధించి శిక్షించకండని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ వెనుకబాటుతనంతో ఫ్లోలో కొన్ని డైలాగులు కూడా వచ్చేస్తున్నాయి. ఆ రకంగా మా ప్రాంతాన్ని అవమానించే రీతిలో సినిమాల్లో కూడా రాయలసీమ గూండాలు అన్నట్లుగా మాటలు మాట్లాడితే ఎలా? ఆకలైతే నలుగురికి అన్నం పెట్టే గుణం మాది, మా దగ్గర లేకపోయినా మేము అప్పుచేసి పెట్టే గుణం మాది. ప్రతి విషయంలో ఎందుకు మమ్మల్ని కించపరిచి మాట్లాడతారు? నేను ఈ సభ ద్వారా కోరుతున్నాను భవిష్యత్తులో ఏ సినిమాల్లోనైనా ఎక్కడైనా ఎవరైనా రాయలసీమ ప్రాంతాన్ని గూండాలుగా చిత్రీకరిస్తే మన నుంచి వాళ్లకు ఒక నోటీసును పంపించే విధంగా చూడాల్సిందిగా కోరుతున్నాను. భవిష్యత్తులో ఎవరు కూడా ఆ రకమైన అవహేళనైన భాష మాట్లాడొద్దని తమరి ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా పార్థసారధిగారు చెప్పారు. డిఫెన్స్ ఫ్యాక్టరీలు వస్తున్నాయి, ఎయిర్‌బస్సులు వస్తున్నాయని, డిఫెన్స్ ఫ్యాక్టరీలకు కర్ణాటకలో అడిగారు, అక్కడ వాళ్లకు ల్యాండ్ ఇవ్వకుంటే అనంతపురంలో పెడుతున్నారు. అంటే అది వచ్చిందని మేము బాధపడలేదు. కానీ ఒక్కటి వేల ఎకరాలు తీసుకొని అక్కడ ఫైరింగులు చేసుకుంటారు తప్ప అక్కడి నిరుద్యోగులకు ఎటువంటి ఉపయోగం లేదు. ఎటువంటి ఉద్యోగాలు లేవు. అదేవిధంగా రాజధానికి సంబంధించి ఇరవై ముప్పై వేల ఎకరాలు ఫారెస్ట్ ల్యాండ్‌ను నోటిఫై చేసుకొని, దానికి సంబంధించిన ల్యాండ్‌ను కడప జిల్లాలో ఎవరైనా కాంపెన్సేట్‌గా ఇస్తారాండీ? ఇది ఎంత దుర్మార్గమో ఒక్కసారి ఆలోచన చేయండి. ఆల్‌రెడీ పోరుమామిళ్ల ఏరియాలో ఇచ్చే ల్యాండ్స్‌లో అక్కడ అసైన్ చేసిన భూములు సేద్యం చేసుకుంటుంటే దానికి బదులు ఇక్కడ ఇస్తున్నారంటే ఏంటధ్యక్షా? మమ్మల్ని ఏ రకంగా వీళ్లు అవమానించాలనుకుంటున్నారో ఒక్కసారి తమరు గమనించాల్సిందిగా కోరుతున్నాను.

కడప జిల్లాలో బ్రహ్మాండంగా 10 వేల ఎకరాలతో ఒక సెజ్‌ని ఎప్పుడో దానిని ఎక్వైర్ చేయడం జరిగింది. ఆ సెజ్ రైల్వే స్టేషన్‌కి, ఎయిర్‌పోర్టుకు దగ్గరలో ఉంది. అక్కడ పరిశ్రమలను ఆహ్వానించండి అంటే అవమానకర రీతిలో మాట్లాడతారు. కడప జిల్లాలో పారిశ్రామికవేత్తలను బెదిరిస్తారు, కడపలో అది చేస్తారు ఇది చేస్తారని వీళ్లంతట వీళ్లే మాట్లాడి వచ్చే వాళ్లను రాకుండా చేస్తూ మా జిల్లాను అవమానించే రీతిలో మాట్లాడటం వలన మాకు చాలా నష్టం జరుగుతోంది. ఇటువంటి వాటికి శాశ్వతమైన పరిష్కారాలను కనుక్కోవాలి. ఈరోజు హజ్‌హౌస్‌ని కడపలో నిర్మిస్తామన్నారు అది పూర్తి స్థాయిలో కడపలో పెడతారా అంటే లేదంట. ఒకటి విజయవాడలో మరొకటి కడపలో ఉంటుందంట. అదెట్లా అధ్యక్షా? ఉమ్మడి రాష్ట్రం 23 జిల్లాలకు ఒకే హజ్ హౌస్ ఉన్నది. రెండు హజ్ హౌసులను కడుతున్నారంటే టెంపరరీగా దానిని అక్కడ చేయాలనే ఉద్దేశం వాళ్లకు ఉన్నది. ఈ రకంగా అన్ని విధాలుగా వెనుకబాటుతనం. అక్కడెక్కడో డెవలప్ చేస్తామని చెబుతూ ఆ ల్యాండ్స్‌కు బదులుగా మా ప్రాంతంల్లో ఇవ్వడమేమిటి? అక్కడ వచ్చే సోలార్ ప్రాజెక్ట్స్‌కి ఏ రకమైన ఉద్యోగాలు ఉండవు. అవన్నీ అక్కడ పెడతారు. దాని మ్యానిఫ్యాక్చర్ యూనిట్స్‌ని మాత్రం మరొకచోట పెడతారు. ఇది బాధాకరమైన విషయం. దాని పైన ఎక్వైర్ చేయండని జిఓ నెం.34 ఇచ్చారు. అది కూడా రాజధాని ఏరియాలోనే చేయండని జిఓలో ఇస్తే ఏమి అధ్యక్షా? అంత భయంకరంగా కనబడుతున్నామా? ఎందుకు ఈ రకమైన అవమానాలు చేస్తారు? ఈరోజు పట్టిసీమ ద్వారా, ఆ కెనాల్ నుండి కేవలం రాజశేఖరరెడ్డిగారి దయవల్ల కొన్ని నీళ్లు వదలి నాలుగు మాటలు గొప్పగా చెప్పుకుంటున్నారు. మరి ఈరోజు వాళ్లు అధికారంలోకి వస్తూనే అనంతపురం జిల్లాలో చెరువులు నింపినామన్నారు. దానికి కారకులెవరో ఒక్కసారి వాళ్ల గుండెమీద చెయ్యేసుకొని ఆలోచించుకుంటే తెలుస్తుంది. ఆ మహనీయుడు, ఆ కరువు ప్రాంతం కోసం ఎంత తపించిపోయి హంద్రీనీవా గానీ, వెలిగల్లు ప్రాజెక్టు గానీ, శ్రీనివాసపురం రిజర్వాయర్ గానీ, గండికోటకు సంబంధించి పోతిరెడ్డి పాడు గానీ, ఇవన్నీ ఆయన ఎంతో దూరదృష్టితో ఆలోచించి చేశారో ఒక్కసారి వీళ్లు ఆలోచన చేసుకోకుండా కేవలం అవమానించే రీతిలో మాట్లాడుతున్నారు.

ఇటు శ్రీకృష్ణ కమిటీ రిపోర్టును చూసినా అటు శివరామన్ కమిటీ నివేదికను చూసినా, ఎవరెన్ని పోరాటాలు చేసినా, మాకున్న వెనుకబాటుతనం గురించి దయచేసి వీళ్లు శ్రద్ధ పెట్టి ఆ ప్రాంతానికి శాశ్వతమైన పరిష్కారం చూపాలి. అంటే ఎక్కువ ఉద్యోగాలు వచ్చేందుకు కృషి చెయ్యాలి. అనంతపురం బోర్డర్‌లో బెంగుళూరు ఉంది అక్కడ బ్రహ్మాండంగా ఐటి డెవలప్ అయ్యే అవకాశం ఉంది. అక్కడ ఐటిని డెవలప్ చేయడానికి ఎప్పుడూ ప్రయత్నం చేయరు. తిరుపతి ప్రాంతం చెన్నైకి దగ్గరగా ఉంది. అక్కడ కూడా ఐటిని డెవలప్ చేయడానికి ప్రయత్నం చేయరు. టూరిజమ్‌లో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. అవన్నీ చేయకుండా కేవలం ఒక్కటే ప్రాంతంలో, ఇప్పుడు తొమ్మిది నగరాలు ఒకటేచోట ఏర్పాటు చేయడంలో మీ ఉద్దేశం ఏమిటి? గతంలో హైదరాబాద్ విషయంలో చేసిన తప్పులు మళ్లా టచేస్తున్నాం. అంటే ఒక ప్రాంతాన్ని అభివృద్ధి చేయొద్దని మేము మాట్లాడటం లేదు. మా ప్రాంతం పరిస్థితి ఏమిటని

అడుగుతున్నాము. ఒక టైమ్‌లో కర్నూలు రాజధానిగా ఉన్నది. దానిని తీసుకెళ్లారు. కనీసం రెండో రాజధానిని మాకు పెట్టొచ్చుకదా? అదీ లేదు. కనీసం హైకోర్టు అడుగుతున్నాం. హైకోర్టు బెంచ్‌ని రాయలసీమలో పెట్టండంటే ఒక్క మాట మాట్లాడరు. ఇవన్నీ ఉన్నాయి. దయచేసి తమరి ద్వారా కోరుతున్నాను. ఆరోజు రాజధానిని డిక్లేర్ చేసినప్పుడే ఇవన్నీ మా ఆవేదనతో చెప్పుకున్నాము, ఈరోజు మళ్లీ చెబుతున్నాము. దయచేసి మమ్మల్ని కన్సిడర్ చేయండని అడుగుతున్నాము. ఇంతకు ముందు ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పారు, మేము అట్లా ఇవ్వలేదు వాళ్లు ఎంత ఇచ్చినా తీసుకుంటామని అన్నారు. కొత్తలో ఏదైతే స్టాటిస్టిక్స్ తయారు చేసేటప్పుడు జిల్లాకు రూ.700 కోట్లు ఇవ్వాలని అడిగారు. మొన్న ఫిబ్రవరిలో జరిగిన మీటింగ్‌లో స్వయానా ఫైనాన్స్ మినిస్టర్ గారే ఫైనాన్స్ మినిస్టర్స్ మీటింగ్‌లో రూ.200 కోట్లు చాలు అని చెప్పారు. ఈరోజు వెనుకబడిన ప్రాంతాలకు జిల్లాకొక రూ.100 కోట్లు చొప్పున సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చింది. కానీ అంతకు ముందు ఉన్న బిఆర్‌జిఎఫ్‌ను తీసేసి ఇచ్చింది. అంతకు ముందు శాశ్వతమైన పనులు చేసుకునే వాళ్లం. ఇప్పుడు వచ్చిన నిధుల్లో కూడా జన్మభూమి కార్యకర్తలకు ఇచ్చే పరిస్థితి వస్తోంది. అట్లా కాకుండా శాశ్వతమైన ఇండస్ట్రియల్ హబ్, కెనాల్స్ ఇలాంటివి డెవలప్ చేయాలని తమరి ద్వారా కోరుతూ ఈ ప్రాంతాన్ని దయచేసి గుర్తించండని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): ధన్యవాదాలు అధ్యక్షా. ముందుగా మా రాయలసీమ, మా రాయలసీమ అనే దానికి బదులు శ్రీకాంత్‌రెడ్డి గారు మన రాయలసీమ అంటే బాగుంటుంది. ఆంధ్రరాష్ట్రంలో మళ్లా మా రాయలసీమ అని ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు. అనైతికంగా అశాస్త్రీయంగా జరిగిన విభజనలో అవశేషాంధ్రప్రదేశ్‌లో ఈరోజు 13 జిల్లాలు ఉన్నాయి. ఆ 13 జిల్లాల్లో రాయలసీమలో నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలతోబాటు ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాలను కూడా వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది. ఇదే సభలో, తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి మొదటి రోజు నుంచి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని పంచాలి, గతంలో జరిగిన అన్యాయం మళ్లీ మన రాష్ట్రానికి జరగకూడదు, అభివృద్ధి వికేంద్రీకరణే ఒక ముఖ్యమైన ప్రాతిపదికన రాష్ట్ర నవనిర్మాణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణ నేతగా చంద్రబాబు నాయుడు గారు, ఒక చక్కని ప్రణాళికాబద్ధంగా మొదటి రోజు నుంచి ఈ ప్రాంతాల మీద దృష్టి పెట్టడం జరిగింది. పునర్వ్యవస్థీకరణ చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీల పైన ఒక నిర్దిష్టమైన ప్రణాళికను తయారు చేసి ఇదే శాసనసభలో ప్రతిపాదించి అవన్నీ అమలు చేయాలని కేంద్రానికి ఒక లేఖ రాసి పంపించడం కూడా జరిగింది.

రాయలసీమ అన్నప్పుడు ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతంగా ఉంది. ఏ ప్రాంతమైనా వెనుకబడుతుందంటే అది వ్యవసాయ పరంగా గానీ, సాగునీటి రంగంలో గానీ, పారిశ్రామికంగా గానీ, విద్యా మరియు ఉపాధి, వీటన్నింటిలో కుంటు పడినప్పుడే ఆ ప్రాంతాన్ని వెనుకబడిన

ప్రాంతంగా అనుకుంటాము. ఈరోజు రాయలసీమలో ముఖ్యంగా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని విభజించాలి అన్ని చోట్ల పెట్టాలి అన్నప్పుడు, శ్రీమహాలక్ష్మికి పర్యాయ నామాలు సిరి సంపద వాటితోబాటు ప్రకృతి. ఈరోజు ప్రకృతిన్ వికృతిన్ విద్యాన్ అన్నట్లుగా పెద్దలు ఏదైతే ఈ ప్రకృతిలో ఉన్న సౌభాగ్యాన్ని ప్రజల సంక్షేమానికి వాడనప్పుడు, ఆ ప్రకృతే వికృతిగా తయారవుతుంది. వేదకాలంలో మహానుభావులు సంధ్యావందనం చేసేటప్పుడు వారి చేతిలో సమస్త జలాలు నా చేతిలోకి రావాలని అర్ఘ్యం ఒదిలితే ఆ యొక్క మహా సంకల్పాన్నే ఉక్కు సంకల్పంగా చేసుకొని మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గోదావరి కృష్ణ నదుల అనుసంధానం చేసి, చరిత్రలో కృష్ణాడెల్టాకు గానీ రాయలసీమకు గానీ నీళ్లు వచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు చాలా మంది మాట్లాడారు. నిన్ననే ముఖ్యమంత్రి గారు కూడా సమాధానం చెప్పారు. కొంత మంది హేళన చేశారు. కొంతమంది నవ్వారు. రాయలసీమ ప్రాంతానికి మేము ముద్దు బిడ్డలం మాదే పేటెంట్ రైట్ అని చెప్పుకునే నాయకులు కూడా అవహేళన చేసి మాట్లాడినప్పుడు చెప్పిన మాట ప్రకారం మాట తప్పక మడమ తిప్పని నాయకుడిగా నిన్ననే పట్టిసీమను ప్రారంభించి ఈరోజు రాయలసీమ ప్రాంతానికి ముద్దుబిడ్డను నేను అని చెప్పే విధంగా ముఖ్యమంత్రి గారు ఆ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

**మ.1.00 (22)**

నేను నిజంగా చెబుతున్నాను. I am proudly saying in this great House that the Hon'ble Chief Minister of Andhra Pradesh is channelising all the energies of the nature, just to do all the welfare and development particularly to the public of the Rayalaseema. ఈరోజున ఒకసారి మీరు చూస్తే, రాయలసీమ ప్రాంతానికి సంబంధించి ఒక ప్రక్క దీర్ఘప్రణాళిక క్రింద కార్యక్రమాలను చేపట్టే దశలో భాగంగా సాగునీటి రంగానికి ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక పాశుపతాస్త్రం సంధించి కాలువ గట్ల మీద నిద్రపోయి, యుద్ధ ప్రాతిపదికన ఈరోజున ప్రాజెక్టు నిర్మాణాలను ముందుకు నడిపిస్తున్నారు. ఎన్నో సార్లు వాళ్లు మాట్లాడతారు. పూర్వ ప్రభుత్వాలు చేసిన పాపాలు ఈరోజుకు కూడా ఇంకా రాయలసీమ ప్రాంతాన్ని, వెనుకబడిన ప్రాంతామైన మా కర్నూలు జిల్లా గానీ, అనంతపురం జిల్లా గానీ అన్నింటిని కూడా ఇంకా వీడటం లేదు. వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టామని గత ప్రభుత్వాలతో comparison చేసి మాట్లాడేనప్పుడు, ఇప్పుడే మంత్రి గారు కూడా అడిగారు. ఇన్ని వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినప్పుడు ఎన్ని వేల ఎకరాలకు సాగునీరు అందించారో గౌరవ ప్రతిపక్షనాయకులు, శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు కచ్చితంగా చెప్పాలి. ఎందుకంటే, మా కర్నూలు జిల్లాలో నేను వెనుకబడిన ప్రాంతమైన ఎమ్మిగనూరు నుంచి ఎమ్మెల్యేగా వచ్చిన వ్యక్తిగా చెబుతున్నాను. ఎమ్మిగనూరు పరిధిలో గురు రాఘవేంద్ర ప్రాజెక్టును ఉదాహరణగా చెప్పుకుంటే, దాదాపు ఆ ప్రాజెక్టును పది సంవత్సరాల క్రితం శంఖుస్థాపనచేస్తే గౌరవ ప్రతిపక్షనాయకుడైన వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి తండ్రిగారైన

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మా నియోజకవర్గానికి వచ్చి ఒక మొక్క నాటి ఈ ప్రాజెక్టు రాదని మరీ చెప్పారు. ఎందుకంటే, అది ఆనాటి ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా శంఖుస్థాపన చేసిన ప్రాజెక్టు. దాదాపు పది సంవత్సరాల తరువాత మళ్లీ ఈనాడు గర్వంగా చెప్పుకుంటున్నాను. మళ్లీ ఈనాడు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీర్వాదంతో, మంత్రి గారి ఆశీర్వాదంతో సకాలంలో ఆ గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులను చేపట్టిన కారణంగా ఈరోజున 20 వేల ఎకరాలకు సాగునీటిని రైతాంగానికి ఇప్పించడం జరిగింది. నిన్న చెప్పినట్టుగానే, ఏదైతే ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఆనాడు శంఖుస్థాపన చేసినటువంటి సాగునీటి ప్రాజెక్టులు మళ్లీ పది సంవత్సరాల తరువాత ఆ ప్రాజెక్టులన్ని కూడా నిర్మాణాలు పూర్తిచేసుకుని కార్యరూపం దాల్చే విధంగా ముందుకు పోతున్నారు.

అధ్యక్షా, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పరిశ్రమలను నెలకొల్పడమే గాకుండా కనెక్టివిటిని కూడా సులభతరం చేస్తోంది. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే పరిశ్రమలు రావాల్సిన అవసరముంది. ఈరోజున రాయలసీమ ప్రాంతం విషయానికొస్తే, పరిశ్రమలు స్థాపించకపోవడానికి కారణం పూర్వ పాలకుల నైజం వల్లే. మనం గమనించాల్సింది ముఖ్యంగా గత పాలకుల నిర్లక్ష్యమేనని చెప్పుకోకతప్పదు. ఈ సందర్భంగా నేను ఒక మాట చెప్పాల్సి ఉంది. రాయలసీమ అనగానే దాదాపుగా "రాయలసీమ రాయలేలిన సీమ, రతనాల సీమ, దాయగట్టుపరులు దారిచూస్తుంటారనే" విధంగా ఒక మహాకవి ఒక మాట చెప్పారు. ఈరోజు రాయలసీమ అనే గంగి గోవు కాళ్లు కట్టి పాలుపిండుకోవటమనేది అనేక శతాబ్దాలుగా జరుగుతున్నటువంటి అన్యాయాన్ని, దుర్మార్గాన్ని స్వాతంత్ర్యానంతరం కనీసం అభివృద్ధిని చూపిస్తూ రాయలసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకునేందుకు తొలి అడుగు వేసిన వ్యక్తి, మహానుభావుడు ఎవరైనా ఉన్నారంటే, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ శ్రీ నందమూరి తారకరామారావు గారైతే, మలి అడుగు ఎవరు వేశారంటే, గర్వంగా చెప్పుకుంటాం అది శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. ఈరోజున ఒకవైపు పరిశ్రమల ఏర్పాటు విషయంలో గానీ, మరో వైపున ప్రాజెక్టు నిర్మాణం విషయలో గానీ ప్రాధాన్యతాక్రమంలో ప్రభుత్వం ముందుకు పోతోంది. ఇప్పుడే గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఒక్క ప్రాజెక్టు, ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాబడలేదని చెప్పారు. ఈరోజు కర్నూలు విషయానికొస్తే, Industrial hub ను ఏర్పాటు చేయడం కోసం దాదాపు 30 వేల ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించడం జరిగింది. గత రెండేళ్లుగా మీరు కేవలం శంఖుస్థాపనలకే పరిమితమయ్యారనే విధంగా వాళ్లు మాట్లాడుతున్నారు. Nuclear Fuel Complex గానీ, అదే రకంగా మా ఏరియాలో చేనేత కార్మికులకు ఉపయోగకరంగా ఉండేందుకు గాను టెక్స్‌టైల్ పార్క్ గానీ, మైనింగ్ స్కూల్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు, పరిశ్రమల ఏర్పాటు జరిగి ఉపాధి కల్పించే కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తుంటే, అవేవి వీళ్లకు కనబడవు. ఈరోజున హంద్రీ-నీవా, గాలేరు-నగరి, పోలవరం వంటి రాష్ట్రానికి జీవనాడులైనటుంటి ప్రాజెక్టుల నిర్మాణ పనులను

ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుంటే వీళ్లకు కనిపించవు. ఇప్పుడే వారు మాట్లాడుతూ ఒక మాట మాట్లాడారు. దాదాపు 67 యేళ్ల చరిత్రలో మా ప్రాంతంలోని పశ్చిమ నియోజకవర్గాల్లో R.D.S. (Razolubanda Diversion Scheme) ఉంది. ఈరోజున తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీర్వాదంతో, మంత్రి గారి ఆశీర్వాదంతో ఈరోజున చూస్తే, ఆ ఆర్.డి.ఎస్.కు Detailed Project Report కోసం రూ. 3.09 కోట్లు కేటాయిస్తే, మా ప్రాంతపు హక్కు అయినటువంటి ఆ ఆర్.డి.ఎస్. రైట్ కెనాల్ ప్రాజెక్టు గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక లెటర్ వ్రాసింది. వాటి మీద ఈరోజున రాయలసీమ ప్రాంత వాసిగా జగన్మోహన్ రెడ్డి గారు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టును అడ్డుకున్నప్పుడు మీరు ఒక్క మాట కూడా రాయలసీమ ప్రాంతానికి సంబంధించినంత వరకు మాట్లాడలేదు. కానీ, పాలమూరు ప్రాజెక్టు గురించి మాత్రం వారు మాట్లాడుతున్నారు. మరి మీరు ఆరోజున ఎందుకు అడ్డుకోలేదని నేను మీ ద్వారా ఈరోజున గౌరవ ప్రతిపక్షనాయకుడిని అడుగుతున్నాను. ఈరోజున అనేక కార్యక్రమాలను చేస్తూ అభివృద్ధి కార్యక్రమాల అమలు దిశగా రాయలసీమ ప్రాంతాన్ని గానీ, ఒక ప్రక్క భూగర్భ జలాల పెంపు విషయంలో పంట కుంటలను త్రవ్వడం వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్న సమయంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వాన్ని హర్షించాల్సింది పోయి దాన్ని కూడా రాజకీయం చేసుకుంటూ అందుబాటులో ఉన్నటువంటి అనేక వనరులను సమీకరించి వాటితో ప్రతి ప్రాంతానికి ఉపయోగపడేలా చేస్తున్న సమయంలో కనీసం మీరు అభినందించాల్సింది పోయి ఇంకా రాజకీయపరమైన అంశంగా మీరు అడ్డుకుంటున్న విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఎవరు ఎన్ని కాదన్నా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి ఇంతగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని మీరు అభినందించాలి. ఇంతకు ముందు నేను చెప్పినట్టుగానే చరిత్రలో ఎవరైనా గుర్తుంటారంటే రాయలసీమకు దత్తపుత్రుడు ఆనాటి నందమూరి తారకరామారావు గారైతే, రాబోయే భవిష్యత్తు కాలంలో వరపుత్రుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారనే విషయాన్ని చెప్పుకుంటూ నాకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: విశ్వేశ్వరరెడ్డి గారు, Ten minutes.

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి (ఉరవకొండ): అధ్యక్షా, ధన్యవాదాలు. చాలా ముఖ్యమైన సబ్జక్ట్‌పైన ఆలస్యమైనప్పటికి కూడా సభలో డిస్కస్ చేయగల్గుతున్నాం. ఈరోజు ముఖ్యంగా రాష్ట్ర విభజన జరిగినటువంటి బాధాకరమైన సందర్భంలో కనీసం గత పొరపాట్లు జరగకుండా ఈ రాష్ట్రాన్ని ఒక బ్యాలెన్స్‌గా అభివృద్ధి చేయాలనేటటువంటి ఆలోచన చేయాల్సిన అవసరముంది. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గారు చాలా సీనియర్ రాజకీయాల్లో. వారికి నేను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేసేదేమిటంటే, ఈరోజున మీ ప్రభుత్వానికి ఒక సవాలు ఇది. ఈరోజున తీవ్రమైన వ్యత్యాసాలు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాయి. మీరు తలసరి ఆదాయం

విషయాన్ని తీసుకున్నా, జిల్లాల యొక్క జి.డి.పి.ని తీసుకున్నా, వర్షపాతం తీసుకున్నా, భూగర్భ జలాల విషయాన్ని తీసుకున్నా, దేన్ని తీసుకున్నా సరే ఈరోజున జిల్లాల మధ్య తీవ్రమైన వ్యత్యాసాలున్నాయన్న విషయాన్ని గుర్తించాల్సిన అవసరముంది. అందుకనే ఈరోజున రాష్ట్రం విడిపోయిన తరువాత ఎదురయ్యే సవాళ్లను మేం ధైర్యంగా ఎదుర్కొంటాం. ఈ సవాళ్లను మేం అనుకూలంగా మార్చుకుంటామని చెప్పేటటువంటి చంద్రబాబు నాయుడు గారు అటువంటి రీతిలో ఈ ప్రభుత్వం ముందుకు నడుస్తుందనే విధంగా ఈరోజున ఆలోచించుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 67 హెక్టార్ల సగటు భూమి ఉంటే, నీటి సాగు భూమి 28 లక్షల హెక్టార్లుంది. దీంట్లో దాదాపు 41% మేరకు సాగునీటి వసతి ఉంది. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాధార భూమి 39 లక్షల హెక్టార్లుంటే, ఈరోజు 58% భూమి వర్షాధారం క్రింద ఉంది. అందులో కూడా తీవ్రమైనటువంటి వ్యత్యాసాలున్నాయి. తూర్పుగోదావరి మరియు విశాఖపట్టణం లాంటి జిల్లాల్లో 1200 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవుతుంటే, రాయలసీమ ప్రాంతానికి సంబందించిన అనంతపురం లాంటి కరవు జిల్లాలో గానీ, కర్నూలు, కడప మరియు చిత్తూరు జిల్లాల్లో అందులో సగం వర్షపాతం కూడా లేనటువంటి పరిస్థితి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా సగటున 996 మిల్లీమీటర్ల వర్షపాతం ఉండగా, అందులో సగం వర్షపాతం కంటే తక్కువ, అంటే అసలు దరిదాపుల్లో లేని విధంగా ఈరోజున రాయలసీమ ప్రాంతంలోని జిల్లాల్లో పరిస్థితి ఉంది. శ్రీకృష్ణ రిపోర్ట్ వంటి ఏ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకున్నా ఈరోజున అందరం కూడా అంగీకరిస్తున్నదేమిటంటే, ఈ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన నాలుగు జిల్లాలు, రాయలసీమ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్నటువంటి ప్రకాశం జిల్లాలోని కొంత భాగం, నెల్లూరు జిల్లాలోని కొంత భాగం ప్రత్యేకించి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో సిటి తప్ప జిల్లాలోని మిగతా ప్రాంతమంతా కూడా చాలా వెనుకబడిన ప్రాంతాలనే విషయాన్ని అందరం కూడా అంగీకరిస్తున్నాం. అందుకనే ఆయా ప్రాంతాలకు ఈరోజున ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధిచేయాల్సిన అవసరముంది. ఈరోజున నిధుల కేటాయింపులో గానీ, అభివృద్ధి నమూనాలో గానీ, ఈరోజున అత్యల్ప భూగర్భ జలాలున్నటువంటి ప్రాంతం, అతి తక్కువ సాగునీటి వసతులు ఉన్నటువంటి భాగం, అదే విధంగా పారిశ్రామికీకరణ అత్యంత వెనుకబడిన జిల్లాలకు ఈరోజు ప్రాధాన్యతనివ్వాల్సినటువంటి అవసరముంది. ఒక విషయం చెబుతాను. అనంతపురం జిల్లాలో 42 లక్షల జనాభా ఉంటే, ఈరోజున భారీ, మధ్య తరహా పరిశ్రమల క్రింద పనిచేస్తున్నటువంటి వాళ్లు కేవలం 4 వేల మంది మాత్రమే జిల్లాకు సంబంధించి పనిచేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. ఈరోజున 42% రాష్ట్ర వ్యాప్తంగా వర్షపాతం కల్గిన భూమి ఉంటే, రాయలసీమ ప్రాంతంలో 14% వర్షపాతం కల్గిన భూమి కూడా లేనటువంటి పరిస్థితి కనబడుతోంది. తీవ్రమైనటువంటి వ్యత్యాసాలు కనబడుతున్నాయి. అంతేగాకుండా.......

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా........

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం విశ్వేశ్వరరెడ్డి గారు, మినిస్టర్ గారు మాట్లాడతారు. Yes, Minister for Legislative Affairs...

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి: సార్, మీరు ఎంతో అనుభవం ఉన్నటువంటి వారు. మేం సభకు కొత్తగా వచ్చాం. మాకు కొంచెం మాట్లాడే అవకాశం ఇవ్వండి. మీరు ఎన్నో దశాబ్దాల కాలం నుంచి మాట్లాడుతున్నారు. మాకు లేకలేక మాట్లాడే అవకాశం వచ్చింది. మాట్లాడనీయండి సార్.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, వారికి ప్రాబ్లమ్ లేదని అనడం లేదు. నాకు కూడా ప్రాబ్లమ్ ఉంది. ఎందుచేతనంటే, అప్రొప్రియేషన్ బిల్లు ఇక్కడ ఆమోదింపబడాలి. కౌన్సిల్‌లో కూడా ఆ బిల్లు ఆమోదింపబడాలి. రేపటి నుంచి మనందరికి జీతాలు కూడా రావాలి.

మిస్టర్ స్పీకర్: ఓ.కె., విశ్వేశ్వరరెడ్డి గారు మాట్లాడండి.

1.10 PM (23)

శ్రీ వై. విశ్వేశ్వరరెడ్డి : మంత్రి గారు తూర్పుగోదావరి జిల్లా నుండి వచ్చారు బహుశా మా బాధలు తెలిసి ఉండకపోవచ్చు. దయచేసి సమయం ఇచ్చి అర్థం చేసుకోమని కోరుతున్నాను. కొన్ని ప్రాంతాలు బాగా అభివృద్ధి అయ్యాయి. నీటి వసతికి సంబంధించి చూసినట్లైతే రాష్ట్రం మొత్తం 69లక్షల హెక్టార్లు ఉంటే రాయలసీమలో 12లక్షల హెక్టార్లు, ఉత్తరాంధ్రలో 4లక్షల హెక్టార్లు, ఏడు జిల్లాలు కలిసి 18లక్షల హెక్టార్లు ఉంటే, కోస్తా ప్రాంతమైన ఆరు జిల్లాల్లో 50 లక్షల హెక్టార్లు ఉంది. రాయలసీమకు 181 టిఎంసీ వస్తుంటే, ఉత్తరాంధ్రకు 170 టిఎంసీలు వస్తుంటే, ఏడు జిల్లాలకు కలిపి 351 టిఎంసీలు ఉంటే కోస్తా ఆంధ్ర జిల్లాలలో 1200 టిఎంసీలు వస్తున్నాయి. అందుకు మేము బాధపడటం లేదు. కోస్తా ప్రాంతాలు ఈరోజు ధాన్యాగారంగా ఉన్నాయి. ఆరోగ్య భద్రతకు కూడా కోస్తాప్రాంతాలు కాంట్రిబ్యూషన్‌గా ఉన్నాయి మేము కాదనటం లేదు. రాష్ట్రాభివృద్ధిలో కోస్తా ప్రాంత ప్రజలను గర్వంగా చెప్పుకుంటాం. మాబాధ అంతా కూడా ఒకవైపు అభివృద్ధి చెందగా, అదే సందర్భంలోనే మా ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలి, మా ప్రాంతాల్లో కూడా ఆకలి చావులు లేకుండా ఉండాలి, నిత్యం కరువుకు గురయ్యే పరిస్థితుల నుండి బయటపడాలనేది మాకోరిక. ఇంతకు ముందు చెప్పాను ప్రభుత్వ రంగంలో ఒక్క పరిశ్రమ నుండి కూడా వెయ్యి మందికి ఉద్యోగాలు ఇచ్చే పరిశ్రమ కూడ రాయలసీమ జిల్లాల్లో లేదు.

విభజన జరిగిన సందర్భంలో విభజన చట్టాన్ని మనందరం ఆమోదించుకున్నాం. విభజన సందర్భంగానైనా మా జిల్లాకు కొన్ని అయినా వస్తాయనే ఆశ ఉంది. ఆఆశను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా అనంతపురం జిల్లాలో అయిదు ఆరు శాతం కన్నా ఎక్కువగా నికర సాగుభూమి లేదు. హైలెవల్ కెనాల్ (HLC)నికరజలాలు 12 టిఎంసీలు ఉంటే, 10టిఎంసీలకు తగ్గిపోయాయి. తుంగభద్రా డ్యామ్ పూడిక పెరిగిపోవడంవల్ల మాజిల్లాకు రావల్సినటువంటి, మా అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి బిటి ప్రాజెక్టుకు 4 టిఎంసీ కేటాయింపు ఉండగా 1టిఎంసీ కూడా రాలేదు. పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (PABR) కు 10 టిఎంసీలు కేటాయిస్తే, 4టిఎంసీలు కూడా రానటువంటి పరిస్థితి ఉంది. అత్యంత దుర్భిక్ష ప్రాంతం అయిన అనంతపురం జిల్లాలో నికర జలాలే దాదాపు 20టిఎంసీలుండగా ఆ నీరు దిగువ శ్రీశైలంకు, అక్కడ నుండి సముద్రానికి వెళ్లిపోతున్నాయి.

తుంగభద్రకు సంబంధించి హెచ్ఎల్సీ, ఎల్ఎల్సీలకు సంబంధించి దాదాపు 30టిఎంసీల నీళ్లు నికర జలాలు వృథాగా కిందికి పోతున్నటువంటి పరిస్థితి ఉంది. ఏవిధంగా అందుబాటులోకి తెస్తారో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే మాకు కనీసం నీరు ఇవ్వాల్సిన అవసరం ఉంది. కడప కర్నూలు కెనాల్‌కు సంబంధించి గ్యాప్ ఆయకట్టు పెరిగిపోతుంది. గుండ్రేవుల ప్రాజెక్టు కట్టాలని కోరుతున్నారు. హంద్రీ–నీవాకు ఆధారంగా ముచ్చుమర్రి ప్రాజెక్టు కట్టాలని కోరుకుంటున్నాం. ఈరోజు అనేక డిమాండ్స్ ఉన్నాయి. సిద్ధేశ్వరం ప్రాజెక్టు కావాలని రాయలసీమ ప్రజలు కోరుకుంటున్నారు. గోదావరి నుండి నీటిని తీసుకు వస్తామంటున్నారు. అక్కడ ఆదాఅయ్యే నీటితో మా ప్రాంతంలో ఏవిధంగా నీటిని పునఃపంపిణీ చేస్తారు? కృష్ణా జలాలను పునః పంపిణీ చేయండి, గోదావరి జలాలకు సంబంధించి కూడా ప్రభుత్వం మాటలు కాకుండా చేతలు ద్వారా చేయండి. ( బెల్ )

ఈప్రభుత్వానికి వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆలోచన కనపడటం లేదు. ఎందుకంటే ప్రభుత్వానికి సంబంధించి అభివృద్ధి నమూనాలు పరిశీలించినా, ఆర్థిక నమూనాను పరిశీలించినా ఈరోజు కేంద్రీకృతమైన అభివృద్ధి కనపడుతుంది. ఈరోజు నిధులన్ని కూడా కొన్ని అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనే ఖర్చుపెట్టే అలోచన సరైనది కాదు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గుణపాఠాలు నేర్చుకోవల్సిన పరిస్థితి ఉంది. రాష్ట్రం రూ. 1.90 కోట్ల అప్పుకు చేరుకోబోతుంది. ఆర్థిక మంత్రిగారు చెపారు. రాబోయే కాలంలో తలసరి అప్పు రూ.38000లకు చేరబోతుందని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో మనం ఏవిధమైన ఆర్థిక విధానాలు అవలంబించాలి? క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులను అవగాహన చేసుకోండి, (బెల్) దారుణమైన కరువు, వలసలు, నిరక్షరాస్యత, నిరుద్యోగం, పారిశ్రామికీకరణ లేనటువంటి పరిస్థితిని గుర్తెరగకుండా ప్రభుత్వం ముందుకు పోతుంది. ఈ రాష్ట్రం విభజన చెందిన కారణంగా అందరినీ విశ్వాసంలోకి తీసుకోవల్సిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వ పరిపాలన ఆవిధంగా జరగడం లేదు. ( బెల్ )

నాకు అర్థం కానిదేమంటే, మనం విజయవాడ నుండి పరిపాలన చేస్తున్నామా, ఇక్కడ నుండి పరిపాలన చేస్తున్నామా అన్నది ఇక్కడున్న మంత్రులకు తెలుసాలని అడుగుతున్నాను. మంత్రులేమో విజయవాడలో, అధికార యంత్రాంగం అంతాకూడా హైదరాబాదులో ఉండి ఇదొక "అప్ అండ్ డౌన్" గవర్నమెంట్‌గా మారిపోయింది. ఈ Up and down Government రాష్ట్ర సవాళ్లను ఏవిధంగా ఎదుర్కొంటుందనేది ఈ సందర్భంగా అడుగుతున్నాను. అభివృద్ధి అంటే అన్ని ప్రాంతాల అభివృద్ధి. (బెల్) అభివృద్ధి అంటే అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్నీ ప్రాంతాల కొనుగోలు శక్తి పెరగాలి. సమానంగా అభివృద్ధి చెందాలి. కొంతమంది కార్పోరేట్ శక్తులు నడిపించినట్లుగా నడవవద్దండి. ఈ శాసనసభను విశ్వాసంలోకి తీసుకోండి. రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన వారిని విశ్వాసంలోకి తీసుకోండి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీకు అవకాశం రావడం నిజంగా మీ అదృష్టం. ప్రకాశం పంతులు, తరిమెల నాగిరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వాళ్లు ఇంకా గొప్పగొప్ప వారు ప్రాతినిధ్యం వహించినవారి త్యాగాలతో ఈ రాష్ట్రం పునీతం అయింది. అటువంటి పవిత్రతను మీరు కొనసాగించండి. మాటలకు చేతలకు కనీసం పొంతన ఉండాలి. ఒక ముఖ్యమంత్రిగా మీరు...( బెల్) (ఈ దశలో మైక్ కట్ చేయబడింది).

మిస్టర్ స్పీకర్ : కదిరి బాబురావు గారూ..

(ఈ సందర్భంలో సమాచార పౌర సంబంధాలు, ఐ.టి.కమ్యూనికేషన్స్ తెలుగు భాషా సంస్కృతి మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి శ్రీ పల్లె రఘునాధరెడ్డి గారు తమ స్థానం నుండి లేచి మైకు ఇవ్వాల్సిందిగా కోరారు. )

శ్రీ పి.రఘునాథరెడ్డి (పుట్టపర్తి): గౌరవ సభ్యులు విశ్వేశ్వరరెడ్డి అనంతపురం జిల్లాలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదు అంటూ అవాస్తవాలు చెబుతున్నారు. ఎందుకంటే విశ్వేశ్వరరెడ్డి గారికి కూడా తెలుసు. National Academy of Customs and Excise, Narcotics, అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థ. ఇది ఐఆర్ఎస్ ఆఫీసర్స్‌కు శిక్షణ ఇచ్చే సంస్థ. బీహెచ్ఈఎల్ (భెల్) ఇది మంచి ప్రతిష్టాత్మకమైన సంస్థ. ఎయిర్‌బస్ (నిస్సాన్, ఎయిర్ బస్) సదుపాయం ఏర్పాటు దశలో ఉంది. ఇంక్యుబేషన్ సెంటర్ జెఎన్‌టీయులో ఇప్పటికే ఉంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ యూనివర్సిటీ వస్తుంది. 1000 మెగావాట్స్ సామర్థ్యంతో Mega Solar Power Project, కదిరిలో నంబలపల్కూట్‌లో వస్తుంది. ELCINA-RAAGA MAYURI, EMC Cluster (Electronics Manufacturing Clusters) వస్తుంది. 10 కంపెనీలు రూ.2000కోట్ల పెట్టుబడులతో 10వేల మందికి ఉద్యోగాలు కల్పించే సామర్థ్యం ఈసంస్థకు ఉంది. ప్రభుత్వ పరిధిలో Electronic Manufacturing Cluster ఒకటి, I.T. hub, ఏర్పాటు చేస్తున్నాం. మిగతా కంపెనీలు చాలా వస్తున్నాయి.

గౌరవ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో తప్పకుండా Industries, Electronic Industry వస్తుంది. గౌరవ సభ్యులు ఏమి ఉద్యోగాలు రాలేదని చెబుతున్నారు. వారికి తెలుసో లేదో గాని C.I.I. (Confederation of Indian Industry) Summit లో ప్రభుత్వంతో దాదాపు 318 MoUs (Memorandum of Understandings) వచ్చాయి. రూ.4.76కోట్లు పెట్టుబడులు వస్తాయని, 10లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం జరిగింది. అంతేకాకుండా 2004-2005వ సంవత్సరంలో రాజశేఖరరెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు..

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్..

శ్రీ పి.రఘునాథరెడ్డి ః 2004వ సంవత్సరం చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న నాటికి 14,43,000మంది ఉద్యోగాలు ఉంటే, 2012నాటికి 12,76,000 అంటే, 2,00,000 ఉద్యోగాలు తగ్గిపోయాయి. ఎన్నికల మానిఫెస్టోలో 2,50,000ఉద్యోగాలు ఇస్తామన్నారు. 1.20ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు.

మిస్టర్ స్పీకర్ః బాబురావు గారూ.

శ్రీ కదిరి బాబురావు (కనిగిరి)ః అధ్యక్షా నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలల్లో 7 జిల్లాలు అంటే రాయలసీమలోని 4జిల్లాలు ఉత్తర కోస్తాలోని 3జిల్లాలను మాత్రమే వెనుకబడిన ప్రాంతపు జిల్లాలుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుండి విభజనబిల్లులో 7 జిల్లాలకు మాత్రమే ప్యాకేజి ప్రకటించడం జరిగింది. నిజానికి మా ప్రకాశం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. వర్షపాతంలోగాని, మానవాభివృద్ధి సూచికల్లో కాని, ప్రకాశం జిల్లా చాలా వెనుకబడి ఉంది. ప్రకాశం జిల్లా ఏర్పడి 46సంవత్సరాలు అయింది. కర్నూలు జిల్లా నుండి వెనకబడిన ప్రాంతాన్ని, నెల్లూరు జిల్లా నుండి వెనకబడిన ప్రాంతాన్ని, గుంటూరు జిల్లా నుండి వెనుకబడిన ప్రాంతాన్ని, కలిపి ఆనాడు ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రకాశం జిల్లాకు 100 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. అయినప్పటికీ గత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరుగలేదు. తరువాత గత సంవత్సరంలో కరువు ఏర్పడితే జిల్లాలోని 58 మండలాలు కరువు బారిన పడ్డాయి. ప్రభుత్వం కూడా మొత్తం మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది.

1.20 pm (24)

ఏదో ఒక సంవత్సరమే జరిగే తంతు కాదు ఇది. ప్రతీ ఏటా కరవు భయంకరంగా ఉంటుంది. సాగునీటికే కాదు, తాగునీటికి కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ప్రకాశం జిల్లాకు ఉంది. అది కూడా కాకుండా ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ బాధితులు

చాలా ఎక్కువ మంది ఉన్నారు. నల్గొండ జిల్లా తర్వాత కనిగిరి నియోజకవర్గంలోనే అత్యధిక ఫ్లోరైడ్ బాధితులున్నారు. అక్కడ సాగునీరు గాని, అదేవిధంగా అక్కడ తాగడానికి మంచి నీళ్లు వస్తే గాని ఆ పరిస్థితి నుండి బయటపడే పరిస్థితి లేదు. దీనికంతటికీ కూడా నాగార్జునసాగర్ నుంచి గాని, కృష్ణా వాటర్ గాని మన పైపులైన్ ద్వారా వస్తే తప్ప మా కనిగిరి నియోజకవర్గంలో ఈ ఫ్లోరైడ్ బాధితుల్ని రక్షించే పరిస్థితి లేదు. అది కూడా కాకుండా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కరవు ప్రాంతాలలో తగిన అభివృద్ధి జరగలేదు. అయితే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని ప్రాంతాలనూ సమానంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అది ఎంతో సంతోషకరమైన విషయం. ఇప్పటికీ కరవు నివారణకు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, 'పంట సంజీవని' అని, అదేవిధంగా 'నదుల అనుసంధానం', 'ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ', 'నీరు-చెట్టు', 'గ్రామీణ ఉపాధి హామీ పథకం' మొదలైనవి పెద్ద ఎత్తున అమలుచేస్తున్నారు. దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్న మాట వాస్తవమే. అదేవిధంగా కరవు నివారణ కొరకు రైతులకు ప్రత్యేక రాయితీలు, ఇన్‌పుట్ సబ్సిడీలు లాంటివి అందించడమే కాకుండా, వ్యవసాయ అనుబంధ రంగాలను కూడా ప్రోత్సహిస్తున్నారు.

అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు తరచుగా inclusive growth అని ఒక మాట అంటున్నారు. Inclusive growth అంటే సమ్మిళిత అభివృద్ధి. సమ్మిళిత అభివృద్ధి అంటే అన్ని జిల్లాలను, ప్రాంతాలను, వర్గాలను అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే దాని ఉద్దేశం. అయితే ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని జిల్లాలు అభివృద్ధిలో ముందు ఉండగా, మిగతా జిల్లాలు చాలా వెనుకబడి ఉన్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఈ వెనుకబడిన జిల్లాలలో ఎక్కువ నిధులు విద్యారంగంలోనూ, వైద్య రంగంలోనూ, సాగునీటి రంగంలోనూ, సంక్షేమ రంగంలోనూ ఖర్చు పెట్టగలిగితే ఈ జిల్లాలు కూడా మిగతా జిల్లాలతో సమాన స్థాయికి వెళ్లగలుగుతాయని నేను అనుకొంటున్నాను. జిల్లాల మధ్య అసమానతలుంటే వెనుకబడిన జిల్లాల నుండి అభివృద్ధి చెందిన జిల్లాలకు ప్రజలు వలసలు ఎక్కువగా పోతుంటారు. అది మా ప్రకాశం జిల్లాలో, మా నియోజకవర్గంలోనే ఎక్కువగా ఉంటుంది. దానివల్ల అభివృద్ధి చెందిన జిల్లాల మీద ఒత్తిడి కూడా ఎక్కువ పెరిగే అవకాశం ఉంది. అందువల్ల ఈ జిల్లాల మధ్య level playing field ను కూడా ఏర్పరిస్తే బాగుంటుందని మీద్వారా మేము గౌరవ ముఖ్యమంత్రిని కోరుతున్నాము.

అదేవిధంగా గత ప్రభుత్వాలు చేయలేకపోయిన పనులను ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు చేయగలుగుతున్నారు. ఆ నమ్మకం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలకు, అదేవిధంగా మా ప్రకాశం జిల్లా ప్రజలకు కూడా ఉంది. ముఖ్యంగా మా జిల్లాని వెనుకబడిన జిల్లాగా గుర్తించి కేంద్రం నుంచి వచ్చే నిధులను వెనుకబడిన 7 జిల్లాలకే కాకుండా, ఆ వెనుకబడిన జిల్లాలలో ప్రకాశం జిల్లాను కూడా చేర్చి, ఆ నిధులను ప్రకాశం జిల్లాకు కూడా ఖర్చు చేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారికి అభ్యర్థిస్తున్నాను. ఎందుకంటే ప్రతీ సంవత్సరం మా జిల్లాలో కరవు సమస్య చాలా ఉంటుంది, అకాల వర్షాల సమస్య, ఆవిధంగానే కొన్ని ప్రకృతి

వైపరీత్యాల వల్ల కూడా మా జిల్లా నష్టపోతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రకాశం జిల్లాకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుకుంటూ, మనం అధికారంలోకి వచ్చిన తర్వాత మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు మా ప్రకాశం జిల్లాకు National Investment Manufacturing Zone (NIMZ) అనే ఒక పెద్ద సంస్థను మాకు కేంద్రప్రభుత్వం ద్వారా కేటాయించడం జరిగింది. అందులో భాగంగా మా ప్రకాశం జిల్లాలో వలసలు పోవడం గాని, అదేవిధంగా వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఎర్రగొండపాలెం గాని, మార్కాపూర్ గాని, కనిగిరి గాని, అదేవిధంగా ఉదయగిరి ప్రాంతాలలోని ప్రజలు వలసలు పోకుండా ఆపటానికి ఈ National Investment Manufacturing Zone (NIMZ) ఎంతో సహకరిస్తుందని నేను ఆశిస్తున్నాను. ఈ సంవత్సరంలోనే రాబోయే రెండు మూడు నెలల్లో దానికి శంకుస్థాపన జరుగుతుందని ఈరోజు ఉదయమే చెప్పారు. మొన్న అక్టోబరు నెల, 2015వ సంవత్సరంలోనే దీనికి సాంక్షన్ కూడా లభించిందని చెప్పారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం 67 శాతం, కేంద్ర ప్రభుత్వం నుంచి 23 శాతం నిధులు దీనికి సమకూర్చే పరిస్థితి ఉంది. దాంతోపాటు రామాయపట్నం పోర్టు కూడా అభివృద్ధి చెందితే ఆ ప్రాంతంలో అభివృద్ధి చాలా బాగుంటుందని కూడా మేము అనుకొంటున్నాము. అది కాకుండా, ఇప్పుడు రాయలసీమ నుంచి కొన్ని రోడ్లను అమరావతికి అనుసంధానం చేసే పరిస్థితి ఉంది. వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాలో మైదుకూరు నుండి సి.ఎస్.పురం మీదుగా పామూరు, కందుకూరు, సింగరాయకొండకు అనుసంధానం చేస్తే 250 కిలోమీటర్లలోనే అమరావతికి చేరుకునే పరిస్థితి ఉంటుంది కాబట్టి, ముఖ్యమంత్రిగారు కూడా దానికి ప్రామిస్ చేస్తున్నారు. కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీగారు, కేంద్ర ప్రభుత్వం కూడా ఒప్పుకుందని చెప్పారు కాబట్టి అటువంటి రోడ్లు, అవి ఒక్కటే కాదు, చాలా రోడ్లు కూడా మనకు వస్తున్నాయి.

MR SPEAKER: Please conclude..

శ్రీ కదిరి బాబూరావుః ఆవిధంగా ఈ రోడ్లన్నీ వస్తే అభివృద్ధి కూడా అతి దగ్గర్లోనే ఉంటుంది. అభివృద్ధి చెందడానికి కూడా అవకాశం ఉంటుందని, అన్ని రకాలా అభివృద్ధి చేయాలని మీద్వారా కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః రమణమూర్తి గారూ, 5 నిమిషాలు..

శ్రీ బగ్గు రమణమూర్తి (నరసన్నపేట)ః అధ్యక్షా, ఈ రాష్ట్రం ఏ పరిస్థితిలో విభజించబడిందో వేరే చెప్పనవసరం లేదు. ఈ రాష్ట్రంలో 7 వెనుకబడిన జిల్లాలున్నాయి. అవి ఉత్తరాంధ్రకు సంబంధించి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అలాగే రాయలసీమ నాలుగు జిల్లాలు. ఇవాళ ఈ పరిస్థితి ఉంటే ఏవైతే ఈ రాష్ట్రంలో 13 జిల్లాలున్నాయో, 13 జిల్లాలను అభివృద్ధి చేయాలనే దృక్పథంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా

చంద్రబాబునాయుడుగారు ఎన్నో విధాలుగా, ఈనాడు ఈ జిల్లాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచిస్తూ, ఇవాళ కేంద్ర సహకారంతో ఏవైతే వెనుకబడిన జిల్లాలున్నాయో వాటి అభివృద్ధికి కలిపి, ఇవాళ కృషి చేసే విషయాన్ని సభ ద్వారా గమనించవలసిన అవసరముంది. ఇవాళ చూస్తే రాయలసీమలో తాగడానికి నీళ్లు లేవు, కరవు కాటకాలతో ఎడారిగా మారే పరిస్థితిలో ఇవాళ ఈ నదుల అనుసంధానంతో రాయలసీమను సశ్యశ్యామలం చేయడానికి, అలాగే Horticulture Hub గా మార్చడానికి చేసే కృషిని మనమంతా కలిసి అభినందించాల్సిన అవసరముంది. ఇవాళ ఉత్తరాంధ్రకు సంబంధించి చూస్తే, కోస్టల్ కారిడార్ గాని, అలాగే భోగాపురం ఎయిర్‌పోర్టు ద్వారా గాని ఉత్తరాంధ్ర జిల్లాలను ఒక ప్రత్యేకమైన దృష్టితో అభివృద్ధి చేయడానికి తోటపల్లి గాని, వంశధార నదులను గాని ఇవాళ ప్రజలకు అంకితం చేయడానికి మరియు సాగునీరు అందించడానికి చేసే కృషిని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇవాళ పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రిగారు పడే పాట్లను మనం అర్థం చేసుకోవాలి. గత పాలకులు చేసిన పాపాలకు ఇవాళ దోపిడీ జరిగింది. కొన్ని వేల కోట్ల రూపాయలు దోపిడీ జరిగి కనీసం సాగునీరైనా అందించలేని పరిస్థితిలో ఉన్నాము. సిగ్గు చేటు. ఇవాళ ఈ ప్రభుత్వం చాలా ప్రణాళికా బద్ధంగా, నీతి నిజాయితీలతో సాగునీటికి సంబంధించి ఒక సంవత్సరంలోనే పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి, కృష్ణా జిల్లాలో ఉండే కరవు ప్రాంతాన్ని కలిపి ఆదుకుంది. ఇవాళ శ్రీకాకుళం జిల్లాలో తీసుకుంటే, వర్షపాతం తక్కువ ఉన్నప్పటికీ, ఒక ప్రణాళికతో ఇవాళ వ్యవసాయ భూములకు సాగునీరు అందిందంటే 'నీరు-చెట్టు' ద్వారా గాని, కాలువలకు పూడికలు తీయడం ద్వారా గాని, చివరి భూముల వరకు నీరిచ్చే ఘనత ఈ ప్రభుత్వానిది. అధ్యక్షా, ఈ సందర్భంగా నేను మనవి చేసుకోవాలి. శ్రీకాకుళం జిల్లా ఈ రాష్ట్రానికి చివరన ఉంది. ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో కూడా చివరన ఉన్న జిల్లా. ఇవాళ ఏదైతే నవ్యాంధ్రప్రదేశ్‌కు కూడా చివరి జిల్లా. మా జిల్లాలో వనరులకు కొరత లేదు. సువిశాలమైన సముద్ర ప్రాంతం, నదులున్నాయి, అడవులున్నాయి, పనిచేసే manpower ఉంది. కాని neglect చేయబడింది. మా జిల్లాలో వంశధార ప్రాజెక్టుకు ఇప్పటికే ఒక ప్రత్యేకమైన దృష్టితో గౌరవ ముఖ్యమంత్రిగారు గాని, ఇరిగేషన్ మినిష్టరుగారు గాని, తోటపల్లి, వంశధార ద్వారా భూములకు నీరు అందించడానికి కృషి చేస్తున్నారు.

**1.30pm (25)**

ఒక ప్రత్యేకమైన దృష్టితో ఈ సభ అంతా వెనకబడిన జిల్లా అయిన శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన సహకారానికి అందరమూ కలిసి తోడ్పాటు అందించవలసిన అవసరముంది. భావనపాడు వంటి పోర్టులను అభివృద్ధి చేసి, సాగునీరు అందించి ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి, అక్కడి నుండి వలసలు అరికట్టడానికి,

వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్నీ, కేంద్ర ప్రభుత్వాన్ని మీద్వారా కోరుకుంటున్నాను.

MR. SPEAKER : Reply by the Minister.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి) : అధ్యక్షా, ఈరోజు వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం జరిగిన చర్చకు సమాధానంగా మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు. రాష్ట్ర విభజన జరిగింది. విభజన జరిగిన నేపథ్యం రాష్ట్ర ప్రజానీకానికీ, దేశ ప్రజానీకానికీ, ప్రపంచ వ్యాప్తంగా తెలుసు. ఏ విధంగా అశాస్త్రీయంగా, ఆర్థిక వనరులను కూడా మనకు ఇవ్వకుండా అప్పుడున్నటువంటి కేంద్ర ప్రభుత్వం విభజన చేసింది. దానివల్ల ఈరోజు కొత్తగా ఏర్పడినటువంటి సీమాంధ్ర రాష్ట్రం ఏవిధంగా బాధలు పడుతోందీ, ఇబ్బందులు పడుతోందీ, ప్రజలు అనేక కష్టనష్టాలకు తలొగ్గుతున్నారనే విషయం మనమందరం చూస్తున్నాం. వచ్చే ప్రతీ పైసాను కూడా సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు ఆలోచించి నిరంతరం ఈ రాష్ట్రం కోసం ఏ విధంగా కష్టపడి పనిచేస్తున్నారనే విషయం మనందరికీ తెలుసు.

అలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు ఒకే మాట అంటుంటారు.. Crisis లోనే advantage తీసుకోవాలి అని. ఆ విధంగా ఈరోజు ఈ రాష్ట్రాన్ని ఒక కరువు రహిత రాష్ట్రంగా పేదరిక నిర్మూలన జరిగేవిధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఒక Sunlight State గా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు ఆంధ్రరాష్ట్ర పరిస్థితి ఏవిధంగా ఉందంటే, ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రం, ఈరోజు విభజన జరిగిన తరువాత, వెనకబడి ఉన్నటువంటి రాష్ట్రాలైన జమ్ము-కశ్మీర్ గానీ, ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక పరిస్థితితో సమానంగా deficit State లో ఉన్నాం. ఈ విధంగా deficit State లో ఉన్నటువంటి ఈ రాష్ట్రాన్ని, అభివృద్ధి చెందినటువంటి పక్క రాష్ట్రాలు ఏవిధంగా ఆర్థికంగా చక్కగా ఉన్నాయో, అలాంటి... తమిళనాడు, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలతో సరిసమానంగా తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతూ, 2022కి దేశంలోనే మొదటి మూడు రాష్ట్రాల్లో ఉండాలనే దిశగా ప్రణాళిక సిద్ధం చేసుకుంటోంది. 2029కి దేశంలోనే మొట్టమొదటి స్థానానికి రావాలనే ఉద్దేశంతో ప్రణాళిక సిద్ధం చేసుకుంటోంది. 2050కి ప్రపంచ స్థాయిలోనే గుర్తింపు పొందే దిశగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. ఆ విధంగా ప్రణాళికను అభివృద్ధి చేసుకొని ముందుకు వెళ్తుందనే విషయాన్ని ఈ సందర్భంగా సభకు మీద్వారా తెలియజేస్తున్నాను. అయితే, ఈ రాష్ట్రంలో సహజ వనరులు అనేకం ఉన్నాయి. మానవ వనరులు అనేకం ఉన్నాయి. సహజ వనరులనూ, మానవ వనరులనూ వినియోగించుకుని పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు అనేది చేయాలి, వృద్ధి సాధించాలి, అదేవిధంగా inclusive growth సాధించాలి అనే ఉద్దేశంతో, రెండంకెల వృద్ధి దిశగా ఈరోజు... అగ్రికల్చర్‌లో గానీ, హార్టికల్చర్‌లో గానీ, సెరీ కల్చర్‌లో గానీ, పౌల్ట్రీస్‌లో పనిచేస్తూ,

అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. కరువు రహిత రాష్ట్రంగా ఏవిధంగా చేస్తామనే విషయాన్ని గురించి ఆలోచించుకుంటే, అందుకోసమే ఈరోజు ముఖ్యమంత్రి గారు ప్రధానంగా నీరు-చెట్టు, పంట సంజీవని, అనే కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, గతంలో కూడా నరేగా గ్రాంట్ వచ్చేది. గతంలో ఈ గ్రాంట్‌ను ఏవిధంగా ఖర్చు పెట్టారనేది చూస్తే, మనం రోడ్డు పక్కన ప్రయాణాలు చేస్తున్నప్పుడు, పక్కనున్న కూలీలు అప్పుడు ఉపాధి పని చేసేవాళ్ళు. వాళ్ళ ఉపాధికోసం ఏదో పని చేస్తున్నారు అన్నట్లు ఉండేది తప్ప, ఆ చేసే పని సద్వినియోగం అవుతుందా, లేదా, ప్రజలకు ఉపయోగపడేవిధంగా అవుతుందా, లేదా, అనేది అప్పుడున్న ప్రభుత్వాలు ఆలోచించ లేదు. కానీ, ఈరోజు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు వచ్చిన తరువాత, ఉపాధి హామీ పనులలో ఉపాధిని వాళ్ళకు కల్పిస్తూనే పనులు సద్వినియోగం అయ్యే విధంగా మరియు అసెట్స్ క్రియేట్ అయ్యేందుకు వీలైన పనులు చేపట్టడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నీటి పారుదలకు వినియోగపడేటువంటి చెరువులున్నాయి. మంచినీటి కోనేరులు ఉన్నాయి. వాటిలో పూడికలు తీయడం వలన, ఏదైతే చెరువుల్లో ఉన్నటువంటి water retaining capacity పెరుగుతుందో, దాన్ని పెంచుతూనే భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ముఖ్యమంత్రిగారు చేపడుతున్నటువంటి నీరు-చెట్టు కార్యక్రమం వల్ల చాలా పెద్ద ఎత్తున మంచి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. లక్షలాది చెరువులకు పూడికలు తీయడం జరిగింది. ఈవిధంగా పూడికలు తీయడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతున్నాయి. మంచినీటికి నిర్దేశించిన బోరు బావులు నీరు ఇస్తున్నాయి. సాగునీరు అందించే బోరుబావులు రీఛార్జ్ అవుతున్నాయి. కెనాల్స్ కెనాల్ బండ్స్ బాగు చేయడం వల్ల సాగునీటిని అందించే దిశగా మరియు చెరువుల్లో నిలువ ఉండే నీటిని కూడా సాగునీరరించేందుకు వీలుగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ విధంగా ప్రజలకు ఉపాధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించే దిశగా మంచి కార్యక్రమాలు చేస్తున్నాము.

పంట సంజీవని గురించి చూస్తే, గతంలో అనంతపూర్ జిల్లాలో ఫామ్‌పాండ్స్ ఉండేవి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడున్నటువంటి వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఎక్కడైతే వాతావరణం అనుకూలించక వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయో, ఈ ఫామ్‌పాండ్స్ అనేవి అక్కడ ఉపయోగపడే పరిస్థితి ఉంది. ప్రతీ 5 ఎకరాలకి, 5x5x2, 10x10x2, 8x8x2 ఆ విధంగా పొలాలలో ఈ ఫామ్‌పాండ్స్ తవ్వుకోవడం వల్ల, భూగర్భ జలాలు పెంపొందించుకోవడంతోపాటు, డ్రై స్పెల్స్ ఎప్పుడైతే వస్తాయో, డ్రై స్పెల్స్ వచ్చేటప్పుడు రెయిన్ గన్స్, స్ప్రింక్లర్స్, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని సాగుకు ఇవ్వడం ద్వారా, సాగునీరు లేనటువంటి నిరుపయోగ భూములకు సాగునీరు అందించే దిశగా ఈ ఫామ్‌పాండ్స్ పని చేస్తాయి. ఇవి రెండు విధాలుగా ఉంటాయి. భూగర్భ జలాల పెంపు జరుగుతుందీ, సాగునీరు అందిస్తుంది అనే విధానంలో ప్రతీ గ్రామానికీ

వంద ఫామ్‌పాండ్స్ తవ్వాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తూ, ప్రతీ ఎమ్మెల్యేకు కూడా టార్గెట్లు ఇస్తూ, ఆ దిశగా పనిచేయవలసిందిగా కోరడం జరిగింది.

ఎన్టీఆర్ జలసిరి – సన్న, చిన్నకారు రైతులకు నీరు అందించే దిశగా ఈ ఎన్టీఆర్ జలసిరి పనిచేస్తుంది. దీని ద్వారా 6 లక్షల ఎకరాలకి సాగునీరు ఇస్తాం. ఇంతకు మునుపు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కరువు ప్రాంతాలంటే, రాయలసీమలో నాలుగు జిల్లాలు, లేదా ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలే కాదు, అన్ని జిల్లాల్లో కూడా వర్షాభావ పరిస్థితులన్నాయి, అప్‌ల్యాండ్స్ ఉన్నాయి, సాగునీరు లేనటువంటి ప్రాంతాలున్నాయి కాబట్టి, అక్కడ కూడా అభివృద్ధి జరగాలనే విషయాన్ని గౌరవ సభ్యులు తెలియజేశారు. ముఖ్యమంత్రి గారు ఆ దిశగా కూడా ఆలోచించి, మండలాన్ని యూనిట్‌గా తీసుకొని, వెనకబడిన ప్రాంతాలను గుర్తించి, రాష్ట్రంలో వెనకబడిన అన్ని ప్రాంతాలనే దిశగా అభివృద్ధి చేయాలనే దిశగా ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారు.

అదే విధంగా, Smart Cities మాత్రమే కాకుండా, Smart Village, Smart Ward కూడా చేస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల వెనకబడిన తనానికి సూచికలుగా ఉన్నటువంటి, తలసరి ఆదాయం, శిశుమరణాల రేటు, మాతృమరణాల రేటు గానీ, విద్యుత్ లేని కుటుంబాలు, మహిళా అక్షరాస్యత, జనాభాలో–ఎస్సీ, ఎస్టీ జనాభా శాతం, కార్మికులు–వ్యవసాయ కార్మికుల శాతం, పౌష్టికాహార లోపం గల పిల్లలు, త్రాగునీటి లభ్యత ఇలాంటి సాంఘికపరమైన ఆర్థిక ప్రమాణాలు తీసుకొని వెనకబడినతనానికి నిదర్శనంగా ఉన్న వాటిని తీసుకొని వీటన్నింటినీ కూడా Smart Village concept తో నిర్మూలించాలి అనే విధానంలో ప్రభుత్వమే కాకుండా, ఎవరైతే ఉద్యోగస్తులున్నారో, ఎవరైతే విదేశాల్లో స్థిరపడి ఆర్థికంగా బాగున్నారో అలాంటి అందరి యొక్క సహకారంతో ఈ అభివృద్ధి సాధించాలి అనే దిశగా ముఖ్యమంత్రిగారు Smart Village concept విధానంలో పనిచేస్తున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా, 2014 పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 46(2), 46(3)లో ప్రత్యేకమైన అభివృద్ధికి ప్యాకేజీ మాత్రమే కాకుండా, ప్రత్యేక నిధులు కావాలని కూడా కోరడం జరిగింది. అందులో 24 వేల 350 కోట్ల మొత్తాన్ని ఈ రాష్ట్రాన్ని రెవిన్యూస్ డెఫిసిట్ నుంచి బయటకు తీసుకురావడం కోసం పాజిటివ్‌గా కోరడం జరిగింది. దీన్ని నీతి ఆయోగ్‌కు కూడా సమర్పించడం జరిగిందనే విషయాన్ని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అయితే, రాష్ట్రంలో సుదీర్ఘ తీరప్రాంతముంది. ఏడు జిల్లాలున్నాయి. ఈ తీరప్రాతంలో మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయాలనే దిశగా ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. రాయలసీమలోని అనంతపూర్ జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేయాలనీ, కర్నూలు, కడప జిల్లాలో ఖనిజాలు ఎక్కువగా ఉన్నందున, మైనింగ్‌ను ఎక్కువగా ప్రోత్సహించాలనే ఆలోచనలో

ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన నీటి వనరులైన పెరీనియల్ రివర్స్ వంశధార, నాగావళి ఉన్నాయి కాబట్టి వంశధార ప్రాజెక్టు కట్టి అక్కడ ఎన్నో భూములకు సాగునీరు అందించడం జరుగుతుంది. భావనపాడు పోర్టును కూడా పూర్తి చేయాలనే ఉద్దేశంతో దానిని కూడా పెద్ద ఎత్తున చేయడం జరుగుతోంది. విజయనగరం జిల్లాలో తోటపల్లి ప్రాజెక్టుకు 2003లో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే foundation stone వేశారు. 2015లో దానిని ప్రజలకు అంకితం చేయడం జరిగింది. ఈ తోటపల్లి ప్రాజెక్టు ద్వారా లక్షా ఇరవై వేల ఎకరాలకు అదనపు ఆయకట్టుకు నీరు ఇవ్వాలనే ఉద్దేశం ఉంది.

**1.40 PM (26)**

ఈరోజు 70,000 ఎకరాలకు నీరు ఇస్తున్నాం. తోటపల్లి ప్రాజెక్ట్ పూర్తి అయిన తరువాత, నీరు వచ్చిన తరవాత, ప్రజలు ఎంతో ఆనందోత్సవాలతో ఉన్నారు. జన్మభూమి, జన చైతన్య యాత్రలకు గ్రామాలకు వెళ్లినపుడు ప్రజలు ఒకే మాట చెబుతున్నారు. కాలువలంటే గోదావరి జిల్లాలకే పరిమితం. వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో కాలువలు వస్తాయని ఏరోజూ అనుకోలేదు. ఇది కలలో మాట. అలాంటిది వెనుకబడిన జిల్లాలకు కాలువలు వచ్చి, వాటిలో నీరు ప్రవహించి, చెరువుల నిండా నీరు ఉండి, కలకల్లాడుతూ ఉంటే మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి కాలువలు, చెరువులు నీటితో నిండే అవకాశం కల్పించారని, పార్వతీపురం దగ్గర ఉండే తోటపల్లి విజయనగరం జిల్లాలో చిట్టచివరి గ్రామాలకు నీరు అందిస్తుందంటే ఇది ముఖ్యమంత్రి గారి చలువ అని ఎంతో ఆనందోత్సవాలతో ప్రజలున్నారు.

ఈ సంవత్సరం ఎప్పుడూ లేనంతగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరి పండింది. పదిహేను రోజుల ముందే దిగుబడి వచ్చింది. బొబ్బిలి గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా పిల్ల కాలువలు ఉన్నాయో వాటిని కూడా సత్వరమే పూర్తి చేసి జూన్‌లో అన్ని ఎకరాలకు నీరు అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

నదుల అనుసంధానం దిశగా పట్టిసీమ చేశాం. దాని ద్వారా గోదావరి కృష్ణా నది అనుసంధానం జరిగింది. విజయనగరం జిల్లాలో తోటపల్లి ప్రాజెక్ట్ ఉందో నాగావళి నదిపై నుంచి వస్తుంది. తోటపల్లి కుడి కాలువను సోనాముఖి, వేగావతి Gurlagedda Reservoir ద్వారా చంపావతికి అనుసంధానం చేసి, చంపావతి నుంచి విజయనగరానికి త్రాగునీరు, సాగునీరు రెండూ ఇస్తూ, నదుల అనుసంధానం అంటే వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని అనుకుంటారు. కేవలం రూ.18 కోట్లతో అనుసంధానం చేయాలనే DPR ను గౌరవ మంత్రివర్యులకు ఇవ్వడం జరిగింది. వాటిని సత్వరమే మంజూరుచేస్తామని తెలియజేశారు.

జంఝావతి గురించి కూడా గౌరవ మంత్రివర్యులు ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది. కేంద్ర మంత్రివర్యులు అశోక గజపతి రాజు గారు ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడారు. ఎందుకంటే

అది రెండు రాష్ట్రాల యొక్క ఇబ్బంది. ఆ రాష్ట్ర ప్రభుత్వం చిట్టచివరగా దానికి objections పెట్టడం వల్ల అది ఆగింది. దానిని కూడా ఏవిధంగా చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతున్నాం.

వెనుకబడిన ప్రాంతాలలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఇవ్వడం ద్వారా విజయనగరం జిల్లా ఆర్థిక పరిస్థితులు మార్చవచ్చు అనే విధానంలో ముఖ్యమంత్రిగారు ఇవ్వడం జరిగింది.

పారిశ్రామికంగా చూడాలనుకుంటే Visakhapatnam-Chennai Corridor, Chennai-Bengaluru Industrial Corridor రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పారిశ్రామికి అభివృద్ధి జరిగేవిధంగా ముఖ్యమంత్రి గారు ప్రణాళికలను తయారుచేస్తున్నారు.

ఐటీ రంగాన్ని అత్యున్నతంగా చేసి, సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు మాదిరి పెద్దపీట వేసిన ఐటీ రంగానికి ఆనాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు ఏవిధంగా చేశారో అదేవిధంగా సీమాంధ్ర రాష్ట్రంలో కూడా ఐటీ పరిశ్రమలను పెద్దపెట్టున తీసుకొచ్చి ఉపాధి కల్పిచాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు ఉన్నారు.

నిరుద్యోగ యువతకు skill developments ద్వారా వారికి ఉపాధి కల్పించాలనే విధానంలో ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారని తెలియజేస్తున్నాను.

గౌరవసభ్యులు విశ్వేశ్వర రెడ్డి గారు తెలిపినట్లు అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా. అభివృద్ధి అనేది కొన్ని ప్రాంతాలకే కాదు అన్ని ప్రాంతాలకు కావాలని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి గారి ఉద్దేశం కూడా అదే. ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలను సమానంగా చూడాలనుకుంటారు గానీ ఒకరిని ఎక్కువ, ఒకరిని తక్కువ చేసి చూడాలనుకోరు. అదేవిధంగా ముఖ్యమంత్రి గారు ఈరోజు 13 జిల్లాలను కూడా సమాన ప్రాతిపదికగా అభివృద్ధి చేయాలని, అక్కడ ఉన్న పేద ప్రజానికానికి త్రాగునీరు, సాగునీరు, విద్యా, వైద్యం, ఆరోగ్యం అన్ని విధాలా ఇవ్వాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారు. ఆవిధంగా చేస్తూ, ముఖ్యమంత్రి గారు 5 Campaign Modes, 7 Grids ద్వారా పనిచేస్తున్నారు.

పేదరికంపై గెలుపు, బడి పిలుస్తోంది, పొలం పిలుస్తోంది, స్వచ్ఛాంధ్రా, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేస్తున్నారు. ఎవరైతే పిల్లలు స్కూల్ మాని బయట ఉన్నారో వారిని స్కూల్‌కు రప్పించి, విద్య అనేది ప్రాథమిక హక్కు కాబట్టి ప్రతిఒక్కరూ చదువుకోవాలనే దిశగా బడి పిలుస్తోంది కార్యక్రమం ప్రవేశపెట్టారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా పెట్టుబడులను

తగ్గించి ఆదాయం ఎక్కువగా ఇచ్చే మార్గం ద్వారా రైతులకు అవగాహన కల్గించడం చేస్తున్నారు. ఈవిధంగా ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారు.

మనం బ్యాంకులో డబ్బు ఆదా చేసుకోందే, దాచుకోందే ATM Card పెడితే డబ్బులు రావు, అదేవిధంగా భూగర్భ జలాల్లో, భూగర్భంలో నీరు లేనిదే నీరు రాదు, అసాధ్యం. పంట సంజీవని, నీరు-చెట్టు, ఎన్‌టీఆర్ జలసిరి కార్యక్రమాలు ప్రజలలో తీసుకొని వెళ్లి చైతన్య పరచాలి. ప్రతి వర్షపు బొట్టును కూడా మనం గ్రామాలలో ఉండే చెరువులలో గానీ, బోరు బావులలో గానీ, పొలాలలో గానీ ఇంకింప చేసుకొనే విధంగా చైతన్యం చేసుకోవాలి. ప్రతి గ్రామానికి ఎమ్మెల్యే వెళితే ప్రజలు బోరు కావాలని అడుగుతారు. బోరుబావులు మంజూరు చేసిన ప్రభుత్వం భూగర్భంలో నీరు లేనిదే మనం ఏమీ చేయలేము.

ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు భూగర్భ జలాల పెంపొందు కార్యక్రమంపైన పెద్దఎత్తున పనిచేస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రజాప్రతినిధులకు ఒక బాధ్యత ఇస్తూ ప్రతి ఒక్కరూభూగర్భ జలాలు పెంపొందించే దిశగా వర్షాలకు ముందు 8 మీటర్లు, వర్షాల తరువాత 3 మీటర్ల స్థాయికి జలాలను తీసుకొచ్చేవిధంగా ప్రతి ప్రజాప్రతినిధి పనిచేయాలనే విధానంలో ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారు. జలం లేనిదే మానవాళి మనుగడ గానీ, అభివృద్ధి గానీ సాధించలేము. కనుక మానవాళి మనుగడకు కావలసిన సాగునీరు, త్రాగునీరు, పంటలు పండించడానికి, కావలసిన ఆహార ధాన్యాలను ఇచ్చి అభివృద్ధి పథంలో ఈ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళ్ళాలనే దిశగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో పనిచేసే అవకాశం మాకు కలిగింది.

చిట్టచివరగా ఒక మాట చెబుతాను అధ్యక్షా. వెనుకబడిన ప్రాంతాలు రాయలసీమ నాలుగు జిల్లాలు గానీ, ఉత్తరాంధ్ర మూడు జిల్లాలు గానీ అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి గారు ఉన్నారు. 1983లో మీరు అప్పుడే కొత్తగా మరియు మీలాంటి ఎంతోమంది చదువుకున్న వారు రాజకీయాలలోకి వచ్చారు. కూడు, గుడ్డ, నీడ ప్రతి ఒక్కరికీ ఇవ్వాలనే ఉద్దేశంతో ఆనాడు కట్టుకోడానికి బట్ట, తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు ఇవ్వాలని ఆనాడు ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు చేశారు. ఆనాడు కిలో బియ్యం రూ.2 కు ఇచ్చిన తరువాత నిరుపేదలు అనంతపురం జిల్లాలో రాగి సంగటి (రాగి పిండితో చేసేది) అని, మా ప్రాంతంలో అంబలి అంటారు. అందులోనే పప్పు, కూర కలుపుకొని తినే పరిస్థితిలో ఎన్టీ రామారావు గారు ఆవిధంగా చేయడం తరువాత మా ప్రాంతాలలో అన్నం తినడం అనేది వచ్చింది. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు రూ.70 పెన్షన్‌ను ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం రూ.1,000, రూ.1,500 ముఖ్యమంత్రి గారు ఇస్తున్నారు. ఆనాడు ఎన్టీ రామారావు గారు శాశ్వత ఇళ్లు ఇచ్చారు. ఈరోజు రూ.2,75,000 లతో ఇవ్వడం జరుగుతోంది. ఈ విధంగా అభివృద్ధి చేస్తూ గౌరవసభ్యులందరూ చెప్పినట్లుగా రాయలసీమ

నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్ర మూడు జిల్లాలే కాకుండా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో కూడా అక్కడున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేయాలనే ధృక్పథంతో ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారు.

ఈరోజు పశ్చిమ గోదావరి జిల్లా అంటే చాలా అభివృద్ధి చెందిన జిల్లా సాగునీటి వనరులు, గోదావరి నది ఉందని అనుకుంటున్నాం. కానీ అక్కడ కూడా మెట్ట ప్రాంతాలున్నాయి. 17 మీటర్ల లోతులో నీరు ఉండే పరిస్థితులున్నాయి. అందుకోసం ముఖ్యమంత్రి గారు ఈరోజు ఆలోచించి వెనుకబడిన జిల్లాలే కాకుండా, వెనుకబడిన మండలాలను గుర్తించి, అక్కడ భూగర్భ జలాలు తక్కువగా, ఎస్సీ, ఎస్టీ జనాభా గానీ, మహిళా విద్య గానీ, విద్యుత్తులేని గ్రామాలు గానీ వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని అభివృద్ధి సాధించాలనే దిశగా ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలోనున్న అన్ని ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి గారు పనిచేస్తారని, ఆ అభివృద్ధి చేసే శక్తి, యుక్తి మన ముఖ్యమంత్రి గారికి ఉన్నాయని, తప్పకుండా చేసి చూపిస్తారన్న విషయాన్ని ఈ సందర్భంగా సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తాము మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి తనసీట్లో నుంచి లేచి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని, చిన్న క్లారిఫికేషన్ అడుగుతానని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

MR.SPEAKER: Discussion on the reply is over.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

Now, there is an announcement, all the members are informed that Apple 6S plus, the latest phone will be distributed from Members Service Counter in Assembly and you are requested to collect the same to-day afternoon, TTD Prasadam is also being distributed.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి తనసీట్లో నుంచి లేచి చిన్న క్లారిఫికేషన్ ఉందని తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

Now, Government Bills.

(అంతరాయం కొనసాగింపు)

Discussion on the reply is over. Yes, Finance Minister.

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి : అధ్యక్షా, అందరం కూడా గుర్తిస్తున్నాం సంతోషం. అయితే ఈరోజు level playing field ఉన్నది కాబట్టి మేము అడిగేది ఈ ప్రభుత్వం...

(మైక్ కట్ చేయబడింది)

(ఈ దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి తనసీట్లో నుంచి మరలా లేచి 'ఇది అన్యాయం అధ్యక్షా' అని అన్నారు)

MR.SPEAKER: Yes, Finance Minister.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా.

(ఈ సందర్భంలో దశలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి తనసీట్లో నుంచి లేచి మైక్ లేకుండా మాట్లాడుతూ 'రామకృష్ణుడు గారు చిన్న క్లారిఫికేషన్' అని అన్నారు)

**1.50PM (27)**

అధ్యక్షా, నేను కాదండీ పర్మిట్ చెయ్యాల్సింది. స్పీకర్ గారు.

MR.SPEAKER: Discussion is over. Now, we will go into the Government Bills. Yes, Minister for Finance.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING AND LEGISLATIVE AFFARS) : **Suspension of Rule 99, Under Rule 358 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.** Sir, I beg to move:

"That the Proviso to Rule 99 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, may be suspended to enable the consideration and passing of Andhra Pradesh

Payment of Salaries and Pensions and Removal of Disqualifications (Amendment) Bill, 2016 and the Moulvi Adbul HaqUrdu University Bill, 2016."

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Proviso to Rule 99 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, may be suspended to enable the consideration and passing of Andhra Pradesh Payment of Salaries and Pensions and Removal of Disqualifications (Amendment) Bill, 2016 and the Moulvi Adbul Haq Urdu University Bill, 2016."

(Pause)

The Motion was adopted and the Rule 99 was suspended.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, జనరల్‌గా as per the procedure ఏమిటంటే, introduction, consideration మళ్లీ passing కి కొంత టైమ్ పడుతుంది. ఈ రెండు అర్జెంట్ బిల్స్ కాబట్టి ఈరోజున తీసుకువచ్చి ఈరోజే introduction, consideration ఈరోజే పాసింగ్ చేయాల్సిన అవసరముంది.

(కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిగారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

మిస్టర్ స్పీకర్ః అసలు ఇంకా బిల్లులోకి వెళ్లలేదండీ. బిల్లుని ఇంట్రడ్యూస్ చెయ్యనివ్వండీ.

**GOVERNMENT BILLS:**

MR.SPEAKER: Now, I request the Minister for Minority Welfare on behalf of the Minister for HRD to introduce, the Moulvi Adbul Haq Urdu University Bill, 2016.

1. **THE MOULVI ADBUL HAQ URDU UNIVERSITY BILL, 2016.**

SRI PALLE RAGHUNATHA REDDY, (MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS, AND MINORITIES WELFARE) (ON BEHALF OF MINISTER FOR HRD (PRIMARY EDUCATION SECONDARY EDUCATION, HIGHER & TECHNICAL EDUCATION): Sir I beg to move:

"That leave be granted to introduce the Moulvi Adbul Haq Urdu University Bill, 2016".

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Moulvi Adbul Haq Urdu University Bill, 2016".

(Pause)

The Motion was carried and the Bill was introduced.

MR.SPEAKER : Now, I request the Minister for Minority Welfare to move the Motion for taking into Consideration of the Moulvi Adbul Haq Urdu University Bill, 2016".

SRI PALLE RAGHUNATHA REDDY, (MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS AND MINORITIES WELFARE (ON BEHALF OF MINISTER FOR HRD (PRIMARY EDUCATION SECONDARY EDUCATION, HIGHER & TECHNICAL EDUCATION): Sir I beg to move:

"That the Moulvi Adbul Haq Urdu University Bill, 2016 be taken into Consideration".

MR.SPEAKER: Motion moved.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిః అధ్యక్షా..

MR.SPEAKER: Now, Minister to explain the salient features of the Bill.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, సమగ్ర ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూ మాట్లాడే ప్రజల యొక్క అవసరాలు తీర్చడానికి అప్పట్లో కేంద్రప్రభుత్వం హైదరాబాద్ నగరంలో మౌలానా-ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని స్థాపించింది. రాష్ట్రం విడిపోయిన తరువాత నవ్యాంధ్రప్రదేశ్‌లో ఉర్దూ మాట్లాడే ప్రజలకు ఈ ప్రత్యేకమైన ఉర్దూ యూనివర్శిటీ యొక్క ప్రయోజనాలని మనం కోల్పోవడం జరిగింది. కాబట్టి ఈ నవ్యాంధ్రప్రదేశ్‌లోని 13రాష్ట్రాలలోని ప్రజలు అంటే ఉర్దూ మాట్లాడే వారి అవసరాలు తీర్చే నిమిత్తం ఒక ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలనే ఆలోచన ఈ ప్రభుత్వం చేసింది. ఈ దశలో భాగంగా నవ్యాంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా 15.08.2014

సమక్షంలో కర్నూలులో నిర్వహించిన ఒక సదస్సులో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు గారు కర్నూలులో ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగింది. కర్నూలు జిల్లాలో ఓర్వకల్ గ్రామం మరియు మండలంలో 125ఎకరాల స్థలంలో నవంబరు 9,2015న శంకుస్థాపన చెయ్యడం జరిగింది. ఇది రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలకు సంబంధించిన అందరికీ ఉపయోగపడే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన విశ్వవిద్యాలయం. దీంట్లో ఈ ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 23.12.2015 సంవత్సరంలో విధివిధానాలు నిర్ణయించడానికి ఒక త్రిసభ్య కమిటీ వెయ్యడం జరిగింది. ఈ త్రిసభ్య కమిటీలో కూడా ప్రొఫెసర్ సులేమాన్ సిద్ధికి మాజీ వైస్‌ఛాన్సలర్ ఉస్మానియా యూనివర్శిటీ, రెండవ వ్యక్తి ప్రొఫెసర్ మహ్మద్ ఇస్లాం ఫర్వేజ్ వైస్‌ఛాన్సలర్ మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ, ప్రొఫెసర్ ఎం.ఎం.సర్కార్ వైస్‌ఛాన్సలర్ జెఎన్‌టియూ అనంతపురం. ఈ ముగ్గురు ప్రసిద్ధ విద్యావేత్తల యొక్క కలయికతో ఈ కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కమిటీ అనేక పర్యాయములు కూర్చుని విధివిధానాలను ఏయే అంశాలు చేపట్టాలో రూపొందించడానికి. వాటిలో ముఖ్యమైన అంశాలు వచ్చి ఉర్దూ భాషా సాహిత్యాన్ని అభివృద్ధి చెయ్యడం, ప్రోత్సహించడం. ఉన్నతవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఉర్దూ మీడియంలో బోధన ద్వారా విస్తృతమైన అవకాశాలు కల్పించడం. Humanities, Social Sciences, Commerce and Business Management, Computer Science Education, Physical Education, Journalism, Law, Technical Education and medical, తదితర విభాగాలకు సంబంధించి ఉర్దూ భాషలో కోర్స్‌ని అభివృద్ధి చెయ్యడం, సవర్ధవంతమైన ఉర్దూ అనువాద విభాగాన్ని అభివృద్ధి చెయ్యడం, ఉర్దూ మీడియం విద్యార్థులు డ్రాప్-ఔట్లు కానీ వారిని నివారించడానికి యూనివర్శిటీలు తప్పకుండా దూరవిద్యాకోర్సులు అందించడం, Vocational, Technical విద్యను ఉర్దూలో అందించడం మరీ ముఖ్యంగా ముస్లిం మహిళా విద్యపై ప్రత్యేకమైన దృష్టి పెట్టడం ఉర్దూ మీడియం కళాశాలలు కానీ, పాఠ్యకళాశాలలకు కానీ ఉన్నత విద్య పరిధిలోకి తీసుకువచ్చి వాటికి Affiliation కల్పించడం. ఉర్దూ మీడియం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ అంటే English Language Training Labs ఏర్పాటు చెయ్యడం language labs ఏర్పాటు చెయ్యడం ఒకటి hardware, software, computer skills అందించేందుకు ఫినిషింగ్ స్కూల్స్ ఏర్పాటు చెయ్యడం ఉర్దూ మీడియం విద్యార్థుల యొక్క వ్యక్తిత్వ వికాసాన్ని మరింత పెంపొందింపజేయడం ఉద్యోగఅవకాశాలు పెరిగే విధంగా పరిశ్రమలు, కార్పొరేట్ అదేవిధంగా ప్రైవేటు సెక్టార్లతో లింకేజ్ కల్పించడం. యూనివర్శిటీ ప్రారంభం అయిన నాటి నుంచి Choice Based Credit System (CBSE) ని అనుసరించడం, ఉర్దూ ఉద్యోగుల ఉద్యోగిత అవకాశాలు పెంపొందింపజేయడానికి add on breathe course ఏర్పాటు చెయ్యడం అంతేకాకుండా వీటిలో ఉండే కోర్సెస్ ఏర్పాటు చేసే అవకాశం నాలుగైదు మంచి కోర్సులు పెట్టడానికి ఆలోచన చేస్తున్నాం. వీటిలో school of humanities లో Department of English, urdu, telugu, hindi, kannada, marati, tamil, Malayalam, Arabic etc.. School of Sciences లో Department of History, economics, Islamic studies,

sociology, social women and education, psychology, political sciences, public administration, journalism, library sciences etc. School of Sciences లో Department of physics, chemistry, mathematics, botony, zoology, microbiology, biochemistry, bio technology, geography, zoology, environmental sciences. School of commerce and business management, school of education, department DED, MED, school of law, school of physical education, school of journalism, school of computer sciences, school of technical and vocation education. వీటిని దశలవారీగా తప్పనిసరిగా యూనివర్శిటీలో ప్రవేశపెట్టాలి అందరు ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ఉపయోగపడాలి అనే ఆలోచన చేత ఈ మంచి ప్రయోగం. అంతేకాకుండా ఈ campus కు రూ.150కోట్లు కావాలని ప్రతిపాదించారు. 166మంది టీచింగ్ స్టాఫ్, 81మంది నాన్‌టీచింగ్ స్టాఫ్ వీటియొక్క మొత్తం బిల్డింగ్స్ వచ్చి 16 బిల్డింగులు administrative building, education blocks, library, mens hostel, womens hostel, science lab, computer labs మొత్తం 16బిల్డింగులు 3లక్షల 75చ.అ. బిల్డింగు రూ.160కోట్లు. ఈ విశ్వవిద్యాలయానికి కూడా ఈ ఉస్మానియా విశ్వవిద్యాలయంను స్థాపించిన వ్యక్తి మంచి దార్శినికుడు, సుప్రసిద్ధ విద్యావేత్త అయిన డా.మౌల్వీ అబ్దుల్ హక్ పేరును ఈ కమిటీ ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది. ఈ విద్యా సంవత్సరం నుంచి 2016-17 సంవత్సరంలో ఉస్మానియా కళాశాలలో ప్రారంభమవుతుంది ఎప్పుడైతే బిల్డింగ్స్ కంప్లీట్ అవుతాయో అక్కడ షిఫ్ట్ చేసి ఈ ఉస్మానియా కళాశాలలో ఇతర ఉర్దూ మీడియంకి సంబంధించిన కళాశాలలు కూడా affiliation తీసుకువస్తాము. ఇది రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలందరికీ ఉపయోగపడే అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థ. దీనిమీద మాట్లాడడానికి కూడా అవకాశం ఏమీ ఉండదు. కాబట్టి దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని సభని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు గ్రామీణం)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఏదైతే శాసనసభ ఆఖరిరోజున శాసనసభ్యుల జీతాలు పెంచుతూ పెట్టినటువంటి బిల్లుని నా అంతరాత్మ ప్రబోధం ప్రకారం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ యనమలరామకృష్ణుడుః ఇది ఉర్దూ బిల్లండీ, ఉర్దూ యూనివర్శిటీ బిల్లుకి, జీతాల బిల్లుకి మీరు లంకె పెడితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ః కూన రవికుమార్

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా)ః మా మద్దతు తెలుపుతాం అధ్యక్షా.

శ్రీ కూనరవికుమార్(ఆముదాలవలస)ః నమస్కారం అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం ఏదైతే మౌల్వి అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు  కొరకు ప్రవేశపెట్టిన బిల్లుని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

2pm (28)

ఈరోజున  విడిపోయిన తరువాత  కొత్తగా ఏర్పడిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏవరైతే ముస్లిం  మైనారిటీలున్నారో వారు మాట్లాడేటువంటి భాషను అభివృద్ధి చేసే విధంగా, వారందరూ  ఏ భాషలో మాట్లాడుతున్నారో ఆ భాషలో ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి వాళ్లందరినీ విద్యావంతులుగా చేయడం కోసం ఏదైతే వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్నటువంటి 7 జిల్లాలో ఒక జిల్లా అయినటువంటి కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేయడం చాలా శుభపరిణామం. ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారికి వెనుకబడిన ప్రాంతాల మీద ఎంత concern ఉన్నదన్న దానికి ఈ విశ్వవిద్యాలయం ఈరోజు కర్నూల్‌లో ఏర్పాటు చేయడం ఒక నిదర్శనం. ఈరోజు ఏవరైతే మహిళలు ఉన్నారో, జనరల్‌గా మనం చూస్తే ముసీ  ముస్లిం  సోదరుల్లో ఇంకా చదువుకునే వారి శాతం పెరగాలి. వారికి విద్యావకాశాలు పెరగాలి. వాళ్లు కూడా ఉన్నత విద్యలో గానీ, సాంకేతిక విద్యలోగానీ, నైపుణ్యతలోగాని, ఉర్దూ  భాషాభివృద్ధిని పెంపొందించేందుకు ఈ విశ్వవిద్యాలయం యొక్క పాత్ర చాలా ఎక్కువగా ఉంటుందనేది ఈబిల్లులో చాలా స్పష్టంగా రూపొందించారు. ఇందులో పెట్టిన నియమనిబంధనలు గానీ,  ఏదైతే pattern గానీ, విద్యావేత్తలు,  నిష్ణాతులు ఎవరైతే ఉన్నారో వాళ్లతో ఒక కమిటీని ఏర్పాటు చేసి వారి తాలూకు సలహాలు, సూచనల మేరకు ఈరోజు ఒక పటిష్టమైనటువంటి బిల్లును తీసుకువచ్చి ఈరోజు ఈ మైనార్టీ సోదరులకు అందించాలని విద్యావంతమైనటువంటి సమాజంలో వారు కూడా తెలుగు భాషతో పాటుగా ఉర్దూ  భాష ను కూడా ఈ రాష్ట్రంలో అభివృద్ధి చేయాలి. ఇది తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం ప్రభుత్వానికి ముస్లీం మైనార్టీల మీద ఉన్న concern ఏదైతే ఉందో మరి ఈ బిల్లు ద్వారా రుజువు అవుతుంది. మరి ఈరోజు నేను పూర్తిగా సమర్థిస్తూనే  ఇంకా ఇక్కడ  మరో ముఖ్యమైన అంశం ఒకటి ఉంది. ఎవరైతే మహిళలు ఉన్నారో, దూరవిద్య విధానం ద్వారా మహిళలకు విద్యావంతులను చేసే అవకాశం ఈ విశ్వవిద్యాలయాల్లో కల్పిస్తూ బిల్లులో కూడా రుపొందించారు. ఎందుకంటే, ప్రత్యేకంగా 50 శాతం ఉన్న మహిళలు తప్పనిసరిగా చదువుకోవాల్సిన అవసరం ఉంది. మహిళలకు  కూడా పురుషులతో పాటు  సమానవకాశాలు రావాలంటే వారు కూడా విద్యావేత్తలు కావాలి వారు కూడా చదువుకోవాలని  ఆ అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ఈ బిల్లులో అన్ని అంశాలు కూడా రూపొందించినటువంటి ఈ పూర్తిగా మన ముస్లిం  సోదరులకు ఉర్దూ భాషకు ఇది ప్రతిబింబించే విధంగా నేను మనస్పూర్తిగా సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః నౌ ది క్వశ్చన్ ఈజ్.....

(ఆ సందర్భంలో శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైకు లేకుండా) మద్దతు తెలుపేందుకు తమ పార్టీ సభ్యులకు అవకాశం ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ : మాట్లాడతారా?

శ్రీ అత్తర్ చాంద్ బాషా(కదిరి): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు మంత్రిగారు ముస్లిం మైనార్టీల కోసం మౌల్వీ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీని కర్నూల్‌లో ప్రారంభిస్తామని చెప్పడం విని సంతోషిస్తున్నాం. 150కోట్ల రూపాయలతో 120ఎకరాలలో అన్ని కోర్సులు ఏదైతే మంత్రిగారు చెప్పారో టెక్నికల్ కోర్సులుగానీ, విద్యాపరంగా గానీ అన్ని రకాలుగా ఏ కోర్సులు అయితే చెప్పారో అన్ని ప్రారంభించినందుకు సంతోషం. ఒకే ప్రాంతంలో కర్నూల్‌లో పెట్టడం ద్వారా రాయలసీమలో మైనార్టీలు ఎక్కువగా ఉన్న అనంతపురం జిల్లాలో గానీ, కడప జిల్లాలో గానీ ఇలాంటి జిల్లాలలో కూడా ఒక బిల్డింగ్‌లో పెట్టి అలాంటివి చేస్తే బాగుంటుంది. కర్నూల్ జిల్లాలో మాదిరిగా అనంతపురం జిల్లాలోకూడా దాదాపు 6,7లక్షల మంది మైనారిటీలు ఉన్నారు. అదేవిధంగా కడప జిల్లాలో ఉన్నారు. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో కూడా ఉన్నారు కాబట్టి రాయలసీమ నాలుగు జిల్లాల్లో కూడా ఈ యూనివర్సిటీలు ప్రారంభించి ఏవిధంగా అయితే మైనారిటీలు అత్యధికంగా ఉన్నారో ఆ యూనివర్సిటీలు పెట్టడానికి ఏమిటి ఇబ్బందని అడుగుతున్నాను. వారంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు ఉన్నారు. అధ్వాన్న స్థితిలో వారు ఉన్నారని సర్వేలు చెబుతున్నాయి. వారు ఉన్నత చదువులు చదవడానికి, చదివించడానికి బయటకు పంపించి ఉన్నత చదువులు చదివించలేని పరిస్థితులున్నాయి. మైనార్టీలకు సంబంధించిన పిల్లలు చిన్న చిన్న పనుల్లో సైకిల్ షాపుల్లో, పంచరు షాపుల్లో టైరు షాపుల్లో పని చేయడం మనం చూస్తుంటాం. ఇలాంటి చిన్న చిన్న పనుల్లో కూడా అత్యధికంగా కనబడేది మైనార్టీలు. కాబట్టి మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం వారిని ఆదుకోవాలంటే ఐదువేల రూపాయలు, పదివేల రూపాయలు రుణాలు ఇచ్చి వారిని ఆదుకోవడం కాదు. వాళ్లను ఉన్నత చదువులు చదివించి, ఉన్నత విద్య ఇచ్చి వాళ్లను కూడా మంచి ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దితే వాళ్ల కుటుంబం కూడా బాగుపడుతుంది కాబట్టి ఈ ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ రాయలసీమ నాలుగు జిల్లాల్లో కూడా సమానంగా మైనారిటీలు ఎక్కువగా ఉన్నారు కాబట్టి అక్కడ కూడా విద్య,ఉపాధి అవకాశాలు గానీ ఏదైతే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లుగానీ కూడా ఇవన్నీ కూడా చేస్తేనే ఈ జిల్లాల్లో ఉన్న మైనారిటీలు అభివృద్ధి చెందుతారని మీద్వారా సవినయంగా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ రెవిన్యూ.

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి (పత్తికొండ): అధ్యక్షా, కదిరి శాసనసభ్యులు ఉర్దూ యూనివర్సిటీ ప్రారంభం గురించి మాట్లాడారు. ఉర్దూ యూనివర్సిటీని ఈ అకడమిక్ ఈయర్‌లోనే

కర్నూల్‌లోని ఉస్మానియా కాలేజ్‌లో " హక్ " పేరిటనే పెట్టాం. వాళ్లు ఈకాలేజ్‌లో అడ్మిషన్ పెట్టుకొని ఈ బిల్డింగ్ తయారు అయ్యేంతవరకు మేము భరిస్తామని వారు చెప్పడం జరిగింది కాబట్టి ఆ ప్రాబ్లంని ఆవిధంగా సాల్వ్ చేశామని శాసనసభ్యులకు చెబుతున్నాను.

MR. SPEAKER: Anything you want to add?

(ఆ సందర్భంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు మద్దతు తెలిపేందుకు అవకాశం ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు అన్నట్లుగా దీంట్లో oppose చేసేది ఏమి లేదు. We support this bill. అయితే ఒకటే ఒకటి మంత్రిగారి దృష్టికి తీసుకుపోవాల్సింది ఏమిటంటే, ఇంతవరకు రెండు సంవత్సరాలు అయిపోయింది. ఇంతవరకు ల్యాండ్ కూడా ఈ యూనివర్సిటీకి ట్రాన్స్‌ఫర్ చేయని పరిస్థితి. ఇంతవరకు అక్కడ ఒక్క ఇటుక కూడా పడని పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో రెండేళ్లు అయిపోయిన తరువాత మీ దగ్గర నుంచి ఈ స్పందన వచ్చినందుకు సంతోషం. కనీసం యుద్ధ ప్రాతిపదికన పనులు చేయవలసిందిగా సవినయంగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ పల్లె రఘునాథ్‌రెడ్డి : అధ్యక్షా, రాయలసీమలో ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉన్న మాట వాస్తవం. కర్నూల్ జిల్లాలో 6,70,737మంది అంటే 16.55శాతం, కడపలో 4,54,120 మంది అంటే 15.75శాతం, అనంతపురంలో 4,43,456మంది అంటే 10.86శాతం, చిత్తూరులో 3,97,770 మంది అంటే 9.53శాతం ఉన్నారు కాబట్టి రాయలసీమలో ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఒక నిర్ణయం తీసుకున్నాం. ఒక క్యాబినెట్ మీటింగ్ తేది02.11.2015వ సంవత్సరంలో జరిగినప్పుడు మౌల్వీ అబ్దుల్ హక్ మౌల్వీ ఉర్దూ విశ్వ విద్యాలయాన్ని కర్నూల్‌లో ఏర్పాటు చేయాలని, అదే సమయంలో మౌలానా ఆజాద్ నేషనల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి పర్మిషన్ ఇవ్వాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కూడా ప్రతిపాదించారు. ఒకటి కడపలోనూ, ఒకటి కర్నూల్‌లోనూ పెట్టాలని ప్రతిపాదించాం. కర్నూల్‌లో మనం పెడుతున్నాం. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి పర్మిషన్ ఇవ్వమని లేఖ వ్రాయడం జరిగింది. మెంబర్స్‌కి కూడా పంపించడం జరిగింది. మెంబర్స్ కూడా వైస్ ఛాన్సలర్, మౌలానా ఆజాద్ నేషనల్ యూనివర్సిటీ, The Secretary, Minister of Human Resources Development, Government of India, The Chairman, University Grants Commission, New Delhi. అంతేగాకుండా వీటిలో Communication Skills, Hard Skills, Soft Skills and Skill Development ఏర్పాటు చేస్తాం కాబట్టి ముస్లిం మైనారిటీ

పేద విద్యార్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు అవకాశం ఉంది. గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు సుమారు 125 ఎకరాలు handover చేసుకున్నాం. 150కోట్ల రూపాయలు కేటాయించేందుకు సంసిద్ధంగా ఉన్నాం. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కొరకు advertisement పిలుస్తున్నాం. తప్పనిసరిగా అతి తొందరగా దానిని పూర్తి చేసి 2016-17వ సంవత్సరంలో మాత్రం ఉస్మానియా కాలేజ్‌లో మొదలు పెడతాం. అది పూర్తి అయిన తరువాత shift చేస్తామని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ అత్తర్ చాంద్ బాషాః అధ్యక్షా, మంత్రి గారి చెప్పినట్లు యూనివర్సిటీ కర్నూల్‌లో పెట్టినా దానికి అనుబంధంగా ఆకోర్సులన్ని ఈ నాలుగు జిల్లాలకు కూడా ఏవిధంగా స్టడీ సెంటర్ కింద ఏర్పాటు చేయాలో ఆలోచించి దాని ప్రకారం ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని యూనివర్సిటీల్లో అన్ని కోర్సులు ఏవిధంగా పెడతారో దానికి అనుబంధంగా ఈ నాలుగు జిల్లాల్లో పెట్టి తక్షణం ఉన్నత చదువులు చదవడానికి అవకాశాలు కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను.

మ.2.10 (29)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, అన్ని కళాశాలలకు అఫీలియేషన్ ఇస్తాము. అన్ని జిల్లాలలో ఎక్కడైతే ఉర్దూ కళాశాలలున్నాయో వాటిని దీని పరిధిలోకి తీసుకురావడం జరుగుతుంది.

**THE MOULVI ABDUL HAQ URDU UNIVERSITY BILL, 2016.**

MR.SPEAKER: Now, the question is:

"That the Moulvi Abdul Haq Urdu University Bill, 2016 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

MR.SPEAKER : I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 54, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 54, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 54, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Information Technology to move the Motion for passing the Moulvi Abdul Haq Urdu University Bill, 2016".

PALLE RAGHUNATHA REDDY MINISTER FOR INFORMATION TECHNOLOGY (ON BEHALF OF THE MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT): Sir, I beg to move:

"That the Moulvi Abdul Haq Urdu University Bill, 2016 be passed."

MR.SPEAKER: The question is:

"That the Moulvi Abdul Haq Urdu University Bill, 2016 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Now, I request the Minister for Finance and Legislative Affairs (on behalf of the Chief Minister) to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016.

**THE ANDHRA PRADESH PAYMENT OF SALARIES AND PENSION AND REMOVAL OF DISQUALIFICATIONS (AMENDMENT) BILL, 2016.**

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That Leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That Leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016."

(Pause)

The Motion was adopted and the Bill was Introduced

I shall now request the Minister for Finance and Legislative Affairs (on behalf of the Chief Minister) to move the Motion for taking into consideration of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016.

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

Sridhar Reddy garu.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిః ధన్యవాదాలు అధ్యక్షా, శాసనసభ సమావేశాల ఆఖరు రోజున శాసనసభ్యుల జీతాలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును నా అంతరాత్మ ప్రబోధం మేరకు నేను వ్యతిరేకిస్తున్నాను. ఈ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉంది కాబట్టి ప్రజలందరూ త్యాగాలకు సిద్ధం కావాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపిచ్చిన మనం తెస్తున్న ఈ బిల్లు ప్రజలు మాత్రం త్యాగాలు చెయ్యాలా, మనకు మాత్రం భోగాలా అన్న రీతిలో ఉంది.

నేను చాలా స్పష్టంగా చెప్పేదేమంటే మన రాష్ట్రం ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ప్రవేశపెట్టిన ఈ బిల్లును మన రాష్ట్రంలో ఎక్కడా స్వాగతించే పరిస్థితి లేదు. ఈ రోజు ప్రభుత్వాన్ని వినయపూర్వకంగా కోరుకుంటున్నది, ముఖ్యమంత్రి గారిని వినయపూర్వకంగా అడుగుతున్నదేమంటే ఈ రోజు రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల్లో మీకు నచ్చిన ఏ ఒక్క

నియోజకవర్గంలో అయినా రెఫరెండమ్ చేసినట్లయితే ఈ బిల్లుకు ప్రజల్లో ఆమోదం లభించినట్లయితే ఈ రోజే, ఆ ఆమోదం లభించినదానికంటే ముందే, ఈ క్షణమే నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ మీకు లేఖ అందిస్తాను. ఆ లేఖ మీ వద్ద ఉంచుకోండి. 175 నియోజకవర్గాల్లో మీకు నచ్చిన నియోజకవర్గంలో రెఫరెండమ్ పెట్టండి. ఆ రెఫరెండమ్‌లో ఎమ్మెల్యేల జీతాలు పెంచుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు ప్రజల ఆమోదం దొరికినట్లయితే నా రాజీనామా లేఖను ఆమోదించండి. శాశ్వతంగా ఎన్నికల్లో పోటీ చేసే ప్రశ్నే లేదు.

అధ్యక్షా, శాసనాలు చేసే అధికారం ప్రజలు మనకిచ్చారు. ఆ భగవంతుడు మనకిచ్చాడు. ప్రజలకోసం శాసనాలు చేసే మనం, అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన మనం ఈ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉంది కాబట్టి ఎమ్మెల్యేలుగా మేము సైతం త్యాగాలకు సిద్ధపడుతున్నామన్నరీతిలో మన చర్యలున్నట్లయితే ప్రజలు కూడా మనల్ని ఆదర్శంగా తీసుకొని త్యాగాలకు సిద్ధపడతారు. అలాకాకుండా అవకాశం మన చేతుల్లో వుందని, అధికారం మన చేతుల్లో వుందని మనం జీతాలు పెంచుకోవటం ఏ మాత్రం సమంజసం కాదు. ఇది విమర్శ కాదు.

అధ్యక్షా, ఆఖరి మాట. ఇదే శాసన సభలో 1978-83 కాలంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు రాష్ట్రంలోని ప్రజలంతా ఇళ్ల స్థలాలు కావాలని అడుగుతుంటే వాళ్లకు ఇళ్లస్థలాలివ్వకుండా ఆనాటి ప్రభుత్వం ఎమ్మెల్యేలకు ఇళ్లస్థలాలిస్తే, పుచ్చలపల్లి సుందరయ్య గారు ఇదే శాసన సభలో తీవ్రంగా వ్యతిరేకించారు. తరువాత ఆ ప్రభుత్వ పరిస్థితి ఏమైందో మీకు తెలుసు. తరువాత ఎన్టీరామారావు గారి ఆశయాల నుంచి, ఎన్టీరామారావు గారి పోరాటం నుంచి తెలుగుదేశం పార్టీ పుట్టింది. ఎన్టీరామారావు గారు ఒక్క రూపాయి జీతం తీసుకుని ఈ దేశంలో ఉండే మొత్తం రాజకీయనాయకులకు ఆదర్శంగా నిలిచారు. కాబట్టి నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని ఈ బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనైనా వాపసు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది వారి వ్యక్తిగతంగానా లేక పార్టీపరంగానా అన్నది చెప్పాలి. చాలా మంది శాసనసభ్యులు మీలాగా లక్షలు, కోట్లు గడించి జైళ్లకు ఎవరం పోలేదండీ. నిస్వార్థంగా నిజాయితీగా పని చేసిన శాసనసభ్యులు మీ పార్టీలోనూ ఉన్నారు. ఎంతో మంది శాసనసభ్యులు పెన్షన్‌పైన ఆధారపడివున్నారు. శాసనసభ్యులుగా కష్టపడి సేవ చేయడానికొచ్చాము. మేం జీతభత్యాలపైన ఆధారపడలేదు. కాకపోతే మినిమం రిక్వైర్‌మెంట్ కింద పక్కనున్న శాసనసభల్లో పెంచటం జరిగింది. ఒకసారి కర్నాటక శాసనసభకెళ్లి చూడమనండి. జీతభత్యాలనేవి మా మనుగడ కోసమో, ఖర్చుల కోసమో కావు. నేను నాలుగోసారి శాసనసభ్యున్ని. నేను మంత్రిగా కూడా పని చేశాను. కావాలంటే నా ఆస్తులను వెరిఫై చేసుకోమనండి. నేను జగన్మోహన్ రెడ్డిగారిని అడుగుతున్నాను. ఇలా తప్పుడు ఆలోచన చేయవద్దనికోరుతున్నాను. జగన్మో హన్ రెడ్డి గారూ, మీరు ఇవ్వాళ దేశానికే కోటీశ్వరులు. మీరు లక్షలూ, కోట్లూ సంపాదించారు. మీకు ఇవ్వాళ

డబ్బు కనడపడదు. మీరు ఇవ్వాళ ప్రపంచంలోనే లక్షాధికారి. మీ భవంతే ఒక పెద్ద భవంతి. మీరు దయవుంచి మిమ్మల్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడకండి. మీ దగ్గర కూడా ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులున్నారు. వాళ్ల బాధ తెలుసుకోండి. మా దగ్గర కూడా ఉన్నారు. ఇవ్వాళ శ్రీధర్ రెడ్డి గారినో, బండారు సత్యనారాయణ మూర్తి గారినో దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లు తీసుకు రాలేదు. ఎంతోమంది వెనుకబడిన వర్గాల వారొచ్చారు. ప్రజాసేవకు వచ్చారు. ఇది ఒక్క ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలోనే తీసుకురాలేదు. నిన్నగాక మొన్న తెలంగాణా శాసనసభలో కూడా ఆమోదమయ్యింది. దయవుంచి నేను జగన్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నాను. మీరు ప్రజల సేవ గురించి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య గారితో పోల్చారు. గౌతు లచ్చన్న గారితో పోల్చారు. ఆ పోలిక మేరకు మీ జగన్మోహన్ రెడ్డి గారు కూడా 2004కు ముందున్న సంపాదనను ఉంచుకుని మిగతాది సరెండర్ చేయమనండి. అప్పుడు మహానుభావులవుతారు. దేశ సేవకులవుతారు. దేశానికి ఆదర్శమవుతారు. 2004కు ముందు జగన్మోహన్ రెడ్డి గారు ఏదైతే ఆస్తులు డిక్లేర్ చేశారో వాటిని ఉంచుకుని మిగతాది సరెండర్ చేయమనండి. అప్పుడు మీ పార్టీని ప్రజలు మెచ్చుకుంటారు. దానికి రెఫరెండమ్ చేయండి మీరు.

(వైసీపీ సభ్యులచే అభ్యంతరాలు )

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ బిల్లును కాంట్రవర్సీ చేసుకోవటం మంచిది కాదు. ఎందుచేతనంటే దిస్ బిల్ రిలేట్స్ టు ది హౌస్ మెంబర్స్. అందుచేత దీనిని కాంట్రవర్సీ చేసుకోవటం మంచిది కాదు. దీనికి సంబంధించి ఎమెనిటీస్ కమిటీలో ప్రపోజల్ వచ్చింది. అందుచేత ఇది గవర్నమెంటు ప్రపోజల్ కాదు. ఎమెనిటీస్ కమిటీ నుండి ప్రపోజల్ వస్తే గవర్నమెంట్ ఎగ్జామిన్ చేసి ఎంతవరకు చేయగలమో అంతవరకు ప్రపోజల్ పెట్టాం. మీ పర్సనల్ అభిప్రాయమన్నది కాదు కదా? ఒక్కొక్కరికి ఒక అభిప్రాయముండొచ్చు. మీ పార్టీ నాయకుని అభిప్రాయమేమిటన్నది చెబితేదానిని బట్టి నిర్ణయం తీసుకోవచ్చు.

శ్రీ కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిః ( మైకు లేకుండా) ః అధ్యక్షా.....

శ్రీ యనమల రామకృష్ణుడుః నేను మిమ్మల్నడగలేదు. మీ పార్టీ నాయకుణ్ణి అడిగాను.

(వైసీపీ సభ్యుల నుంచి అంతరాయం)

దిస్ ఈజ్ వెరీ బ్యాడ్... లెట్ అజ్ నాట్ మేకిట్ ఎ కాంట్రవర్సీ... మీ నాయకుడిని చెప్పమనండి. స్ట్రెయిట్ అవే ఐ విల్ విత్‌డ్రా ది బిల్.....

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్... కూర్చోండి...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మంత్రిగారన్నట్లుగా పార్టీపరంగా మీ స్టాండ్ ఏమిటీ అని అంటే... దీనిని నిర్ధారించే ప్యానెల్‌లో అధికార పార్టీ సభ్యులతోపాటు మా పార్టీ సభ్యులు కూడా ఉన్నారు కాబట్టి వాళ్లు కూడా దానికి ఆమోదం తెలిపారు కాబట్టి నా తరఫు నుంచి దానిని వ్యతిరేకించడం కరెక్ట్ కాకుండా పోతుంది. అయితే అట్ ది సేమ్ టైం, శ్రీధర్ రెడ్డి చెప్పిన మాట కూడా వాస్తవమే కాబట్టి పెంపుచేస్తూనే తగ్గించగల అవకాశాలేమైనా వుంటే ఆలోచన చేయమని మాత్రం కోరుతున్నాను.

**మ.2.20 (30)**

SRI YANAMALA RAMAKRISHNUDU: Speaker Sir, never in the history of this Legislature, this type of Bill was discussed ఇది మన శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులకు సంబంధించిన బిల్లు. మంత్రులు దీని కిందకు రారు. అందుచేత తగ్గించమని ప్రతిపక్ష నాయకులు అంటున్నారు. ఎమినిటీస్ కమిటీలో అధికారపక్ష సభ్యులతోబాటు ప్రతిపక్ష సభ్యులు కూడా ఉన్నారు. ఆ కమిటీనుంచి ప్రతిపాదనలు తప్ప ఇది ప్రభుత్వ ప్రతిపాదనలు కాదు. We have to respect the Amenities Committee, that's why we have examined in detail what best we can do we have proposed. వారందరికీ ఇష్టం లేదంటే మేం ఈ బిల్లును ఉపసంహరించుకుంటాం. ప్రభుత్వానికి కొంత ఖర్చు కూడా తగ్గుతుంది కాబట్టి పెద్ద సమస్య కాదు.

MR.SPEAKER: Speaker is the Chairman to the Amenities committee, దీనిలో అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులు సభ్యులుగా ఉన్నారు. వారు సూచించిన, ఏకగ్రీవంగా తీర్మానించిన మేరకు, ఎటువంటి అభిప్రాయ బేధం లేకుండా కమిటీ సిఫార్సుల మేరకు మాత్రమే ప్రతిపాదనలు చేశాం.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ఎమినిటీస్ కమిటీ ప్రతిపాదించిన మొత్తాన్ని కూడా తగ్గించాం. కమిటీ సిఫారసులను ప్రభుత్వం పరిశీలించిన తరవాత ఎంతవరకు మనం చేయగలమో చూసి తగ్గించాం. ఎమినిటీస్ కమిటీలో శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యుల వేతనం, నియోజకవర్గ అలవెన్స్ కలిపి ప్రస్తుతం రూ.95వేలు ఉంటే కమిటీ దానిని రూ.1.5లక్షలకు పెంచాలని సిఫారసు చేసింది. కానీ ప్రభుత్వం దానిని రూ.1.25కు తగ్గించడం జరిగింది. అలాగే మోటారు కారు రుణం ప్రస్తుతం రూ.10లక్షలుగా ఉండగా దానిని రూ.40లక్షలకు పెంచమని కమిటీ సిఫారసు చేసింది. ఆ రుణం మరలా రికవరీ అవుతుంది. దానికి రూ.20లక్షలకు పెంచగలమని మాత్రమే చెప్పాం. దానిని పెంచమని శాసనసభ్యులు చాలా మంది ఉదయం నుంచి కోరుతున్నారు. కమిటీ నుంచి ప్రతిపాదనలను పరిశీలించిన తర్వాత in view of our finances we have finalized and reduced, దానిని ముఖ్యమంత్రిగారు శాసనసభ్యుల వేతనాన్ని కమిటీ రూ.1.5లక్షలకు సిఫారసు చేయగా దానిని రూ.1.25 లక్షలకు, మోటారు కారు రుణాన్ని రూ.40లక్షల నుంచి

రూ.20లక్షలకు తగ్గించారు. మిగతావన్నీ కూడా మామూలుగా ఇస్తున్నవాటి కంటె ఇంచుమించు ఐదు, పది వేలు మాత్రమే పెంచడం జరిగింది. ఇందులో అఫిషియల్ సవరణలు కూడా ఉన్నాయి కాబట్టి మీ అనుమతి కోరుతున్నాను.

అధ్యక్షా, క్లాజ్ 5లో సెక్షన్ 11(డి)లోని రెండో సవరణ అక్కరలేదు. ప్రస్తుతం మాజీ శాసనసభ్యులకు, శాసనపరిషత్తు సభ్యులకు గరిష్టంగా రూ.25వేలు పింఛను చెల్లిస్తున్నాం. దానిని 50శాతం పెంచమన్నారు, అది రీజనబుల్. మాజీ శాసనసభ్యులకు, శాసనపరిషత్తు సభ్యులకు ఒక అసోసియేషన్ ఉంది. మాజీ శాసనసభ్యులకు, శాసనపరిషత్తు సభ్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి పింఛను రూ.25వేల నుంచి రూ.50వేలకు పెంచమని కోరుతున్నారు కాబట్టి పెంచుతున్నాం. శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు ఎప్పటికైనా మాజీలు కావలసిందే. అందుకోసం ఒక క్లాజ్ కలిపారు కానీ అది అక్కరలేదు. మాజీ శాసనసభ్యులు, మాజీ శాసనపరిషత్తు సభ్యులు చనిపోతే వారి భార్యకు/భర్తకు పింఛను వస్తుంది. అది ఒరిజినల్ చట్టంలోనే ఉంది కాబట్టి దానిని తొలగిస్తున్నాం. అదొక అధికారిక సవరణ. మరొక అధికారిక సవరణ సెక్షన్ 11(ఎఫ్). ఇది క్లాజ్ 7లో కలిపి ఉంది. దానిని మరలా రెండో కాలమ్‌లో కూడా రూ.83,000గా టేబుల్ 7లో చూపించారు. నియోజకవర్గ అలవెన్స్‌ను మరలా కలిపి రూ.1.38లక్షలకు పెంచినట్లు చూపించారు. ఇక్కడ క్లాజ్ ఓవర్‌ల్యాప్ అవుతుంది. రూ.95వేల నుంచి రూ.1.25లక్షలకు వేతనం మరియు నియోజకవర్గ అలవెన్స్ కలిపిన తరవాత మరలా నియోజకవర్గ అలవెన్స్ అనే ప్రశ్న ఉత్పన్నం కాదు. కావున ఆ రెండు సవరణలు తొలగింపుకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

**THE ANDHRA PRADESH PAYMENT OF SALARIES AND PENSION AND REMOVAL OF DISQUALIFICATIONS (AMENDMENT) BILL, 2016.**

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 be taken into consideration.”

MR. SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) bill, 2016 be taken into consideration.”

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**I shall now put the Clauses has amended to vote.**
**<u>CLAUSES- 2 to 7</u>**

## <u>CLAUSE -2</u>

MR. SPEAKER: There is one Official Amendment to Clause 2.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS) Sir, I beg to move:

***"(i) Omit Sub Clause (a)***
***(II) Re-number Sub Clause (b) as Sub Clause (a)".***

MR.SPEAKER: Motion moved. Now, the question is:

***"(i) Omit Sub Clause (a)***
***(II) Re-number Sub Clause (b) as Sub Clause (a)".***

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

MR.SPEAKER :Now, the question is:

"That New Clause 2 do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and the New Clause 2 was added to the Bill.

## <u>CLAUSE -5</u>

MR.SPEAKER: There is one Official Amendment to Clause -5

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

***" Omit item (ii)".***

MR.SPEAKER: Motion moved. Now, the question is:

***" Omit item (ii)".***

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

MR. SPEAKER: Now, the question is:

“That New Clause 5 do stand part of the Bill”

(PAUSE)

The Motion was adopted and the New Clause 5 was added to the Bill.

**CLAUSE -7**

MR.SPEAKER: There is One Official Amendment to Clause -7

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS) Sir, I beg to move:

***"For Rs. 1,38,000 (Rupees One Lakh thirty eight thousand only) per mensum”.***

***“Read RS. 1,13,000/- (Rupees One Lakh thirteen thousand only ) per mensum”.***

MR.SPEAKER: Motion moved. Now, the question is:

***"For Rs. 1,38,000 (Rupees One Lakh thirty eight thousand only) per mensum”.***

***“Read RS. 1,13,000/- (Rupees One Lakh thirteen thousand only ) per mensum”.***

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

MR.SPEAKER: Now, the question is:

“That New Clause 7 do stand part of the Bill”.

(PAUSE)

The Motion was adopted and the New Clause 7 was added to the Bill.

I shall now request the Minister for Finance (On behalf of Chief Minister) to move the motion for passing the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016.

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 be passed.”

MR.SPEAKER: Now, the question is:

“That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 be passed.”

(Pause)

The Motion was adopted and the Bill was passed with Amendments.

Now, I request the Minister for Finance to Introduce the Andhra Pradesh Appropriation Bill, 2016 and the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016.

**1. THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 2016, and**
**2. THE ANDHRA PRADESH APPROPRIATION (No.2) BILL, 2016.**

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE: Sir, I beg to move:

1. “That Leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2016 be taken into consideration.”

2. “That Leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016 be taken into consideration.”

MR. SPEAKER: Motion moved. Now, the question is:

1. "That Leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2016."

2. "That Leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016."

(Pause)

The Motion was adopted and the Appropriation Bills were Introduced.

I shall now request the Finance Minister to move the Motion for taking into consideration of the Andhra Pradesh Appropriation Bill, 2016 and the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016

**1. THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 2016, and 2. THE ANDHRA PRADESH APPROPRIATION (No.2) BILL, 2016.**

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE: Sir, I beg to move:

1. "That the Andhra Pradesh Appropriation Bill, 2016 be taken into consideration."

2. "That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

Now, discussion.

Kakani Govardhan Reddy Garu.

శ్రీ కాకాని గోవర్ధన్‌రెడ్డి(సర్వేపల్లి)ః అధ్యక్షా, ముందుగా అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడేందుకు అనుమతిచ్చినందుకు మీకు, ఆ అవకాశం కల్పించిన మా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1,35,689,99కోట్లు ఖర్చుచేయాలని ప్రతిపాదనతో ఈ సభ అనుమతి

కోరడం జరిగింది. ఇప్పటికే డిమాండ్ల మీద చర్చ పూర్తయింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 204 ప్రకారం ఈ డిమాండ్ల మీద, అప్రాప్రియేషన్ బిల్లు 2016ను ఏప్రిల్ 1వ తేదీకి ముందుగానే ఇవ్వాల్సి ఉంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా ఆ పద్దుల మీద ఖర్చు చేసే అవకాశం కల్పిస్తుంది. అయితే ప్రధానంగా చెప్పేదేమంటే బడ్జెట్ మీద గానీ, డిమాండ్ల మీద గానీ చర్చ జరిగినపుడు బడ్జెట్ మీద మాట్లాడడానికి మాకు తగినంత సమయం ఇవ్వలేకపోయారు. బడ్జెట్ మీద సంతృప్తికరమైన చర్చ జరిగినట్లుగా మాకు అనిపించలేదు. ప్రతిపక్ష పార్టీ ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవాలనే ఆలోచనను విస్మరించినట్లుగా మాకు అనిపించింది. బడ్జెట్ మీద కనీసం సంతృప్తికరమైన సమాధానం కుడా కరవైంది. మేం మీ ముందు ఉంచిన విషయాల మీద సరైన సమాధానం లేకపోయింది. ఈరోజు ఈ బిల్లుకు సంబంధించి మీకు మెజారిటీ ఉండవచ్చు. దానివలన ఈరోజు ఈ అప్రాప్రియేషన్ బిల్లు ఆమోదం పొందవచ్చు. కానీ ఈ బిల్లును మేం మా పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నామని మీకు ముందుగానే తెలియజేస్తున్నాను. దీనికి సంబంధించి మీకున్న అభ్యంతరాలను కనీసం నివృత్తి చేయాల్సిందిగా కూడా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఈరోజు మీరు 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిటింగ్ స్టేట్‌మెంట్స్ ఎందువల్ల ఇవ్వలేకపోయారో మంత్రిగారు చెప్పాల్సిన అవసరముంది. ఇది ఈరోజు వచ్చిన సంప్రదాయమో, లేకపోతే మేం అడిగే పద్ధతో కాదు.

**2.30 pm (31)**

ఫైనాన్స్ మినిస్ట్రీలో తీసిన బడ్జెట్ మాన్యువల్‌లో స్పష్టంగా స్కెలిటెన్ ఇచ్చారు. 2010-11 కి బడ్జెట్ ఎస్టిమేట్స్, 2010-11 కి రివైజ్డ్ ఎస్టిమేట్స్, 2011-12 కి బడ్జెట్ ఎస్టిమేట్స్ ఇస్తే ముందుగా 2009-10 కి సంబంధించిన అకౌంట్స్ ఇవ్వాల్సిన అవసరముంది. దాదాపుగా 60 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దానిని చూసినా సరే 2014-15కి సంబంధించి స్పష్టంగా ఇవ్వడం జరిగింది. అయితే మీరు 2014-15కి సంబంధించి అకౌంట్స్ మాకు ఇవ్వకుండా దాచిపెట్టి ఏమి జరిగిందో తెలియకుండా మమ్మల్ని మభ్య పెట్టాల్సిన అవసరం, అవకాశం ఎందుకొచ్చిందని మంత్రి గారు స్పష్టం చేయాల్సిన అవసరముంది. దీనిని మీరు దాచినందు వలన అనేక రకాలైన అనుమానాలు వస్తున్నాయి. బడ్జెట్ విషయంలో మాట్లాడినప్పుడు కూడా మంత్రి గారి నుంచి జవాబు రాలేదు. దీంట్లో 2014-15కి సంబంధించిన అకౌంట్స్ ఇవ్వకపోవడంతోపాటు మరొక ప్రధానమైన అంశం మీరే రెవెన్యూలోటుగా రూ.24,314 కోట్లు చూపించారు. దానితోబాటు కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించి రూ.11,409 కోట్లు చూపించారు. అంటే ఫిస్కల్ డెఫిసిట్ రూ.35,723 కోట్లు ఉన్నది. ఇది దాదాపుగా మన జిఎస్‌డిపికి 7 శాతం. ఫిస్కల్ డెఫిసిట్ 3 శాతం దాటితే ఎఫ్ఆర్‌బిఎం రెగ్యులేషన్స్ ప్రకారం మీరు కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవలసిన అవసరముంది. ఆ అనుమతి తీసుకున్నారా, లేకపోతే దీనిని వయలేట్ చేసి ఖర్చు పెట్టారా అనేది సమాధానం చెప్పాల్సిన అవసరముంది. ఒకవేళ మంత్రి గారి దగ్గర అనుమతి ఉంటే ఆ కాపీని మాకు కూడా అందజేస్తే మేము చూసుకుంటాం. ఎందుకంటే ఇది సీరియస్ వయలేషన్.

సిఎం కోర్ డాష్ బోర్డ్ మార్చి, 29వ తేదీ వరకు తీస్తే రూ.22,000 కోట్లకు సంబంధించి పబ్లిక్ డిపాజిట్స్ వాడారు. మీరు లోన్లు ఎక్కడ నుంచైనా తెచ్చుకోండి. వరల్డ్ బ్యాంకు నుంచి తెచ్చుకుంటారా, ఎస్‌బిహెచ్ నుంచి తెచ్చుకుంటారా, స్మాల్ లోన్స్ నుంచి లేదా మార్కెట్ లోన్స్ తెచ్చుకుంటారా అనేది ప్రశ్న కాదు. 3 శాతం ఫిస్కల్ డెఫిసిట్ దాటిన తరువాత ఎప్పుడైనా సరే మీరు ఖర్చు పెట్టేది దానికి లోబడి ఉండాలి తప్ప అది దాటిన తరువాత మీకు ఆ డబ్బును వాడుకునే అనుమతి ఉందా, ఉంటే ఆ కాపీ ఇస్తారా, ఎవరిచ్చారు, ఎలా వాడుకున్నారు? మంత్రి గారు సమాధానం చెబుతూ వాడుకోవడంలో తప్పేమిటి అన్నారు. తప్పని అనడం లేదు. 3 శాతం దాటినప్పుడు దానికి సంబంధించి మీరు డిపాజిట్స్ వాడుకున్న అప్రాప్రియేట్ పేపర్లు ఉంటే ఎవరి దగ్గరైతే మీరు అప్రాప్రియేట్ ఏజెన్సీ దగ్గర పర్మిషన్ తీసుకున్నారో అవి సభ ముందుంచాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఆసక్తికర విషయం ఏమిటంటే సిఎం కోర్ డాష్ కోడ్ మార్చి, 29వ తేదీన తీస్తే అంటే నిన్నటి వరకు తీస్తే రూ.1,02,580 కోట్లు ఖర్చు పెట్టినట్లుగా చూపించారు. అయితే మార్చి, 11వ తేదీకి చూస్తే మీరిచ్చిన దాంట్లో రూ.68,104 కోట్లుంది. అంటే దాదాపుగా 350 రోజులు మీరు రూ.68,104 కోట్లు ఖర్చు పెడితే 18 రోజుల్లో దానిలో 4 సెలవు దినాలు పోతే 14 పని దినాల్లో రూ.32,000 కోట్లు మీరు ఖర్చు పెట్టినట్లుగా చూపించడమనేది ఏవిధంగా మీరు చెప్పగలరు? 2016-17 బడ్జెట్ చూస్తే మీ బడ్జెట్ ప్రసంగంలోని 13వ పేరాను గమనిస్తే మంత్రి గారు ఒక మాట చెప్పారు. 2015-16కి సంబంధించి మొత్తం రూ.1,13,000 కోట్లలో 99.26 శాతం మేము ఎచీవ్ చేశామని చెప్పారు. సంతోషం. కానీ ఈరోజు మా దగ్గరున్న దాని ప్రకారం మార్చి 11వ తేదీ, 2016 నాటికి ఉన్న కోర్ డాష్ కోడ్ కేవలం మీరు రూ.68,000 కోట్లు ఖర్చు చూపిస్తే ఈరోజు అంత ఖర్చు ఏవిధంగా చేశారు? మీరు ఆ ఫార్మాట్ మార్చారు. పోయినసారి జగన్మోహన్ రెడ్డి గారు ఈ సభలో సిఎం కోర్ డాష్ కోడ్ గురించి మాట్లాడిన తరువాత ఫార్మాట్ మార్చారు, రూ.22,000 కోట్లు పబ్లిక్ డిపాజిట్స్ వాడినట్లుగా చెప్పారు. మాకున్న అనుమానం ఏమిటంటే ఈ రూ.22,000 కోట్లు కూడా దాంట్లో కలిపారనుకుంటే ఆ లెక్కన రూ.22,000 కోట్లకు కోతపడ్డట్లే కదా? దేని మీద మీరు కోత విధించారో చెప్పాల్సిన అవసరముంది. మీరు దీని గురించి ఏ విధంగా 99.26 శాతం సాధించినట్లుగా చెప్పగలరు. కాబట్టి ఎక్కడెక్కడ ఈ పద్దుల్లో కోత విధించారు, ఏ విధంగా 14 రోజుల పనిదినాల్లో దాదాపుగా రూ.30,000 కోట్లు ఖర్చు పెట్టారనేది తప్పనిసరిగా చెప్పాల్సిన పరిస్థితి ఉంది. జీడీపి 9.95 శాతం ఉందంటే మీరు ఓర్వలేకపోతున్నారని ఇందాక ఎవరో చెప్పారు. మేము ఓర్వలేక పోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం 7.6 శాతం ఉంటే ఆర్‌బిఐ లాంటి సంస్థలు చాలా వరకు విచారణ జరిపి they are expressing their doubts. అటువంటిది మీరు 9.95 శాతం చూపిస్తున్నారంటే ఈరోజు మీరు అకౌంట్స్ ఇవ్వకుండా, అకౌంట్స్ ఫార్మాట్లు మారుస్తూ ఏ విధంగా చేస్తున్నారనేది

మా అనుమానం కాబట్టి దానిమీద స్పష్టమైన సమాధానం ఇవ్వాలని నేను మీద్వారా ఆర్థిక శాఖామంత్రి గారిని కోరుతున్నాను.

మంత్రి గారు బడ్జెట్ మీద సుదీర్ఘమైన ప్రసంగం ఇచ్చారు. దాదాపు 13 మంది ప్రపంచ ప్రముఖుల కొటేషన్స్ ఇచ్చారు. అయితే ఈ బడ్జెట్ చూస్తే మాకు అనిపించింది, ఎవరో ఒకర్ని పంచ పాండవులు ఎంత మంది అంటే మంచం కోళ్ల లాగా, ముగ్గురు అని, రెండేళ్లు చూపించి, ఒకటైపోయి, సున్నా పెట్టినట్లుగా అనిపించింది ఈరోజు చూస్తుంటే. అందుకనే మీరు నేర్చుకోవలసిన కొటేషన్ ఒకటుంది. షేక్స్పియర్ చెప్పినట్లుగా ఒకరి భావనలతో ఎప్పటికీ ఆడుకోవద్దు. "తాత్కాలికంగా అసత్యాలతో నువ్వు గెలిచినా తరువాత వారి నిజమైన ప్రేమను, నమ్మకాన్ని శాశ్వతంగా కోల్పోతావు" అని చెప్పిన విషయాన్ని మీరు ఈరోజు గుర్తుంచుకోవలసిన అవసరముందని తెలియచేస్తున్నాను.

(ఈ సందర్భంలో వైసీపీ సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

(ట్రెజరీ బెంచెస్ నుంచి గౌరవ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

అక్కడికే వస్తున్నాను. తొందరపడకండి. ఎందుకు తొందరపడుతున్నారు.

అధ్యక్షా, పేజీ నెం.4 లో మంత్రి గారు చెప్పారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరచబడ్డ వివిధ హామీలు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి పన్నుల ప్రోత్సాహకాలు, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం నిర్మాణానికి ఖర్చు చేసిన, ఖర్చు చేస్తున్న నిధుల విడుదల, నగ ర నిర్మాణానికి నిధులు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా వంటి వివిధ హామీలు పార్లమెంటులో ప్రకటించినవి ఇప్పటికీ నెరవేరకుండానే ఉండిపోయాయి. ఈ వాస్తవాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద పెనుభారం మోపుతున్నాయి" అని చెప్పారు. అధ్యక్షా, పాపం ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో తీర్మానాల మీద తీర్మానాలు చేస్తారు. ఢిల్లీకి పోతే ప్రత్యేక హోదా ఏమన్నా సంజీవనా అని మాట్లాడతారు. ఇది మీ రెండు నాల్కల ధోరణికి ఉదాహరణ కాదా అని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను. మీ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఏమన్నా సంజీవనా అని చెప్పిన మాట నిజం కాదా? ఈరోజు రాష్ట్ర ప్రయోజనాల కోసం మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు పోరాటం చేస్తుంటే మీరు దానిని నీరుగార్చే విధంగా మీరు ప్రవర్తించిన తీరు ఒక్కసారి ఆలోచన చేసుకోవలసిన అవసరముందని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, అనేక రకాలైన విషయాలు చెప్పారు. మొదటిగా వ్యవసాయం గురించి చెప్పారు. నేను చెప్పేది వాస్తవం. వ్యవసాయం గురించి మాట్లాడుకోవలసి వస్తే ఈ రాష్ట్ర చరిత్రలో.... చిన్నప్పుడు చదువుకునేటప్పుడు క్రీస్తు శకం, క్రీస్తు పూర్వం అని ఏవిధంగా

చదువుకున్నామో, ఈ రాష్ట్ర చరిత్రలో వ్యవసాయం గురించి మాట్లాడుకునేటప్పుడు వైఎస్ఆర్ యుగం, వైఎస్ఆర్‌కి ముందు, వైఎస్ఆర్‌కి తరువాత అని మాట్లాడుకోవలసిన అవసరముంది.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ఎస్. నేను తప్పనిసరిగా చెబుతాను. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్ర రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తామని మొట్ట మొదటి సంతకం ఉచిత విద్యుత్ ఫైలు మీద చేస్తే తన తుది శ్వాస విడిచినంత వరకూ రాష్ట్ర రైతాంగానికి ఉచిత విద్యుత్‌ని అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారిది. ఈరోజు మీరు తొలి సంతకం పెడితే సిగ్గు పడాల్సిన విషయం. టిడిపి అధికారంలోకి వచ్చే నాటికి పంట రుణాలు మాఫీ చేస్తామని చెప్పి 87,612 వ్యవసాయ రుణాలు మీకుంటే అవి దాదాపుగా రూ.97,000 కోట్లు వస్తే మీరు ఎంత మాఫీ చేశారు, ఎంత మంది లబ్ధిదారులకి ఇచ్చారు. బేషరతుగా వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామన్న మీరు 5 సంతకాల్లో తొలి సంతకం పెట్టారు. సరే 5 సంతకాలు ఏ విధంగా వైఫల్యం చెందాయో తరువాత మాట్లాడుకుందాం.

2.40 pm (32)

తొలి సంతకం పెడితే బేషరతుగా ఇస్తామని చెప్పిన మీరు, ఒక బ్యాంకు అకౌంటుకు ఇస్తామంటారు, కుటుంబంలో ఒక్కరికి ఇస్తామంటారు, ఒకటిన్నర లక్షలకు అనుమతిస్తామంటారు, పాపం రైతులు.. లక్ష వరకు వడ్డీ లేని ఋణాలు వచ్చి ఉండేవి రూ.3 లక్షల వరకు పావలా వడ్డీ వచ్చి ఉండేది. మీ పుణ్యామా అని అపరాధ వడ్డీలను కట్టుకోలేక నగలు వేలం వేసుకుంటూ ఏడ్చుకుంటూ, అయ్యో చంద్రబాబు నాయుడు గారి మాటలు నమ్మి నాశనమైపోయామని బాధపడుతున్నారు తప్ప, ఎక్కడ మీరు రైతులను ఆదుకోవాలనే ఆలోచన చేశారు? ఎక్కడ మీరు వ్యవసాయం గురించి ఆలోచన చేశారు? ఎప్పుడు వ్యవసాయం గురించి ఆలోచన చేశారు? వ్యవసాయం శుద్ధ దండగ అన్న ముఖ్యమంత్రి ఈరోజు ఉన్న ముఖ్యమంత్రి అయితే, వ్యవసాయం పెద్ద పండుగ అన్న వ్యక్తి స్వర్గీయ డా.వైఎస్.రాజశేఖరరెడ్డి గారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే ఇప్పటి వరకు ఋణమాఫీ చేసింది, మీరు చెప్పిన లెక్కల ప్రకారం రూ.7433 కోట్లు. ఈరోజు మీరు బడ్జెట్లో కేటాయించింది రూ.3512 కోట్లు, అయితే అయిదు సంవత్సరాలకు లెక్క ప్రకారం రూ.24,500 కోట్లు మీరు రైతులను మోసం చేసిన తర్వాత మీరు ఒప్పుకున్నది. రెండు సంవత్సరాల్లో రూ.7433 కోట్లు చేస్తే, ఇంకా రూ.17 వేల కోట్లు చేయాల్సి ఉంటే, ఆ మేరకు 1/3వ వంతు లెక్కేసుకున్నా సరే రూ.5700 కోట్లు అవసరమవుతాయి. కానీ ఈరోజు మీరు రూ.3500 కోట్లను కేటాయించడమనేది రైతాంగాన్ని నట్టేట ముంచడంగాక మరేమవుతుందని అడుగుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ ఊసే లేదు. ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా మేము ఒక్క విషయంలో గర్వపడుతున్నాము. ఎవరో చెప్పారు మొన్న, అసలు మీరు ఋణమాఫీ గురించి ప్రస్తావించలేదు, ఋణమాఫీ

కష్టసాధ్యం అన్నారు. ఋణమాఫీ కష్ట సాధ్యం అన్న మీకు అసలు ఋణమాఫీని గురించి మాట్లాడే అర్హత ఎక్కడ ఉందని ఒక పెద్ద మనిషి ఆ పక్క నుండి మాట్లాడారు. దానికి నేను సమాధానం చెబుతున్నాను. మేము మీలాగా లేనిపోని హామీలు, ఆచరణ సాధ్యం కాని హామీలు, అమలుకు యోగ్యం కాని హామీలు ఇచ్చి ఉంటే మీకు ఈ ఆంధ్రరాష్ట్రంలో డిపాజిట్లు కూడా దక్కుండేవి కాదు. మేము విలువలకు విశ్వసనీయతకు కట్టుబడ్డాము కాబట్టే, మీరు ఇచ్చినట్లుగా హామీలు ఇవ్వలేదు కాబట్టే ఓటమికైనా ఒప్పుకున్నాము. కానీ మీలాగా లేనిపోని హామీలనిచ్చి రైతాంగాన్ని మోసం చేసే ఆలోచన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకిగానీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారి లాంటి నాయకుడికి గానీ ఉండదని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాను. మరొక ప్రధానమైన అంశం జలవనరులు, సాగునీటి రంగం. అధ్యక్షా నేను అడుగుతున్నాను. ఈరోజు చాలా విషయాలు మాట్లాడుతున్నారు. అయితే నేను అడిగేదేమంటే ఈరోజు తోటపల్లి బ్యారేజీ, పోలవరం కుడి కాలువ, గాలేరు నగరి, హంద్రీనీవా 2016-17 కల్లా పూర్తి చేస్తామన్నారు. వంశధార రెండో దశ, వెలిగొండ ప్రాజెక్టు, గుళ్లకమ్మ రిజర్వాయర్, పోలవరం ఎడమ కాలువ పనులు 2017-18కి పూర్తి చేస్తామన్నారు. పోలవరం మొదటి దశ పనులు 2018కి పూర్తి చేస్తామన్నారు. మొదటి దశ అంటే ఒకవేళ పట్టిసీమ ఏమో నాకు అర్థం కాలేదు. కానీ పోలవరం పనులు 2018 కల్లా పూర్తి చేస్తామని మంత్రి గారు చెప్పారు. నిన్నేమో ముఖ్యమంత్రి గారు 2019కి పూర్తి చేస్తామని చెప్పారు. అంటే ఇప్పటికే ఒక సంవత్సరం వెళ్లిపోయింది. మాటల్లోనే ఒక సంవత్సరం పెంచేశారు. మేము అడిగేదేమంటే, పితామహులుల్లాగా, జలవనరులకి సంబంధించి ..

(అంతరాయం)

వీళ్లేదో చాలా చెప్పారు, పోలవరం ప్రాజెక్టును తీసుకొచ్చామని చాలా చేశామని చెప్పారు. I would like to draw your attention to Section 19 of A.P.Re-organization Act wherein it was stated that “The Polavaram Irrigation Project is hereby declared to be a National Project”. It is hereby declared that this expenditure is in public interest and that the Union Government should take it under its control and the regulation and development of the Polavaram Irrigation Project is for the purpose of Irrigation. The consent of Polavaram Irrigation is deemed to have been given by the successor State of Telangana. The Central Government shall execute the project and obtain all requisite clearances including environmental clearance, forest clearance by duly following the rehabilitation and re-settlement norms. Dr. Manmohan Singh the then Prime Minister of India made the following commitment on the Floor of the Rajya Sabha on 20.02.2014. I would like to re- assure the Hon'ble Members that if any further Amendments are needed to facilitate truths and full rehabilitation and re-settlement for the Polavaram Project, they will be given effect at the earliest. The Union Government will execute the Polavaram Project. Let there be no doubt about it. అయితే ఈరోజు పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా

గుర్తించిన తర్వాత, దాని Assets, Liabilities అన్నీ కూడా పోలవరం ప్రాజెక్టుకు ట్రాన్స్‌ఫర్ అయిపోయిన తర్వాత, ఈరోజు మీరొచ్చి లేదు లేదు పోలవరం ప్రాజెక్టు మేమే కట్టాలి అనే ఆలోచనతో ఉన్నట్లుంది. ఈరోజు మీకు పరపతి ఉంది, మొన్న ఒక మంత్రి గారు చెప్పారు. అయ్యా ఈ దేశంలో చంద్రబాబు నాయుడు గారికి చాలా పరపతి ఉందని చెప్పారు. తప్పు లేదు వారికి పరపతి ఉంది. ఉండొచ్చు కూడా. మరొక మంత్రి గారు చెప్పారు. అసలు ప్రపంచ దేశాల్లోనే చైనా, జపాన్‌లో కూడా చంద్రబాబు నాయుడు గారికి పరపతి ఉందని చెప్పారు. తప్పేమి లేదు కానీ మేము అడిగేదేమంటే అంత పరపతి ఉండే నాయకుడు, ఈ ప్రపంచంలో అంతర్జాతీయ స్థాయిలో పరపతి ఉండే నాయకుడు, మీ ప్రభుత్వం మీ Coalition Governmentలో అక్కడికి వెళ్లి పనులు చేయించుకోలేక సంవత్సరానికి వెయ్యి కోట్లు విడుదల చేస్తే, మేము ఖర్చు పెడతాం మీరు రీయింబర్స్‌మెంటు ఇవ్వండని అంటే, మా ఉద్దేశం, మీరిద్దరు కలిసి దొంగాట ఏమైనా ఆడుతున్నారా? మేము ప్రతిపాదనలు పెడుతుంటాం, దానిని బట్టి మీరు ఇవ్వండనే ఆలోచనకేమైనా వచ్చారా?

(మైక్ కట్ అయ్యింది)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం) : అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో ఇవాళ ఆయకట్టు 10 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చాము. మళ్లా లక్షా 73 వేల ఎకరాలకు రెండో పంటకు నీళ్లిచ్చాము. ఇవాళ పోలవరం రైట్ కెనాల్‌ను జాతీయ ప్రాజెక్టుగా యాక్ట్‌లో పెట్టి, తల్లి కాంగ్రెస్ పిల్ల కాంగ్రెస్ రెండు కూడా కలిసి ఖమ్మం జిల్లాలో ఏడు ముంపు మండలాలను గాలికి ఒదిలేస్తే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకుండా, ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ భూభాగంలో కలిపిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిది శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిదని మనవి చేస్తున్నాను. ఇవాళ కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించే లోపు పనుల్లో అలసత్వం జరగకుండా, ముఖ్యమంత్రిగారు ఆర్థికశాఖామంత్రి గారు రూ.3360 కోట్లను కేటాయించి, కేంద్రం నుండి రూ.1500 కోట్లు నిధులు రావాల్సి ఉన్నప్పటికీ పనులు ఆగకుండా జర్మనీ బావురో, ఎల్ అండ్ టి కంపెనీలను తీసుకొచ్చి అక్కడ డయాఫ్రమ్ వాల్ పనులను చేస్తున్నాం. రోజూ లక్ష క్యూబిక్ మీటర్లు ఎర్త్ వర్కు చేస్తున్నాం. పోలవరం రైట్ కెనాల్ పనులు మేం చేశాం. మేం చేశామంటే అవును మేం చేశాం. వాళ్లు మట్టి పనులు చేసుకొని డబ్బులు తిన్నారు. ఏవైతే కాలువల్లో జలయజ్ఞం పేరిట ధనయజ్ఞం చేసి కాలువల్లో అవినీతిని పారిస్తే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత కాలువలకు రూ.12,700 కోట్లు ఖర్చు పెట్టి అదే కాలువల్లో నీళ్లు పారిస్తున్నాం. పోలవరం రైట్ కెనాల్లో రామిలేరు కట్టాం, తమ్మిలేరు కట్టాం, గుండేరు కడుతున్నాం, మళ్లీ ఇవాళ ఏదైతే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కూడా చాలా క్లారిటీగా మేము చెప్పేదేమంటే, పోలవరం ప్రాజెక్టు అధారిటీ పర్యవేక్షణలో మేము పనులు చేస్తున్నాం. ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. తప్పకుండా 2018 కల్లా పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నాం. లేదూ

కేంద్ర ప్రభుత్వమే ముందుకొచ్చి పనులు చేస్తామంటే వారికి అప్పగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెప్పాము. తప్పకుండా 2018, 2019 మార్చి లోపే పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా ఇది చేయడం మాకేమైనా ప్రాబ్లమా? మాకు అర్థం కావడం లేదు, ప్రతిసారి గౌరవ మంత్రివర్యులు మీకు పోలవరం ప్రాజెక్టు కావాలంటే ఇచ్చేస్తాము, మీరు చేయండి అంటున్నారు. అంటే ఆ ప్రాజెక్టు పనులు ఎవరు చేయాలి? విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఎవరిది? డబ్బులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది, అటువంటప్పుడు ప్రజల్లోకి ఏదో ఒక ఆలోచనా దోరణిని తీసుకొని వెళ్లే విధంగా, ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వానికి ఏదైనా ఇబ్బంది ఉంటే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలి. అంతేగాని ఇట్లా మాటి మాటికి గౌరవ ముఖ్యమంత్రి గారు అదేవిధంగా మాట్లాడుతున్నారు. గౌరవ మంత్రివర్యులు కూడా అదే విధంగా మాట్లాడుతున్నారు. దాని అర్థమేమిటి?

**మ.2.50 (33)**

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, చాలా స్పష్టంగా ఇవాళ పోలవరం అథారిటీ పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వం పనులను పరిగెత్తిస్తోంది. ఇవాళ కేంద్ర ప్రభుత్వం నుండి అందు నిమిత్తం నిధులు రావాలి. ఎప్పటికప్పుడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన సమాచారాన్ని భారత ప్రధానమంత్రి గారికి, కేంద్ర ఆర్థిక శాఖామాత్యులకు తెలియజేసి పనులు వేగవంతంగా చేయడానికి ఇవాళ రాష్ట్రానికి సంబంధించి ఆర్థిక ఇబ్బందులున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం డబ్బులు వెచ్చించి, ఆ సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతోంది.కచ్చితంగా ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశం గానీ, ప్రభుత్వం ఉద్దేశం గానీ త్వరితగతిన రాష్ట్ర ప్రజలందరూ 2018 సంవత్సరానికల్లా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తికావాలని కోరుకుంటున్నారు. సముద్రంలోకి పోయే నీళ్లను మనం డైవర్ట్ చేసి ఆ నీటిని తిరిగి తెచ్చుకోవాలి. దానికి అనుగుణంగా ప్రాజెక్టు పనులను పరిగెత్తించడానికి గాను ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా ముందుకు వెళ్తోంది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి(పుట్టపర్తి): అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు మీరు కూర్చోవాలి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, మొన్న కూడా ఆ విషయాన్ని తెలియజేశాం. మా శాఖకు సంబంధించిన ముఖ్య కార్యదర్శి గారిని కూడా దిల్లీలో పెట్టి, ఏ విధంగా రాష్ట్ర

ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలనే విషయంలో కేంద్ర ఆర్థిక శాఖతో, Water Resources Management శాఖతో ఎప్పటికప్పుడు సమీక్షించడంతో పాటు, గౌరవ ముఖ్యమంత్రి గారు డైరెక్షన్ ఇచ్చి, ఏ విధంగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో మార్చి మాసం లోపు మనం కేంద్రం నుంచి డబ్బు తెచ్చుకోవాలి. మళ్లీ వచ్చే కొత్త సంవత్సరంలో కూడా ఎ.పి.పి. ద్వారా నిధులు కేటాయించమని ఎప్పటికప్పుడు మా శాఖాధికారులు పోలవరం ప్రాజెక్టు అథారిటీతో పాటు కేంద్ర ప్రభుత్వంతో, కేంద్ర ఆర్థిక శాఖామాత్యులతో, వాటర్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంట్‌తో సమీక్షించుకోవడం జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తిచేయాలి. పూర్తి చేసి తీరుతాం. జాతీయ ప్రాజెక్టుగా అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 2018 సంవత్సరం నాటికి పూర్తిచేసి......

(ఆ సందర్భంగా గౌరవ ప్రతిపక్షనాయకుడు నవ్వాడు)

మీరు ఎంత ఎగతాళిగా నవ్వినా సరే, పట్టిసీమ విషయంలో కూడా మీరు ఇలాగే నవ్వారు. ఇదే నవ్వు, ఇదే ఎగతాళి, అవే నవ్వులు ఇప్పుడు కూడా. కానీ, 2018 సంవత్సరం నాటికి పోలవరం ప్రాజెక్టును నిర్మించి చూపిస్తాం.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు, మాట్లాడండి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షసభ్యులు శ్రీ కె.గోవర్ధన్ రెడ్డి గారు రైతుల గురించి మాట్లాడుతూ సభను కొంత తప్పుదోవ పట్టించారు. 2004 వ సంవత్సరంలో మే మాసం 14వ తేదీన డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఆనాడు కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తూ ఒక మాట అన్నారు. "మేం అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రంలో ఒక రైతు కూడా ఆత్మహత్య చేసుకోడు" అని వారు చెప్పడం జరిగింది. కానీ, ఆయన అధికారంలోకి వచ్చిన తరువాత 2004వ సంవత్సరంలో 2,666 మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారు. అట్లాగే 2005వ సంవత్సరంలో 2,490 మంది రైతులు, 2006వ సంవత్సరంలో 2,607 మంది రైతులు, 2007వ సంవత్సరంలో 1,797 మంది రైతులు, 2008వ సంవత్సరంలో 2,105 మంది రైతులు, 2009వ సంవత్సరంలో 2,414 మంది రైతులు అప్పుల బాధతో రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. అంటే, వారి హయాంలో దాదాపు 14 వేల మంది రైతులు, అన్నదాతలు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆత్మహత్యల ప్రదేశ్‌గా మార్చిన వీళ్లు కూడా రైతుల గురించి మాట్లాడటమనేది చాలా అన్యాయం. అంతేకాదు, 2008వ సంవత్సరంలో ఒకసారి రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏమన్నాడంటే, "రైతులకు రుణమాఫీ చేస్తే, వాళ్లు సోమర్లవుతారు, బాకీలు ఎగ్గొడతారు, ఎటువంటి పరిస్థితుల్లో కూడా రైతు రుణమాఫీ

చేయకూడదు" అని చెప్పారు. 2008వ సంవత్సరంలో స్వయంగా ఆనాటి భారత ప్రధానమంత్రి గారికి, కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ గారికి లేఖ వ్రాసిన మాట వాస్తవమా, కాదా? ఈయనేదో చాలా గొప్పగా చెబుతున్నాడు. కానీ, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం పావలా వడ్డీ క్రింద బ్యాంకుల నుంచి రుణాలనిప్పించింది కేవలం రూ. 22.00 కోట్లు మాత్రమే. కానీ, ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, ఎవరూ చేయని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 84 లక్షల మంది రైతులకు రూ. 24 వేల కోట్లు నేరుగా రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేస్తుంటే కూడా, లేనిపోని విధంగా మాట్లాడటమనేది చాలా అన్యాయం. అంతేగాకుండా, వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు, కనీసం రైతు రుణమాఫీకి సంబంధించి వారి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టే సాహసం చేయనటువంటి వ్యక్తి, వారి పార్టీ సభ్యులు ఈరోజున రైతుల గురించి మాట్లాడుతుంటే "దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా" ఉంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత అంతరాయం)

వారు అన్నారు. "రైతుల రుణమాఫీని ఎటువంటి పరిస్థితుల్లో కూడా చేయలేం. అమెరికా దేశానికి ఉన్నంత బడ్జెట్ కావాలి. ఇది అసాధ్యమని" చెప్పిన వ్యక్తులు, రైతులకు ఆనాడు ద్రోహం చేసినటువంటి వ్యక్తులు ఈరోజున రైతుల గురించి మాట్లాడుతున్నారంటే, నిజంగానే వాళ్లకు రైతుల మీద ప్రేమ లేదు. కల్లబొల్లి కబుర్లు, కపట ప్రేమను రైతుల పట్ల వాళ్లు ప్రదర్శిస్తున్నారు తప్ప నిజంగా రైతుల పట్ల చిత్తశుద్ధి అనేది ఉంటే, ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను సమర్థించాలి, అభినందించాలి. కానీ, వాళ్లకు రైతుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఓ.కె. గోవర్ధన్ రెడ్డి గారు..........

శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి (సర్వేపల్లి): అధ్యక్షా, ఇప్పుడు సంతోషం. పాపం మంత్రి గారైతే ఒకటి అడ్మిట్ అయ్యాడు. Yes. మేం మాత్రం సంతకం పెట్టి నిలబెట్టుకోలేకపోయాం. రాజశేఖర్ రెడ్డి గారు దాన్ని నిలబెట్టుకున్నారని వారు చెప్పారు. ఎందుకంటే, మిగతాది చెప్పాడు తప్ప దాని గురించి మాట్లాడలేకపోయాడు. థ్యాంక్స్ మంత్రి గారు.

అయితే మేమనేది ఏమిటంటే, ఇప్పుడు బి.జె.పి. ఫ్లోర్ లీడర్ రాజు గారు మాట్లాడారు. ఆ తరువాత మంత్రి గారు మాట్లాడారు. అసలు పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్రప్రభుత్వం డిక్లేర్ చేసిన తరువాత, ఆ ప్రాజెక్టును నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంటే, ఆ బాధ్యత అప్పజెప్పకుండా, మేం కావాలంటే వాళ్లకిస్తామని మీరు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ చెప్పాల్సిన అవసరమేమిటి? కానీ, జాతీయ ప్రాజెక్టుగా డిక్లేర్ చేసిన తరువాత పోలవరం ప్రాజెక్టును నిర్మించాల్సింది కేంద్ర ప్రభుత్వమే. అది జాతీయ ప్రాజెక్టు. దానికి

సంబంధించి మీకేమైనా లావాదేవీలేమైనా ఉంటే దాని కోసం మీరేమైనా తీసుకున్నారేమో మాకు తెలియదు గానీ జాతీయ ప్రాజెక్టును నిర్మించాల్సింది కేంద్ర ప్రభుత్వమైతే, కాదు, కాదు వాళ్లకు అవసరమైతే ఇస్తామని చెప్పడమనేది ఎంత వరకు సబబు? సార్, ఇది సభను తప్పుదోవ పట్టించడం కాకపోతే మరేమవుతుంది. దేనికి మీకు అంత ఇంట్రస్ట్? మీ ఇంట్రస్ట్ ఏమిటన్నది చెప్పండి. ఇబ్బంది లేదు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా.........

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా.........

మిస్టర్ స్పీకర్: అచ్చెన్నాయుడు గారు, మాట్లాడండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, గౌరవ సభ్యులకు అర్థమైందో, లేదో తెలియదు గానీ, అవగాహన ఉందో, లేదో నాకైతే తెలియదు గానీ ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వం చాలా ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా ప్రకటించింది. ఒక పోలవరం ప్రాజెక్టే కాదు, చాలా ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గత చరిత్ర చూస్తే, కేంద్ర ప్రభుత్వం ప్రకటించబడినటువంటి జాతీయ ప్రాజెక్టుల నిర్మాణమనేది ఐదు, పది, ఇరవై సంవత్సరాలు కూడా పడతాయి. అయినప్పటికి కూడా నిర్మాణం పూర్తికాకుండా ఉండే పరిస్థితి ఉంటుంది. అందువల్ల, ఈరోజున కేంద్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి మన రాష్ట్రానికి సంబంధించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక జీవనాడి అనే విషయాన్ని అందరం కూడా ఒప్పుకుంటున్నాం. అయితే, కేంద్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది కాబట్టి మనం ఎక్కడివాళ్లం అక్కడే ఉంటే ఆ ప్రాజెక్టు నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికి కూడా తెలియదు. అయితే, కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారంతో, ఒక టైమ్‌బౌండ్ పెట్టుకుని 2019 వ సంవత్సరం, మార్చి 29వ తేదీ లోపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయాలని ప్రభుత్వం ఒక కంకణబద్ధంగా ఈనాడు పనిచేస్తోంది. అదే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. అడిగితే ఇచ్చేస్తామని చెప్పారని వాళ్లంటున్నారు. కానీ, అడిగితే ఇచ్చేస్తామని వారు చెప్పలేదు. టైంబౌండ్ ప్రకారం 2019వ సంవత్సరం మార్చి మాసాంతానికి కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేస్తామంటే, ఇప్పుడే వ్రాసి ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు పదే, పదే చెబుతున్నారు. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ప్రకటించినంత మాత్రాన అదేదో రేపో, ఎల్లుండో అయిపోదు. కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలోని ఎన్నో ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా ప్రకటించింది. అవన్నీ పది, ఇరవై సంవత్సరాలు అవుతున్నా నిర్మాణానికి నోచుకునే పరిస్థితిలో లేవు. కానీ, మనం ఒక టైమ్‌బౌండ్ ప్రకారం ఈ ప్రాజెక్టును నిర్మించాలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా తయారుచేయాలనే ఉద్దేశంతో మనం ఆ రకంగా

మాట్లాడుకుంటుంటే, దాన్ని కూడా మీరు విమర్శించడం, విడ్డూరంగా మాట్లాడటం చాలా అన్యాయం. మీరు ప్రభుత్వానికి సలహాలివ్వండి. ఇంకా ఏమైనా మంచి ప్రతిపాదనలుంటే చెప్పండి. ప్రభుత్వం స్వీకరిస్తుంది తప్ప ప్రతి విషయాన్ని కూడా విమర్శించే ధోరణితో పోవద్దని సభ్యులకు తెలియజేస్తున్నాను. సలహాలివ్వండి. ఇంకా మీరు ఈ విధంగా ముందుకువెళ్తే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 2017 వ సంవత్సరానికే పూర్తవుతుందంటే, ఆ సలహా బాగుంటే అదే ప్రభుత్వం తీసుకుంటుంది కానీ, ఈ రకంగా ఏదో కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యలో తగాదాలు పెట్టి, ఏదో లబ్ధి పొందాలని చూడటం మంచి పద్ధతి కాదనేది గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: గోవర్ధన్ రెడ్డి గారు........

శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి (సర్వేపల్లి): అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు చెప్పారు. అంటే, నాకు అవగాహన లేదనే విధంగా వారు చెప్పారు. కానీ, నాకు దీనిపై పెద్ద అవగాహన లేకపోవచ్చు గానీ, మీరు జరిపే లావాదేవీల మీద నాకెందుకు అవగాహన ఉంటుంది. ఈరోజున ఉండే సబ్జక్ట్ పైన నాకు అవగాహన ఉండి మాట్లాడుతున్నాను తప్ప, లావాదేవీలపైన నాకు అవగాహన ఉండకపోవచ్చు. నాకు లావాదేవీల మీద అవగాహన లేదు.

అయితే, ఈరోజున మేం అడిగేదేమిటంటే, మేం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేస్తామని మీరు చెబుతున్నారు కదా, Assets and Liabilities అన్ని కూడా పోలవరం ప్రాజెక్టుకు ట్రాన్స్‌ఫర్ అయిపోయినాయి కదా, మీరు నిర్మాణం పూర్తిచేస్తామంటే, మీకు వదిలిపెడతామంటే ఎట్లా? కేంద్ర ప్రభుత్వం అంత దౌర్భాగ్యంగా, కేంద్ర ప్రభుత్వం అంత బలహీనంగా మీకు కనిపిస్తోందా? దానికైనా మీరు సమాధానం చెప్పండి. కేంద్ర ప్రభుత్వం బలహీనంగా ఉంది కాబట్టి, వాళ్లు వ్యవహరించే పరిస్థితుల్లో లేరు కాబట్టి, మేం ఇస్తున్నామని చెప్పండి.

ఎవరో మంత్రిగారు రుణమాఫీ గురించి, వడ్డీల గురించి చెబుతున్నారు. మీరిచ్చినటువంటి రుణమాఫీ 1/3వ వంతు వడ్డీ క్రిందకు కూడా రాలేదు సార్. కావాలంటే, మీరు రైతులను అడగండి.

అధ్యక్షా, ఈరోజు మంత్రి గారు ఒక విషయం చెప్పాడు. అది వాస్తవం. మంత్రి గారికి కూడా తెలుసు. మేం మెట్ట ప్రాంతం నుంచి వచ్చినటువంటి వాళ్లం. మేం ఎప్పుడు కూడా మా తరమే కాదు కదా, మా భవిష్యత్తు తరాలు కూడా నీళ్లు చూస్తామని మేం అనుకోలేదు.

(ఆ సందర్భంగా జలవనరుల నిర్వహణ శాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారి వైపు చూస్తూ గౌరవ సభ్యులు శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు)

అయితే, బహుశా మీరు ఈ మధ్య కూడా వచ్చినట్టున్నారు. కె.ఆర్. హైలెవెల్ కెనాల్ గురించి నేను మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి గారి దగ్గరకు రైతులు వెళ్లి కె.ఆర్. హైలెవెల్ కెనాల్ నిర్మాణం నిమిత్తం ఒక రెప్రజెంటేషన్ ఇస్తే, ఆ రెప్రజెంటేషన్‌ను రైతులు ఇచ్చిన కారణంగా రెండు వారాల్లో అందుకు సంబంధించిన సర్వేను పూర్తిచేయించి, వెంటనే నిర్మాణం చేపట్టిన కారణంగా ఆ కె.ఆర్. హైలెవెల్ కెనాల్ ద్వారా వచ్చే సాగునీటితో గత ఐదు సంవత్సరాల కాలం నుంచి దాదాపు 30 వేల ఎకరాల్లో మేం పంటలు వేసుకుని తింటున్నామంటే అది రాజశేఖర్‌రెడ్డి గారి పుణ్యమే. ఆ విషయాన్ని ఈరోజున మనం చెప్పుకోవల్సినటువంటి అవసరముంది. అయితే, ఈరోజున ఒక విషయం నేను చెబుతున్నాను. సార్, ఇదేదో విమర్శ కోసం నేను మాట్లాడటం లేదు. విమర్శ కోసం నేను మాట్లాడటం లేదు.

3PM (34)

ఆరోజు అదే పనికి రాజశేఖరరెడ్డిగారి హయాంలో జిల్లాపరిషత్తు చైర్మన్‌గా దానిపై లిఫ్ట్ పెట్టండి అని అడిగితే, రాజశేఖరరెడ్డి గారు ఒకసారి టెండర్ పిలిచారు. సింగల్ టెండర్ వచ్చిందని దానిని తిరస్కరించారు. ఇప్పుడు మీరు అధికారంలోకి వచ్చారు. మీరు అవినీతిని గురించి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి అయ్యారు, మంత్రి అయ్యారు. మీరు దానికి రూ.62కోట్లతో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. సంతోషం. అయితే ఇక్కడే అసలు తతంగం ప్రారంభం అయింది అధ్యక్షా. రూ.62కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇచ్చిన తరువాత అయ్యా జాయింట్ వెంచర్ పెట్టండి కాంపిటీషన్ ఉంటుందంటే, Rulesలో జాయింట్ వెంచర్ అనిపెట్టకుండా మీకు సంబంధించిన కంపెనీకి దానిని ధారాదత్తం చేయాలని ప్రయత్నించారు. నేను ఎస్ఈతో, సీఈతో మాట్లాడాను. జాయింట్ వెంచరుకు సంబంధించి మీరు ఇవ్వండి నాణ్యవంతమైన పనులు కావాలి తప్ప మీరు ఎందుకు ఒక కంపెనీకి కట్టబెట్టాలని ఆలోచిస్తున్నారు అంటే జాయింట్ వెంచరు ఇవ్వకుండా ఇచ్చారు. ఒక్క టెండరు కూడ పడలేదు. రెండవసారి జి.ఓ. అదే కాబట్టి రేట్లు పెంచకుండా దాంట్లో ఉండే కొన్ని మోటార్స్‌ను తొలగించి ఒకే ఒక్క కంపెనీ ముందుకు వస్తే ఆ కంపెనీతో మీరు మాట్లాడుకొని 5 శాతం అధికంగా ఇచ్చారా, లేదా అని కూడా ఈ సభలో మంత్రిగారు చెప్పాల్సిన అవసరం ఉంది అధ్యక్షా.

(ఈ సందర్భంలో జలవనరుల శాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారు మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరుతూ తమ స్థానం నుండి లేచారు. )

ఇంకో విషయం చెబుతున్నాను. మంత్రిగారు చెబుతున్నారు నాదగ్గర, మీరు ఇచ్చిందే సార్ తాత్కాలిక లిఫ్ట్ ఇరిగేషన్ (బెల్) తాత్కాలిక లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి మంత్రిగారు ఇస్తే, దీనికి సంబంధించి కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది సార్. కోర్టు జడ్జిమెంట్‌ను చదివి వినిపిస్తాను, దానిమీద మంత్రిగారిని సమాధానం చెప్పమనండి సార్, కోర్టు ఏంచెప్పిందంటే, వీళ్లు పనిచేస్తే, "A perusal of the utilization of Drafters registers when compared with the signatures contained therein with the signatures available on the registration certificates show that they do not tally in many cases." అంటే మీకు సంబంధించినటువంటి వాళ్లు fake bills పెట్టి డబ్బులు డ్రా చేశారు అని కోర్టు ఇచ్చిన తీర్పు. (బెల్ ) దానిమీదనే సార్ మాట్లాడుతుంది.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ ఉండండి. You can speak broadly on the Appropriation Bill. If you want to speak micro details, time will not permit. So, please confine yourself to the policies. Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇప్పటివరకు బడ్జెట్‌పై చర్చ అయింది.

మిస్టర్ స్పీకర్ : అయిపోయింది.

శ్రీ యనమల రామకృష్ణుడు : డిమాండ్స్‌పై చర్చ జరిగింది. వీటన్నింటిపైన చాలా సార్లు చర్చించారు. Rules are very clear. I would like to draw your attention to Rule 158(4 & 5) which are as follows.

4) The debate on an Appropriation Bill shall be restricted to matters of public importance or administrative policy implied in the grants covered by the Bill which have not already been raised while the relevant demands for grants were under consideration.

5) The Speaker may, in order to avoid repetition of debate, require members desiring to take part in discussion on an Appropriation Bill to give advance intimation of the specific points they intend to raise, and he may withhold permission for raising such of the points as in his opinion appear to be repetition of the matters discussed on demand for grants or as may not be of sufficient public importance.

Rules are very clear. You have discussed in Budget and Demands and concerned Ministers have also answered.This is an Appropriation Bill. You can raise certain specific points which can be answered by us.

MR. SPEAKER: Please conclude Govardhan Reddy Garu. మీరు మాట్లాడండి. వాళ్లకు కూడా తెలియదు కదా మీరు ఏం లేవనెత్తుతారో. సమాధానం చెబుతారు.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి : ఇప్పుడు దీంట్లో నేను పాయింట్స్‌పై మాట్లాడుతుంటే..

MR. SPEAKER : No.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి : సార్‌సార్.. ఒక్కనిమిషం. నేను పాయింట్స్ మీదనే మాట్లాడుతుంటే మంత్రిగారు మధ్యలో లేచి మిగతా విషయాలు మాట్లాడారు కాబట్టి దానికి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఉంది కాబట్టి చెప్పాను సార్. లేకపోతే పాయింట్స్ మీదనే మాట్లాడి ఉండే వాడిని సార్**.**

గృహనిర్మాణాన్ని గురించి పేదరికమే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా గృహాలు ఇస్తామన్నారు సార్. 2016 నుండి 2022వరకు..

MR. SPEAKER : Govardhan Reddy garu, again you are going department wise. It is not correct. You please confine yourself broadly on the Appropriation Bill. Do not go department wise and head wise which is not correct.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి : లేదు సార్. దాని బడ్జెట్ గురించి చెప్పాలి కదా సార్.. సార్ నేను హెడ్ వైజ్‌గా మాట్లాడుతున్నాను సార్. సార్ ఇప్పుడు గృహనిర్మాణాలకు సంబధించి ప్రభుత్వం రూ.1132కోట్లు కేటాయించింది. ఇప్పటివరకు ఉన్నటువంటి లెక్కల ప్రకారం చూస్తే, ఇంతకు ముందు ఉన్న ఇళ్లు పూర్తి చేయడానికి రూ.5000కోట్లు అవసరం అవుతాయి. 2.00లక్షల ఇళ్లు కట్టాలంటే రూ.6000కోట్లు అదనంగా అవసరం వస్తుంది. కేంద్రం నుండి 37 పట్టణాలకు సంబంధించి ఇచ్చినటువంటి దాంటో మీ దామాషా ప్రకారం కట్టాలంటే 1.09 లక్షల ఇళ్లకు సంబంధించి ఇళ్లు కట్టాలంటే రూ.2000 కోట్లు అవసరం వస్తుంది. అంటే దాదాపు రూ.13,150కోట్లు అవసరం ఉంటే, మీరు కేవలం రూ.1,132 కోట్లు కేటాయించారు అంటే, ఇప్పటివరకు ఇల్లు లేకుండా ఉండే పేదవాడికి ఏవిధంగా మీరు ఇళ్లు పూర్తి చేయించి ఇవ్వగలరు అనిచెప్పి నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను.

విద్యకు సంబంధించి చాలా పెద్ద ఎత్తున నిధులు ఇచ్చామన్నారు. అయితే, మీరు ఇచ్చిన నిధుల్లో యూనివర్సిటీలకు సంబంధించి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆపోస్టులు మీరు భర్తీ చేయడానికి ఈ నిధులు వినియోగిస్తున్నారా, ఈసారి అయినా సరే, వాటిని భర్తీ చేయాలనే ఆలోచన చేస్తున్నారా, అధ్యక్షా, ఈరోజు దాదాపు 13 యూనివర్సిటీలో 3,250పోస్టులు ఉంటే..

MR. SPEAKER : The entire House knows. Again you are going back to the same issue and it is not good. I cannot permit. Now, please conclude in five minutes. బడ్జెట్‌లో ఉన్న గవర్నమెంట్‌లో ఉన్న ప్రతి డిపార్టుమెంట్ మీద మీరు వెళితే సమయం సరిపోదు. They have said ఈ డిపార్టుమెంట్‌కు ఇంత పెట్టామని వాళ్లు చెప్పారు. చెప్పండి మీరు Do not go into such details which discussion does not permit.

( ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ అప్రాప్రియేషన్ అంటే అదేకదా సార్ అన్నారు.)

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి : సార్ మాముందు ప్రభుత్వం బడ్జెట్ పెట్టింది సార్. అప్రాప్రియేట్ చేయమన్నారు. అప్రాప్రయేట్ చేసేటప్పుడు దేనికి ఏందనే పాయింట్ చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్ : అయిపోయింది దానిమీద చర్చ అయిపోయింది. డిమాండ్స్‌మీద అయిపోయింది. Everything అయిపోయిందండీ. The entire House Knows. Deemed to have been Answered అని ఏమి చెప్పలేదు. మీరందరూ బడ్జెట్‌పై చర్చించారు. మీరందరూ డిమాండ్స్‌పై individual గా discuss చేశారు. Again going back to the same issue on Appropriation is not good. I cannot permit. Please conclude in five minutes.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి : సార్ అప్రాప్రియేషన్ అంటే రూ.1,39,000కోట్లకు అనుమతి ఇవ్వాలంటే బడ్జెట్‌లో ఉండే అంకెలపైన కాకుండా ఇంకా దేనిమీద మాట్లాడాలి?

మిస్టర్ స్పీకర్: బడ్జెట్‌పై మీరు మాట్లాడారుకదా, డిమాండ్స్ మీద కూడా ఏ డిపార్టుమెంట్‌కు ఎంత అలొకేట్ చేశారో దానిపైన కూడా మీరు మాట్లాడారు. మళ్లా ఇవన్నీ కొత్తవి కాదు కదా?

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి : మీరు ఇచ్చిన డబ్బులు సరిపోతున్నాయా లేదా ఇవన్నీ వాటిల్లో పెడుతున్నారా లేదా అని అడగాలి కదాసార్?

మిస్టర్ స్పీకర్ : అవన్నీ మీరు ఇంతకు ముందు చెప్పినవే. మీరు మాట్లాడినవే.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి: ఎవరున్నూ ఇది అడగలేదు సార్. కావాలంటే దయచేసి మీరు ఒకసారి రికార్డులు పరిశీలించి చూడండి. వాళ్లు అడిగినటువంటివి ఏవి కూడా రిపీటెడ్‌గా ప్రసావించడం లేదు. లేనటువంటి వాటినే ప్రస్తావిస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ : డిమాండ్స్‌లో మీ మెంబర్స్ ఇచ్చినటువంటివి మీ విప్ కావచ్చు, డిప్యూటీ లీడరు కావచ్చు. ఇంకొకరు కావచ్చు. బాధ్యత కలిగిన వాళ్లు మీపార్టీ తరఫున ఈ డిమాండ్స్ మీద మాట్లాడుతారంటే ఇచ్చినవే. That means they have covered everything in Demands and Budget.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డిః సార్ ఇప్పుడు అప్రాప్రియేషన్ అంటే మీరు ఇచ్చినటువంటి వాటిమీద Final conclusion ఇవ్వాలి కదా?

MR. SPEAKER : Again same thing you are repeating. No Confidence మీద same thing మాట్లాడారు.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డిః దానికి సంబంధించి బడ్జెట్‌మీద అప్రాప్రియేట్ చేయడానికి మాట్లాడాల్సిన విషయాలు కూడా మాట్లాడుకోపోతే ఎట్లా సార్?

MR. SPEAKER : You are taking so much of time.

SRI KAKANI GOVARDHAN REDDY: Cut Short చేస్తాం Sir.

MR.SPEAKER: Yes you cut short.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డిః : దీనికి సంబంధించి నేను అడిగేదేమిటంటే, ఈరోజు యూనివర్సిటీలకు సంబంధించి ఒక్కొక్కటిగా మీరు చేయలేనటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి పోస్ట్‌లు తగ్గిస్తున్నారు. ఈరోజు 1100పోస్టులకు ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియరెన్స్ ఇస్తే 700పోస్ట్‌లు శాంక్షన్‌కు ఇచ్చారు. ఒక పద్ధతి ప్రకారం..

(ఈ సందర్భంలో సమాచార పౌర సంబంధాలు ఐ.టి.కమ్యూనికేషన్స్ తెలుగు భాషా సంస్కృతి మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రిమంత్రి శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారు తమ స్థానం నుండి లేచారు)

ఈవిధంగా మీరు ప్రైవేట్ వాటిని అన్నింటిని కూడా నీరుకారుస్తున్నారనే ఆలోచన మాకుంది సార్. ప్రజా పంపిణీకి సంబంధించి రూ.2,702కోట్లు కేటాయించారు. 2015-16కు సంబంధించి రూ.2,459కోట్లు ప్రతిపాదించారు. అయితే రేషన్ కార్డులు మీరు ఏదైతే చెప్పారో కేవలం మీరు గతానికి ఇప్పటికీ రూ.243కోట్లు పెంచారు. అంటే మీరు కొత్తరేషన్ కార్డులు ఇవ్వబోతున్నారా లేదా ఇచ్చేటువంటి వాటికి మీరు కేటాయింపులు జరిపి ఉంటే కేవలం నామమాత్రంగా మీరు పెంచినటువంటి రూ.243కోట్లు సరిపోతాయా లేదా సరిపోయే పరిస్థితి ఉందా? అధ్యక్షా పెన్షన్స్ విషయానికి వస్తే, అనేకరకాలైన హామీలు ఇచ్చారు. 60 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామన్నారు, 43లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని మీరు చెప్పారు.

రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు saturation పద్ధతి మీద రూ.75/- ల పెన్షన్‌ను రూ.200/-లకు పెంచారు. గతంలో ఆరునెలలకు ఒకసారి జన్మభూమి సభలు పెట్టి రూ.75/-చొప్పున పెన్షన్స్ ఇచ్చే పద్ధతి ఉంటే, ప్రతి నెల ఒకటో తేదికి ఇచ్చారు కాబట్టి మీరు అదే saturation పద్ధతిలో చేస్తారా?

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది. శాసనసభా వ్యవహారాలు మరియు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు లేచారు)

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, 2016-17మా ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి అప్రాప్రియేషన్ బిల్‌మీద చర్చ జరుగుతుంది. అంతే కాని ఈ చర్చ జరిగేది రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన మిస్ అప్రాప్రియేషన్ బిల్ మీద కాదు. ఊరికే ఎందుకండి అనవసరంగా? మీరు చెప్పండి. ఈబిల్లులో ఉన్న విషయాలు చెప్పండి. పాత గవర్నమెంట్ గొడవ ఎందుకు, పాత గవర్నమెంట్ గురించి అయితే మేమూ చాలా చెప్పొచ్చు. That is not permitted here.

**3.10pm (35)**

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అధ్యక్షా, నేను మీరు చేసినటువంటి misappropriation మీద మాట్లాడుతున్నాను తప్ప, ఎప్పుడో చేసిన misappropriation మీద కాదు సార్.

MR SPEAKER: No, they are giving Budget for the coming year. దానిమీద మీరు చెప్పండి.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః దానిమీదే గదా సార్ నేను మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః దానిమీద గతంలో చాలామంది సభ్యులు మాట్లాడారు.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః ఏవిధంగా జరిగిందనేది ఎన్ని సందర్భాల్లో మాట్లాడుకోవడం లేదు సర్? అధికార పక్షం వాళ్లు లేస్తే మాట్లాడేది గత పదేళ్లు, గత పదేళ్లు, గత పదేళ్లు అనే కదా మాట్లాడేది. అదే కదా. ఇంకేదైనా మీరు మాట్లాడుతున్నారా? అందుకనే సార్. వీళ్లు ఈరోజు ఇచ్చే పెన్షన్ దాదాపుగా ఈరోజు ఉండే లెక్కల ప్రకారం సంవత్సరానికి రూ.6,000 కోట్లు పెన్షన్స్‌కు అవసరమైతే వీరు కేటాయించినది రూ.2,998 కోట్లు. అంటే, పెంచాల్సినటువంటి దానిని తగ్గించారూ అంటే మాకల్లా ఉన్నటువంటి అనుమానం, ఆ మేర మీరేమైనా మళ్లీ కోత విధించడానికి సిద్ధపడుతున్నారా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

MR SPEAKER : Ok.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః డ్వాక్రా రుణాలకు సంబంధించి, డ్వాక్రా మహిళలకు సంబంధించి మీరు ఇవాళ ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌లో మీరు చెప్పిన విధంగా లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నారా? ఆడబిడ్డ పుడితే 'మహాలక్ష్మి పథకం' కింద రూ.30,000 లు డిపాజిట్ చేయబోతున్నారా? పేద మహిళలందరికీ ఉచితంగా స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నారా? 12 వంట గ్యాస్ సిలిండర్లకు రూ.1,000 లు సబ్సిడీ లెక్కన ఆధార్‌కార్డులతో సంబంధం లేకుండా దీంట్లో నిధులు కేటాయించారా? ఈరోజు మూలధనానికి సంబంధించి రూ.10,000 లెక్కన రూ.3,000ల చొప్పున నిత్యం రూ.10,000 లు ఒక్కొక్కరికీ ఇస్తామని చెప్పి దానిమీద రుణాలు కేటాయించామని చెప్పారు.

అధ్యక్షా, ఇదమిత్తంగా వీటన్నిటికీ నిధులు కేటాయించినటువంటి పరిస్థితి లేదు. డ్వాక్రాను మేమే ప్రారంభించామని చెప్పిన మీ ప్రభుత్వం వాటిని మీ స్థాయిలోనే సమూలంగా నిర్మూలించి ఉనికి లేకుండా చేయాలనే కంకణం ఏదైనా కట్టుకున్నారేమో చెప్పాల్సిన అవసరముంది.

MR SPEAKERK: Ok, please.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అదేవిధంగా ఉపాధికి సంబంధించి అనేక సందర్భాల్లో 'బాబు వస్తే జాబు వస్తుంది' అని చెప్పారు. మొట్టమొదటి గవర్నర్‌గారి స్పీచ్‌లో కూడా చెప్పాము. ప్రతీ ఒక్క కుటుంబానికీ ఒక ఉద్యోగం అంటే, పాపం ఉమ్మడి కుటుంబాలు కూడా, అయ్యా మాకు ఏదైనా ఉద్యోగం వస్తుందని వేర్పడ్డాము అని చెప్పిన పరిస్థితుల్లో ఈరోజు ఇంటికొక ఉద్యోగం లేదు, రూ.2,000 లు 'నిరుద్యోగ భృతి కూడా లేదు. కాబట్టి ఈ ప్రభుత్వం ఇప్పుడైనా సరే రూ.2,000 లు నిరుద్యోగ భృతికి సంబంధించి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించిందా? రూ.1 లక్ష నుంచి రూ.50,00,000 వరకు 3 శాతం వడ్డీ రాయితీతో రుణాలు ఇస్తామని చెప్పిన దానికి దీంట్లో మీరు కేటాయించారా? కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెప్పే మాటకు కట్టుబడి మీరు క్రమబద్ధీకరిస్తున్నారా? హోంగార్డులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యా వాలంటీర్లను క్రమబద్ధీకరించే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా? అదేవిధంగా ఈరోజు ఒక్క నిమిషం మాట్లాడవలసిన సబ్జెక్ట్.

MR SPEAKER: Conclude in a minute.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అధ్యక్షా, ఈరోజు 'వాడవాడలా చంద్రన్న బాట' అని చెప్పారు. ఇప్పుడు నిధులేమో 2013-14 ఆర్థిక సంఘానికి సంబంధించిన నిధులు. దానిమీదేమో NREGS కు సంబంధించినటువంటి convergency. మధ్యలో చంద్రన్న ఎక్కడనుండి

వచ్చాడు? ఇప్పుడేమో కేంద్రప్రభుత్వం గ్రామ పంచాయతీలకి ఇచ్చిన నిధులు అయితే, 2013-14 ఆర్థిక సంఘం నిధులొస్తే దానికి సంబంధించి ఈరోజు ఉపాధిహామీ పథకంలో convergency ఇస్తే 'వాడవాడలా చంద్రన్న బాట' అని చెప్పి మధ్యలో చంద్రన్న వచ్చాడు. దీనిని చూస్తే ఉర్దూలో ఒక సామెత గుర్తొస్తుంది. ఉర్దూలో 'బేగానా షాదీమే అబ్దుల్లా దీవానా' అని ఒక సామెత ఉంది. ఈరోజు ఎవరో చేసిన పనికి కూడా ఊరకేపోయి హడావిడి చేసినట్లుగా, కేంద్రప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులిస్తే, గ్రామ పంచాయతీ నిధులు, పాపం ఆ గ్రామ సర్పంచ్‌లకు ఇస్తే, కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన ఉపాధి హామీ పనులను తీసుకొచ్చి, ఈరోజు మేము బ్రహ్మాండంగా చేస్తున్నాము అనే మాట మాట్లాడటం అనేది దురదృష్టకరమైనటువంటి విషయం. (అధికార పార్టీ సభ్యులచే అభ్యంతరం)

MR SPEAKER: Ok, please.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అధ్యక్షా, ఈరోజు సంక్షేమ రంగం గురించి మేము అడుగుతున్నాము. ఈరోజు మీరు రూ.8,724 కోట్లు సంక్షేమ రంగానికి కేటాయించారు. అయితే మీరు చెప్పినటువంటి మాట, ఈ బడ్జెట్‌లో మీరు హాస్టల్ మెస్ చార్జీలను ధరల సూచీకి అనుగుణంగా పెంచుతున్నారా? ఆ విధంగా మెనూని మీరు సవరించి ఇస్తున్నారా?

భూమి కొనుగోలు పథకం ఎంతవరకు వచ్చింది? దానికి సంబంధించి బడ్జెట్‌లో నిధులు కేటాయించారా? ఔత్సాహికులకు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి రూ.5 కోట్ల వరకు వడ్డీ లేని రుణం ఇస్తామని ఎస్సీలకు చెప్పారు. దానికి సంబంధించినటువంటి నిధులు దీంట్లో కేటాయించారా? అధ్యక్షా, మాకున్నటువంటి అనుమానం 2014-15 సంవత్సరానికి సంబంధించి total plan రూ.32,730 కోట్లలో ఎస్సీలకు సంబంధించి రూ.17.08 శాతానికి సంబంధించి (బెల్స్) రూ.5,564 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంటే, ఈ ప్రభుత్వం కేవలం రూ.2,602 కోట్లు ఖర్చు పెట్టిందంటే మిగతా డబ్బు ఖర్చు పెట్టకపోవడానికి గల ఉద్దేశం ఏంటి?

MR SPEAKER: Ok, please.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అదే విధంగా ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించి 5.33 లెక్కన రూ.1744 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంటే, కేవలం రూ.1389 కోట్లు ఖర్చు పెట్టడంలో మీ ఆలోచన ఏంటి? వెనుకబడిన తరగతులకు సంబంధించి ప్రత్యేక బడ్జెట్ రూ.10,000 కోట్లతో పెడతామని చెప్పారు. అది ఇంతవరకూ రూపదాల్చని పరిస్థితి లేదు. మూడు బడ్జెట్‌లు అయిపోయాయి. కనీసం ఈ ప్రత్యేక బడ్జెట్‌లో రూ.2,000 లు బకాయిలుతో కలిపి మీరు ఇచ్చే అవకాశం ఉందా? లేదా అందర్నీ మోసం చేసినట్టే వెనుకబడిన తరగతుల్ని కూడా మీరు మోసం చేయడానికి సిద్ధ పడ్డారా?

MR SPEAKER: Please.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అదేవిధంగా స్కాలర్ షిప్స్. అర్హత పోతున్న బీసీలకు ఆదాయ పరిమితి రూ.2.5 లక్షలకు పెంచుతామన్నారు. ధరల సూచీలకు అనుగుణంగా హాస్టల్ భోజన ఖర్చులు, ఉపకార వేతనాలు పెంచుతామన్నారు. దానిగురించి చెప్పిన పరిస్థితులు లేవు.

MR SPEAKER: Please.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అధ్యక్షా, ముస్లింల సంక్షేమానికి సంబంధించి రూ.378 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అయితే మీరు చెప్పినటువంటి వాగ్దానాలలో నిరుద్యోగులైన ముస్లిం యువతికి రూ.5 లక్షలు వడ్డీ లేని రుణాలు స్వయం ఉపాధి కొరకు ఇస్తామని చెప్పారు. దానికి సంబంధించి నిధులు ఏమైనా కేటాయించారా? మీరు ఇవ్వబోతున్నారా? పేద, మధ్యతరగతి ముస్లింలకు సంబంధించి రూ.1 లక్ష వడ్డీలేని రుణం ఇస్తామని అన్నారు, అందులో 50 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. మీరు ఇచ్చిన రూ.378 కోట్లలో ఖర్చు పెట్టడానికి ఎంతమేర నిధులు కేటాయించారు? అమ్మాయిల వివాహానికి రూ.50,000 లు కుటుంబ సామగ్రికి ఇస్తామని చెప్పారు. ఈ రూ.378 కోట్లలో ఎంతమందికి తీసి ఇచ్చారు? ఎంతమందికి తీయంచబోతున్నారు? (బెల్)

MR. SPEAKER: Please conclude..

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అధ్యక్షా, మసీదుల నిర్మాణానికి, మరమ్మతులకు సంబంధించి నిధులు ఎంతవరకు కేటాయించబోతున్నారు? ఆదాయం లేని మసీదుల్లో ఇమామ్‌కు రూ.5,000 లు, మౌజిమ్‌కు రూ.3,000 లు ఇస్తామని చెప్పారు. దానికి సంబంధించిన నిధులు దీంట్లో కేటాయించారా? (మైకు నిలిపివేయబడింది.)

MR SPEAKER: Please conclude..

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు ఇది ముఖ్యమైన బిల్లు కాబట్టే చెప్పాను.

మిస్టర్ స్పీకర్ః మీరు 40 నిమిషాలు ఇంటరప్షన్ లేకుండా మాట్లాడారు. Please conclude..

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డిః అధ్యక్షా, ఒక్క నిమిషం. నేను చెప్పేదేమంటే సర్, మనం పోతూ ఉంటే కవర్ అయిపోయి ఉండేది సర్. మధ్యలో బ్రేక్ చేసినప్పుడల్లా మళ్లీ నేను వెనక్కిపోయి మాట్లాడాల్సిన పరిస్థితి వస్తుంది గదా సర్? ఎన్నిసార్లు ఇంటరప్షన్ వచ్చిందో మీరే చూశారు.

మిస్టర్ స్పీకర్: ఇంటరప్షన్స్ పోయాకనే మీరు మాట్లాడారు. దయచేసి పూర్తి చేయండి.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డి: అయిపోయింది, కంక్లూజన్‌కు వచ్చేసాను సర్. కాబట్టి, ఈరోజు అన్ని విధాల ఈ ప్రభుత్వం ఈరోజు ఎక్కడా కూడా, ప్రజా పంపిణీ దగ్గర్నుంచి, ఈరోజు అన్ని రకాలుగా, అందర్నీ, ఎస్సీలది, ఎస్టీలది, అందరిదీ ఇదే పరిస్థితి ఉంది కాబట్టి, అధ్యక్షా, మేము చివరిగా మీ ముందు చెప్పేది, 'అధికార పక్షం వాళ్లు ఇచ్చిన వాగ్దానాలకు, పెట్టినటువంటి సంతకాలకి ఈ బడ్జెట్‌లో డబ్బులు కేటాయించని పరిస్థితి కనిపిస్తున్నందున ఈ బడ్జెట్ అప్రాప్రియేషన్ బిల్లుకు ఏమి విలువ ఉందీ' అని మేము ప్రశ్నిస్తూ, ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తూ, దీనిపై ఓటింగ్ జరపాలని, మీరు డివిజన్ ఏర్పాటుచేయాలని మిమ్మల్ని కోరుకొంటున్నాము. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్: కాలువ శ్రీనివాసులుగారు.

శ్రీ కాలువ శ్రీనివాసులు (రాయదుర్గం): అధ్యక్షా ధన్యవాదాలు. రాష్ట్ర బడ్జెట్ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడే అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వాల్సిన బాధ్యత అట్లాగే ప్రభుత్వంలో ఏవైనా లోటుపాట్లు జరుగుతూ ఉంటే, వాటిని ఎత్తి చూపి, మరింత సమర్థంగా పరిపాలన జరగడానికి దోహదం చేయాల్సిన ఒక గురుతరమైన బాధ్యత ఉన్న ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ సమావేశాలు ప్రారంభమైన తొలి క్షణం నుంచి ముగియబోతున్న ఈ క్షణం దాక ఒక్కటంటే ఒక్క సూచన కూడా చేయకపోవడమనేది చాలా దారుణం, దురదృష్టకరం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడికి, వాళ్ల సభ్యులకి ఒక విషయం మీద బలంగా నమ్మకం ఉన్నట్లుంది. 'నిజం గడప దాటేలోపు అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తుందనే నానుడి' చాలా గట్టిగా నమ్మే వ్యక్తుల్లో వాళ్లు ముందు వరుసలో ఉన్నట్లు ఉంటారు. 'మేము చేసింది అరుగెక్కి చెప్పుకోలేకపోతున్నాము, వాళ్ల అబద్ధాలను మిద్దెక్కి బలంగా చెబుతున్నారు'. మాకూ వాళ్లకు అదే తేడా. కానీ, ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారు. ఒక కష్ట కాలంలో రాజధాని లేని రాష్ట్రంగా అవతరించింది మన రాష్ట్రం. రూ.16,500 కోట్ల లోటు బడ్జెట్‌తో ఏర్పాటు అయిన ఈ ప్రభుత్వం, 22 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటుతో పాలనా పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రిగారు, ఒకవైపేమో పక్క రాష్ట్రం కనీసం సహకరించకపోవడం లేదు గదా, అడుగడుగునా అడ్డు పడుతున్న సందర్భం.

**3.20pm (36)**

ఇట్లాంటి క్లిష్టమైన సమయంలో, బాధ్యతగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రిగారికి సామాన్య ప్రజలు లేదా సగటు రైతు ఈ రాష్ట్రంలో అద్భుతమైన సహకారాన్ని ఇచ్చి, మీరు ముందుకు పొమ్మంటూ ప్రోత్సహిస్తున్న పరిస్థితుల్లో... బాధ్యతాయుతమైన శాసనసభ్యులుగా, అంతకంటే బాధ్యత గల ప్రతిపక్షనాయకుడుగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు గానీ, వారి పార్టీ

ఎమ్మెల్యేలు గానీ, అడుగడుగునా అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. రైతులకు భూమి ఇస్తే ఓర్చుకోలేరు, ప్రజలు అమరావతి నిర్మాణానికి విరాళాలిస్తే, వీళ్ళకు నచ్చదు. మహిళలు...

(ఆ సందర్భంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

మహిళలు కోటి రూపాయలు విరాళాలిస్తామంటే వీళ్ళకు పట్టదు. ఇట్లా అడుగడుగునా అభివృద్ధిని అడ్డుకోవడానికి విశ్వ ప్రయత్నం చేస్తూ, ప్రగతి నిరోధక శక్తులుగా మారుతూ, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని, చెప్పిన అసత్యమే పదే పదే చెప్తూ, సాక్షి పత్రికలో అవే పేజీలు, పేజీలు రాయిస్తూ.., నాకు అర్థం కావడంలేదు, కాకాని గోవర్ధన రెడ్డి గారు ఒక పుస్తకం పట్టుకున్నారు. బహుశా మొట్టమొదటి సమావేశంలో జగన్మోహన్ రెడ్డి గారు తెచ్చిన బుక్ ఆయనకి ఇచ్చారో, ఏమో నాకు తెలియదు గానీ అవే.... చెప్తా ఉన్నాడు. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి పరిపాలన బ్రహ్మాండంగా ఉంది, మీ పరిపాలన బాగలేదని.

(వైఎస్సార్‌సీపీ శాసనసభ్యుడు శ్రీ కాకాణి గోవర్ధన రెడ్డి తమ స్థానంలో లేచి నిలబడి తమకు మైకు ఇవ్వాల్సిందిగా కోరారు)

ఏ పరిపాలన బ్రహ్మాండంగా ఉంది అధ్యక్షా, వైఎస్ రాజశేఖర రెడ్డి గారి పరిపాలనా? 2004లో రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యే నాటికి ఈ రాష్ట్రం ఒక మంచి రాష్ట్రంగా, శాంతి భద్రతలకు నిలయంగా, ప్రగతి పథంలో ముందుకు దూసుకుపోతున్న ఒక రాష్ట్రంగా, ఐటి హబ్‌గా, ఉద్యోగాల కల్పనా కేంద్రంగా...

(ఒక్కొక్కరుగా అందరు ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాలో లేచి నిలబడి 'సార్, ఏంటి సార్ ఇదీ' అంటూ గౌరవ సభాపతితో మాట్లాడసాగారు)

ఒక మంచి వాతావరణంలో పరిపాలనను ఆయనకు అప్పగిస్తే, వ్యవస్థల్ని అడుగడుగునా ధ్వంసం చేసిన వ్యక్తి... ఒక పాత్రికేయుడు, సీనియర్ పాత్రికేయుడు కులదీప్ నయ్యర్ గారు వైఎస్ రాజశేఖర రెడ్డి గారిపరిపాలన గురించి ఒక మాట చెప్పారు.

(వారి వారి స్థానాలో లేచి నిలబడి ఉన్న ప్రతిపక్ష సభ్యులు 'సార్, ఏం మాట్లాడుతున్నారు సార్' అంటూ గౌరవ సభాపతితో మాట్లాడసాగారు)

ఒక రాష్ట్రంలో అవినీతి ఉంటుంది. ఇంకొక రాష్ట్రంలో బంధు ప్రీతి ఉంటుంది. మరో రాష్ట్రంలో అసమర్థ పరిపాలన ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి గారి పరిపాలన అవినీతికీ, బంధుప్రీతికీ, అసమర్థతకూ, అక్రమాలకూ అడ్డాగా మారిందని......

(వారి వారి స్థానాలో లేచి నిలబడి ఉన్న ప్రతిపక్ష సభ్యులు 'స్పీకర్ సార్, ఏమి సార్ ఇది' అంటూ గౌరవ సభాపతితో మాట్లాడసాగారు)

ఒక పెద్ద విమర్శకుడు చేసిన వ్యాఖ్యానాన్ని ఈ సందర్భంగా సోదర ప్రతిపక్ష పార్టీ సభ్యులకూ, ప్రతిపక్ష నాయకులకూ గుర్తుచేసే ప్రయత్నం నేను చేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత రెడ్డి వారి స్థానంలో లేచి నిలబడి 'సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్' అంటూ గౌరవ సభాపతికి తెలుపసాగారు)

ఈరోజు ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు గారు ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్, ఒక మంచి అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ ముందుకు పోతుందనే ఒక మంచి నమ్మకాన్ని, విశ్వాసాన్ని సగటు మనిషికి కల్పించే బడ్జెట్. లక్షా ముప్పై ఐదు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది కోట్ల రూపాయల వ్యయం చేయగల ఈ బడ్జెట్‌లో, దేనికి ప్రాధాన్యమిచ్చారు, ఏయే రంగాలను ప్రాధాన్యతా రంగాలుగా ఈ ప్రభుత్వం ఎంచుకుంది, ఎవరిని సమాదరిస్తూ ఉంది, ఎవరిని సముద్ధరిస్తూ ఉంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు పోయేవిధంగా ఈ బడ్జెట్ ఎలా ఉపకరిస్తోంది, అని ఒకసారి చదువుకుంటే అర్థమౌతుంది. ఇది చదువుకోరు. దీనిలో విషయాలు తెలుసుకోరు. ఆ సాక్షి పత్రిక కథనాలే చదువుతారు. వీళ్ళకి రాజకీయ సలహాదారుడూ, లెక్కలు చెప్పే సలహాదారుడూ ఒకరే ఏమో మాకు తెలియదు గానీ, అవే.... చెప్తూ ఉన్నారు శాసనసభలోకి వచ్చి. కాబట్టి, దయచేసి వాస్తవాలు మాట్లాడే ప్రయత్నం చేయండి. వాస్తవంలో బతికే ప్రయత్నం కూడా చేయండి. అలా చేస్తేనే, భవిష్యత్తులో మీకూ, మీరు చెప్పే మాటలకు కూడా విలువ ఉంటుంది. మీ మాటలు కూడా ప్రజలు నమ్మే పరిస్థితి వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోమని సోదర సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఈరోజు ఈ రాష్ట్రంలో బలహీనవర్గాల సంక్షేమానికీ, అభివృద్ధికీ పెద్ద పీట వేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కడా కూడా తక్కువ కాకుండా నిధులు కేటాయిస్తూ, అభివృద్ధినీ, సంక్షేమాన్నీ ఒక సమగాటిన తీసుకెళ్ళే ప్రయత్నం చేసే విధంగా ఈ బడ్జెట్ పద్దులున్నాయి. నేను ఒకటే అడుగుతున్నాను. మీ శాసనసభ చరిత్రలో ఎప్పుడైనా, ప్రతీ గ్రాంటు మీదా, ప్రతీ పద్దు మీదా సుదీర్ఘమైన చర్చ జరిగిన సందర్భముందా? మనం ఈ సమావేశాల్లో చర్చించుకున్నాం. స్పీకర్ గారు మీకందరికీ విస్తృతమైన అవకాశాలిచ్చారు. ప్రతీ శాఖ మీదా మాట్లాడే అవకాశమిచ్చారు. ఆ శాఖలో గత సంవత్సరం బడ్జెట్ ఎంత కేటాయించారు? ఎంత ఖర్చు చేశారు, మళ్ళీ revised estimates ఎలా ఉన్నాయి, అనే సంఖ్యలూ, ఆ అంకెలూ కూడా మీ ముందు ఉంచడం జరిగింది. కానీ, వాస్తవాలు తెలుసుకోకుండా, గ్రహించే ప్రయత్నం కూడా చేయకుండా, కేవలం

అసత్యాలు వల్లెవేస్తూ కాలం గడిపితే, ప్రతిపక్షాల బాధ్యతని మీరు నెరవేర్చినట్లు కాదు అనే విషయాన్ని ఈ సందర్భంగా మీ అందరికీ మనవి చేసుకుంటున్నాను.

ఈ బడ్జెట్‌లో మరి మేము కాపు కార్పొరేషన్‌కు వెయ్యి కోట్లు ఇచ్చాం. దాన్ని అభినందించే ప్రయత్నం ఎందుకు చేయలేకపోతున్నారు అని అడుగుతున్నాను. ఎస్సీ ఉప ప్రణాళికలో ఎస్సీల సంక్షేమానికీ రూ.8727 కోట్లు ఇచ్చాం. గిరిజన శాసనసభ్యులు మీ దగ్గర అధికంగా ఉన్నారు. కనీసం దాన్నైనా మీరు అభినందించలేకపోతే ఎలా? గిరిజన ఉప ప్రణాళికకి రూ.3100 కోట్లు ఇచ్చాం. మైనార్టీలకు రూ.702 కోట్లు ఇచ్చాం. అంటే, దాదాపు 80 శాతం ఎక్కువ అధ్యక్షా గత బడ్జెట్‌తో పోల్చుకుంటే. ఏ సంవత్సరంలోనూ, ఏ రాష్ట్రంలోనూ, ఏ ప్రభుత్వమూ కూడా ఇంత పెద్ద ఎత్తున బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికీ, అభివృద్ధికీ నిధులిచ్చిన సందర్భమే లేదు.

అలాగే బీసీ సంక్షేమానికి రూ.8832 కోట్లు కేటాయించాం. బిసి సంక్షేమానికి, అభివృద్ధికి ప్రత్యేకంగా బిసి ఉప ప్రణాళికను అమలు చేస్తున్న ప్రభుత్వం కూడా తెలుగుదేశం ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం అనే విషయాన్ని కూడా మీరు గుర్తించలేకపోతే ఎలా? మరి బిసిలకు మీరు ఎప్పుడో దూరమయ్యారు. కనీసం దగ్గరయ్యే ప్రయత్నం కూడా చేయకపోతే మీరు చెప్పే అంశాలు, మీరు చెప్పే విషయాలు ప్రజల్లో ఎలా నిజాలు అని ప్రచారమవుతాయో మీరే అర్థం చేసుకోండని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

రైతులు అద్భుతంగా రాజశేఖర రెడ్డిగారి పరిపాలనలో బాగుపడినారు, రైతు రాజు, రైతు సంక్షేమం, రైతు రాజ్యం అని చెప్తూ ఉన్నారు.

(ప్రతిపక్ష స్థానం నుండి 'వర్షాలు, వర్షాలు' అని అనడం వినిపించింది)

భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగనన్ని ఆత్మహత్యలు.., బహుశా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ చెప్పిన లెక్కల ప్రకారమే విదర్భ తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రైతు ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా ఉంది. 24,062 మంది రైతులు అర్థాంతరంగా అశువులు బాశారు... వీళ్ళు గొప్పగా రైతు బాంధవుడు అని చెప్పుకుంటున్న రాజశేఖర రెడ్డి గారి పరిపాలనలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 24,062 మంది రైతులు ఆత్మహత్యల పాలయ్యారు. వేల ఎకరాలున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నపూర్ణగా పేరుగాంచిన గోదావరి జిల్లాల్లో మొట్టమొదటిసారిగా చరిత్రలో క్రాప్ హాలిడే ప్రకటించిన దీనమైన చరిత్ర రాజశేఖర రెడ్డిగారి పరిపాలనకు ఉంది అనే విషయాన్ని మీరు మర్చిపోతే ఎట్లా? జలయజ్ఞం, సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడతారు.

అధ్యక్షా, స్వయంగా అప్పటి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వినోద్ రాయ్ గారు, అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి 2008లో ఆయనే లేఖ రాశారు. అయ్యా, నీ రాజ్యంలో అవినీతి విచ్చలవిడిగా ఉంది. 23 వేల 600 కోట్ల రూపాయల ప్రజాధనం, జలయజ్ఞం పేరుతో నువ్వు చేస్తున్న ధనయజ్ఞంలో ఆహుతి అయిపోయింది, స్వాహా అయిపోయింది. దయచేసి మేము చేసిన అభ్యంతరాలు, మేమిచ్చిన విషయాలు పరిగణనలోకి తీసుకొమ్మని స్వయంగా C&AG ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసే పరిస్థితి ఏరాష్ట్రంలోనైనా, ఏ ప్రభుత్వానికైనా వచ్చిందా? రాజశేఖర రెడ్డి గారి అవినీతికి పరాకాష్ట అధ్యక్షా అది.

వాస్తవాలు ఇట్లా ఉంటే, చరిత్ర ఇట్లా ఉంటే, దాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేసి, ఈరోజు అదేదో అద్భుతమైన పరిపాలన, ఆదర్శవంతమైన పరిపాలనంటున్నారు.ఎవరికి ఆదర్శవంతం అధ్యక్షా? అవినీతిపరులకి ఆదర్శవంతమా? అనుయాయులకు ఆదర్శవంతమా? ప్రజాధనాన్ని దోపిడీ చేసే వాళ్ళకు ఆదర్శవంతమా? ఎవరికి అధ్యక్షా, ఆదర్శవంతం?

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత రెడ్డి వారి స్థానంలో లేచి నిలబడి 'సార్, ప్రివిలేజ్ సార్' అంటూ గౌరవ సభాపతికి బిగ్గరగా తెలుపసాగారు)

కాబట్టి, ఇంకా మీరు ఏదో చెట్టు పేరు చెప్పి, కాయలు అమ్ముకోవాలని చూస్తే, ఆ చెట్టే పెద్ద విషవృక్షం. ఆ కాయలు అమ్మితే ఈరోజు ఎవరు కొనుక్కుంటారు అధ్యక్షా?

**3.30PM (37)**

ఆ కాయలు అమ్మితే ఈరోజు ఎవరు కొంటారు. దయచేసి ఇలాంటి అవాస్తవాలను, అసత్యాలను పదే పదే వల్లెవేయడం ద్వారా మిమ్ములను మీరు (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) కించపరచుకోవద్దండి. ఇప్పటికే మీరు ప్రజలలో చులకనయ్యారు. ఇంకా చులకనయ్యే ప్రయత్నాలు మానుకొమ్మని నేను సోదర శాసనసభ్యులకు సలహా ఇస్తున్నాను.

అట్లాగే ఈరోజు అభివృద్ధి కార్యక్రమాలు చంద్రన్న సంక్రాంతి, రంజాన్ తోఫా, పల్లెబాట, గ్రామీణబాట వంటివి ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు. ఈరోజు 3,600 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాలలో నిర్మాణమవుతున్నాయంటే ఇది భారతదేశంలో ఒక చరిత్ర.

NREGA పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వక్రభాష్యం చెప్పారని నిన్న జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ వక్రభాష్యం చెప్పలేదు. ప్రతిపక్ష నాయకుడు గారికి ఒక విషయం తెలుసో తెలియదో, రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొత్తం ఈ NREGA ఉపాధి హామి పనులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వందల కోట్ల రూపాయలు కట్టబెట్టి ఒక శాశ్వతమైన కార్యక్రమం గానీ, ఒక స్కూల్ భవనం, పంచాయితీ

భవనం కట్టలేదు, ఒక సిమెంట్ రోడ్ వేయలేదు. తీవ్రంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆరోజు జరిగిన పనులను అద్భుతంగా జరిగాయని ఈరోజు చెప్పుకొనే ప్రయత్నం చేయడం మంచిది కాదు.

ఈరోజు నిర్మాణాత్మకమైన, శాశ్వతమైన కార్యక్రమాలకు ఈ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. అది 2013వ సంవత్సరంలో జరిగిన సవరణ అధ్యక్షా. 40% దాకా Material Components కు వాడుకోవచ్చు NREGA నుండి 60% దాకా Labour Component కు వాడుకోవాలని 2013వ సంవత్సరంలో జరిగిన సవరణ ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారు లేరనే విషయాన్ని కూడా గౌరవ ప్రతిపక్ష నాయకుడు గుర్తించుకుంటే మంచిదనే విషయాన్ని మీ ద్వారా ఆయనకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రభుత్వాన్ని నేను ఒకటే సూచిస్తున్నాను. ఈరోజు 20,000 ఉద్యోగాలు ప్రభుత్వంలో కల్పించడానికి. . .

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ నాయకుడు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు. ఈ దశలో సభకు అంతరాయం కల్గింది)

ఈ బడ్జెట్‌లో దానికి సంబంధించి ఒక కార్యాచరణ ప్రకటించడమనేది చాలా ఆహ్వానించదగ్గ విషయం. ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న నిరుద్యోగుల తరఫున మీ ద్వారా గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు పాదయాత్ర సందర్భంగా వేలాదిమంది నిరుద్యోగులు ఆయన దగ్గరికి వచ్చి 10 సంవత్సరాల దగాకోరు ప్రభుత్వంలో తీవ్రమైన అన్యాయానికి మేము గురయ్యామని, ఉద్యోగాలిస్తామని మమ్ములను అడుగడుగునా మోసం చేశారు. ఆ ఉద్యోగాలు రాలేక మేము ఇబ్బంది పడుతున్నామని చెప్పిన సందర్భంలో 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల దాకా వయోపరిమితిని సడలించిన విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇప్పుడు కూడా చాలామంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి దయచేసి వయోపరిమితి 44, 45 సంవత్సరాల దాకా ఎద్దైనా అవకాశం ఉంటే ఈ ఉద్యోగ ప్రకటనలో వారికి కూడా అవకాశం ఇస్తే కనీసం ఈ నోటిఫికేషన్ వరకైనా 45 సంవత్సరాల వయోపరిమితి నిరుద్యోగులకు ఇస్తే వేలాదిమంది నిరుద్యోగులు అవకాశాలు పొందేదానికి వీలు కలుగుతుందనే విషయాన్ని మీ అందరికీ నేను మనవిచేస్తున్నాను.

ఒక అద్భుతమైన నగరాన్ని 'అమరావతి' నగరం అనేది ఒక సైన్స్ సిటీ నిర్మాణం జరగబోతున్నది. అలాగే ప్రపంచంలోనే ఒక ఆదర్శవంతమైన రాజధాని నిర్మాణం జరుగుతోంది. దానిని హర్షించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అడుగడుగున అభివృద్ధికి అడ్డుపడటం మానేసి, ఈ రాష్ట్రంలో బలహీనవర్గాల సంక్షేమానికి జరుగుతున్న కృషిని అభినందించలేని గొప్ప మనస్సు మీకు (ప్రతిపక్షంను ఉద్దేశించి) లేకపోయినా, సహకరించే మంచి మనస్సు మీకు లేకపోయినా, బలహీనవర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి జరుగుతున్న కార్యక్రమాలకు అడ్డుపడకండని కోరుతున్నాను.

అట్లాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రమైన ఇబ్బందులలో ఉంది. ఎక్కడో ప్రపంచంలో ఏదేశంలోనున్నా తెలుగువాడు నా రాష్ట్రం బాగుపడాలని ప్రగాఢంగా కోరుకుంటున్నాడు. ఈ రాష్ట్రంలో బ్రతుకుతున్న మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చిన మనం, ఆ అవకాశాన్ని ఏ మేరకు ఉపయోగించుకుంటున్నామో ఒక్కసారి మీరందరినీ ఆత్మపరిశీలన చేసుకోమని నేను మీ ద్వారా వాళ్లకు (ప్రతిపక్షంను ఉద్దేశించి) విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే కష్టకాలంలో ఉన్నప్పుడు అందరూ కూడా ఐకమత్యంగా ముందుకు పోతుంటారు. కౌరవ, పాండవుల విషయంలో ఎవరైనా మామీదకు వస్తే మేము 105 మంది అని చెప్పుకుంటారని పెద్దలు చెబుతుంటే విన్నాం. అలాగే ప్రక్క రాష్ట్రంకు వెళితే ఎవరైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చామంటే మీరు తెలుగువాళ్లా,, చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో ఉన్న వాళ్లా అని అడుగుతారు తప్ప, మీరు తెలుగుదేశం పార్టీ వాళ్లా,, వైఎస్సార్‌సీపీ వాళ్లా,, బీజేపీ వాళ్లా అని అడగరు. అది తెలుగువాళ్లకు ఉన్న గౌరవం, అభిమానం. ప్రక్క రాష్ట్రంలోనే కాదు ప్రపంచదేశాల్లో చంద్రబాబు నాయుడు గారికి విశేషమైన గౌరవమర్యాదలు ఉన్నాయి. అట్లాగే ఆయన నాయకత్వం పట్ల అనేకమంది ప్రగాఢమైన నమ్మకంతో, విశ్వాసంతో ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. దయచేసి వాటికి సహకరించండి. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అభివృద్ధిలో మీవంతు పాత్ర మీరు పోషిస్తే ప్రజలు మిమ్ములను ఆదరిస్తారు. ఒక నిర్మాణాత్మకమైన ప్రతిపక్షపార్టీ సభ్యులుగా మిమ్ములను ప్రజలు గుర్తిస్తారు తప్ప అభివృద్ధిని అడ్డుకుంటే, అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తే ప్రజలలో మరింత చులకన కావడం తప్ప ప్రజలకు దగ్గరయ్యే సమస్యేలేదు. దయచేసి ఈ వాస్తవాన్ని ఇప్పటికైనా గ్రహించడం మంచిదని తెలియజేస్తున్నాను.

ఆర్థిక శాఖామంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెకు ఏవోసాంకేతిక కారణాలు చూపించి public deposits ఎందుకు వాడుకుంటున్నారని, FRBM నిబంధనలనుఎందుకు ఉల్లంఘిస్తున్నారని ఈయనే (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) పెద్ద కాగ్ అయినట్లు మాట్లాడుతున్నారు. ఇవన్నీ కూడా Cheques and balances కు సంబంధించిన అంశాలు. Government లో సవాలక్ష ఉంటాయి. వాటన్నింటినీ ప్రభుత్వం చెక్ చేసుకుంటూ ఉంటుంది. కేంద్రం నుంచి తగిన అనుమతులు తీసుకుంటూ ఉంటారు. Public Deposits వాడుకుంటూ ఉంటారు

exchequer నుంచి వాడుకుని తిరిగి వాటిని కడుతూ ఉంటారు. ఇదంతా కూడా రొటీన్‌గా జరిగే ప్రక్రియ. వేల కోట్ల రూపాయలను మూడు రోజులో ఎలా ఖర్చుచేశారు ఇవన్నీ కూడా అసంబద్ధమైన మాటలు. అకారణంగా ప్రభుత్వంపై నిందలు వేసే మాటలు తప్ప, ఇవి వాదనలకు నిలబడే మాటలు కాదు.

సాంకేతికమైన కారణాలు చూపించి, అసత్యాలు వల్లేవేసి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనుకోవడం మంచిది కాదు. ఈ రాష్ట్రంలో మీరు (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) కూడా భాగస్వాములు. మీకు ఓట్లు వేసిన లక్షలాదిమంది ఈ రాష్ట్రంలో భాగస్వాములు. వారందరు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అద్భుతంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారు. మీరొక్కరే 30 మంది, 50 మంది అభివృద్ధికి అడ్డుపడినంత మాత్రాన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, తెలుగుదేశం ప్రభుత్వానికి ఏమీ కాదు. మీరు సృష్టించే అడ్డంకులను ఎదిరించే శక్తి ఈ ప్రభుత్వానికి ఉంది. అడ్డంకులను సృష్టించి అభాసుపాలు అవుతారా, అభివృద్ధిలో భాగస్వాములై ప్రజల అభిమానం పొందడానికి ప్రయత్నం చేస్తారా ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులకు గుర్తుచేస్తూ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను సంపూర్ణంగా సమర్థిస్తూ, దయచేసి పెద్ద మనస్సుతో సహరించమని ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ మీ అందరి దగ్గర సెలవుతీసుకుంటున్నాను. జైహింద్.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): రెండు, మూడు నిమిషాలు మాత్రమే మాట్లాడతాను అధ్యక్షా. గౌరవ ఆర్థిక శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సర్వదా ఆమోదయోగ్యమైనది.

అట్లాగే వివిధ రంగాలకు వస్తే సంక్షేమానికి కూడా పెద్దపీట వేయడం మాత్రం వాస్తవం. ఇరిగేషన్ ప్రాజెక్టులపై చర్చలు వస్తున్నాయి. భారతీయ జనాతా పార్టీ తరఫున నేను ఉన్నాను కాబట్టి ప్రజలకందరికీ, ఈ సభలో ఉన్న వారందరికీ కూడా ఒక క్లారిటీ ఇవ్వాల్సిన బాధ్యత నాపై ఉంది.

పోలవరం ప్రాజెక్ట్, ఏదైతే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి lifeline project గా ఉందో దానిని మార్చి 2019 లోపల పూర్తి చేస్తామని ఒక మంచి కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం. తప్పనిసరిగా భారతీయ జనాతా పార్టీ, కేంద్రంలోనున్న ప్రధానమంత్రి మోదీ గారి కోఆపరేషన్ ఉంటుందని మీ ద్వారా నేను తెలియజేసుకుంటున్నాను.

అట్లాగే కేంద్రం నుంచి ప్రజలకు చాలా చాలా ఉపయోగపడే లబ్ధిపడే కేంద్ర పథకాలు కూడా ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది.

**3.40PM (38)**

కేంద్రప్రభుత్వం ఇచ్చే పథకాలు రాష్ట్ర ప్రజలందరికీ కూడా చేరవెయ్యడంలో కొంత జాప్యం జరుగుతోందనే భావన మాత్రం ఉంది. ఉదాహరణగా మీరు చూస్తే సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతున్నాను. రూ.12కే ఇన్స్యూరెన్స్ స్కీమ్ ప్రపంచంలో ఎక్కడా కూడా లేదు. ఇంత తక్కువ అమౌంట్‌కి ఇంత అద్భుతమైన స్కీమ్ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీగారు ప్రవేశపెట్టడం జరిగింది. ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు ఇవ్వడం జరుగుతుంది. అట్లాగే జన్‌ధన్ అకౌంట్ కూడా ఓపెన్ చేసిన తరువాత ఎవరైనా ప్రమాదంలో మరణించినప్పటికీ వారికి కూడా యాక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ వస్తుంది. ఇది ఆంధ్రరాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా కేంద్రప్రభుత్వం పెట్టిన ఇలాంటి పథకాలని పబ్లిక్‌లోకి తీసుకువెళ్లడం లేదని ఒక చిన్న అపవాదు ఉంది. అది ఈరాష్ట్రం గురించి నేను మాట్లడట్లేదు. టోటల్ ఓవరాల్‌గా. ఎందుకంటే కేంద్రప్రభుత్వం పెట్టిన ప్రయోజనాలు, అన్నీ పథకాలు కూడా ఇక్కడ మా నియోజకవర్గంలో అందరికీ తెలుస్తున్నాయి. బయట నియోజకవర్గాలలో కొన్నిచోట్ల ఎవరికీ తెలియడం లేదు. ఇక్కడ కావల్సింది, మనం పొలిటిక్స్ చెయ్యడం అవసరం లేదు. ప్రతీ ఒక్కరికీ కూడా ఆంధ్రరాష్ట్ర ప్రజలకి, ఇతర రాష్ట్రాలలో ఉన్న ప్రజలకి కూడా మనం కేంద్ర ప్రభుత్వం దగ్గరనుంచి వచ్చిన పథకాలని అమలు చేసేటట్టు, మంచి ప్రచారమిచ్చేటట్టు అది పేరు ఏపేరు మార్చి చేశారనేది సపరేట్ ఇష్యూ అయినప్పటికీ, రాష్ట్ర ప్రజలకి మాత్రం ప్రయోజనం చేకూర్చడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో మరియొకసారి చాలా జాగ్రత్తగా, కేర్‌ఫుల్‌గా ప్రజలలోకి తీసుకువెళ్లవలసిన అవసరం ఉందని మీద్వారా అందరికీ నేను తెలియజేసుకుంటున్నాను.

MR.SPEAKER: Minister for Finance.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవసభ్యులు ముగ్గురు మాట్లాడారు. ముగ్గురిలో Appropriation Bill గురించి ఇద్దరు సపోర్ట్ చేశారు. ఒకరు అపోజ్ చేశారు. అపోజ్ చేసిన సభ్యులు మాట్లాడుతూ చివరలో డివిజన్ పెట్టాలని అడిగారు. డివిజన్ గురించి, డివిజన్ ప్రొవిజన్స్ గురించి అన్నీ లాస్ట్‌లో చెబుతాను. ముందు Appropriation Bill చూస్తే, ఓవరాల్‌గా డిమాండ్స్‌పైన డిస్కషన్ అయ్యింది. బడ్జెట్‌మీద కూడా డిటైల్డ్ డిస్కషన్ అయ్యింది. బడ్జెట్‌మీద ప్రతిపక్షసభ్యులు కూడా మాట్లాడారు. కాకపోతే నేను రిప్లై ఇచ్చినపుడు మాత్రం వాళ్లు బాయ్‌కాట్ చేశారు. అంచేత రిప్లై అంతా కూడా వాళ్లకి తెలియకపోవచ్చు. కానీ తెలుసుకోవల్సినటువంటి బాధ్యత కూడా వాళ్లకి ఉంటుంది. Through papers కానీ మరొకవిధంగా కానీ. ఎందుచేతంటే ఈ Appropriation Bill పెట్టినప్పుడు ఒకవేళ

డిమాండ్స్‌పైన డిటైల్డ్ డిస్కషన్ జరగకపోయినా, బడ్జెట్‌పైన ఏదైనా సందర్భంలో డిస్కషన్ జరగకపోయినప్పటికీ కూడా appropriation మీద డిటైల్డ్ డిస్కషన్ జరిగితే దానిని మనం appreciate చెయ్యవచ్చు. ఈసారి తమరు పూర్తిగా టైమ్ ఇచ్చి డిమాండ్స్ అన్నీ కూడా డిస్కస్ చేసి, రిప్లైస్ ఇచ్చిన తరువాత డిమాండ్స్‌ని కూడా పాస్ చేశారు. అదేవిధంగా సభ్యులందరూ కలిపి దాదాపు 158 కట్‌మోషన్స్ మూవ్ చేశారు. 158 కట్‌మోషన్స్‌పై కూడా సహజంగా voice vote పెట్టారు. అవి కూడా negitivate అయిపోయాయి. బడ్జెట్లో ఒక process నడుస్తుంది. ఈ process సక్రమంగా జరిగింది. ఇప్పుడు Appropriation Bill వచ్చింది. Appropriation Bill మీద ఇందాక నేను చదివిన ప్రొవిజన్ ప్రకారం 158 (3) & (4) ప్రకారం very specific issues ఏమైనా ఉంటే వాటికి సభ్యులు అడగవచ్చు, వాటిని సమాధానం చెప్పవలసిన బాధ్యత కూడా నామీద ఉంది.

మొదట చూసినట్లైతే 2015-16బడ్జెట్ దీనికి ఎందుకు కాగ్ రిపోర్ట్స్ పెట్టలేదనేటటువంటిది ఒక పాయింట్ రైజ్ చేశారు. It is relating to the Finance Department and Appropriation. మన అకౌంట్స్, ఎక్స్‌పెండీచర్ అంతా చూపించవలసింది ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్. దానికి కాగ్ రిపోర్టు వచ్చిన వెంటనే పెట్టడం అనేటటువంటిది సంప్రదాయం. రాజ్యాంగం ప్రకారం, అదేవిధంగా రూల్స్ ప్రకారం కూడా మనం పెట్టాలి. ఇప్పటికీ నేను సంతకాలు పెట్టినవి, ఈరోజు ప్రవేశపెట్టినవి అన్నీ కూడా 2014-15 సంవత్సరంవి వచ్చాయి. వచ్చినవన్నీ కూడా ప్లేస్ చేశాం. కాగ్ దగ్గరనుంచి ఇంకా రావలసినటువంటి అవసరం ఉంది. అవన్నీ వచ్చిన తరువాత మళ్లీ శాసనసభలోనే పెడతాం. ఎప్పుడైనా చూసుకోవచ్చు. దీంట్లో ఏదో గౌరవసభ్యులు దాచేసుకున్నారు అన్నట్టుగా మాట్లాడారు. దాచేసుకోవడానికి రిసీట్స్ కానీ అకౌంట్ ఎక్స్‌పెండీచర్ డిటైల్స్ కానీ అన్నీ కూడా కాగ్ reconcile చేస్తారు. వాళ్లు ఆడిట్ చేస్తారు. ఆడిట్ చేసిన తరువాత, reconciliation అయిన తరువాత ప్రభుత్వానికిస్తారు. ప్రభుత్వం ముందు పెడతాం. అప్పుడు అబ్జెక్షన్ ఏమైనా ఉంటే మీరు చూసుకుని రైజ్ చేసినట్లైతే ultimate గా అవన్నీ కూడా PAC కి వెళతాయి this is a procedure. మాకు ఇంకా అక్కడ నుంచి 2015-16 నుంచి ఇంకా రావలసి ఉంది. రాగానే శాసనసభలో ప్రవేశపెట్టేటటువంటి సంప్రదాయం ఉంది ఆ విధంగా ప్రవేశపెడతాం. వారు చెప్పినటువంటి మరో ముఖ్యమైన ఇష్యూ జి.ఎస్.డి.పిలో మూడు శాతం ఫిజికల్ డెఫిసిట్ ఉండవలసింది ఎఫ్.ఆర్.బి.ఎమ్. యాక్ట్ ప్రకారం అయితే అని 7శాతం వరకూ వెళ్లిందని అంటున్నారు. ఇక్కడ కన్ఫ్యూజన్ ఉంది. ఇప్పటివరకూ కంబైన్డ్ స్టేట్. ఇప్పుడు బైఫర్‌కేషన్ అయిన స్టేట్. ఇందాక నా బడ్జెట్ స్పీచ్‌లో కూడా చెప్పాను. I think rough గా 2.7శాతం ఉంది. 3శాతం ఉండాలి. Below 3 శాతం ఉన్నాం. కాకపోతే 3శాతం అవ్వచ్చు. 3శాతం క్రాస్ అయ్యే సందర్భాలు వస్తే, క్రాస్ అవుతుంది. ఈ phenomena ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కటే కాదు. భారతదేశ వ్యాప్తంగా ఈనాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లకి ఎఫ్.ఆర్.బి.ఎమ్.యాక్ట్ ఉంది. వాళ్లు కూడా క్రాస్ అయ్యే పరిస్థితి ఉంది. వాళ్లు అమెండ్ చేసుకుంటున్నారు. మిగతా స్టేట్స్ లాగే మన స్టేట్స్ కూడా

అడుగుతున్నాం. ఎందుచేతంటే ఉండేటటువంటి ఈ ఫైనాన్షియల్ క్రంచ్‌లో ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ చెయ్యడం కష్టం అవుతుంది కాబట్టి borrowings ఎక్కువ చేసుకోవాలి. 2015-16లో చూస్తే, borrowing capacity 17,000 plus ఏదో వాళ్లు గుర్తించారు. ఆర్.బి.ఐ. నుంచి కానీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి కానీ అంతవరకూ మేము borrow చేసుకోగలిగాం. అంతకంటె beyond చెయ్యడానికి లేదు. ఎందుచేతంటే from time to time year to year fixation అనేటటువంటిది జరుగుతూ ఉంటుంది. అందుచేత ఆ విధంగానే మేము 17,000 వరకూ కూడా చెయ్యగలిగాం. ఎఫ్.ఆర్.బి.ఎమ్. యాక్ట్ ప్రకారం ఈ సంవత్సరం 20,000పైచిలుకు borrowing limit ఫిక్స్ చేశారు. ఆ borrowing limit ప్రకారం మేము చేసుకోవడానికి అవకాశం ఉంది. అందుచేత ఒకొక్కసారి 1శాతం, 0.5శాతం exceed అయితే అవుతుంది. మీరు చెప్పినట్టుగా 7శాతం అట్లా వెళ్లదు. మీరు చెప్పింది కూడా కరెక్టు కాదు. It is not in accord ance with you ఎందుచేతంటే మేము ఒక రికార్డ్స్ పెట్టిన తరువాత ఇది అఫీషియల్ రికార్డ్స్. మీకు వేరే రికార్డ్స్ ఉంటే ఉండవచ్చు, but మీ records cannot be compared with official records. వచ్చినటువంటి అఫీషియల్ రికార్డ్స్ అన్నీ కూడా ఏదైతే CAG reconciliation అయి వస్తాయో అవన్నీ కూడా అకౌంట్స్ అయిన తరువాత వచ్చినటువంటి ఫిగర్స్. దాంట్లో ఎక్కడైనా అవకతవకలు ఉన్నాయనేటటువంటిది అడిగితే బాగుంటుంది కానీ ఈ ఫిగర్స్ ఎందుకు వచ్చాయి, ఇంత శాతం ఎందుకు ఉండాలి, ఇంత శాతమే ఉండాలి, ఈ యాక్ట్ ప్రకారం ఇలా ఉండాలని చెప్పడం కరెక్టు కాదు. రేపు కాగ్ రిపోర్టులు పెట్టినపుడు దాంట్లో ఎక్కడైనా తప్పులు మీరు ఐడెంటిఫై చేస్తే దానిమీద మీరు నిలదియ్యడానికి అవకాశం ఉంటుంది. 7శాతం అనేటటువంటిది కరెక్టు కాదు.

అదేవిధంగా ఇంకొకటి సి.ఎం.డ్యాష్‌బోర్డు గురించి చెప్పారు. అంటే రాని ఇష్యూస్ కాబట్టి I want to clarify it to the House also. సి.ఎం.డ్యాష్‌బోర్డుకి మాకు వచ్చేటటువంటి receipts కానీ, expenditure కానీ మూడు రకాలుగా వస్తాయి. ఒకటి మాకు డైరక్టరేట్ ఆఫ్ ట్రెజరీస్ నుంచి, రెండవది pay & accounts నుంచి వస్తాయి. మూడవది ఇంకొక సోర్స్ ద్వారా కూడా వస్తాయి. ఇట్లా receipts వస్తాయి. Expenditure వస్తుంది. ఫైనల్‌గా reconciliation CAG వాళ్లు చేస్తారు. reconciliation చేసిన తరువాత ఫిగర్ ఒకటి ఉంటుంది. అదేవిధంగా పే అండ్ అకౌంట్ వాళ్ల దగ్గర ఒక ఫిగర్ ఉంటుంది. వాళ్లు కొంతవరకూ చేస్తారు. అదేవిధంగా receipts concerned departments ఏదైతే Revenue earning departments ఉన్నాయో వాటి దగ్గర నుంచి వచ్చే ఫిగర్ ఒకలా ఉంటుంది. ఇవన్నీ కూడా ఫైనల్‌గా తేలిన తరువాత ఏది కరెక్టా అని దాంట్లో కొన్ని కొన్ని తేడాలు ఉంటాయి. ఒకొక్కదగ్గర రూ.100కోట్లో రూ.1000కోట్లో రూ.300కోట్లు అట్లా difference ఉంటుంది. ఫైనల్‌గా reconciliation అయిన తరువాత ఫైనల్ ఫిగర్ వస్తుంది. అది మేము పబ్లిష్ చేస్తాం. అదేవిధంగా మీరు ఈరోజున చూస్తే ఫిజికల్ ఫ్రేమ్ వర్క్ మీ ముందు పెట్టాం. దాంట్లో మొత్తం అన్నీ కూడా క్లియర్‌గా ఉంటాయి. అందుచేత ప్రతీ క్వార్టర్ కూడా ఫిజికల్ ఫ్రేమ్ వర్క్ మన

హౌస్‌లో పెడుతున్నాం. half-yearly పెడతాం. ఫైనల్ ఇయర్‌కి పెడతాం. అందుచేత as per the FRBM Act ఇవన్నీ కూడా ఇన్ఫర్మేషన్ హౌస్‌కి ఇవ్వాలి. హౌస్‌కి ఇచ్చినటువంటి ఇన్ఫర్మేషన్ మీరు తీసుకోవాలి తప్ప మనకి ఎవరు పడితే వాళ్లు లెక్కలు వేసుకుంటే  కరెక్టు కాదు. అందుచేత మూడు రకాలైనటువంటి ఛానల్స్ ఉన్నాయి కాబట్టి ఆ ఛానల్స్ ప్రకారంగా వచ్చింది. ఫైనల్‌గా reconciliation CAG వాళ్లు చేస్తారు కాబట్టి దానిని మేము మీకు పబ్లిష్ చేసేటటువంటి సందర్భం ఉంటుందని కూడా గౌరవసభ్యులకి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇక  ప్రధానంగా పి.డి అకౌంట్ గురించి చెప్పారు. It is a usual process. దీనిగురించి పెద్ద సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు.  యెస్ పి.డి.అకౌంట్ నుంచి రూ.20వేలు కాకపోతే రూ.30వేలు ఖర్చుపెడతాం. ఇది క్యాష్ అడ్జెస్ట్‌మెంట్. క్యాష్‌ని ఏవిధంగా మేనేజ్ చెయ్యాలనేటటువంటిది.

**3.50PM (39)**

మేము అందుకనే మొదటి నుంచి చెబుతున్నాం. 16,17వేల కోట్లరూపాయలకు రెవిన్యూ డెఫిసిట్ ఉంది. దానిని ఎట్లా fill up చేయాలని మొదటి నుంచి అడిషనల్‌గా rough గా 17వేల కోట్ల రూపాయలు అడిషనల్ బడ్జెట్‌కింద  అదనంగా ఖర్చు పెట్టాం. ఆ ఖర్చుపెట్టింది కూడా రావలసి ఉంటుంది. ఒకవైపు రెవిన్యూస్ దాదాపు 5వేల కోట్ల రూపాయలు మైనస్ వచ్చాయి. వచ్చిన తరువాత కొంత క్యాష్ adjustment లో ఈ క్యాష్ crunch ఎప్పుడైతే ఉందో క్యాష్ మెనేజ్‌మెంట్‌లో కొంతవరకు  గవర్నమెంట్ నుంచి వెళ్లిన PD account.  PD account లో నుంచి తీసుకుంటాం.  మళ్లీ దాంట్లో పెడతాం. ఏవిధంగా ways and means కి వెళతామో,  OD కి వెళ్లతామో అట్లాగే PD account లో కూడా రెడీగా అమౌంట్ ఉంటుంది కాబట్టి అంచేత వాళ్లకు అవసరమైతే interest కూడా pay చేయడం జరుగుతుంది. వాళ్ల అమౌంట్ వాళ్లకు వెళుతుంది. క్యాష్ మెనేజ్‌మెంట్‌లో జరిగే ఒక కార్యక్రమం, ఒక  ఫైనాన్షియల్ సిస్టమ్ తప్ప it is not a crime అని కూడా  గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా రుణమాఫీ గురించి గౌరవ మంత్రిగారు చెప్పారు. Concerned Departments గురించి కూడా చెప్పడం జరిగింది. మెయిన్ ఇష్యూ, పోలవరం గురించి చెప్పారు. పోలవరం గురించి కూడా concerned Minister garu రిప్లై చెప్పడం కూడా జరిగింది. అదేవిధంగా హౌసింగ్ గురించి చెప్పారు. దాదాపు వెయ్యికోట్ల రూపాయల  పైచిలుకు కేటాయించారు. రిక్వైర్‌మెంట్ చాలా ఉంది. చాలా హౌస్‌లు చేపడుతారు. అవును అందుకనే ప్రభుత్వం 2లక్షల ఇళ్లు రూరల్ ఏరియాలో కట్టాలని, ఒక్కొక్క నియోజకవర్గంలో 1250ఇళ్లు కట్టాలనేటువంటిది ప్రభుత్వం యొక్క ఆలోచన. ఆవిధంగానే శాంక్షన్ ఇచ్చాం. ఇది కాకుండా అర్బన్  ఏరియాలో దాదాపు 1,50,000ఇళ్లు 90,000 వరకు కూడా అర్బన్ ఏరియాలో కూడా కడుతున్నాం. దీనికి కావలసిన అమౌంట్ మొత్తం అంతా హౌసింగ్ తీసుకొని పెడితే మిగతా

డిపార్ట్‌మెంట్లు కూడా పెడితే... అంచేత దీంట్లో రెండు రకాల సిస్టమ్‌లు ఉంటాయి. ఒకటి కావలసిన ఫండ్స్ అంతా కూడా పెట్టడం ఒక సిస్టమ్. రెండవది కొంతవరకు పెట్టడం ఒక సిస్టమ్. మూడవది token grant గా పెట్టడం ఒకటి token grant గా 5రూపాయలు పెట్టామంటే దానికి ఎప్పుడన్నా ఏదో విధంగా రెవిన్యూలు వచ్చినప్పుడు దానికి అలాట్‌మెంట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ ఈ మూడు లేకపోతే సప్లమెంటరీ గ్రాంట్‌లకు వెళ్లతాం. ఆ సప్లమెంటరీ గ్రాంట్‌లు కూడా నిన్ననే పెట్టడం జరిగింది దాదాపు 21వేల కోట్ల రూపాయల పైచిలుకు సప్లమెంటరీ గ్రాంట్‌లు ఈ హౌస్ శాంక్షన్ చేసిన సంగతి గౌరవ సభ్యులకు తెలిసినదే. అంచేత, ఇది ఫైనాన్షియల్ ప్రొసీజర్ తప్ప ఇదేమి irregular procedure కాదు. ఆవిధంగా మేము చేసినటువంటిది హౌసింగ్‌కు 1100కోట్ల రూపాయలు పైచిలుకు ఎంత అయితే పెట్టామో ఈనాడు Hudco కు లోన్ పెడుతున్నాం. already we permitted the housing Department to take loan from Hudco roughly 9000 plus ఎంతో వాళ్లు తీసుకుంటామని అన్నారు. వాళ్లకు గ్యారంటీ కూడా ఇస్తామని అన్నాం. ఈడబ్బులన్నింటితో కూడా ఈ హౌసింగ్ పూర్తి చేయాలి. రేపు క్యాబినేట్ సబ్ కమిటీ కూడా ఈ హౌసింగ్ దాని మీద ఒకటి ఉంది. దానిని కూడా ఫైనలైజ్ చేస్తున్నాం. అంచేత, మోడల్ ఫైనలైజ్ చేశాం. క్యాబినేట్ శాంక్షన్ ఇచ్చింది. బడ్జెట్‌లో కొంతవరకు పెట్టాం. Hudco ను approach అవుతున్నాం. ఏవైతే పేదవాళ్లకు హౌస్‌లు ఇస్తున్నామో అవన్నీ కూడా పక్కగా ఉండాలని, ఎవరైతే ఒక ఇంట్లో సంతోషంగా జీవిస్తున్నాం. అదేవిధంగా వాళ్లు టూ బెడ్‌రూం అపార్ట్‌మెంట్‌లో అదేవిధంగా వాళ్లకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ఇంతకుముందు లాగా కాకుండా ఒక బ్రహ్మాండమైన neat గా హౌస్ కట్టడానికి మనకు ఆ మోడల్ సెలెక్టు చేయడంలో కొంత ఆలస్యం అయ్యింది. అలాగే హూద్ హూద్ లో 10వేల ఇళ్లు శాంక్షన్ చేశాం. ఆ పదివేల ఇళ్లు కూడా హూద్ హూద్ లో affect అయ్యాయో వాళ్లు ఆల్‌రెడీ మొదలు పెట్టారు. ఇవి కూడా త్వరలోనే మొదలు పెడతారు. అదేవిధంగా అందరి ఎమ్మెల్యేల దగ్గర నుంచి ఇంకొక డిమాండ్ కూడా ఉంది.పాత హౌస్‌లు ఏవైతే ఉన్నాయో వాటికి డబ్బులు ఇవ్వమన్నారు. పాత హౌస్‌లు అయితే కొంత ఇబ్బంది వస్తుంది. కొన్ని శాంక్షన్ ఉండి ఇచ్చారు. కొన్ని శాంక్షన్ లేకుండా కట్టుకొన్నారు. అయినప్పటికీ కూడా Government has taken a decision. Lintel l level వరకు వచ్చినవి ఏవైతే ఉన్నాయో వాటికి 350కోట్ల రూపాయలు వాళ్ల దగ్గర ఉంటే, వాళ్లను ఇమ్మిడియట్‌గా పూర్తి చేయమన్నాం. మిగతావి ఏవైనా ఉంటే క్యాబినెట్ లెవల్‌లో ఆలోచించి తరువాత దాని మీద నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అది హౌసింగ్‌కి సంబంధించినంతవరకు.

ఇంకొకటి 13వ ఫైనాన్స్ కమీషన్ గురించి చెప్పారు. పదమూడవ ఫైనాన్స్‌కమీషన్‌కింద మేము వచ్చినంతవరకు డబ్బులు రాలేదు. ఎంచేత అంటే లోకల్ బాడీలకు ఎలక్షన్ అవ్వలేదనే ఉద్దేశంతో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్టాప్ చేశారు. దాదాపు చాలా అమౌంట్ అగిపోయింది. అంచేత, తరువాత ఎలక్షన్ పెట్టారు. మేము వచ్చిన తరువాత releases అన్ని వచ్చాయి. ఎంత release వచ్చినాయో అంతా కూడా లోకల్ బాడీలకు release చేయడం జరిగింది. అంచేత

లోకల్ బాడీలకు కొన్ని గైడ్‌లైన్స్ వెళ్లాయి. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం సిమెంట్ రోడ్లు వేయడం గానీ, ఇవి గానీ వాళ్లు అంతా చేస్తున్నారు. వాళ్లందరి ఇన్వాల్వ్‌మెంట్ కూడా ఉంది. అదేవిధంగా జన్మభూమి ఇన్వాల్వ్‌మెంట్ ఉంది. లేదని మేము అనడం లేదు. అదేవిధంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఇన్వాల్వ్‌మెంట్‌తో ఆ ఊరికి కావలసినటువంటి స్మార్ట్ విలేజ్ తయారు చేయాలనేటువంటిది Sarpunch is also Member of the Janmabhumi committee.

(ఆసందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు.)

ఆయన మాట్లాడలేకపోతే మేము ఏమి చేయలేం. MPTC is also member of the Janmabhumi committee. అంచేత, don't make it controversy. మేము ఇచ్చింది specific గా ఇచ్చాం. అక్కడ చేయలేకపోతే వాళ్ల ఇబ్బంది గానీ, మా ఇబ్బంది కాదు. అంచేత ఏది ఏమైనప్పటికీ సర్పంచ్‌లు గానీ, ఎంపిటిసిలు గానీ 13వ ఫైనాన్స్ కమీషన్ కింద వచ్చిన అమౌంట్ అంతా కూడా release చేయడం జరిగింది. అదేవిధంగా 14వ ఫైనాన్స్ కమీషన్ అమౌంట్ కూడా వచ్చింది. దీంట్లో వచ్చినటువంటి Set back ఒకటి. 13వ ఫైనాన్స్ కమీషన్ వరకు మండలాలకు, జిల్లా పరిషత్తులకు వెళ్లేది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ మార్చి వేసి డైరెక్టుగా పంచాయతీలకు ఇస్తున్నారు. ఇప్పుడు మండలాల్లో, జిల్లా పరిషత్తుల్లో చేపట్టిన వర్క్‌లు మధ్యలోనే ఆగిపోయాయి. వీటి గురించి ఏమి చేయాలని ప్రభుత్వం కూడా ఆలోచిస్తుంది. ఎందుకంటే, జిల్లా పరిషత్తులకు, మండలాలకు ఫైనాన్షియల్ సపోర్టు కావాలి. వీటి గురించి కూడా ఆలోచిస్తున్నాం. ఒకవైపు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రిప్రజెంట్ చేయాలని ప్రభుత్వం యొక్క ఆలోచన అని మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా చీఫ్‌విప్ గారు ఎంప్లాయిమెంట్‌కు వయోపరిమితి 45 సంవత్సరాలు కావాలని కూడా చెప్పారు. నా స్పీచ్‌ల్లోనే చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. క్యాబినేట్‌లో మొన్న ఒకసారి డిస్కస్ జరిగింది. దాని డిటేయిల్స్ అన్ని కూడా అడిగాం. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని vacancies ఉన్నాయని అడిగాం. దాని మీద దాదాపు 20,000 Group–I, Group–II మిగతా ఏ సెక్షన్‌లో ఏది బాగుంటాయనేది దాని నోటిఫికేషన్ త్వరలోనే ఇవ్వబోతున్నాం. గవర్నమెంట్‌లో కొన్ని వేల vacancies ఉన్నాయి లేవని అనడం లేదు. ఇప్పటికే దాదాపు మనకు వచ్చే రెవిన్యూలన్ని కూడా శాలరీలు, పెన్షన్‌లకు పోతున్నటివంటి సందర్భాల్లో మొత్తం అంతా ఉన్న ఖాళీలు కూడా we can't fill up. దీంట్లో ఏమి సెకండ్ thought లేదు. నేను మొన్న బడ్జెట్ స్పీచ్‌లో చెబితే కొన్ని పేపర్లలో డిఫరెంట్‌గా రాశారు. అంచేత, ఎక్కడైతే need base ఉందో ఒక need base కింద దాని దగ్గర గవర్నమెంట్ రిక్రూట్ చేస్తుంది. ఎంప్లాయిమెంట్ అంతా చేస్తున్నాం. ఆవిధంగా 20,000 పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని చాలా స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. ఇదికాకుండా ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ గనుక వస్తే కొన్ని లక్షల ఉద్యోగాలు కూడా వస్తాయని మార్నింగ్‌కూడా నేను answer చెప్పడం జరిగింది. అవన్నీ కూడా ప్రయత్నాలు

చేస్తున్నాం. అవన్నీ కూడా ఇన్వెస్ట్‌మెంట్స్ కొత్త స్టేట్‌లో కూడా వస్తే లక్షల ఉద్యోగాలు రావడానికి అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని ఉద్యోగాలు వచ్చాయి. అంచేత ప్రైవేట్ సెక్టార్‌లో కొన్ని ఉద్యోగాలు, అదేవిధంగా ప్రభుత్వంలో కొన్ని ఉద్యోగాలు వచ్చినట్లయితే ఈ unemployment youth policy కూడా తయారు అవుతుంది. Last time కూడా చెప్పాను. ఎందుచేత అంటే దాంట్లో దాదాపు ఎప్పుడూ లేనట్టుగా ఏ సంవత్సరం కూడా లేదు. ఈ సంవత్సరం యూత్ సర్వీసులు గానీ, అదేవిధంగా స్టేడియంకి గానీ, యూత్ సర్వీసులకు అన్ని కలిపి ఈ సంవత్సరం 888కోట్ల రూపాయలు ఈనాడు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం బాగా ఇంపార్టెన్స్ ఇస్తున్నాం. నేషనల్ గేమ్స్ కూడా 2018లోగానీ 2019లోగానీ రావడానికి అవకాశం ఉంది. అది కూడా తీసుకున్నాం. అక్కడ కూడా చేయాలని తీసుకున్నాం. ఆరోజున కూడా నేషనల్ స్పోర్ట్ చేయడం జరిగింది. ఇండియా ఆఫ్రో ఇక్కడ కూడా చేశాం. ఆతరువాత స్పోర్ట్ encourage, youth services కి కావలసినటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎంప్లాయ్‌మెంట్ అదేవిధంగా యూత్ పాలసీ కూడా తయారు అవుతుంది. ఆ యూత్ పాలసీ తయారు అయిన వెంటనే 888కోట్ల రూపాయలు చాలకపోయినట్లయితే ఏదో లాగా adjust చేసి రెవిన్యూలు కనుక పెరిగితే మళ్లీ యూత్ పాలసీకి ఎక్కువ ఇవ్వడానికి అవకాశం ఉందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా మా చీఫ్ విప్ గారు 45 సంవత్సరాలు age relaxation ఇవ్వమన్నారు. చాలా సందర్భాల్లో ఇస్తూనే ఉన్నారు. ఎప్పుడో 27 సంవత్సరాలు ఉండేది దాదాపు ఇప్పుడు 34 సంవత్సరాలకు age relaxation పెంచారు. మరి డిమాండ్ వస్తునే ఉంది. విప్ గారు కూడా నాకు పర్సనల్‌గా కూడా చెప్పారు. 45సంవత్సరాలు age relaxation ఇస్తే చాలా మందికి ఈ రిక్రూట్‌మెంట్‌కు అవకాశం వస్తుందని, తప్పకుండా అది కూడా పరిశీలిస్తాం. (చప్పట్లు).

ముఖ్యంగా ప్రభుత్వం యొక్క ఈ సంవత్సరం 2015-16 performance చూస్తే సభ్యులు మెచ్చుకోవాలి. ఎందుచేత అంటే, బహుశా గౌరవ సభ్యులు బడ్జెట్ మీద మాట్లాడారు. ఆయనకు కొంత అనుభవం ఉంది. అంచేత, పాత అకౌంట్‌లు కూడా తీసుకుంటే, ఏనాడు కూడా గత 25సంవత్సరాల నుంచి ఏనాడు కూడా ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఈ రాష్ట్రంలో 100శాతం ఖర్చు పెట్టలేదు. నేను కూడా ఇంతకు ముందు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నాను. ఏనాడు కూడా ఖర్చు పెట్టలేదు. ప్రతి సంవత్సరం Average మీద 15శాతం cut ఉండేది. అది మీ ప్రభుత్వంలోనే కాదు. మా ప్రభుత్వంలో కూడా ఉండేది. దాంట్లో ఏమి సెకండ్ ఆలోచన లేదు. అంచేత ఏ ప్రభుత్వమైనప్పటికీ cut ఉండేది. అదేవిధంగా చూస్తే రెవిన్యూ ఎక్స్‌పెండిచర్, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ విపరీతంగా పెరిగేది. ఈరోజు చూస్తే రెవిన్యూ రిసీట్స్ లేకపోయినప్పటికీ కూడా వేరే విధంగా సోర్సులు..., ఖర్చు పెట్టవలసిన inevitable expenditure ఉంది కాబట్టి, ఖర్చు పెడితే ఈరోజు నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించుకోగలిగాం.

**సా.4.00 (40)**

దాదాపు ఎనిమిది శాతం నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించుకోగలిగాం. అలా తగ్గించిన 8శాతాన్ని ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌కు డైవర్ట్ చేయగలిగాం . అందుచేత ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మీరు చూస్తే దాదాపు 16 శాతం పెరిగింది. కావాలంటే మీరు రికార్డులు చూసుకోండి. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెరగటమన్నది గతంలో ఎప్పుడూ లేదు. నేను అపొజిషన్‌లో ఉన్నప్పుడు కూడా అవన్నీ లెక్కలేసుకుంటూ ఎప్పుడూ పెరగలేదని మాట్లాడేవాళ్లం. ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో 2015-16లో ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెరిగింది. కేపిటల్ ఎక్స్‌పెండిచర్ పెరిగింది. ఇవి అభివృద్ధిలో రెఫ్లెక్ట్ అవుతాయి. అందుచేత ఈ ప్రభుత్వానికి అభివృద్ధి కాని, సంక్షేమం కాని చాలా ప్రాధాన్యమైన అంశాలన్న ఉద్దేశంతో ముందుకుపోతోంది. ఈనాడు దాదాపు రూ30 వేల కోట్లు పెన్షన్లకు, సంక్షేమ కార్యక్రమాలకు పేదవాళ్ల కోసం వెళ్తోంది. హౌసింగ్ కాకుండానే ఈ రూ.30 వేల కోట్లు పేదవాళ్లకు సబ్సిడీల రూపంలో వెళ్తోంది. అంత ఎమౌంట్ వెళ్తోంది. అయినప్పటికీ అభివృద్ధి కూడా ఎక్కడా ఆగలేదు. అందుచేత ముఖ్యమంత్రి గారు కన్వర్జెన్స్ ఆఫ్ వేరియస్ ఫండ్స్ గురించి ముందునుంచీ చెబుతున్నారు. ఈనాడు ఎస్‌డీఎఫ్ కాని, ఎన్‌ఆర్‌ఈజిఎస్ కాని స్టేట్ గవర్నమెంట్ ఫండ్స్ కాని సెంట్రల్ ఫండ్స్ కానీ మనం వీలైనంతవరకు కన్వర్జెన్స్ చేయగలిగితే దానికింద గ్రామాల్లో స్మార్ట్ విలేజెస్‌ను తయారు చేయటానికి, స్మార్ట్ వార్డ్స్‌ను తయారు చేయటానికి ఉపయోగపడుతుందన్న ఒక కన్‌స్ట్రక్టివ్ ప్లాన్‌తో ముందుకెళ్లటం వల్లే ఈ రోజు ప్లాన్ ఎక్స్‌పెండిచర్ 16 శాతం పెరిగింది. అదేవిధంగా మేం రూ.6 వేల కోట్ల పైచిలుకు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ పెడితే ఈ రోజున దాదాపు రూ.13వేల కోట్ల పైచిలుకు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ పెరిగింది. ఇది అభివృద్ధి కాదా అని నేను మిమ్మల్నడుగుతున్నాను. ఒకవైపు మేం రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌ను కొంతవరకు తగ్గించుకోగలిగాం. అదేవిధంగా నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించుకోగలిగాం. మిగిలిన సేవింగ్స్ అంతా అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఫిస్కల్ పెరామీటర్స్ మేం మెయిన్‌టెయిన్ చెయ్యగలిగేంతవరకు మెయిన్‌టెయిన్ చేస్తాం. ఈనాడు అప్పు తేవాలంటే రూ.20 వేల కోట్ల వరకు తేవాలి. డెట్ రేషియో టు జిఎస్‌డీపీ అది మెయిన్‌టెయిన్ చేయాలంటే దాదాపు 27 శాతం వరకు ఉండాలి. ఇప్పుడు 25 పైచిలుకు ఉంది. అదేవిధంగా మనకు ఇప్పటికీ రెవిన్యూ డెఫిసిట్ ఉంది. ఈ 2016-17లో కూడా దాదాపు రూ.4 వేల కోట్ల పైచిలుకు ఇంకా రెవిన్యూ డెఫిసిట్ ఉంది. 14వ ఆర్థిక సంఘం పీరియడ్ అయ్యేంతవరకు రెవిన్యూ డెఫిసిట్ ఉంటుందని 14వ ఆర్థిక సంఘంవారు కూడా చెప్పారు. అందుకనే మేం కేంద్రప్రభుత్వాన్ని కూడా వీలైనంత వరకు సహకారం చెయ్యమని అర్థిస్తున్నాం. 2014-15 లో ఉన్న రెవిన్యూ డెఫిసిట్‌నంతా సబ్‌స్టిట్యూట్ చేస్తామని చెప్పారు. అందుచేత అది కొంతవరకు వచ్చింది. ఇంకా మిగతాది ఇవ్వాలని అడుగుతున్నాం. ఇవ్వాళ కొంత రిలీజ్ చేశారు. రేపు కొంత రిలీజ్ చెయ్యవచ్చు. అల్టిమేట్‌గా 31వ తేది మార్చి వరకు స్టేట్ గవర్నమెంట్లు కాని కేంద్ర ప్రభుత్వం కాని అన్ని

గవర్నమెంట్లు రిలీజెస్ చేస్తాయి. మేం కూడా చేశాం. ఇందాక మనవాళ్లు మాట్లాడుతూ చెప్పారు. రుణమాఫీకి రూ.7,400 కోట్లు పైచిలుకు ఇప్పటికి రిలీజ్ చేశాం. ఈ సంవత్సర బడ్జెట్‌లో ఇంకా రూ.3 వేల కోట్లు పెట్టాం. అదేవిధంగా ఈ రోజే రూ.375 కోట్లు హార్టికల్చర్ రైతాంగానికి డెట్ రిలీఫ్ కింద ఇవ్వటం జరిగిందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఉన్నటువంటి దానిలో మేం వెసులుబాటు చూసుకొని ఇవ్వటం జరుగుతున్నది. హార్టికల్చర్ వాళ్లకు కూడా మేం డెట్ రిలీఫ్ ఇస్తున్నాం. వాస్తవానికి దానిపై మా హామీ లేదు. తరువాత వాళ్ల నుండి డిమాండ్ వచ్చినప్పుడు ఇస్తూ వున్నాం. ఈ రోజు వరకు వెయిట్ చేశాం. ఎందుచేతనంటే క్యాష్ అడ్జస్ట్‌మెంట్‌లో కొంత డిలే అవుతుంది. ఈ రోజున రూ.375 కోట్లు ఇచ్చాం. వాళ్ల లెక్కప్రకారం దగ్గరదగ్గర రూ.200 కోట్లు రావాలి. అది కూడా వెసులుబాటు జరిగినప్పుడు ఆ రూ. 200 కోట్లు కూడా వెంటనే రిలీజ్ చేయటానికి అన్ని ప్రయత్నాలు చేస్తామని కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇది ప్రభుత్వంలో వున్న ఫైనాన్సియల్ సిస్టం మరియు మేనేజ్‌మెంట్ సిస్టం. క్యాష్ మేనేజ్‌మెంట్‌లో కొంత లేట్ అయినప్పటికీ అందరినీ వీలైనంతవరకు శాటిస్ఫై చేస్తున్నాం. ఇంతకుముందు పొద్దున కూడా చెప్పాను. ఎస్‌డిఎఫ్ కింద సిఎమ్ గారు రూ.200 కోట్లు మాత్రమే ఇచ్చారు. మొత్తం రూ.500 కోట్లు ఎలాట్ చేశాం. ఇంకా రూ.300 కోట్లు ఉంది. అందరికీ ఇచ్చారు. మీ మెంబర్స్‌కి కూడా ఒకరిద్దరికి ఇచ్చారు. సొసైటీస్‌కు కూడా ఇచ్చారు. ఇవన్నీ కూడా జరిగాయి. (మాకు రాలేదు సార్ అని కొంతమంది వైసీపీ సభ్యులన్నారు.) రాకపోతే మీరడగలేదేమో ! ప్రొద్దున్నే చెప్పాను. ఆడగందే అమ్మైనా పెట్టదని. మీరు అడిగివుంటే పెట్టేవారేమో. మీరడగలేదు. అడగలేదంటే అది మీ తప్పు. మా తప్పు కాదు. వాళ్ల సభ్యులకు పది మందికిచ్చారని, లిస్ట్‌లో వెరిఫై చేస్తే తెలుస్తుందని మా మంత్రి గారు చెబుతున్నారు. (వైసీపీ సభ్యులచే అభ్యంతరాలు) అరకు ఎమ్మెల్యే పేరుంది లిస్టులో. మీ పేరుంది లిస్టులో. మీకూ వస్తుంది రూ.రెండు కోట్లు. కూర్చోండి... (వైసీపీ సభ్యులచే అభ్యంతరాలు)

అధ్యక్షా, ఇటీజ్‌నాట్ కాంట్రవర్సి. ఎవరెళ్లి అడిగినా ముఖ్యమంత్రి గారిస్తారు. జగన్మోహన్ రెడ్డి గారెళ్లి నాకు రెండు కోట్లివ్వమని అడిగినా తప్పకుండా ఇస్తారు. అపోజిషన్ లీడర్ కాబట్టి గౌరవించాలి. ఇస్తారు తప్పకుండా. ఈయనవెళ్లి అడగకపోతే అది ఆయన తప్పు కాని ఇవ్వకపోతే అది ఈయన తప్పు కాదు. అందుచేత ఎవరెళితే వాళ్లకిస్తారు. చూద్దాం త్వరలోనే అందరికీ వస్తాయేమో. కంగారుపడకండి.

అధ్యక్షా, పర్‌క్యాపిటా ఇన్‌కం విషయానికొస్తే, నేను ముందునుంచీ చెబుతున్నా, బైఫర్‌కేషన్ తరువాత మనకు ప్రాబ్లమున్నాయని. ఆ ప్రాబ్లమ్స్ ఎదుర్కోవటానికి అన్నిరకాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరు కూడా మంచి సలహాలిస్తే తప్పకుండా తీసుకుంటాం.

ఈనాడు జిఎస్‌డిపి, ఆర్థికాభివృద్ధి రేటు చూస్తే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పెరిగింది. గత సంవత్సరం 8 ప్లస్ ఉండేది ఈ సంవత్సరం 10 ప్లస్‌కు వచ్చింది. దాదాపు 11 శాతముంది. డబుల్ డిజిట్‌కు తేవాలని మేమనుకున్నది ఈ సంవత్సరం సాధించుకోగలిగాం. ఎందుకు సాధించగలిగామంటే అభివృద్ధికి ప్లాన్‌లో ఎక్కువ ఖర్చు పెట్టగలిగాం కాబట్టి కేపిటల్ ఎక్స్‌పెండిచర్ ఎక్కువ ఖర్చు పెట్టగలిగాం కాబట్టి రెవిన్యూస్ మనం పెట్టిన ఖర్చులతో రెఫ్లెక్ట్ అవుతుంది. ఆ విధంగా రెఫ్లెక్ట్ అయినవి చూస్తే ఎక్కడైతే ఖర్చు పెట్టామో అవి ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ అవటం వల్ల జనరల్‌గా చూస్తే జిఎస్‌డిపిలో రెఫ్లెక్ట్ అయ్యింది. ఓవరాల్ ప్రైమరీ సెక్టార్‌లో 8 ప్లస్ ఉంది. ఒక అగ్రికల్చర్‌లోనే మైనస్ 7 శాతమొచ్చింది. ఎందుకంటే ఈ సంవత్సరం కరువున్న పరిస్థితుల్లో మనం అంతవరకు కూడా రాలేకపోయాం. అందుచేత ఈ కరువు పోవటానికి డ్రౌట్ ప్రూఫ్ స్టేట్‌గా తయారుచేయటానికే ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఈ 2015-16లో అయితే రూ.7 వేల కోట్లు అదనంగా ఖర్చు పెట్టాం. బడ్జెట్‌లో లేకపోయినా ఖర్చు పెట్టటం జరిగింది. ఆవిధంగా ల్యాండ్‌ను ఎక్కువగా ఇరిగేషన్ సోర్స్ కింద తీసుకురావటానికి, ఉన్న వాటర్‌ను ఈక్వల్‌గా డిస్ట్రిబ్యూట్ చేయటానికి నదుల అనుసంధానం కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కావలసిన అమౌంట్స్ ఖర్చు పెడతాం. ఈ సంవత్సరంలో కూడా ఐ థింక్... రూ.7వేల కోట్లు బడ్జెట్ పెట్టటం జరిగింది. అది చాలదని డిపార్ట్‌మెంటు వాళ్లు చెబుతున్నారు. భవిష్యత్తులో రెవిన్యూస్ పెరిగితే ఏదోవిధంగా అడ్జస్ట్ చేయటం, అదేవిధంగా నదుల అనుసంధానానికి సంబంధించి పెన్నా కాని, గోదావరి కాని కృష్ణా కాని ఏవైతే హామీలున్నాయో వాటికి తప్పకుండా అధిక నిధులు ఖర్చు పెట్టి డ్రౌట్ ప్రూఫ్ రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని తయారు చేయటమే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యమని మరొకసారి తెలియజేస్తున్నాను. జిఎస్‌డిపీ అన్నది ఈనాడు ఇండస్ట్రీస్ సెక్టార్‌లో బ్రహ్మాండంగా పెరిగింది. దాదాపు 11 శాతం పైనే గ్రోత్ వచ్చింది. అదేవిధంగా సర్వీస్ టెరిషెరి సెక్టార్‌లో కూడా దాదాపు 11 శాతంపైనే వచ్చింది. అందుచేత మేం మొదట్నుంచి ఏదైతే డబుల్ డిజిట్ అంటున్నామో అది 2015-16లో సాధించాం. భవిష్యత్తులో 15 శాతం సాధించటానికి ఈ ప్రభుత్వం అన్నివిధాలుగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. ఆ విధంగా సైమల్టేనియస్‌గా పర్ క్యాపిటా ఇన్‌కం పెరుగుతుంది. పర్‌క్యాపిటా ఇన్‌కం గత సంవత్సరంలో రూ.90 వేలు మాత్రమే ఉండగా ఈ సంవత్సరం అది రూ. ఒక లక్ష ఏడు వేల వరకు పెరిగింది. మరోవైపు రాష్ట్ర విభజన తరువాత 58 శాతం జనాభా మన రాష్ట్రానికొస్తే 42 శాతం అవతలివాళ్లకొచ్చింది. జనాభా ఎక్కువున్నప్పటికీ మనకు పర్ క్యాపిటా ఇన్‌కం కొంత వరకు పెరిగింది. అందుచేత మనం స్టాటిస్టికల్‌గా చూసినట్లయితే మన గ్రోత్ రేటు కంఫర్టబుల్‌గా ఉంది. అది ఇంకా పెరగాలి భవిష్యత్తులో 15 శాతం పెరగడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. దానికనుగుణంగానే ఈ రోజున ఈబడ్జెట్‌ను తయారు చేయటం జరిగిందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

గౌరవ సభ్యులు డివిజన్ గురించి మాట్లాడారు కాబట్టి దాని గురించి నేను కొంత చెప్పాల్సి వుంది. బహుశా వాళ్లకు కూడా తెలిసేవుంటుంది. కాని బుల్డోజ్ చెయ్యాలనుకుంటున్నారేమో! డివిజన్ అన్నది ఏ సందర్భాల్లో చేయాలన్నది చాలా స్పెసిఫిక్‌గా రాజ్యాంగంలో మనకున్న బుక్స్‌లో కాని ఉంది. అప్రాప్రియేషన్ బిల్లు రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి ఛార్జ్‌డ్ అమౌంట్. రెండోది ఓటెడ్ అమౌంట్. ఛార్జ్‌డ్ అమౌంట్‌కు ఓటింగ్ ఏమీ ఉండదు. ఎందుచేతనంటే హైకోర్టు జడ్జెస్, గవర్నర్, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్, సిఏజీ, ఎలక్షన్ కమీషనర్ వంటి సర్టెన్ కేటగిరీస్‌కు సంబంధించిన వాటికి ఓటింగ్ ఉండదు. ఆ అమౌంటుకు ఓన్లీ ఛార్జ్ చేస్తాం. దానికి దాదాపు రూ. 17 వేలకోట్లు ఛార్జ్ చేస్తున్నాం. చార్జ్ చేయని దానికి ఓటింగ్ ఉంటుంది. అంటే అప్రాప్రియేషన్ బిల్లులో ఒక పార్టు ఇది.

**సా.4.10 (41)**

ఇవన్నీ కలిపి రూ.1,35,000కోట్ల పైచిలుకు బడ్జెట్. దానిలో ఓటింగ్ పార్ట్ కూడా ఉంటుంది. శ్రీకాంత్‌రెడ్డి గారు తయారవుతున్నారు. దానిలో ఓటింగ్ పార్ట్ లేదు. మొదట బడ్జెట్‌లో ఓటింగ్ ఉండదు, చర్చ జరుగుతుంది, దానికి ప్రభుత్వం సమాధానం చెబుతుంది. తరవాత డిమాండ్స్ వస్తాయి. డిమాండ్స్ వచ్చినపుడు వాటి మీద మరలా చర్చ జరుగుతుంది. ఆ తరవాత డిమాండ్స్ మీద ఓటింగ్ ఉంటుంది. ఓటింగ్ జరిగేటప్పుడు వ్యతిరేకించాలనుకుంటే కట్ మోషన్స్ ఇవ్వాలి. వారు 158 కట్ మోషన్స్ ఇచ్చారు, మీరు వాయిస్ ఓటుతో వెళ్లారు, డిమాండ్స్ పాస్ అయ్యాయి. కట్ మోషన్స్ అన్ని వీగిపోయాయి. డిమాండ్స్‌పై వారెవరూ వ్యతిరేకించలేదు. ఆ సమయంలో డివిజన్ అడగలేదు. కట్ మోషన్స్ సమయంలో డివిజన్ అడగలేదు. డిమాండ్స్ అన్నీ పాసైన తరవాత అప్రాప్రియేషన్ బిల్లులో అసెంబ్లీలో, కౌన్సిల్‌లో కేవలం అడాప్షన్ మాత్రమే ఉంటుంది. ఎందుకంటే అప్రాప్రియేషన్ బిల్లులో మొత్తం 42 డిమాండ్లవరకు ఉన్నాయి. ఆ డిమాండ్స్ అందరికీ అలాట్ అవుతాయి. డిమాండ్స్ అన్నీ సభలో వాయిస్ ఓటుతో పాస్ అయ్యాయి. అప్రాప్రియేషన్ బిల్లులో నాకు తెలిసినంతవరకు భారతదేశ చరిత్రలో ఎక్కడా అనగా ఏ శాసనసభలో కూడా డివిజన్ అడగలేదు, పెట్టలేదు. కేవలం డిమాండ్స్, కట్‌మోషన్స్ వరకు అడుగుతారు. ఇంతకు ముందు అడ్వాన్స్‌గా నోటీసు ఇచ్చినట్లు పేపర్లో చూశాను. వారు వారి పార్టీ సభ్యులకు విప్ జారీ చేసుకోవచ్చు, అది వారిష్టం. It is only for information. The Hon'ble Speaker has to take a decision. వారు వారి పార్టీ సభ్యులకు విప్ జారీ చేసుకున్నారని పత్రికల్లో వచ్చింది, సభ్యులు కూడా చెప్పారు. అది వారిష్టం. కాకపోతే విప్ జారీ చేసిన సందర్భాలలో డివిజన్ కావాలని మీకు లేఖ రాశారు. It is invalid. నా లెక్క ప్రకారం, మనకున్న సంప్రదాయాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా అప్రాప్రియేషన్ బిల్లుకు అడ్డుపెట్టిన సందర్భాలు ఉండవు. గౌరవ ప్రతిపక్ష సభ్యులు మేం స్ట్రిక్ట్‌గా అపోజ్ చేస్తున్నామని అన్నారు. వారు అపోజ్ చేస్తే మీకు ఎవరికీ వేతనాలు రాకపోతే ఏమి చేస్తారని అడుగుతున్నాను. తెల్లవారితే మీకెవరికీ శాలరీలు చెల్లించలేరు. మీకు వద్దంటారా శాలరీ? తెల్లవారితే అందరికీ

వేతనాలు చెల్లించాలి. దాదాపు శాసనమండలికి రూ.110 కోట్లు కేటాయించాం. అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కాకపోతే ఎవరికీ వేతనాలు అందవు. జడ్జిలకు కూడా వేతనాలు అందవు, ఎవరికీ అందవు. డిపార్టుమెంట్లలో ఖర్చుపెట్టడానికి డబ్బులు ఉండవు. అది కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. దాని గురించి రాజ్యాంగం చాలా స్పష్టంగా చెప్పింది. దానిని డివిజన్ చేసి ఓటింగ్ వెళ్లాల్సిన అవసరరం లేదని చెప్పింది. కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉన్నా కూడా దానిని వ్యతిరేకిస్తామంటే రేపటి నుంచి అంటే ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఖర్చులకు ఎలా డ్రా చేయగలం? లేకపోతే డ్రా చేయడానికి కుదరదు. ఇది మీ ఒక్కరి సొత్తు కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ సంబంధించినది. అభివృద్ధికి, పేదల సంక్షేమానికి సంబంధించినది అప్రాప్రియేషన్ బిల్లు. మీరు పేదవారిని వ్యతిరేకిస్తున్నారా, అభివృద్ధిని వ్యతిరేకిసున్నారా? మీరు ఎందుకు డివిజన్ అడుగుతున్నారు? ఎందుకంటే మీ పార్టీవారిని కాపాడుకోవడానికి డివిజన్ అడుగుతున్నారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మీ వారిని పారిపోకుండా కట్టడి చేసుకోవడానికి, వారిని రక్షించుకోవడానికి డివిజన్ అడుగుతున్నారు. అందుకోసం డివిజన్ అడగాలని రాజ్యాంగంలో ఎక్కడా చెప్పలేదు. వారు చాలా స్పెసిఫిక్గా చెప్పారు. అప్రాప్రియేషన్ బిల్లు అంటే డిమాండ్స్ మీద అవుతుందని చెప్పారు. మీకు కావాలంటే చదివి వినిపిస్తాను. ప్రతిపక్ష నాయకులు చాలా స్పష్టంగా చెప్పారు. ఎందుకు కావాలంటే మా వారిని కాచుకోవడానికి పెట్టామని లాస్ట్ టైం చెప్పారు. రెండోది చూస్తే చాలా ఫ్రివలస్ రెప్రజెంటేషన్ ఇది. కావాలంటే చదివి వినిపిస్తాను కానీ ఊరికే చెబుతున్నాను. మొదట ఈ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు విప్ జారీ చేసుకోలేదు. ఎందుకు జారీ చేసుకోలేదో నాకు తెలియదు. అపుడు వారు డివిజన్ అడగడానికి వీలులేదు. డివిజన్ ఎపుడు అడగాలో వారికి తెలియదు. ముందు లెటర్ రాశారు. అది వాలిడ్ కాదు. అసలు డివిజన్ ఎపుడు అడుగుతారు? ఆయన స్పీచ్ అవుతున్నప్పుడు డివిజన్ కావాలన్నారు, అది సబబు కాదు. వాయిస్ ఓట్ అయిన తరవాత డివిజన్ అడుగుతారు. కానీ వారొక సంవత్సరం క్రితం లెటర్ రాసి డివిజన్ కావాలంటే ఎలా? ఇస్యూ డిస్కస్ చేయనపుడు డివిజన్ ఎలా వస్తుంది? ఆ రోజున వారు అవిశ్వాస తీర్మానం ఇచ్చిన తరవాత డిబేట్ పెట్టాలి. 14 రోజులు, 15 రోజులు కాదు. తరవాత స్పీకర్గారి మీద అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఆ సందర్భంలో కూడా వారు విప్ జారీ చేసుకోలేదు. డివిజన్ అడగడానికి వారు ఆలస్యం చేశారు, దానితో వాయిస్ ఓట్ అయిపోయింది. ఆ తరవాత సభ ఇంకొక అంశాన్ని చర్చకు చేపట్టింది. అపుడు రీఓపెనింగ్ ఎలా చేస్తారు? ఒకసారి ముగిసిన సబ్జెక్ట్ను మరలా టేకప్ చేయడానికి వీలులేదు. మీరు లోక్సభలో కూడా చూసి ఉంటారు. ముగిసిన అంశాన్ని మరలా తిరిగి చర్చించడానికి వీలులేదని నేను చెప్పాను. మీరు రీఓపెనింగ్ చేయలేదు, డివిజన్ చేయలేదు. వారు విప్ జారీ చేసుకోవడానికి అవకాం లేదు. I have got right to suspend any Rule, with the permission of the House and with the permission of the Chair. ఈరోజున కూడా రూల్ 99ని సస్పెండ్ చేశాం. అదే విధంగా గతంలో కూడా సస్పెండ్ చేశాం. వారు కావాలని ప్రభుత్వంపై, సభాపతిపై అవిశ్వాసం పెట్టినపుడు వెంటనే చర్చకు చేపట్టడం సభకు ధర్మం. సభాపతిగారు కారణం చెప్పినపుడు మేం వెంటనే తీసుకున్నాం. ఆ రోజున

డివిజన్ ఎదుర్కోలేకపోయారు. ఇపుడు మరలా డివిజన్ కావాలని లేఖ రాశారు. మీ పార్టీ సభ్యులను కాపాడుకోవడానికి, మీ పార్టీ సేఫ్టీ గురించి చూస్తున్నారు తప్ప మీకు రాజ్యాంగం అక్కరలేదు, రూల్స్ అక్కరలేదు, కౌల్ అండ్ షక్దర్ అక్కరలేదు, ప్రొసీజర్, సంప్రదాయాలు అక్కరలేదు. ఇందాక నేను చెప్పాను. అల్టిమేట్‌గా చూస్తే రాజ్యాంగంలో ఆర్టికల్ 202, 203, 204 చూస్తే to meet expenditure described by this Constitution as expenditure charged upon the Consolidated Fund అంటే కన్సాలిడేటెడ్ ఫండ్‌లో చార్జ్ చేస్తాం. దానికి ఓటింగ్ ఉండదు. To meet other expenditure proposed to be made from the Consolidated fund, అంటే డిమాండ్ 10లో ఓటింగ్ ఉంటుంది. ఆర్టికల్ 204 అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించిది. దీనిలో కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి చేస్తాం. "As soon as may be after the grants under Article 203 have been made by the Assembly, there shall be introduced a Bill to provide for the appropriation out of the Consolidated Fund of the State of all moneys required to meet – (a) the Grants so made by the Assembly," అంటే శాసనసభ గ్రాంట్లను ఆమోదించిన తరవాత అవే అప్రాప్రియేషన్ బిల్లులో ఉంటాయి. "Appropriation is nothing but for adoption. It is not for voting. And (b) The expenditure charged on the Consolidated Fund of the State, but not exceeding in any case the amount shown in the Statement previously laid before the House or Houses. అదే విధంగా క్లాజ్ 2 చూస్తే, "No amendment shall be proposed to any such Bill in the House or either House of the Legislature of the State which will have the effect of varying the amount or altering the destination of any grant so made or of varying the amount of any expenditure charged on the Consolidated Fund of the State, and the decision of the person presiding as to whether an amendment is inadmissible under this Clause shall be final." అంటే అప్రాప్రియేషన్ బిల్లులో అసలు ఓటింగ్ లేదు. 204 అధికరణం ప్రకారం దీనిలో సవరణ పెట్టడానికి కూడా వీలులేదు. ఆర్టికల్ 204లో క్లాజ్ 3 చూస్తే "Subject to the provisions of Articles 205 and 206, no money shall be withdrawn from the Consolidated Fund of the State, except under appropriation made by law passed in accordance with the provisions of this Article." నేను ఇందాక చెప్పాను. శాలరీలు గానీ, మరేదీ గానీ డ్రా చేయడానికి, ఖర్చుపెట్టడానికి వీలులేదు. Members have got the immunity to vote, వారికుండే ప్రివిలేజెస్‌ను కూడా కర్టైల్ చేయడానికి చూస్తున్నారు. డైరెక్షన్ గురించి పేజి నం.974లో రాశారు. "Speaker has to see that a division is not claimed unnecessarily. Frivolous requests for division have been disallowed by the Speaker. So, it shows that the Speaker has got every right to disallow division" మౌలాంకర్ గారు ఇచ్చిన రూల్స్ ఈ పుస్తకంలో ఉన్నాయి.

**4.20 pm (42)**

అధ్యక్షా, గ్రేట్‌మ్యాన్, మౌలాంకర్ ఇచ్చిన రూలింగ్స్ ఈ బుక్‌లో ఉన్నాయి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (మైకు లేకుండా): మరలా చెప్పండి.

శ్రీ యనమల రామకృష్ణుడుః వినండి. నా అభిప్రాయం చెబుతున్నాను. మీ అభిప్రాయం మీరు చెప్పండి. స్పీకర్ గారు ఏమి చేస్తారో ఆయనిష్టం. తదుపరి పేరాగ్రాఫ్ చదువుతాను.

"Normally, no division or recording of names is considered necessary, when majority of Members are against the question and the matter itself is relatively unimportant. It has been held that division cannot be ordered merely to enable Members to record their names."

చాలా స్పష్టంగా వాళ్లకు మెజారిటీ లేదని తెలుసు. మరొకవైపు కొంత మంది ఎంఎల్ఏలు జారిపోతున్నారని తెలుసు. మాకు మెజారిటీ ఉంది. ఈ స్టేట్‌మెంటు ఏమి చెబుతుందంటే మెజారిటీ లేదని తెలిసి డివిజన్ అడగటమనేది కరెక్టు కాదని చెబుతున్నది. బహుశా వాళ్లకు అర్థమైందో, లేదో. అదే విధంగా ఇక్కడ రూలింగ్ పార్టీకి మెజారిటీ ఉంది. దీనిని ఎందుకు డివిజన్ అడుగుతున్నారంటే వాళ్ల పొలిటికల్ ఇంటరెస్టు. అది కౌల్ అండ్ షక్దర్‌లో ఉంది.

పార్లమెంటరీ ప్రొసీజర్ గురించి సుభాష్ సి.కశ్యప్... ఈయన లోక్‌సభకు జనరల్ సెక్రటరీగా చేశారు. ఈయన సుప్రీం కోర్టు జడ్జిమెంటును కోట్ చేశారు. సుప్రీం కోర్టు జడ్జిమెంటులో చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. "The Direction given by the Political Party to a Member belonging to it, the violation of which may entail disqualification under Paragraph 2(1)(b), would have to be limited to a vote on 'motion of confidence or no-confidence' in the Government, or where the Motion under consideration relates to a matter which was an internal policy and programme of the Political Party on the basis of which it approached the electorate." నేను ఒకటే అడుగుతున్నాను. ఆరోజున సుప్రీం కోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. Anti-defection కి సంబంధించిన డైరెక్షన్ ఏదైతే ఉందో ఓటుకి సంబంధించినంత వరకూ సభ్యుడికి ప్రివిలేజ్ ఉంటుంది కాబట్టి, సభ్యుడికి ఓటు వేసే హక్కు ఉంటుంది కాబట్టి మిగతా సందర్భాల్లో ఒకవేళ అతను మాట్లాడటానికి లిబర్టీ ఉంది, freedom of speech ఉంది. Except some provisions, No-Confidence Motion గానీ, లేకపోతే Confidence Motion గానీ, లేదా వాళ్ల పార్టీలో ఏదైనా ఒక ప్రోగ్రామ్ ఉంటే దానిని మనం ఇక్కడ వ్యతిరేకిస్తే.... అప్రాప్రియేషన్ బిల్లును వ్యతిరేకించాలని వాళ్ల మేనిఫెస్టోలో ఎక్కడైనా ఉందా, వాళ్ల మేనిఫెస్టోలో ఎక్కడా లేదు. ఈరోజున వాళ్ల ఎం.ఎల్.ఏ.లను రక్షించుకోవడానికి, వాళ్లను కాపాడుకోవడానికి, కట్టడి చేయడానికి ఇచ్చే డివిజన్ డైరెక్షన్ కరెక్టు కాదు. ఈ డివిజన్ అడగటం కరెక్టు కాదు. అందుచేత అప్రాప్రియేషన్ బిల్లులో డివిజన్ అనే స్కోపు లేదు. కేవలం వాయిస్ ఓటు మీద అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావాలనేది నా రిక్వెస్టు.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, కౌల్ అండ్ షక్దర్ పేజీ నెం.970, 971లో ఉన్నది. అధ్యక్షా, ఏ విషయంలోనైనా సరే ఒక క్వశ్చన్ వచ్చినప్పుడు ఆ క్వశ్చన్ మీద వాయిస్ ఓటు అడిగినప్పుడు "voice vote would have to lead for Division" డివిజన్ అడిగే అధికారం మాకు ఉందని చెప్పేది. వాయిస్ ఓటు అడిగే ఏ క్వశ్చన్ అయినా it would lead to division. చదవమంటే చదువుతాను.

MR.SPEAKER: Yes.

SRI Y.S.JAGAN MOHAN REDDY: Division, when the debate on a Motion concludes, the Speakers puts the Question and invites, those who are in favour of the Motion to say 'Aye' and those against the Motion to say 'No'. The Speaker then says; "I think the Ayes (or the Noes have it, as the case may be)". If the opinion of the Speaker has to the decision on a question is not challenged, he says twice, "The Ayes (or the Noes, as the case may be) have it" and the question before the House is determined accordingly. But if the opinion of the Speaker as to the decision on a question is challenged, the Speaker orders that the Lobby be cleared. After the lapse of about three and a half minutes, the Speaker puts the question a second time and declares whether in his opinion is 'Ayes' or the 'Noes' have it. If the opinion so declared is again challenged, the Speaker directs that the votes be recorded either by operating the automatic vote recorder or by using the 'Aye' or 'No' slips in the House or by Members going into the lobbies. However, the practice of going into the lobbies…

MR.SPEAKER: That is the process of division you are telling. Ok.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, వీళ్లు ఎటువంటి దారుణమైన పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు గారు సభను నడిపే కార్యక్రమం చేస్తున్నారంటే, వేరే పార్టీ బి.ఫారమ్‌ల మీద గెలిచిన ఎంఎల్ఏలను తీసుకుంటారు. అవినీతి డబ్బుతో కొనుగోలు చేస్తారు. ప్రలోభాలు.... (మైకు కట్ చేయబడింది).

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుల ఇంటెన్షన్ చాలా క్లియర్‌గా అర్థమైంది. అప్రాప్రియేషన్ బిల్లు వేరు, మిగతా బిల్లులు వేరు. డిమాండ్స్ మీద చేసుకోవచ్చని అన్నాను. డిమాండ్స్ మీద, మిగతా బిల్లుల మీద చేసుకోవచ్చు. కట్ మోషన్స్ మీద కూడా డివిజన్ అడగొచ్చు. అప్రాప్రియేషన్ బిల్లు మీద డివిజన్ ఉండదు. వాళ్ల డివిజన్ డైరెక్షన్ కూడా చెల్లదు. వారం రోజుల ముందే డివిజన్ పెట్టమని డైరెక్షన్ ఏ విధంగా ఇస్తారు? ఆ రూల్ ఎక్కడుంది? అవన్నీ తప్పులు చేస్తూ ఆరోజున నో కాన్ఫిడెన్స్ మోషన్ మీద చేయలేకపోయారు. స్పీకర్ గారి మీద నో కాన్ఫిడెన్స్ మోషన్ మీద చేయలేకపోయారు. అది

అయిన తరువాత తప్పులు తెలుసుకుని లెటర్ ఇచ్చారు. మరొక తప్పు చేశారు. డివిజన్ లెటర్ ద్వారా అడగటమేమిటి? వాయిస్ ఓటు మీరు పెట్టాలి. వాయిస్ ఓటు పెట్టిన తరువాత డివిజన్ డిమాండ్ చేయాలి. ఆ మాత్రం కూడా తెలియకపోతే ఎలా? అప్రొప్రియేషన్ బిల్లు మీద డివిజన్ పెట్టాలా, లేదా అనేది స్పీకర్ గారి అభిప్రాయం, స్పీకర్ గారి discretionary power మాత్రమే. Let the Speaker decide.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ః మీరు ప్రాసెస్ చెప్పారు.

SRI Y.S.JAGAN MOHAN REDDY: Sir, forget about anything else. అప్రొప్రియేషన్ బిల్లు పక్కన బెట్టండి. Even if is any question, it says to the same thing. (మైకు కట్ చేయబడింది).

(మైకు కట్ చేయడం పట్ల శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేయసాగారు)

(మైకు లేకుండా) అధ్యక్షా, రూ.22,000 కోట్ల పబ్లిక్ డిపాజిట్స్ గురించి చెబుతున్నాను. రూ.22,000 కోట్ల పబ్లిక్ డిపాజిట్లు వాడుకున్నారు. అది క్రైమ్... అధ్యక్షా, అది క్రైమ్.

మిస్టర్ స్పీకర్ః నో... ప్లీజ్.... జగన్మోహన్ రెడ్డి గారూ వినండి.

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులు లేచి నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

No, please listen. దయచేసి కూర్చోండి. This is not concerned with politics. This is with regard to the State's Budget expenditure for the year 2016-17.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, వాళ్ల సభ్యులు ఆయన కంట్రోల్‌లో లేరనేది ఇందాక శాలరీస్ బిల్లు మూవ్ చేసినప్పుడే తెలిసింది. ఆయన చెబితే ఎవరూ వినడం లేదు. వాళ్లు అందరూ విడిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. వాళ్లను ఏదో విధంగా కట్టడి చేయడానికి ఈయన ప్రయత్నం చేస్తున్నారు. దానికి అప్రొప్రియేషన్ బిల్లును ఉపయోగించుకుని ఇక్కడ డివిజన్ పెట్టడమనేది కరెక్టు కాదు. It should not be for political interest. It should be for the public interest.

(ఈ సందర్భంలో తమ స్థానాల ముందు నిలబడ్డ వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు – మరి కొంత మంది సభ్యులు షేమ్, షేమ్ అని నినాదాలు చేస్తూ పేపర్లను చింపి పైకి విసిరేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: I read the Constitution of India, I read our Rules book, I consulted with the experts from Delhi. I will mention 3 points.

1. Article 203 of constitution of India is as follows:

"So much of the estimates as relates to expenditure charged upon the Consolidated Fund of a State shall not be submitted to the vote of the Legislative Assembly."

2. Article 204 of constitution of India is as follows:

"No amendment shall be proposed to any such bill in the Houses or either House of the Legislature of the State." అప్రాప్రియేషన్ బిల్లు మీద కనీసం ఎమెండ్‌మెంటు పెట్టడానికి కూడా లేదు.

Rules 158 (2) of Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Assembly is as follows:

"No dilatory Motion shall be admissible in the case of an Appropriation Bill." అంటే delaying the process of Appropriation Bill. అది కూడా పర్మిట్ చేయడానికి వీలు లేదు. I consulted with experts of Delhi Rajyasabha and Parliament, politically, when the Treasury Bench don't have majority, or if there is a thin majority, దాన్ని డిసైడ్ చేయాలనుకుంటే ఎప్పుడైనా ఓటింగ్ పెడతారు గానీ ఈ అప్రాప్రియేషన్ బిల్లు విషయంలో when the majority as.... ఇందాక మీరు కూడా చెప్పారు. "మీరు పాస్ చేసుకుంటారు, మాకు తెలుసు, మీకు మెజారిటీ ఉంటుందని నాకు తెలుసు " అని ఇందాక గోవర్ధన్ రెడ్డి గారు కూడా చెప్పారు. అలాంటప్పుడు డివిజన్ పెట్టడమనేది it is not in the interest of the States or State Budget, it is something else, for which the House is not concerned. So, we have to go by voice vote that is our Rule.

Yes, Minister for Legislative

**1. THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 2016.**
**2. THE ANDHRA PRADESH APPROPRIATION (No.2) BILL, 2016.**

SRI YANAMALA RAMAKRISHNUDU, (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Now, the question is:

1. "That the Andhra Pradesh Appropriation Bill, 2016 be taken into consideration."

2. "That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Appropriation Bills were considered.

I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

I shall now request the Minister for Finance and Legislative Affairs to move the motion for passing the Andhra Pradesh Appropriation Bill, 2016 and Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016.

SRI YANAMALA RAMAKRISHNUDU, (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

1. "That the Andhra Pradesh Appropriation Bill, 2016 be passed."
2. "That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

1. "That the Andhra Pradesh Appropriation Bill, 2016 be passed."
2. "That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016 be passed."

(Pause)

The Motion was adopted and the Bills were Passed.

**4.30PM (43)**

**ANNOUNCEMENT**

"I am to announce to the House, that the answers pertaining to **51** starred Questions, **4** Un Starred Questions which were not included in the business till **30.03.2016** i.e the last day of the present session are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

I am also to announce to the House that the Ministers concerned are, hereby, directed to furnish the replies directly to the Members, for the remaining Starred, Un-Starred, Short Notice Questions, which were admitted and communicated to the Departments, for which answers have not been furnished."

**Now, Andhra Pradesh Legislative Assembly Statistics for the Seventh Session from 05.03.2016 to 30.03.2016:**

| | | |
|---|---|---|
| 1. Days for which the Assembly sat | - | 15 |
| 2. Hours for which the Assembly worked | - | Hr 84.50 Mts |
| 3. Starred Questions answered orally | - | 124 |
| 4. Short Notice Questions Answered | - | 2 |
| 5. Notices under Rule 344 | - | 1 |
| 6. Notices under Rule 74 | - | 1 |
| 7. Statements made by the Chief Minister | - | 5 |
| 8. Bills Introduced | - | 10 |
| 9. Bills Passed | - | 10 |

10. No. of Reports Presented - 5
11. No. of Government Resolutions adopted - 2

**Party Position in the Assembly As On 30.03.2016:**

| | | |
|---|---|---|
| 1. Telugu Desam Party | - | 102 |
| 2. YSR Congress Party | - | 67 |
| 3. Bharatiya Janata Party | - | 4 |
| 4. Navodayam Party | - | 1 |
| 5. Independent | - | 1 |
| 6. Nominated | - | 1 |
| TOTAL | - | 176 |

**Now, with the consent of the House, I adjourn the House. *SINE-DIE.***

**(Then the House adjourned at 4.32 pm, *Sine-Die)***